సాహిత్ ఆదివారం మే
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
17-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 45, పేజీలు : 10+6 వెల : 6.50

స్నూప్‌గేట్ స్కాంలో సిసోడియాపై కేసు 2లో

6 రాష్ట్రాలకు కరోనా హెచ్చరిక

# నవరత్నాల సంక్షేమ పద్దు

## మహిళా సాధికారత, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత

### చేనేత, సాగునీటి ప్రాజెక్టులకు అధిక కేటాయింపులు

### 23-24 వార్షిక బడ్జెట్ సమర్పించిన రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

**మొత్తం బడ్జెట్ రూ. 2,79,279 కోట్లు**

| | |
|---|---|
| రెవెన్యూ వ్యయం | రూ. 2,28,540 కోట్లు |
| మూలధన వ్యయం | రూ. 31,061 కోట్లు |
| రెవెన్యూ లోటు | రూ. 22,316 కోట్లు |
| జిఎస్‌డీపీలో రెవెన్యూ లోటు 3.77 శాతం | |



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ పత్రాలు పరిశీలిస్తున్న సిఎం జగన్



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రసంగం చేస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి ,సుపరిపాలనపై దృష్టి సారించి, పేదల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు.పేదరిక నిర్మూలన కీలక లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశయాలు,ఆలోచనలు,అభ్యున్నతి తపనలకు అనుగుణంగా ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌ను రూపొందించామన్నారు.బడ్జెట్ రూపకల్పన దేశాన్ని విద్యా,వైద్యం,పారిశ్రామికం,వ్యవసాయం తదితర కీలక రంగాల్లో పటిష్ట పరిచే దిశలో తీర్చిదిద్దామన్నారు. అన్ని వర్గాలు సంతృప్త లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. సిఎం జగన్ ఆశయాలు,ఆదేశాలకు అనుగుణంగా అన్ని రంగాల అభివృద్ధికి నిధులను కేటాయించామన్నారు. చేనేత,సాగునీటి ప్రాజెక్టులు,కీలకంగా ఉత్తరాంధ్ర ప్రయోజనాలను కీలకంగా తీసుకుని బడ్జెట్ కేటాయింపులు జరిపామన్నారు,బడ్జెట్ కేటాయింపు వివరాలు తెలిపే సందర్భాల్లో ఆయా రంగాల ప్రాధాన్యతను వివరించారు.ఆయా రంగాలను టిడిపి నిర్వీర్యం చేసిన సందర్భం నుంచి తమ ప్రభుత్వం ఆ రంగాల్లో అభ్యున్నతిని సాధించిన విషయాన్ని వెల్లడించారు.తమ బడ్జెట్‌లో జెండర్ బెస్ట్ కేటాయింపులు జరిగాయన్నారు.మహిళా సాధికారతకు,పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. శాసనసభలో గురువారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టారు,"నిరంతర కార్యదీక్షత,విశాల దృక్పథంతో మదిని మార్గదర్శనం చేసేలా,ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి చేరేలా, నా దేశాన్ని జాగృతం చేయండి తండ్రి" విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ విరచిత వచనాలను చదివిన అనంతరం మొత్తం సమాజం జాగృతం కావాలని,అందరికి ≫2

### ఏశాఖకు ఎంతెంత!

| (రూ. కోట్లలో) | |
|---|---|
| వైద్యం, ఆరోగ్యం | 15,882 |
| వ్యవసాయం | 11,589 |
| పశుసంవర్థకశాఖ | 1,787 |
| సెకండరీ విద్య | 29,690 |
| బిసి సంక్షేమ శాఖ | 23,509 |
| హోం శాఖ | 8,206 |
| గృహ నిర్మాణశాఖ | 6,292 |
| నీటిపారుదల శాఖ | 11,908 |
| పట్టణాభివృద్ధి | 9,381 |
| న్యాయశాఖ | 1,058 |
| పౌర సరఫరాలు | 3,725 |
| శాసనసభ, సెక్రటేరియట్ | 111 |
| గ్రామ, వార్డు సచివాలయాలు | 3,858 |
| మైనార్టీ సంక్షేమం | 2,240 |
| అగ్రవర్ణ పేదల సంక్షేమం | 11,085 |
| అమ్మఒడి | 6,500 |
| డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు | 1,000 |
| రైతులకు వడ్డీలేని రుణాలు | 500 |
| సాంఘిక సంక్షేమం | 3,851 |

### వివిధ పథకాలు

| (రూ. కోట్లలో) | |
|---|---|
| అమ్మ ఒడి | 6,500 |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 21,434.72 |
| వైఎస్సార్ రైతు భరోసా | 4,020 |
| జగనన్న వసతి | 2,200 |
| వైఎస్సార్ పిఎం బీమా యోజన | 1600 |

# 14 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్



## ఇంత అభ్యంతరకరమైన ప్రవర్తన చరిత్రలో చూడలేదు: స్పీకర్

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో గురువారం తీవ్ర గందరగోళ పరిస్థితి నెలకుంది. టిడిపి సభ్యులు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ బడ్జెట్ ప్రసంగాన్ని అడ్డుకున్నారు,ఆయన ప్రసంగం చేయకుండా బడ్జెట్ పత్రాలను చించి గాల్లోకి వేస్తూ నినాదాలు చేసారు.ముఖ్యమంత్రి జగన్ ఈ పరిస్థితిని తప్పుపట్టారు.ఈ క్రమంలో బడ్జెట్‌పైన సీఎం జగన్, ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ స్పీకరు పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేసారు.దీంతో స్పీకరు వారి ప్రవర్తనకు అభ్యంతరం చెప్పారు.మీ ప్రవర్తన సరిగ్గా లేదు.ఇలాంటి పరిస్థితి చరిత్రలో ఎక్కడైనా ఉందా! మీ ప్రవర్తన ఎంటీ ఆలోచించుకోండి అంటూ టిడిపి సభ్యులను ఆయన మందలించారు.ముందు మంత్రిని బడ్జెట్‌ను చదవనివ్వాలని ఏమైనా ఉంటే తరువాత అభ్యంతరాలు, సూచనలు చేయాలన్నారు.ఈ క్రమంలో ఇద్దరు,ముగ్గురు స్పీకరును ఉద్దేశించి అనుచితంగా మాట్లాడారు. బడ్జెట్ కాపీలను చించి ఆయనపై వేసారు. స్పీకరు సమన్వయంతో వ్యవహరిస్తూ బుచ్చయ్య చౌదరి, అచ్చెన్న, రవికుమార్, నిమ్మల రాజప్ప, బాలకృష్ణ, గద్దెరామ్మోహన్, ఆదిరెడ్డి భవానిలనును ఆయన సంబోధిస్తూ మీరైన ఆలోచించండంటూ సర్దిచెప్పే ప్రయత్నం చేసారు.అయినప్పటికి వారు ఆందోళన కొనసాగించారు.ఈ దశలో మొత్తం శాసనసభలో 14 మంది టిడిపి సభ్యులను ఒక రోజు పాటు సస్పెండ్ చేయాలని కోరుతూ శాసనసభా వ్యవహారాల మంత్రి హోదాలో బుగ్గన ప్రతిపాదించిన తీర్మానాన్ని సభలో స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రవేశపెట్టారు.సభ ఏకగ్రీవ ఆమోదంతో టిడిపి సభ్యులను ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు.వారు బిగ్గరగా ప్రభుత్వ,సీఎం జగన్ వ్యతిరేక నినాదాలు చేస్తూ బయటకు వెళ్లారు.

# సాగుకు సమృద్ధిగా నిధులు



గురువారం శాసనసభలో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడుతున్న వ్యవసాయమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

## రూ. 41,436 కోట్లతో వ్యవసాయ బడ్జెట్

### రైతు భరోసా, పిఎం కిసాన్ కోసం రూ. 27,062 కోట్లు

### ఆహార పరిశ్రమలకు రూ. 472.57 కోట్లు

### ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీకి రూ. 472.57 కోట్లు

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనసభలో గురువారం రూ.41,436 కోట్ల రూపాయలతో వ్యవసాయ, అనుబంధరంగాల బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆర్థిక ప్రణాళికను ప్రవేశ పెడుతూ మట్టిని ప్రేమించి,స్వేదాన్ని చిందించి, సిరులుపండించే రైతులకు సభాముఖంగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు.మానవత్వం మేఘమై,మోడువారిన జీవితాలపై వర్షించినట్లు సిఎం జగన్ అధికారం చేపట్టిన తొలిరోజు నుంచి అన్నదాతల పాలిట ఆపద్బాంధవుడయ్యారన్నారు. సిఎం జగన్ ఆలోచనా విధానాలు కారణంగా రైతుల ఆదాయం పెంచే విధంగా రైతు భరోసా కేంద్రాల సేవలు అందిస్తున్నాయన్నారు.రైతులకు కావాల్సిన అన్ని సేవలను గ్రామ స్థాయిలోనే అందిస్తున్నామన్నారు. 8,837 రైతు భరోసా భవనాలు, వివిధస్థాయిలో ఉన్నాయన్నారు.ఆర్బీకెలను మరింత పటిష్టం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. 155లక్షల మెట్రిక్‌టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి జరిగిందన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు అందించినట్లు తెలిపారు. రైతు భరో,కిసాన్ యోజన కింద రూ.7,220 కోట్లు అందించామన్నారు.

రైతులకు యూనివర్శల్ బీమా పథకం కల్పించిన ఒకేఒక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు.ఏపీ సీడ్స్‌కు జాతీయ స్థాయిలో అవార్డులు లభించాయన్నారు. విత్తనాల రాయితీకి రూ.200కోట్లు కేటాయించామన్నారు.ఆర్బీకెల ద్వారా రూ.450కోట్లు విలువైన ఎరువులు సరఫరా చేస్తున్నామన్నారు.ఆరీ బికెల్లో 50వేల టన్నుల ఎరువులను నిల్వ చేస్తున్నామన్నారు. వ్యవసాయ సలహా మండళ్లను ఏర్పాటు చేసామన్నారు, పంటల ప్రణాళిక,వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల పర్యవేక్షణను చేస్తున్నామన్నారు. సిఎం జగన్ పాలనలో దేవుని దయవలన ఎక్కడా కరువు,కాటకాలను ఎదుర్కోలేదన్నారు. వాటర్ గన్స్ అవసరమే రాలేదన్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసాయన్నారు.రూ.6.01లక్షల కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసామన్నారు. 9లక్షల మంది కౌలు రైతులకు లబ్ది చేకూరిందన్నారు. 3.50లక్షల మంది సన్నకారు రైతులకు రాయితీలపై స్ప్రేయర్లు, డ్రోనుల ద్వారా పురుగు మందుల పిచికారి చేసేలా చర్యలు,ఆర్బీకెల ద్వారా 10వేల డ్రోనులను రైతులకు అందిస్తామన్నారు. చిరుధాన్యాలు సమగ్ర సాగు ≫2

# ఢిల్లీ వెళ్లిన సిఎం జగన్

## నేడు ప్రధాని మోడీతో భేటీ

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గురువారం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఆయన ఢిల్లీలోని జనపథ్‌లోని తనగృహంలో రాత్రికి బస చేస్తారు.శుక్రవారం ఆయన ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలను కలుస్తారు.వారితో రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలను,ఈ నెల నాలుగవ వారంలో జరుగనున్న జీ20 దేశాల సదస్సుపై చర్చించే అవకాశం ఉందంటున్నారు. నిర్వహణ ఇతరంశాలపై సిఎం జగన్‌కు వారు కొన్ని సూచనలు ఇచ్చే అవకాశం ఉందంటున్నారు.ఈ సదస్సు దృష్ట్యానే అసెంబ్లీ సదస్సును 10 రోజులకు కుదించారు.జీఐసీ సదస్సును విజయవంతంగా నిర్వహించిన అంశంపై మోడీ, అమిత్‌షాల దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉంది.ఇదే సందర్భంలో విశాఖ నుంచి తాను పరిపాలనా వ్యవహారాలు నిర్వహించే అంశంపై చర్చిస్తారు,

# లక్షల్లో నకిలీ నోట్లు



## ఏపి, తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో చెలామణి

## ముఠాను అరెస్టు చేసిన చింతూరు పోలీసులు

## 44.5 లక్షల నకిలీ నోట్లు స్వాధీనం, 9 మంది అరెస్టు

**చింతూరు మార్చి 16 ప్రభాతవార్త:** నకిలీ నోట్లను దర్జాగా చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ దొంగనోట్లను ముద్రించి చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 44.5 లక్షల నకిలీ నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నామని, నోట్ల ముద్రణ కోసం వాడుతున్న కంప్యూటర్లు, ప్రింటర్లను, సామాగ్రిని స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా యస్.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణాలోని పాల్వంచలో పొదిలి రవి కుమార్ ఇంటివద్ద దొంగనోట్లను ముద్రించి మూడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా చెలమణి చేస్తున్నారని, ఆ విషయం తమ దృష్టి రావటంతో తమ సిబ్బందిని అలెర్ట్ చేయటంతో నిందితులు పట్టుబడినట్టు తెలిపారు. నకీల నోట్ల ముఠ గుట్టు రట్టు చేసేటందుకు ఎటపాక సిఐ గజేంద్రకు ఆదేశాలు జారిచేయటంతో వి.ఆర్.పురం, కూనవరం, ≫2

# 'స్కిల్' కుంభకోణం నిందితుడు భాస్కర్ రిమాండ్‌కు హైకోర్టు ఓకే

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో నిందితునిగా ఉన్న జీవీఎస్ భాస్కర్‌ను రిమాండ్‌కు ఏపీ హైకోర్టు అంగీకరించింది.ఆయనను రిమాండ్ చేయాల్సిన అవసరం లేదన్నా విజయవాడ సీఐడీ కోర్టు ఉత్తర్వులను హైకోర్టు కొట్టేసింది. ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో నిందితుడుగా జీవీఎస్ భాస్కర్ ఉన్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని నోయిడాలో ఆయనను సిఐడీ అరెస్ట్ చేసింది. ఆయనను ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడ సీఐడి కోర్టు తీసుకుని వచ్చారు.కోర్టు ఆయనకు రిమాండ్ పంపేందుకు నిరాకరించింది,ఆ మేరకు సిఐడి దాఖలు చేసిన పిటిషన్ కోర్టు తిరస్కరించింది. భాస్కర్‌ను సిఐడి అధికారులు విచారించాలనుకుంటే 41-ఏ సీఆర్పీసీ ప్రకారం చేయవచ్చునని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.దీంతో ఆ ఆదేశాలపై ఏపీ హైకోర్టును సీఐడీ ఆశ్రయించింది.దీనిపై సిఐడీ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది.హైకోర్టు కేసును విచారించి విజయవాడ సిఐడి కోర్టు ఆదేశాలను కొట్టేసింది.

## కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా 3లో



గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతిని చదువుతున్న ఆర్థికమంత్రి బుగ్గన

# స్నూప్‌గేడ్ స్కాంలో సిసోడియా సిబిఐ కేసు నమోదు

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత మనీశ్ సిసోడియాపై మరో కేసు నమోదైంది. ఢిల్లీ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై సిబిఐ ఆయనపై కేసు నమోదు చేసింది. చట్టవ్యతిరేకంగా ఫీడ్‌బ్యాక్ యూనిట్‌ను రూపొందించడం, అమలు చేయడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.36లక్షల నష్టం వాటిల్లిందని సిబిఐ అభియోగాలు మోపింది. ఢిల్లీలో 2015లో ఆప్ తొలిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎఫ్‌బియూ యూనిట్‌ను ప్రారంభించిన విషయం విదితమే. ఢిల్లీ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో అవకతవకలకు సంబంధించి మనీశ్ సిసోడియాతో పాటు విజిలెన్స్ సెక్రటరీగా ఉన్న ఐఆర్ఎస్ అధికారి సుకేశ్ కుమార్ జైన్, ముఖ్యమంత్రికి ప్రత్యేక సలహాదారుగా ఉన్న రిటైర్డ్ సిఐఎస్ఎఫ్ డిఐజి రాకేశ్ కుమార్ సిన్హాపైనా సిబిఐ అభియోగాలు మోపింది. ఎఫ్‌బియుకు రాకేశ్ సిన్హా జాయింట్ డైరెక్టర్‌గా ఉన్నారు. వీరితో పాటు ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ సంయుక్త ఉపడైరెక్టర్ ప్రదీప్ కుమార్ పంజ్ లతో పాటు ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లో పనిచేస్తోన్న సతీష్ క్షేత్రపాల్, గోపాల్ మోహన్‌లపైనా కేసు నమోదయింది. ఇక ఢిల్లీ మద్యం కుంభకోణంలో మనీశ్ సిసోడియాను సిబిఐ ఇదివరకే అరెస్టు చేసింది. దాంట్లో జైలుకు వెళ్లిన ఆయన్ను ఇటీవల ఈడీ అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్న విషయం విదితమే. సిబిఐ నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ప్రకారంచూస్తే నేరపూరిత కుట్ర, ప్రభుత్వ ఆస్తుల దుర్వినియోగం, ప్రభుత్వ ఉద్యోగిగా నమ్మకం వమ్ముచేయడం, మోసం లక్ష్యంగా ఫోర్జరీ, ఫోర్జరీ పత్రాలను అసలు పత్రాలుగా చూపించడం వంటివాటితోపాటు ఖాతాల్లో అవకతవకలు, ప్రభుత్వ ఉద్యోగికి నేరపూరిత ప్రవర్తన అన్న సెక్షన్లపై కేసులునమోదుచేసింది. ఫీడ్‌బ్యాక్ యూనిట్‌ను ఆప్‌ప్రభుత్వం 2015లో ఏర్పాటుచేసింది. రాజకీయ నిఘా సమాచారం సేకరించడం, గూఢచర్యం చేసేందుకు ఈ విభాగం ఏర్పాటయింది. ఢిల్లీప్రభుత్వ పరిధిలో అవినీతిని కట్టడిచేసేందుకు ఈ ఫీడ్‌బ్యాక్ యూనిట్‌లు పనిచేస్తాయి. 2016లో ఏర్పాటయిన ఎఫ్బీయు ఒక కోటి రూపాయలు గూఢచర్య సేవల వ్యయంకోసం కేటాయించిందని సిబిఐ ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచింది. ఈ ప్రాజెక్టుకు కేటాయించిననిదులను కూడా దుర్వినియోగంచేసిందని ఆరోపణలున్నాయి. ఫిబ్రవరి 17వ తేదీనే హోంమంత్రిత్వ శాఖ సిబిఐకు ఎఫ్ఐఆర్‌నమోదుచేసేందుకు అనుమతినిచ్చింది.

# నవరత్నాల సంక్షేమ పద్దు

≫ మంచి జరగాలనే తమ నేత వైఎస్ జగన్మోహనరెడ్డి స్పూర్తితో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమంతో పాటు సమగ్రాభివృద్దే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం జనరంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టామన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మొత్తం రూ2లక్షల 79వేల 279 కోట్లతో వార్షిక బడ్జెటను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో ప్రవేశపెట్టారు, రెవెన్యూ వ్యయం రూ.2,28,540 కోట్లుగా చూపించారు. మూలధన వ్యయం రూ.31,061 కోట్లు, రెవెన్యూలోటు రూ.22,316 కోట్లు, జీఎస్డీపీలో రెవెన్యూలోటు 3.77శాతం, ద్రవ్యలోటు కింద 1,5శాతం చూపించారు. 2023 బడ్జెట్ కేటాయింపుల్లో ఆర్థికశాఖకు రూ.72,424 కోట్లు కేటాయించింది. వైద్యఆరోగ్యశాఖకు రూ.15,882 కోట్లు, వ్యవసాయరంగానికి రూ.11,589 కోట్లు, పశు సంవర్ధకశాఖకు రూ.1787 కోట్లు కేటాయించారు. సెకండరీ విద్యకు రూ.29,690 కోట్లు కేటాయించారు. బీసీ సంక్షేమశాఖకు రూ.23,509 కోట్లు, పర్యావరణానికి రూ.685 కోట్లు, జీఏడీకి రూ.1418కోట్లు, హోంశాఖకు రూ.8206 కోట్లు కేటాయింపు, గృహనిర్మాణ శాఖకు రూ.6292 కోట్లు, గ్రామ, వార్డు సచివాలయాలకు రూ.3858కోట్లు, నీటి పారుదల రంగానికి రూ.11,908 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం రూ.2602 కోట్లు, మౌలిక వసతులు, పెట్టుబడులు రూ.1295 కోట్లు, కార్మిక శాఖకు రూ.796 కోట్లు, ఐటి శాఖకు రూ.215 కోట్లు, న్యాయశాఖకు రూ.1058 కోట్లు కేటాయింపు చేసారు. పట్టణాభివృద్ధికి రూ.9381 కోట్లు కేటాయించారు. నగదు బదిలీ పథకాలకు రూ.54వేల కోట్లు, ఇంధనశాఖకు రూ.6546 కోట్లు కేటాయింపు చేసారు. అగ్రవర్ణ పేదల సంక్షేమానికి రూ.11,085 కోట్లు, సివిల్ సప్లై రూ.3725 కోట్లు, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ రూ.1.6 కోట్లు, ప్రణాళిక రూ.809 కోట్లు, రెవెన్యూకూ రూ.5380కోట్లు, రియల్‌టైం గవర్నన్స్ రూ.73కోట్లు, స్కిల్ డెవలప్‌మెంట్‌కు రూ.1167 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంలో మంత్రి బుగ్గన వివరణను ఇస్తూ ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ శాఖకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.

రాష్ట్ర స్థాయిలో నైపుణ్య విశ్వవిద్యాలయం, జిల్లా స్థాయిలో నైపుణ్యాభివృద్ధి సంస్థలు, 175 నియోజకవర్గాల్లో 192 నైపుణ్య కళాశాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. మైనార్టీ సంక్షేమానికి రూ.2240కోట్లు కేటాయింపు చేసారు. అగ్రవర్ణపేదల సంక్షేమానికి రూ.11,085 కోట్లు, అమ్మఒడికి రూ.6,500కోట్లు, వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ.21,434.72 కోట్లు, వైఎస్సార్ రైతు భరోసా రూ.4,020 కోట్లు ,మొత్తంగా డీబీటీ స్కీంలకు రూ.54,228.36కోట్లు, ధర స్థిరీకరణ నిధి కింద రూ.3000కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణ రూ.1,212కోట్లు. జగనన్న వసతికు రూ.2,200 కోట్లు, వైఎస్సార్ పీఎం బీమా యోజన రూ.1600 కోట్లు, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రూ.1000కోట్లు, రైతులకు వడ్డీలేని రుణాలు రూ.500కోట్లు, వైఎస్సార్ కాపు నేస్తం రూ.550కోట్లు, జగనన్న చేదోడు రూ.350 కోట్లు. వైఎస్సార్ వాహన మిత్ర రూ.275 కోట్లు, వైఎస్సాఆర్ నేతన్న నేస్తం రూ.200కోట్లు, వైఎస్సార్ మత్స్యకార భరోసాకు రూ.125 కోట్లు కేటాయించారు. సాంఘిక సంక్షేమం కోసం రూ.3851 కోట్లు యూత్ టూరిజం రూ.291 కోట్లు, డీబీటీ స్కీమ్‌లకు రూ.54,228.36 కోట్లు కేటాయించామన్నారు.

పెన్షన్లు రూ.21,434 కోట్లు, రైతు భరోసాకు రూ.4020 కోట్లు, వైఎస్సార్ పీఎమ్ బీమా యోజనకు రూ.700కోట్లు, డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలు రూ.300 కోట్లు ,వడ్డీలేని రుణాలకు రూ.500కోట్లు కేటాయించారు. వాహనమిత్రకు రూ.275 కోట్లు కేటాయించారు. మత్స్యకారులకు డీజీల్ సబ్సిడీ రూ.50కోట్లు కేటాయించారు. ఈబీసీ నేస్తం కింద రూ.610కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తు రూ.200కోట్లు, వైఎస్సార్ కల్యాణమస్తుకు రూ.200కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద రూ.6700 కోట్లు, వైఎస్సార్ చేయూతకు రూ.5000 కోట్లు, అమ్మఒడికి రూ.6500 కోట్లు, ఎస్సీ కార్పోరేషన్ రూ.8384.93కోట్లు, ఎస్టీ కార్పోరేషన్ రూ.2428 కోట్లు, ఈబీసీ కార్పోరేషన్ రూ.6165 కోట్లు, కాపు కార్పోరేషన్ రూ.4887 కోట్లు, క్రిస్టియన్ కార్పోరేషన్ రూ.115.03 కోట్లు, బ్రాహ్మణ కార్పోరేషన్ రూ.346,78 కోట్లు కేటాయింపు చేసారు. ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000 కోట్లుకు స్థిరంగా ఉండే విధంగా నిధుల కేటాయింపు, వ్యవసాయం యాంత్రీకరణకు రూ.1,212 కోట్లు విద్యా, ఆరోగ్యం కుటుంబ సంక్షేమం కోసం రూ.15,882 కోట్లు, మనబడినాడు, నేడు కింద రూ.3500 కోట్లు కేటాయించారు.

జగనన్న పాఠశాల కానుక కింద రూ.560కోట్లు కేటాయించారు. పంచాయతీ గ్రామీణాభివృద్ధికి రూ.15,873 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధికి రూ.9,381 కోట్లు కేటాయించారు. యువజన అభివృద్ధి, పర్యాటకం, సాంస్కృతిక శాఖ రూ.1,291 కోట్లు, షెడ్యూల్ కులాల కాంపొనెంట్ కోసం రూ.20,005కోట్లు, షెడ్యూల్ తెగల కంపోనెంట కోసం రూ.6,929 కోట్లు, వెనుబడిన తరగతుల కాంపొనెంట్ కోసం రూ.38,605 కోట్లు కేటాయించారు. మైనార్టీల సంక్షేమం కోసం రూ.4,202 కోట్లు, పేదలందరికి ఇళ్ళ కోసం 5,600 కోట్లు, పరిశ్రమలు, వాణిజ్యం రూ.2,602 కోట్లు, రోడ్లు, భవనాల శాఖకు రూ.9,118 కోట్లు, నీటివనరుల అభివృద్ధికి(ఇరిగేషన్) రూ.11,908 కోట్లు, పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ రూ.685 కోట్లు, ఎనర్జీకి రూ.6456 కోట్లు, గ్రామ, వార్డు సచివాలయ శాఖకి 3,858 కోట్లు, గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రూ.532కోట్లు, కేటాయించారు. "మీరు విజయం, విపత్తులు కలిగిన సందర్భాలను ఒకేలా చూడగలిగితే, జనసమూహం మధ మాట్లాడుతున్నప్పుడు కుడా మీ ఔన్నత్యం చెక్కు చెదరదు, మీరు రాజుల మధ్య నడిచేటప్పుడు కుడా సామాన్యుడి చేతిని విడువరు, మీరు ప్రతి ఒక్కరి హృదయాలలో ఎప్పటికి నిలిచి ఉంటారు" రుడ్యార్డ్ కిప్లింగ్ అన్న వాక్యాలు సీఎం జగన్ నిజమైన వ్యక్తిత్వాన్ని చూపిస్తున్నాయన్నారు. సీఎం జగన్ మార్గ దర్శనంలో రాష్ట్రం ముందుకు సాగుతుందన్నారు. 'ఒక దీపం ఉంటే వందల దీపాలను వెలిగిస్తుందన్నారు. జగన్ అందరి ప్రయోజనాన్ని ఆశిస్తారన్నారు.



పొట్టి శ్రీరాముల చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# అమరజీవి త్యాగం చిరస్మరణీయం: సిఎం జగన్

## అమరజీవి పొట్టి శ్రీరాములకు ఘన నివాళులర్పించిన జగన్

**విజయవాడ. మార్చి 16, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరజీవి పొట్టి శ్రీరాములు తాగ్యం అనుక్షణం సంస్మరణీయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి శ్లాఘించారు. తెలుగు ప్రజల కోసం తన ప్రాణాన్ని అర్పించిన గొప్పవ్యక్తి పొట్టిశ్రీరాములన్నారు. ఆయన తాగ్యం అందరికి స్పూర్తిదాయకం కావాలన్నారు. ఆయన తన కార్యాలయ ప్రాంగణంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిఎం జగన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగువారి కోసం ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన ఒక స్థిర సంకల్పంతో తన జీవితాన్ని పణంగా పెట్టారన్నారు.

త్యాగధనుల ఆశయాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వం పరిపాలనను నిర్వహిస్తుందన్నారు. నవరత్నాలు తదితర పథకాలతో ప్రజల కలలు నేరవేస్తుందన్నారు. గ్రామీణ స్వరాజ్య స్థాపనలో భాగంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. తమ ప్రభుత్వం గాంధేయ విధానాలతో ముందుకు సాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోను పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి, వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడుతూ ప్రసంగించారు.

# 6 రాష్ట్రాలకు కరోనా హెచ్చరిక

**న్యూఢిల్లీ, మార్చి 16:** దేశంలోని ఆరు రాష్ట్రాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండటంతో ఆరాష్ట్రాలను కేంద్ర ఆరోగ్యశాఖ అప్రమత్తంచేసింది. వైరస్ హటాత్తుగాపెరుగుతుండటంపై చర్యలుచేపట్టాలని ఆదేశాలు జారీచేసింది మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలు వైరస్ కట్టడి ప్రణాళికలు వేగవంతంచేయాలని, పరీక్షలు, చికిత్స, కేసుల గుర్తింపు, వ్యాక్సినేషన్ ముమ్మరంచేయాలని సూచించింది. స్థానికంగా ఈ వైరస్ మరింతప్రభలే అవకాశం ఉన్నందున తక్షణ చర్యలుప్రారంభించాలని సూచించింది. దేశవ్యాప్తంగా నాలుగు నెలల తర్వాత మొదటిసారి 700 కేసులు గడచిన 24 గంటల్లోనమోదయ్యాయి. దీనితో క్రియాశీలకేసులు ఇపుడు 4623కి పెరిగాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. గత ఏడాది ఇదేరోజు నవంబరులో 734 కేసులునమోదయ్యాయి. వైరస్ విస్తరించకుండా తక్షణ కట్టడి కార్యాచరణ అమలుచేయాలని సూచించింది. క్షేత్రస్థాయినుంచి కట్టడి కార్యాచరణ వేగవంతం కావాలని కొవిడ్19 ప్రమాణాలను విధిగా పాటించేలాచూడాలని సూచించింది. ఆరోగ్యకార్యదర్శి రాజేష్ భూషన్ ఈమేరకు రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలకు లేఖలురాసారు. కొవిడ్‌పరీక్షలను వేగవంతంచేయాలని కోరింది. ప్రస్తుతం మొత్తంకేసుల్లో క్రియాశీలకేసులు 0.01శాతంగా ఉన్నాయి. జాతీయ స్థాయిలో కొవిడ్ రికవరీరేటు 98.80శాతంగా ఉంది. అయినా కూడా ఆరు రాష్ట్రాల్లో మళ్లీ విజృంభిస్తుండటంపై జాగ్రత్తలుతీసుకోవాలనికోరింది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 285976
2nd Prize Rs.7000/- 33419
3rd Prize Rs.3500/-
45298 47616 55146 56820 63558
75412 84237 85763 93813 96006
4th Prize Rs.200/-
0135 0863 1361 2596 4880 5494 6042
6491 9736 9927
5th Prize Rs.100/-
0136 2383 3151 4440 4954 5341 6825
9063 9486 9979
6th Prize Rs.50/-
0014 1152 2636 4274 5226 7254 9234
0109 1195 2703 4286 5617 7287 9408
0140 1347 2707 4289 5691 7334 9473
0197 1450 2799 4319 5710 7533 9567
0245 1455 3062 4378 5922 7545 9625
0324 1505 3120 4679 5951 7561 9777
0480 1511 3203 4710 5984 7692 9849
0566 1532 3420 4792 6097 7821 9866
0624 1710 3508 4826 6156 7951 9884
0668 1819 3530 4949 6279 8472 9945
0744 2270 3780 4963 6284 8478
0767 2281 4128 4976 6334 8646
0801 2378 4155 4980 6388 8910
1011 2413 4165 5188 6465 9174
1110 2630 4217 5210 6523 9183

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 512657
2nd Prize Rs.7000/- 86968
3rd Prize Rs.3500/-
01406 19514 25787 33536 45322
45563 47374 69203 70663 98013
4th Prize Rs.200/-
0125 1142 2108 3022 4497 5344 6323
6738 7408 9499
5th Prize Rs.100/-
1476 1858 2184 2267 2340 3328 4660
6169 7630 8000
6th Prize Rs.50/-
0075 1194 2136 3532 5309 8130 9383
0208 1251 2256 3546 5560 8225 9476
0233 1271 2336 3761 5586 8408 9587
0675 1282 2563 3898 5763 8458 9649
0772 1422 2743 3960 5784 8514 9790
0891 1449 2766 4027 5885 8601 9835
1038 1561 2836 4119 5954 8726 9848
1045 1672 2873 4374 6361 8764 9904
1072 1804 2882 4385 6644 8783 9945
1085 1822 2922 4415 6715 8842 9971
1089 1844 2983 4515 7013 8975
1101 1890 3020 4519 7297 9024
1111 1926 3109 4657 7432 9136
1130 2042 3424 4724 7531 9140
1136 2083 3513 5178 7597 9188

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 136428
2nd Prize Rs.7000/- 39310
3rd Prize Rs.3500/-
01009 11603 32014 41804 44682
50298 59684 65996 86602 92377
4th Prize Rs.200/-
1046 1070 3757 4057 5466 6287 6513
7614 7759 8630
5th Prize Rs.100/-
0081 0476 0939 1686 2183 4293 4570
5360 7342 9014
6th Prize Rs.50/-
0041 1220 2197 3695 5881 7480 9227
0170 1287 2391 3788 5886 7551 9232
0289 1454 2652 3996 6008 7621 9359
0302 1486 2690 4029 6093 7634 9416
0338 1525 2775 4036 6097 7700 9512
0393 1806 2820 4094 6118 8020 9550
0618 1810 2945 4332 6424 8382 9765
0702 1833 3036 4751 6516 8446 9798
0837 1841 3138 4906 6807 8469 9845
0941 1920 3416 5280 6816 8784 9898
0967 2033 3424 5338 6860 8798
1001 2070 3500 5382 6999 8816
1028 2072 3566 5392 7004 9011
1038 2107 3567 5568 7258 9021
1140 2148 3570 5604 7478 9060

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 539692
2nd Prize Rs.7000/- 14731
3rd Prize Rs.3500/-
01947 02796 08080 26594 39926
45571 80557 86216 88808 94357
4th Prize Rs.200/-
2125 2769 3700 3881 4343 4807 4852
6412 7194 8234
5th Prize Rs.100/-
0254 0493 0979 1485 2379 2577 3763
5032 7061 9520
6th Prize Rs.50/-
0041 1630 2957 4514 5810 7962 9269
0077 1655 3044 4546 5925 8291 9308
0344 1682 3092 4634 6057 8298 9350
0439 1693 3275 4722 6153 8310 9402
0500 1716 3402 4748 6365 8376 9476
0517 1902 3405 4830 6388 8402 9624
0641 2231 3446 4933 6825 8440 9703
0841 2337 3497 4936 6836 8589 9715
0990 2411 3515 5002 6942 8707 9912
1137 2460 3814 5046 7083 8874 9933
1210 2478 3831 5388 7098 9033
1261 2539 4124 5481 7272 9164
1265 2751 4287 5689 7289 9175
1344 2787 4295 5732 7583 9182
1435 2860 4315 5794 7742 9188

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 891845
2nd Prize Rs.7000/- 97340
3rd Prize Rs.3500/-
10472 17992 20570 27395 30238
40531 41292 86634 87978 98032
4th Prize Rs.200/-
1370 1526 3637 3880 4470 8039 8169
8643 9481 9737
5th Prize Rs.100/-
2471 2935 3887 6027 6073 6214 6387
8127 8149 9733
6th Prize Rs.50/-
0084 1364 3010 4350 5700 6810 9386
0270 1397 3046 4548 5780 6960 9421
0280 1547 3102 4981 5790 6982 9425
0319 1617 3145 4983 6063 7086 9492
0355 1838 3154 5045 6109 7124 9588
0429 1884 3158 5066 6116 7177 9779
0448 2025 3264 5138 6130 7205 9921
0542 2123 3415 5207 6186 7460 9947
0578 2578 3518 5225 6295 7545 9949
0614 2610 3661 5339 6328 7648 9955
0778 2638 3932 5401 6414 8370
0815 2717 4199 5430 6609 8439
1105 2792 4213 5650 6756 8641
1146 2888 4220 5657 6766 9082
1262 3008 4302 5689 6784 9140

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 157964
2nd Prize Rs.7000/- 66498
3rd Prize Rs.3500/-
12445 30660 32245 33322 43491
55174 55461 69652 76789 91849
4th Prize Rs.200/-
0180 2267 5574 5710 6958 7381 7557
8595 8617 9460
5th Prize Rs.100/-
0689 1303 4855 4992 5434 5696 6925
7325 9559 9849
6th Prize Rs.50/-
0129 2238 3532 5022 6415 7930 9000
0301 2447 3535 5086 6509 7952 9408
0303 2498 3707 5348 6603 8018 9506
0340 2617 3773 5432 6653 8212 9527
0472 2621 3775 5476 6702 8241 9581
0569 2775 4013 5657 6704 8256 9587
0704 2807 4062 5714 6750 8519 9606
0738 3061 4125 5770 6888 8559 9759
1113 3095 4339 5975 7162 8582 9824
1302 3114 4381 5980 7179 8618 9897
1628 3199 4406 6031 7208 8746
1736 3222 4426 6058 7228 8749
1781 3263 4524 6212 7291 8764
1795 3426 4647 6312 7547 8786
2149 3464 4921 6337 7555 8945

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 425831
2nd Prize Rs.7000/- 96676
3rd Prize Rs.3500/-
18020 29848 41630 49863 51639
63590 70426 72364 88533 98688
4th Prize Rs.200/-
0413 0486 2220 3002 3071 3166 3452
4061 5559 9446
5th Prize Rs.100/-
1692 3387 3652 3696 3893 6606 7937
8283 9497 9908
6th Prize Rs.50/-
0001 1605 3237 4546 5862 7024 8836
0170 1613 3332 4575 6061 7302 8853
0281 1631 3333 4778 6070 7308 8870
0478 1662 3491 4817 6223 7792 9215
0508 1765 3507 4932 6278 7813 9218
0707 1788 3662 5099 6323 7903 9423
0840 2174 3716 5198 6367 7986 9536
0865 2188 3772 5228 6454 8014 9805
0898 2245 3822 5242 6496 8053 9858
0935 2263 4002 5298 6671 8220 9897
0944 2326 4109 5420 6681 8545
1193 2936 4212 5553 6720 8627
1455 3084 4348 5587 6769 8651
1476 3159 4399 5689 6955 8671
1581 3190 4538 5744 6986 8784

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 988364
2nd Prize Rs.7000/- 06936
3rd Prize Rs.3500/-
00160 01070 04461 07630 31944
74058 78111 85674 86614 95978
4th Prize Rs.200/-
0395 1897 4274 4451 4640 5026 5133
5937 5995 6673
5th Prize Rs.100/-
0130 0874 3823 3954 4539 4952 5323
6736 9621 9823
6th Prize Rs.50/-
0091 1877 3653 4998 6615 7523 8809
0196 1972 3700 5053 6652 7639 8922
0217 2124 3701 5193 6719 7839 9177
0436 2220 3722 5392 6948 8008 9357
0456 2268 3833 5413 7022 8292 9416
0628 2286 3899 5425 7037 8334 9495
0724 2473 3911 5587 7069 8356 9695
0953 2499 3912 5690 7149 8359 9746
1231 2509 3933 5816 7193 8484 9913
1247 2595 3938 5856 7194 8595 9952
1287 3078 3970 5916 7284 8623
1321 3217 4589 6115 7387 8645
1405 3235 4623 6173 7397 8714
1476 3395 4744 6394 7405 8783
1487 3475 4762 6599 7509 8808

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 128705
2nd Prize Rs.7000/- 68316
3rd Prize Rs.3500/-
20951 31934 40933 58212 70814
73805 76103 79946 86338 89579
4th Prize Rs.200/-
0452 1340 2927 4200 5772 6126 7352
7400 7597 8861
5th Prize Rs.100/-
1454 1480 1549 4804 5006 5016 7235
9304 9757 9895
6th Prize Rs.50/-
0069 1838 3060 4119 5249 7341 8745
0166 2221 3132 4183 5257 7554 8775
0175 2347 3143 4313 5338 7800 8907
0219 2441 3315 4322 5575 7839 8981
0443 2508 3331 4444 5674 7865 9004
0538 2557 3398 4462 6034 7880 9134
0550 2595 3489 4677 6140 7965 9363
0699 2613 3572 4750 6209 8028 9402
0896 2723 3712 4917 6264 8034 9440
1116 2757 3779 4950 6392 8217 9584
1319 2813 3780 5085 6444 8284
1343 2834 3840 5128 6523 8431
1489 2865 3894 5135 6980 8495
1492 2990 3897 5153 7220 8522
1829 3055 4030 5240 7299 8561

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 332849
2nd Prize Rs.7000/- 38136
3rd Prize Rs.3500/-
06746 17640 27153 32167 32411
39724 52070 53151 69478 86540
4th Prize Rs.200/-
0086 0229 0914 0959 1347 2393 3086
4263 5259 7398
5th Prize Rs.100/-
1197 1951 2341 2751 4138 4150 5346
7568 7603 7896
6th Prize Rs.50/-
0180 1625 3078 5005 6392 8232 9352
0208 1889 3083 5223 6461 8479 9373
0237 2078 3187 5395 6665 8563 9440
0369 2195 3309 5471 6901 8596 9496
0414 2216 3324 5514 7039 8600 9525
0441 2225 3801 5679 7142 8617 9611
0453 2366 4103 5688 7156 8637 9644
0550 2430 4135 5844 7330 8684 9665
0846 2472 4304 5938 7347 8738 9677
0889 2526 4519 5940 7431 8776 9713
1040 2534 4583 5973 7858 8937
1209 2763 4937 5985 7861 9091
1251 2972 4952 6101 7883 9132
1284 2986 4990 6313 8076 9152
1310 3071 4995 6385 8135 9211

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 276783
2nd Prize Rs.7000/- 87321
3rd Prize Rs.3500/-
14760 24796 25506 35759 46977
53472 53681 64126 84579 95632
4th Prize Rs.200/-
0068 0235 2188 2511 3098 6047 7499
7572 7861 8177
5th Prize Rs.100/-
1187 1203 3253 5105 5729 6794 6860
8235 8388 8471
6th Prize Rs.50/-
0048 1954 2792 5443 6208 7941 9152
0336 1963 2869 5462 6234 7958 9356
0385 1989 2991 5637 6251 7960 9601
0595 2016 3122 5739 6270 8431 9658
0668 2109 3621 5784 6502 8458 9669
0771 2131 3945 5795 6690 8487 9675
1123 2172 4289 5902 6921 8501 9692
1196 2252 4357 5907 6950 8534 9832
1361 2389 4503 5922 6972 8553 9840
1492 2489 4763 5933 7005 8575 9875
1497 2574 4916 5957 7439 8596
1621 2611 4964 5986 7559 8674
1787 2673 5047 6112 7615 8849
1886 2677 5247 6136 7640 8881
1931 2766 5274 6141 7761 8916

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 564862
2nd Prize Rs.7000/- 19575
3rd Prize Rs.3500/-
29565 35890 36572 46248 52342
58729 73404 83427 83531 97640
4th Prize Rs.200/-
0199 4453 4482 6953 8060 9522 9546
9645 9698 9983
5th Prize Rs.100/-
0939 1087 2815 2956 3693 4708 5854
7371 8213 9536
6th Prize Rs.50/-
0045 1416 2891 4442 6164 7844 9162
0228 1645 3106 4528 6197 7864 9203
0287 1649 3116 4531 6280 8038 9300
0289 1727 3174 4710 6291 8083 9415
0456 1990 3229 4972 6444 8227 9418
0736 2069 3317 4988 6548 8413 9464
0771 2073 3328 5025 7120 8506 9475
0834 2160 3711 5099 7134 8530 9510
0855 2274 3792 5454 7171 8605 9735
0971 2317 3815 5689 7308 8650 9873
1086 2501 4031 5815 7523 8878
1114 2673 4168 5837 7574 8951
1146 2690 4239 5879 7678 9050
1176 2711 4328 6013 7681 9094
1320 2828 4340 6115 7841 9101

# లక్షల్లో నకిలీ నోట్లు

≫ ఎటపాక యస్.ఐ.ల ఆధ్వర్యంలో నకిలీ నోట్ల చెలమణి ముఠాపై దృష్టిసారించారని. బుధవారం రాత్రి వి.ఆర్.పురం మండలం రేఖపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో దాడులు చేసి 9 మంది ఆదుపులోకి తీసుకున్నారని, వారిని విచారించటంతో మొత్తం వ్యవహారం బయటపడిందిని తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో పొదిలి మురళి, జంగం శ్రీనివాస్, కతారి సామ్రాజ్యం, గౌడుగోళ్ల కిరణ్‌కుమార్, వేముల పుల్లారావు, కొనకాళ్ల చిట్టిబాబు, పొదిలి శ్రీనివాస్, పాకనాటి నాగేశ్వరరావు, పసుపులేటి ఉమేష్‌చంద్రలు ఉన్నారు. వారి వద్ద నుంచి నకిలీ నోట్లతో పాటు నోట్ల తయారికి వాడుతున్న క్వాలీజెన్స్ సోడియం థైసోలేట్ ద్రావణం, ఐయోడిన్, ఎప్సన్ కలర్ ప్రింటర్, కెనాన్ బ్లాక్ ప్రింటర్, సిపియు, మోనిటర్, ల్యామినేటర్, బండిల్స్, స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 9 మంది నిందితులపై దుర్గి, మాచర్ల, విస్సన్నపేట, జంగారెడ్డిగూడెం, చేబ్రోలు, అశ్వరావుపేట వంటి ప్రాంతాల్లో కేసులు ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందని, ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కొంత మేర నకిలీ నోట్లు చెలమణి ఆయ్యాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యస్.పి.కోరారు. ఈ సందర్భంగా దొంగనోట్ల కేసును ఛేదించటంలో కీలకపాత్ర వహించిన సిఐ గజేంద్రకుమార్ ఎటపాక, యస్.ఐ పార్ధసారధి ఎటపాక, యస్.ఐ. దుర్గాప్రసాద్ వి.ఆర్.పురం, యస్.ఐ.వెంకటేష్ కునవరం, వారిసిబ్బంది విక్టర్‌బాబు, జయచంద్ర, రామాజంనేయులు, వెంకటేశ్వర రాజు, రవి, నిర్మలకుమార్, యస్.వి.ప్రసాద్, చినబాబు, వెంకటరత్నం, పియస్‌డి శ్రీనివాస్, శ్రీనుబాబు, దుర్గారావు, రామకృష్ణ, సూర్యకుమార్, నజీర్, వీరబాబులను యస్‌పి అభినందించారు. ఈ సమావేశంలో ఓయస్‌డి రంపచోడవరం కృష్ణకాంత్, చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాగుకు సమృద్ధిగా నిధులు

≫ విధానం తీసుకుని వచ్చామన్నారు. చిరు ధాన్యాల సాగు హెక్టారుకు రూ.6వేల ప్రోత్సహకం అందిస్తామన్నారు. రాష్ట్రంలో పట్టుపరిశ్రమ ప్రగతి పథంలో ఉందన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. రైతు భరోసా కింద ఇప్పటి వరకు రూ.6940 కోట్లు, ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 1.61 లక్షల మంది రైతులకు లబ్ది చేకూర్చుతామన్నారు. మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి రూ.513,74కోట్లు కేటాయిస్తామన్నారు. సహకారశాఖకు సంబంధించి రూ.233,71 కోట్లు, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు అభివృద్ధికి రూ.100కోట్లు, ఆహర పరిశ్రమలు ప్రోత్సహకాలకు రూ.146.41 కోట్లు. ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.286,41 కోట్లు కేటాయించామన్నారు. ఆచార్య ఎన్జీరంగా వర్శిటీకి రూ.472.57 కోట్లు, వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.102.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ మత్స్యవర్శిటీ రూ.27,45కోట్లు, వెంకటేశ్వర పశువైద్య వర్శటీకి రూ.138.50కోట్లు, వైఎస్సార్ పశునష్టం పరిహారం కోసం రూ.150 కోట్లు, పశువుల వ్యాధి నిరోధక టీకాలకు రూ.42.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. గత రెండేళ్ళుగా వ్యవసాయ, అనుబంధరంగాల్లో జాతీయాభివృద్ధి రేటుకన్నా మన రాష్ట్ర వృద్ధి రేటు అధికమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామన్నారు. 2021-22లో జాతీయ స్థాయిలో 10శాతం వృద్ధి ఉందన్నారు, రాష్ట్రం 13.07 శాతం వృద్ధి సాధించిందన్నారు. అదే విధంగా 2022-23లో జాతీయ స్థాయిలో 11.2శాతం వృద్ధి నమోదు, రాష్ట్ర వృద్ధి రేటు 13,18 శాతం నమోదైందన్నారు. ప్రస్తుత ధరల ఆధారంగా ఈ వృద్ధి రేటును లెక్కించినట్లు తెలిపారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన ఈ 44నెలల కాలంలో రైతు పక్షపాతిగా చిరునవ్వుతో వ్యవసాయ, ఇతర అనుబంధ రంగాల కోసం 1,54లక్షల కోట్లు ఖర్చుచేసిన విషయాన్ని ప్రకటిస్తామన్నారు. రైతు భరోసా-పీఎం కిసాన్ కోసం 27062.09 కోట్లు, సున్నా వడ్డీ పంట రుణాల కోసం రూ.1442.66 కోట్లు, ఉచిత పంటల భీమా కోసం రూ.6684.84 కోట్లు పంట నష్టపరిహారంగా రూ.1911.81 కోట్ల విలువగల యంత్ర పరికరాలతో వైఎస్సాఆర్ యంత్ర సేవా పథకంలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు ఏర్పాటుకు రూ.240,67 కోట్లు రాయితీ, ఉచిత వ్యవసాయ విద్యుత్తు రాయితీ, పగటి పూట 9గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు అందించేందుకు ఫీడర్ల సామర్ధ్యం పెంపునకు, గత ప్రభుత్వ విద్యుత్తు బకాయిలతో సహా రూ.53,645 కోట్లు ఇప్పటి వరకు చెల్లించిందన్నారు. రైతు సహా గ్రామీణ ప్రజలంతా సంతోషంగా ఉండాలంటే వ్యవసాయాన్ని ఒక విశాల దృక్పధం, కార్యచరణతో అభివృద్ధి చేయాల్సిన ఉందని ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాధన్ అన్నారు. దాన్ని పూర్తిగా అవగతం చేసుకొని ఆ దిశగా ముఖ్యమంత్రి జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. ఆర్‌బికెలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేస్తామన్నారు. కర్షకదేవాలయాలైన ఆర్‌బికెలు 10,778 కేంద్రాలకుగాను 172 అర్బన్, 363 గ్రామీణ సొంత భవనాలు మొత్తం 535 సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 10,243 కేంద్రాలు శాశ్వత భవనాలు నిర్మాణానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు మంజూరయ్యాయన్నారు, 2022-23 సంవత్సరానికి మన దేశం తరపున ఎఫ్ఏ ఛాంపియన్ అవార్డుకు రైతు భరోసా కేంద్రాలు నామినేట్ చేయబడ్డాయన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల ప్రగతిలో రైతు భరోసా కేంద్రాలు ఒక మేలిమలపు అన్నారు. ఆర్‌బికె ఛానల ,రైతు భరోసా మాస పత్రిక పనిచేస్తున్నాయన్నారు. రైతు భరోసా కేంద్రాలకు రూ.41,55 కోట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. మన ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే రాష్ట్రంలో ఆహర ధాన్యాలు ఉత్పత్తి ఎన్నడు లేనంతగా రికార్డు స్థాయిలో 175 లక్షళ మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ఇక 2021-22 సంవత్సరంలో గులాబ్ తుఫాను, నవంబర్ 2021 అధిక వర్షాలు వచ్చినా కుడా ఆహర ధాన్యాల ఉత్పత్తి 155 లక్షల మెట్రిక్ టన్నులు నమోదైందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి 169 లక్షల మెట్రిక్ టన్నులు ఆహర ధాన్యాలు దిగుబడులు వస్తాయన అంచనా వేసామన్నారు. వ్యవసాయరంగానికి అధిక ప్రయోజనం కల్పిస్తామన్నారు.

## వారం - వర్జ్యం

17-3-2023 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
దశమి ఉ.10-47; ఉత్తరాషాఢ రా.12-05
వర్జ్యం ఉ.09-11 ల 10-40
తిరిగి వర్జ్యం రా.03-48 ల 05-17
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. ప్రయాణ సూచన.

**వృషభం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**మిథునం:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్య సమస్యలు.

**కర్కాటకం:** ముఖ్యమైన పనుల్లో ఆటంకాలు. సామాన్య ధన లాభం.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను కలుస్తారు.

**కన్య:** ఊహించని వార్తలు వింటారు. ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. సంతానాభివృద్ధి గురించి చేసే ఆలోచనలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** కుటుంబంలో మనస్పర్థలుంటాయి. వాహన యోగం. ఆలోచనలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**కుంభం:** గృహ లాభం. ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు సామాన్యం. ఉన్నతాధికారులను కలుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వార్షిక బడ్జెట్‌ను ఆమోదించిన కేబినెట్



వార్షిక బడ్జెట్ దస్త్రాన్ని సిఎం జగన్‌కు అందిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** వార్షిక బడ్జెట్‌ను రాష్ట్ర మంత్రిమండలి ఏకగ్రీవంగా ఆమోదించింది. గురువారం శాసన సభాలో బడ్జెట్‌ను సమర్పించడానికి ముందు ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

## సిఎం జగన్‌కు బడ్జెట్ ప్రతులను అందజేసిన ఆర్థిక మంత్రి బుగ్గన

సచివాలయం రెండో బ్లాక్‌లోని ఆయన కార్యాలయంలో ఆర్థిక ప్రణాళికపత్రులను ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం బుగ్గన సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి చాంబర్‌కు వెళ్లి బడ్జెట్ దస్త్రాన్ని సమర్పించారు. ఆ వెంటనే జరిగిన మంత్రి మండలి ఏకగ్రీవంగా ఆమోదించింది .మంత్రి ఆమోదం తరువాత ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ శాసనసభలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు కదిలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లోడుతూ పేద ప్రజలకు,బలహీన వర్గాలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చినట్లు వెల్లడించారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. పరిపాలన పరమైన మార్పులు చేసిన వాటికి కేటాయింపులు చేసినట్లు చెప్పారు. పథకాలను బలోపేతం చేసి మరింత మందికి అవకాశమిచ్చేలా కేటాయింపులు జరిపామన్నారు. నవరత్నాలను ప్రతి బింబించేలా బడ్జెటన్ తీర్చిదిద్దినట్లు తెలిపారు.వృధా,దుబారా, ఆర్భాటపు వ్యయాలకు తావు లేకుండా అందరి సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధిని సమ్మిళితం చేస్తూ ఆయా రంగాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసామన్నారు.అమ్మఒడి, వైఎస్సార్ రైతు భరోసా ,పేదల గృహిలతో పాటు వ్యవసాయం. సాగునీరు విద్య, వైద్యరంగాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారు. వైఎస్సా ఆర్ కల్యాణమస్తు, వైఎస్సార్ షాదీ పథకాలకు తగినన్ని కేటాయింపులు చేసామన్నారు. గ్రామ,వార్డు సచివాలయాలు, వలంటీర్లు వ్యవస్థకు బడ్టెట్‌లో తగిన కేటాయింపులు ఉండనున్నాయ న్నారు. ప్రధానంగగ ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయింపులు చేస్తున్నామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ ఉప ప్రణాళికలను ప్రత్యేక్షంగా రూపొందించామన్నారు.

## మహిళా సాధికారతకు ప్రాధాన్యత : మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల సాధికారత కోసం పాటుపడుతుందని బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ స్పష్టం చేసారు. ప్రభుత్వం మహిళల సాధికారత కోసం పాటుపడు తుందని మంత్రి వెల్లడిస్తూ మహిళల సర్వోత ముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఇందు కోసం బడ్జెట్‌లోకేటాయింపులు జరిపినట్లు తెలిపారు. డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాల కోసం రూ.1000 కోట్లు కేటాయించామని బుగ్గన తెలిపారు. వైఎస్సా ఆర్ కల్యాణమస్తు పథకానికి రూ.200 కోట్లు ,అమ్మ ఒడి పథకానికి రూ.6500 కోట్లు కేటాయింపులు జరిపినట్లు తెలిపారు.ఈ సందర్భంలో ఆయన " మహిళలు స్పూర్తి ప్రదాతలు, తమ అనుభవాలను జీవిత పాఠాలుగా మలిచే మణిసూసలు, మహిళలు ప్రకృతికి మరో రూపాలు, మహిళలు మహిలో నడయాడే ఆదిపరాశక్తులు అంటూ మంత్రి చదివి విన్పించారు.దీనిపై మహిళల నుంచి సభలో స్పందన రాకపోవడంతో మంత్రి వారివేపు చూస్తు ' ఏమ్మా మరో వినిపించనా;" అని అడిగారు.

దీంతో మహిళా ఎంఎల్‌ఏలు స్పందిం చప్పట్లు కొడుతూ బిగ్గర నినాదాలు చేస్తుండగా మంత్రి బుగ్గన కవితను మరోసారి చదివారు. ఈ క్రమంలో మహిళల కోసం బడ్జెట్‌లో జరినిర కేటాయింపులు కొన్నింటిని మంత్రి చదివి విన్పించారు,సభలో అంతకు ముందు ప్రశ్నోత్తరాల సమయంలో టీడీపీ ఎంఎల్ఏ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అడిగిన ప్రశ్నకు స్పీకరు తరువాత అవకాశం ఇస్తానని తెలిపారు.ఇది విస్తారంగా చర్చించాల్సిన అంశమని మంత్రితో బదులిస్తా మన్నారు. ఈ విషయాన్ని బుగ్గన ప్రస్తావిస్తూ గోరంట్ల ఉంటే బాగుండదన్నారు. చేనేతకు ప్రభుత్వ కేటాయింపులు వివరించారు.

ఉత్తరాంధ్ర ఇరిగేషన్ అభివృద్ధి కేటాయింపులపై ప్రశ్నించిన అచ్చెన్ననాయుడు ఉండ ఉంటే బాగుండేదని ఆర్థిక మంత్రి వ్యాఖ్యానించారు. బడ్జెట్‌లో కేటాయింపులపై వివరించకుండా,బడ్టెట్‌ను చదవకుండానే టిడిపి సభ్యులు సభ నుంచి వెళ్లి పోవడాన్ని మంత్రి తప్పుపట్టారు.

## కెనడాలో 700 మంది భారతీయ విద్యార్థులకు బహిష్కరణ గండం!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఉన్నత విద్యను అభ్యసించేందుకు భారత్ నుంచి విదేశాలకు వెళుతోన్న వారి సంఖ్య ప్రతిఏటా పెరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో కెనడా విద్యా సంస్థల్లో అడ్మిషన్ కోసం ఇచ్చిన ఆఫర్ లెటర్లలో కొన్ని తప్పుడువి ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. దీంతో సదరు విద్యార్థులకు కెనడియన్ బార్డర్ సెక్యురిటీ ఏజెన్సీ డిపార్టేషన్ లెటర్లు కూడా అందించినట్లు సమాచారం. ఇలా సుమారు 700 మంది భారతీయ విద్యార్థులు కెనడా నుంచి బహిష్కరణ గండాన్ని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీలో సిఎంకు ఘనస్వాగతం

**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం ఢిల్లీ విచ్చేసిన నేపథ్యంలో ఆయనకు ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వైఎస్సార్సీపీ ఎంపీలు, ఎంపీ విజయసాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలతో జగన్ భేటీ కానున్నారు. విశాఖ నుంచి పాలనపై సమాచారం ఇచ్చే అవకాశం ఉందని, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వాళ్లు గొడవకే వచ్చారు.. బైటకు పంపేయండి: సిఎం జగన్

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్ శాసనసభలో తీవ్ర ఆవేశాన్ని ప్రదర్శించారు. టిడపి సభ్యులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సభకు వాళ్లు గొడవ కోసమే వచ్చారు.ముందు వెంటనే బయటకు(క్లియర్ చేయండి) పంపించండని స్పీకరును కోరారు.ఏపీలో బడ్జెట్ సమావేశం మూడవ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెడుతూ బడ్జెట్ రూపకల్పనలో సహకరించిన రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. "పలికెడిది భాగవతమట,పలికించెడివాడు రామ భద్రుంట' అంటూ బమ్మెర పోతన రచించిన పద్యాన్ని ఉటంకించి శాసనసభలో 2023-24 ప్రవేశపెడతానికి ఉపక్రమించారు.ఒక శతాబ్దం కితం గురుదేవ్ రవీంద్రనాద్ ఠాగూర్ రాసిన " నిరంతర కార్యదీక్ష, విశాల దృక్పథంతో మదిని మార్గదర్శనం చేసేలా, ఆ స్వేచ్ఛగా విహరించలా నా దేశాన్ని జాగృతం చేయండి తండ్రీ" అనే సందేశాన్ని ప్రస్తావించారు. ఈ దశలో ఒక్కసారిగా టిడిపి పక్ష శాసనసభ్యులు ఆయన ప్రసంగించకుండా నినాదాలు చేసారు.బడ్జెట్ అంతా బూటకమంటూ నినాదాలు చేసారు.

ముందు బడ్జెట్ చదవనివ్వండి,తరువాత సూచనలు ఇవ్వండని బుగ్గన వారికి విజ్ఞప్తి చేసారు.ఈ క్రమంలో సిఎం జగన్ టిడిపి సభ్యుల ప్రవర్తనపై మండిపడ్డారు.వాళ్లకు చెబితే వినరని,ముందుగా పథకం ప్రకారం అల్లరి చేయడానికి వచ్చారని వ్యాఖ్యానించారు. ముందు వాళ్లను క్లియర్ చేయక పోతే బడ్టెట్‌లోని అంశాలను ప్రజల్లోకి వెళ్లనివ్వరన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు బడ్జెట్‌ను చూస్తున్నారు.

ప్రభుత్వం మనసంక్షేమానికి ఏమీచేస్తుందో తెలుసుకోవాలనుకుంటున్నారు.టిడిపి వాళ్లకు ప్రజలు శాసనసభా సమావేశం చూస్తే ఎక్కడ సంక్షేమం గురించి వాళ్లకు తెలుస్తుందని భయం అన్నారు. అందుకే ప్రసంగాన్ని చూడనివ్వరు,విననివ్వరని వ్యాఖ్యానించారు.వారిని బయటకు పంపే దిశలో చర్యలు తీసుకోవాలని శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన,స్పీకరును కోరారు.

## కౌన్సిల్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా

**సచివాలయం, మార్చి16, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి మండలి గురువారం ఉదయం పది గంటలకు ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన సమావేశం కాగానే 2023-24 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను ఉపముఖ్యమంత్రి అంజాద్ భాషా షేక్ బేపారి ప్రవేశపెట్టేందుకు అనుమతించిన వెంటనే రానున్న ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌గా రూ.2,79,279 కోట్లు రూపాయలుగా రెవెన్యూ అంచనా వ్యయం రూ.2,28,530 కోట్లు, మూలధన వ్యయం అంచనా రూ.31,061 కోట్లు, రెవెన్యూ లోటుగా రూ.22,316 కోట్లు, ద్రవ్యలోటుగా రూ.54,587 కోట్లుగా అంచనా వేశారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో రెవెన్యూ లోటు 3.77 శాతం, ద్రవ్యలోటు 1.54 శాతంగా ఉంటుందని అంచనా వేశారు. అంశాల వారీఞ బడ్జెట్ ప్రతిపాదన వివరాలు.. వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రూ.4,020 కోట్లు, మిగిలి పోయిన 7578 రైతు భరోసా కేంద్రాల నిర్మాణానికి రూ.40.66 కోట్లు కేటాయింపు ప్రతిపాదించారు. వైఎస్ఆర్ వ్యవసాయ ఉత్పత్తుల పరీక్షా కేంద్రాల కోసం 36..39 కోట్లు ప్రతిపాదించారు. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా పథకం కోసం రూజ1600 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంత రుణాల కోసం రూ.500 కోట్లు, వ్యవసాయ మార్కెటింగ్, ధరల స్థిరీకరణ నిధి కోసం రూ.3000 కోట్లు, వ్యవసాయ యాంత్రీకరణ కోసం రూ.1212 కోట్లు మొత్తాన్ని ప్రతిపాదించారు. వైఎస్ఆర్ పశు బీమా పథకాన్ని మరింత విస్తరించేందుకు, వైఎస్ఆర్ పశు ఆరోగ్య సేవా కోసం 154 నియోజకవర్గ స్థాయి జంతు వ్యాధుల నిర్ధారణ కేంద్రాలు మంజూరుకు ప్రతిపాదించారు. వైఎస్ఆర్ మత్స్యకార భరోసా పథకం కింద ఇచ్చే ఆర్థిక సహాయం రూ.4 వేల నుంచి రూ.10 వేలకు పెంచామని, ఆక్వారైతులకు విద్యుత్ పన్నును యూనిట్ 6.89 పైసల నుంచి 1.50 పైసలకు తగ్గించడం జరిగిందన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేసేందుకు రూజ3725 కోట్లు, శిశు సంక్షేమం మహిళా సాధికారత దిశగా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వెఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాలు, ఆరోగ్య సంరక్షణ, పోషకాహార పథకంలో భాగంగా కుటుంబ వైద్యుల కార్యక్రమం అమలు, వెస్సార్ ఆరోగ్య ఆసరా, జగనన్న గోరు మద్దు తదితర పథకాల కోసం రూ.15,882 కోట్లు కేటాయింపు ప్రతిపాదించారు. జగనన్న పాలవెల్లువ ప్రాజెక్ట అమలుతో పాల నాణ్యత మేరకు లీటరుకు రూ.5 నుంచీ రూ.20 వరకు పాడి రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. 4వ విడత వైఎస్సార్ ఆసరా పథకం కోసం రూ.6700 కోట్లు వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కోసం రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. ఇదిలా ఉంటూ టీడీపీ సభ్యులు మండలిలో బడ్జెట్ ప్రసంగం జరుగుతుండగా నిరసన తెలపడంతో ఛైర్మన్ మోషేన్ రాజు వారి తీరును ఖండించారు. దీంతో టిడిపి సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

## రహదారులు,భవనాల శాఖకు రూ.9119 కోట్లు



బడ్జెట్ దస్త్రంతో శాసనసభకు వెళ్తున్న మంత్రి బుగ్గన

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి 2023-24 ఆర్థిక ప్రణాళికలో రహదారులు భవనాలు శాఖకు రూ.9119 కోట్లును కేటాయించారు.శాసనసభలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్టెట్‌లో ఈ విషయాన్ని వివరించారు.రాష్ట్రంలో రహదార వ్యవస్థలో పెనుమార్పులను ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. ప్రణాళికయుతంగా రోడ్ల రహదారుల నిర్మాణంతో పాటుగా, ఒక నిర్దిష్ట లక్ష్యంతో ప్రభుత్వం రోడ్లను నిర్మిస్తుందన్నారు.గ్రామాల నుంచి మండల కేంద్రాలకు వెళ్లే రహదారులను డంబ్లింగ్ చేస్తున్నట్లు తెలిపారు.జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాలు దారులను విస్తరించినట్లు తెలిపారు.గ్రామాల్లోని రహదారులన్నింటికి మరమ్మత్తులు చేయిస్తున్నట్లు తెలిపారు.జాతీయ రహదారులకు అనుసంధానింపూ చేస్తూ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు.పలు చోట్ల రహదారులకు మరమ్మత్తులు చేయించినట్లు తెలిపారు.రహదారి వ్యవస్థ మెరుగుపర్చాలనే లక్ష్యంతో భారీగా నిధులను కేటాయించినట్లు తెలిపారు.పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌కు రూ.1,67 కోట్లు ,ప్రణాళిక లకు రూ.809 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.యువజన పర్యాటక శాఖక రూ.291కోట్లు కేటాయించినట్లు వివరించారు.ప్రజా ప్రయోజితశాఖలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. పర్యాటక శాఖను అభివృద్ది పరిచే దిశలో చర్యలు తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో స్థూల వృద్ది బాగుందన్నారు. ఆంధ్రప్రదేశ్ వృద్ధి రేటు చాలా బాగుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచే దిశలో బడ్జెట్ ఉందన్నారు.ఏపీ శాసనసభలో నేరుగా పూర్తి స్థాయి బడ్టెటను బుగ్గన రాజేంద్రనాథ్ వరుసగా నాలుగవ సారి ప్రవేశపెట్టారు.కోవిడ్ సమయంలో బడ్జెట్ ఆర్డినెన్స్‌ను అమలు చేసినా, ఆ తరువాత పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.నేటి బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ముందు తన కార్యాలయంలో వేదపండితుల సమక్షంలో బడ్టెటకు ఆయన పూజలు చేయించి, సీఎం జగన్‌ను కలుసుకున్నారు.

## గంజాయి స్మగ్లింగ్‌పై పోలీసులు ఉక్కుపాదం

### కారు సహా 24 కేజీల గంజాయి స్వాధీనం

**రేణిగుంట, మార్చి 16 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట అర్బన్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి 70 వేల విలువ చేసే 24 కేజీల గంజాయిని కారుతో సహా స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని గురువారం రిమాండ్‌కు పంపారు. జిల్లా ఎస్పీ పరమేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు రేణిగుంట డీఎస్పీ రామచంద్ర పర్యవేక్షణలో రేణిగుంట అర్బన్ సీఐ సుబ్బారెడ్డి నేతృత్వంలో పోలీసులు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న స్మగ్లర్లు ఆట కట్టించారు. గంజాయి స్మగ్లర్ల కదలికలపై గట్టి నిఘా ఉంచి బుధవారం రేణిగుంట రమణ విలాస్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా టీఎన్ 02 బీడీ 0538 నంబరు గల కారు వేగంగా వస్తూ పోలీసులు చూసి అకస్మాత్తుగా నిలిచిపోయింది. అనుమానం వచ్చిన పోలీసులు కారు వద్దకు పరుగులు తీశారు. అందులో ఉన్న ఇద్దరు పారిపోగా రేణిగుంట ఏఎస్ఆర్ కాలనీకి చెందిన కుమార్ అనే వ్యక్తి పట్టుబడ్డాడు. కారులో తనిఖీ చేయగా సుమారు 19 కేజీల గంజాయి లభించింది. అతన్ని అదుపులోతీసుకుని కారుతో సహా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కుమార్‌ను విచారించగా తీగ లాగితే డొంక కదలింది అన్నట్లు గంజాయి స్మగ్లింగ్ విషయం బయట పడిందని డీఎస్పీ రామచంద్ర విలేకరుల సమావేశంలో తెలిపారు.

కారు దిగి పారిపోయిన వారిలో మండలంలోని కుర్రకాల్వ లోక ఉన్నాడన్నారు. మండలంలోని అంకమ్మ నాయుడు మిట్ట వద్ద గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులు ఉన్నారని కుమార్ తెలపడంతో పోలీసులు హుటాహుటిన అక్కడ చేరుకున్నారు. గంజాయి స్మగ్లింగ్‌తో సంబంధం ఉన్న పురుషోత్తమన్ మణికంఠ, రాజు, పెరుమాళ్ శివ, కన్నన్‌లను అదుపులోకి తీసుకోగా తిరుపతి సమీపంలోని ఓటేరుకు చెందిన వంశీ పారిపోయాడు. అదుపులోకి తీసుకున్న వ్యక్తులనుంచి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో మొత్తం 70 వేల రూపాయల విలువ గల 24 కేజీల గంజాయిని లభించింది. వీరంతా విశాఖపట్నంలో గంజాయి కొని తమిళనాడు చెన్నైలోని కొంత మంది గంజాయి వ్యాపారులకు సరఫరా చేస్తున్నట్లు డీఎస్పీ రామచంద్ర విలేకరులకు తెలియజేశారు.

పరారీలో ఉన్న నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. పారిపోయిన వారినేకాక గంజాయి వ్యాపారం వెనుక ఉన్న సూత్రధారులను త్వరలో అరెస్టు చేస్తామన్నారు. గంజాయి అక్రమ రవాణా చేసి యువత భవిష్యత్‌ను నాశనం చేస్తున్న వారిని ఉపేక్షింపమన్నారు. రెండు అంతకు మించి కేసులు నమోదైన వారిపై పీడీ యాక్టు పెడతామని ఈ సందర్భంగా అన్నారు. గంజాయి అమ్మడమే కాదు కొనడం సేవించడం నేరమన్నారు. అలాంటి వారిని ఇప్పటి వరకు 30 మందిని గుర్తించామన్నారు. తగిన సాక్షాధారాలతో న్యాయస్థానం ముందు హాజరు పరుస్తామన్నారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలను రిమాండ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్‌లో చాకచక్యంగా వ్యవమరించిన సీఐ సుబ్బారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, సిబ్బంది సోమశేఖర్, రాజశేఖర్, బారూష, మణి, శీను, సురేష్‌లను అభినందిస్తూ వీరికి రివార్డుల కోసం ఎస్పీకి సిఫార్సు చేస్తామన్నారు.

## బడ్జెట్‌లో సెకండరీ విద్యకు రూ.29,690 కోట్లు : మంత్రి బొత్స

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందని విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు.అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఇందుకు నిదర్శనం బడ్జెట్‌లో సెకండరీ విద్యకు రూ.29,690 కోట్లు కేటాయించడమన్నారు. రాష్ట్రంలో విద్యాప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యా సంస్కరణలో కీలక అంశంగా డిజిటల్ లెర్నింగ్‌ను అందు బాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రూ.690కోట్లుకుపైగా విలువ చేసే 5.20లక్షల ట్యాబ్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు.జగనన్న విద్యాకాను కింద ద్విభాషా పాఠ్య పుస్తకాలు, ఇంగ్లీషు ల్యాబ్‌లను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.2020-2 విద్యా సంవత్సరం పాఠ్యంశాలను సంస్కరించామన్నారు.జాతీయ విద్యా విధానం ముసాయిదాను అమలు చేస్తున్నామన్నారు. జగనన్న గోరుముద్ద ద్వారా 43.20లక్షల మందికి విద్యార్థులకు లబ్ది లబిస్తోందన్నారు.జగనన్న గోరు ముద్దతో 43,26 లక్షల మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుందన్నారు.నాడు,నేడు కార్యక్రమంలో రూ.3669 కోట్లతో మొదటి విడుతలో 15717 స్కూళ్ళ ఆదునీకరణ చేసామన్నారు. ఫేజ్-2లో రూ.8345 కోట్లతో 2235 స్కూళ్ళ ఆధునీకరణ జరిగిందన్నారు. రూ.9,900 కోట్లతో 44లక్షల మంది తల్లులకు అమ్మఒడి అందజేసినట్లు చెప్పారు. ఏటా రూ.15వేలు ఒక్కో లబ్దిదారుకి అమ్మ ఒడి ద్వారా లబ్ది పొందారన్నారు.

రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు.అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇప్పుడు పాఠశాలల్లో వాచ్‌మెన్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామనా న్నరు,విద్యారంగంలో దేశంలోనే అ గ్రగామి రాష్ట్రంగా ఏపీ ఉంచాలన్నది మన లక్ష్యం అన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్దిదారులకే నగదు అందిస్తున్నామనా న్నరు. రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,ఉన్నత విద్యకు అత్యధికంగా తాము ప్రాధాన్యమిస్తున్నామన్నారు.పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులో ఉంచుతామన్నారు.

## నీటిపారుదల రంగానికి బడ్జెట్‌లో రూ.11,908 కోట్లు

**విజయవాడ,మార్చి16,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ అసెంబ్లీలో గురువారం ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన 2023-24 ఆర్థిక ప్రణాళికలో జలవనరుల శాఖ(ఇరిగేషన్)కు రూ.11,908 కోట్లు నిధులు కేటాయించారు.ఈ సందర్భంగా మం త్రి బుగ్గన పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు.ఇప్పటికే దయాఫ్రం వాల్‌కు సంబంధించి సాంకేతిక నిపుణుల ఆదేశాలకు అనుగుణంగా పనులు ప్రారంభమయ్యాయన్నారు.అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టును అందుబాటులోకి తీసుకుని రావాలన్నది సీఎం జగన్ లక్ష్యమన్నారు.ఆయన ఆదేశాలకు అనుగుణంగా ఏ ప్రాజెక్టులయితే పూర్తి చేస్తామని చెప్పామో వాటిని పూర్తి చేసి తీరుతామనా న్నరు.భారీగానే నిధులనుమ ఈ ప్రాజెక్టుల కోసం కేటాయించామన్నారు.పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు,రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు,ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని తెలిపారు.

జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టులలో 14 ప్రాజక్టులు పూర యినట్లు తెలిపారు.రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయన్నారు,.రాబోయే నాలుగు ఏళ్ళలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.

పోలవరం నిర్మాణం పనులు వేగంగానే జరుగుతున్నాయని పునరుద్ఘాటించారు. ప్రధాన డ్యాం పనులతో పాటు,కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాయలసీమ సాగునీటి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామన్నారు.తమ నాలుగేళ్ళ కాలంలో కరువు పరిస్థితులు ఉత్పన్న కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు.

## ఎస్‌పి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళసభ్యుడు

**చింతూరు మార్చి 16 ప్రభాతవార్త:** జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ ఎదుట మావోయిస్టు దళసభ్యుడు మడకం బామన్ లొంగిపోయినట్టు పోలీసులు తెలిపారు.విలేఖరుల సమావేశంలో యస్.పి.మాట్లాడుతూ పరివర్తన కార్యక్రమము ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మార్పు వస్తుందని,స్ఫూర్తి కార్యక్రమం ద్వారా గిరిజన యువతి యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.మావోయిస్టు సిద్ధాంతాలకు విసుగుచెంది భామన్ లొంగిపోయాడని, సుకుమా జిల్లా గాదెరాస్ పోలీసు స్టేషన్ పరిధిలోని మరోకి పంచాయితీ పరిధిలోని గాదెమ్ గ్రామానికి చెందిన వాడని,2015లో మావోయిస్టు దళంలో చేరాడని, మలగేర్ యల్ఓయస్, యస్‌జెడ్‌సియం, మలగేర్ యస్‌జియస్,కట్టే కల్యాణ్ యల్‌జియస్‌లో పనిచేశాడని,303 తుపాకి కలిగి ఉండేవాడని,చాలా సార్లు కాల్పుల ఘటల్లో పాల్గొన్నాడని,వ్యక్తి గతంగా జనజీవన స్రవంతి కలవాలని లొంగిపోయాడని, అతనికి రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో ఒయస్‌డి కృష్ణకాంత్,ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ విజయవంతం, రోగి మృతి అన్నట్లుగా బడ్జెట్: టిడిపి నేతలు

**విజయవాడ,మార్చి 16,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీలో ప్రభుత్వం రూ.2.79 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టినా రాష్ట్రంలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బడ్జెట్‌లో వాస్తవాలు లేవన్నారు.ఈ విషయాన్నే అడిగితే తెలుగుదేశం సభ్యులను సస్పెండ్ చేశారని మండిపడ్డారు. ఆర్థిక ప్రణాళిక పత్రాలు చదివిన తరువాతనే మంత్రిని నిలదీసామన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ప్రవేశ పెట్టితన చిట్టచివరి బడ్జెట్ కూడ మోసపూరితమేనన్నారు. ఘనంగా కేటాయింపులు చూపుతూ ఖర్చు మాత్రం భూతద్దంలో వెతికినా కనిపించని విధంగా ఉన్న గత బడ్జెట్‌ల నుండి గుణపాఠాలు నేర్చుకోలేదన్నారు. శస్త్ర చికిత్స విజయవంతం... రోగి మృతి అన్నట్లుగా బడ్జెట్‌ను రూపొందించారని ఆయన ఎద్దేవా చేశారు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.66 to 68/TO/DB/EE/R&B/TKL/2022-23, తేది: 14.03.2023
R&B డివిజన్ టెక్కలిలో రూ.6.55 లక్షలతో అత్యవసర రోడ్ మరమ్మతు 3 పనులకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుతున్నాయి. ఆన్‌లైన్‌లో బిడ్స్ జారీ చేయు తేది: 18.03.2023 ఉ.10.00 గం. నుండి 25.03.2023 మ.3.00 గం. వరకు. బిడ్స్ దాఖలుకు చివరి తేది: 18.03.2023 ఉ.10.00 గం. నుండి 25.03.2023 మ.3.30 గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరుచుట: 25.03.2023 సా.4.00 గం. ప్రైస్ బిడ్ తెరుచు తేది: 27.03.2023 ఉ.11.00 గం. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.apeprocurement.gov.in చూడవచ్చును.
DIPR.No.8087/CL/Advt/1/1/2022-23, తేది: 16.03.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (R&B) డివిజన్, టెక్కలి

VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
e-AUCTION NOTICE
Rc. No.24/2022/F1/Plots Dt. 14-03-2023
The VMRDA, Visakhapatnam is proposed to sell the following plots available in various layouts of VMRDA to the public, on "as is where is basis" and applications are invited through GOAP e-auction portal : (https://konugolu.ap.gov.in) as detailed below :

| For 21 Plots | Registration from 17-03-2023 to 27-03-2023 | Auction date 29-03-2023 |
|---|---|---|

For more details visit at VMRDA website : www.vmrda.gov.in / Email : e.auctionvmrda@gmail.com / (Help desk Konugolu portal) 08645-246370/71/72/73/74, VMRDA, Contact details : 9989999479, land line No. 0891-2755554
Sd/-Metropolitan Commissioner, VMRDA

17-3Pg4 :Layout 1 3/17/23 1:00 AM Page 1



పదిమందికి మన గురించి మనమే చెప్పుకోవలసిన స్థితిలో ఉన్నామంటే మనం సాధించింది ఏమీ లేదన్నమాట.

-గ్రెగరీలెక్

# పెరుగుతున్న పేదరికం!


ధనిక, పేదల మధ్య వ్యత్యాసాలు తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా ఎంతో కృషి చేస్తున్నామని, ఆ లక్ష్యంతో లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నారు. దేశంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎవరు ప్రధాన మంత్రులు అయినా, మరెవరు రాష్ట్రాల అధినేతలైనా అందరి ధ్యేయం పేదరిక నిర్మూలనవైపే నడుస్తున్నట్లు కన్పిస్తుంటుంది. చేతల్లో కూడా కొంతమేరకు పథకాలు ప్రవేశ పెట్టి లక్ష్య సాధన కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి పేదరిక నిర్మూలన కొరకు ఎన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి ఉంటారో లెక్కలకే అందకపోవచ్చు. కానీ ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని కోట్లు ఖర్చుపెట్టినా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. భారతదేశ సంపద మొత్తంలో యాభైఎనిమిది శాతంపైగా కేవలం వేళ్లతో లెక్కబెట్టగలిగే గుప్పెడు మంది చేతుల్లో చిక్కుకు పోయినట్లు ఆర్థిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కన్పిస్తున్నది. భారత్‌లో ఆదాయ సంపదపరంగా అసమానతలు తీవ్రంగా ఉన్నాయని ఇటీవల పారిస్‌లో జరిగిన అసమానతల అధ్యయన సంస్థ (వరల్డ్ ఇనీక్వాలిటీ ల్యాబ్) 2022 నివేదిక స్పష్టం చేసింది. భారత్‌లో ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు కూడా ఈ వ్యత్యాసాన్ని పెంచాయేమోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. 2021 భారత్‌లో అగ్రశ్రేణిలోని పదిశాతం జాతీయ ఆదాయంలో యాభైఏడు శాతాన్ని, వారిలోనూ అత్యున్నత స్థాయిలోనూ ఒకశాతం 22 శాతాన్ని దక్కించుకున్నది. దిగువశ్రేణిలోని యాభై శాతం కేవలం పదమూడు శాతానికే పరిమితమయింది. కేవలం కొంతమంది సంపన్నులు, అత్యధిక పేదలతో భారత్ అసమానతలలో అగ్రగామిగా నిలుస్తున్నదని ఆ నివేదిక స్పష్టం చేస్తున్నది. 1980 నుంచి భారత్‌లో చేపట్టిన ఆర్థిక సంస్కరణలే ఈ పరిస్థితికి కారణమని అభిప్రాయపడింది. 1980తో పోలిస్తే భారత్‌లో ప్రైవేట్ వ్యక్తుల సంపద రెట్టింపు అయింది. భారత్‌లో కుటుంబ సగటు సంపద తొమ్మిది లక్షల ఎనభై మూడువేలు కాగా చైనాతో పోలిస్తే అదిసగానికి కంటే తక్కువే. మధ్యతరగతి కుటుంబాల సగటు సంపద ఏడు లక్షల ఇరవైమూడు వేలుకాగా, దిగువ స్థాయిలో ఉన్న యాభైశాతం మంది సగటు సంపద కేవలం అరవైఆరు వేలు మాత్రమే. ఇటీవల కాలంలో చైనాలో ప్రైవేట్ వ్యక్తుల సంపద ఊహించని విధంగా పెరగడంతో దాన్ని సరిదిద్దడానికి ఆ దేశ ప్రభుత్వం అవినీతిపై వ్యాపార గుత్తాధిపత్యంపై దాదాపు యుద్ధమే ప్రకటించింది. వియత్నం, బ్రెజిల్, ఇండోనేషియా, తదితర దేశాల్లో పేదల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుంటే భారత్‌లో ఇందుకు విరుద్ధంగా పెరిగిపోతున్నది. అసలు ప్రపంచం మొత్తంలోనూ పేదలు ముప్పై శాతంపైగా భారత్‌లో ఉన్నారనేది ఎన్నో నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్, ఆఫ్రికా దేశాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాల్‌గా ఈ పేదరికం తయారవుతున్నది. 1930లో ఆదాయపరంగా అత్యున్నత స్థాయిలో ఉన్న ఒక్కశాతం సంపన్నులు దేశం మొత్తం ప్రజల ఆదాయంలో ఇరవైఒకశాతాన్ని చేజిక్కించుకొన్నారు. 1980 ఆరం భానికి ఈవాటా ఆరుశాతం తగ్గినా మళ్లీ 2014నాటికి ఇరవైరెండు శాతానికి పెరిగింది. ప్రపంచంలో ఆదాయ పరంగా ఇంత పెద్దస్థాయిలో అసమానతలు ఉండడం, భారత్ తర్వాత దక్షిణాఫ్రికా, బ్రెజిల్ దేశాల్లోనే. పేదరిక నిర్మూలనకు పొరుగు దేశాలు అవలంబించి లక్ష్యాన్ని సాధిస్తున్న పద్ధతులను, విధానాలను, అనుసరించాల్సిన సమయం ఆసన్నమైందనే చెప్పొచ్చు. పారిశ్రామిక ఉత్పత్తి రంగంలో పొరుగునున్న చైనా సాధించిన ప్రగతి నుంచి అనేక పాఠాలు భారత్ నేర్చుకోవాలి. వ్యవసాయాభివృద్ధి, గ్రామాల్లో వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పన, మౌలిక వసతులతోపాటు మానవ వనరుల అభివృద్ధికి పెట్టిన పెట్టుబడులు లాంటి అంశాల్లో చైనా అనుసరిస్తున్న పద్ధతులను దృష్టిలో ఉంచుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా గ్రామీణప్రాంతంలో జీవనోపాధి కల్పించగలిగితే పేదరికం, ఆదాయ అసమానతలను కొంత మేరకు అయినా తగ్గించ వచ్చు. భారతదేశంలో దాదాపు అరవై శాతం వరకు వ్యవసాయమే జీవనాధారం కల్పిస్తున్నది. ఆరంగం అనుబంధ వృత్తి వ్యాపారాల్లో ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించే అవకాశం ఉంది. ఐదేళ్లలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ప్రకటించిన పాలక పెద్దలు గడువు దాటిపోయినా, ఆదాయం రెట్టింపు సంగతి దేవుడెరుగు ఖర్చులు, పెట్టుబడి రెట్టింపును దాటిపోయాయి. ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా, మరెన్ని పథకాలు ప్రవేశపెట్టినా, రైతులకు గిట్టుబాటు ధర అనేది ప్రధానాంశం. పెట్టిన పెట్టుబడికి తగినట్లు వ్యవసాయంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటుధర రాకపోతే వ్యవసాయమే ప్రయోజనం లేకుండాపోతున్నది. రైతులకు వ్యవసాయంలో ఆదాయం రానంతకాలం పేదరికాన్ని దేశం నుంచి పారద్రోలడం అనేది ఆచరణసాధ్యం కాదనే విషయాన్ని వ్యవసాయరంగ నిపుణులే ఆమోదిస్తున్నారు. పేదరికం పెరగడానికి అనారోగ్యం, మహిళలకు ఉద్యోగాల్లో సరైన వాటా లేకపోవడం లాంటి కారణాలు ఎన్నో ఉన్నాయి. పేదరికం దానంతటఅదే పోతుందనుకుంటే అది ఒకభ్రమ మాత్రమే. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూలించడం సాధ్యపడుతుందనేది ఎన్నో దేశాలు రుజువు చేశాయి. ఏదిఏమైనా పేదరిక నిర్మూలనకు త్రికరణశుద్ధిగా అన్ని కోణాల్లో పోరాటం చేయాల్సిన తరుణమిది.

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి తనలోని ఒక్క దురలవాటును రూపుమాపుకోగలిగితే ఎంత నికృష్టుడైనా క్రమంగా ఉత్తముడవుతాడు.



బెంజమిన్ ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు

### విద్యార్థినులకు ప్రత్యేక బస్సులు

డేస్కాలర్లుగా ప్రతిరోజు కళాశాలకు వెళ్లి చదువుకొనే విద్యార్థినులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రత్యేక బస్సులు నడపాలని టిఎస్ఆర్టీసీ నిర్ణయించడం హర్షణీయం. నిత్యం జంట నగరాల్లో వేలాది మంది విద్యార్థినులు ఆర్టీసీ సిటీ బస్సులలో ప్రయాణిస్తున్నారు. ఈ నిర్ణయంతో వీరికిరక్షణతోపాటు చదువుకునేందుకు ప్రోత్సాహం కలుగనుంది. ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ బస్సులను ప్రత్యేకంగా నడపనున్నారు. రెగ్యులర్ బస్సులలో సీట్లు దొరకక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక బస్సులలో వారు సౌకర్యవంతంగా ప్రయాణించగలరు. ప్రస్తుతం కళాశాలలు సొంతంగా ఏర్పాటు చేసుకున్న బస్సులలో ప్రయాణించడానికి నెలకు రూ.4వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ భారం మోయడం పేద విద్యార్థులకు భారంగా ఉంది. ఈ బస్సులు నడపడంతో ఆర్టీసీకి కూడా స్థిరమైన ఆదాయం సమకూరుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### జనం చెవిలో పువ్వులు?

తాజాగా ముఖ్యమంత్రి జులై నుండి విశాఖ నుంచి పాలన అంటూ మరో వాయిదా ప్రకటన చేశారు. అందుకు కావలసిన చట్టం లేదు. ఒక జి.ఓ లేదు. గవర్నర్ ప్రసంగంలో ఆ ఊసే లేదు. ఇప్పటికే కోర్టు తీర్పు స్పష్టంగా ఉంటే తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించే కుయుక్తి, గారడీ మాయ మాటలు తప్పితే ఇందులో నిజం లేదు. మాటల్లో నిజాయితీలేదు. చేతల్లోచిత్తశుద్ధిలేదు. ప్రతిపథకంలోదోపిడీ, వంచన, బటన్ నొక్కుడు, అరచేతిలో వైకుంఠంతప్పితే ప్రజలకు చేసిన మేలుశూన్యం. విశ్వసనీయత లేని ప్రగల్భాలతో ముఖ్యమంత్రి పదవికి విలువ లేకుండా చేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### రీకాల్ చేసే చట్టం చేయాలి

ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి నాయకులను రీకాల్ చేసే విధానాన్ని అమలు చేయాలి. నాయకున్ని రాజ్యాంగ బద్ధంగా ఎన్నుకున్నాక ఆ వ్యక్తి ఐదు సంవత్సరాల పాటు ఏం చేసినా చెల్లుతుంది అనేలా ఉంది. ఇది వ్యవస్థలో ఒక తప్పు జరుగుతుంది అదేంటంటే మంచైనా, చెడైనా నాయకున్ని ప్రశ్నించే హక్కు కూడా మనకు ఉండదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించే నాయకుని అడిగే హక్కు ఉన్న చోట మాత్రమే దోపిడీవ్యవస్థ తగ్గుతుంది. ప్రజలకు హామీలు ఇవ్వడమే కాదు వాటిని అమలు చేసే బాధ్యత కూడా పాలకులదే.

-గడ్డం వేణు, భూపాలపల్లిజిల్లా

### మీ నిజాయితీ ప్రశ్నార్థకం?

మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండవల్లి అరుణ్‌కుమార్ మార్గదర్శి సంస్థలోఏవేవో అవకతవకలు జరిగాయంటూ మరల మీడియా ముందుకు వస్తున్నారు. గతంలో మార్గదర్శి సంస్థపై చేసిన ఫిర్యాదు సందర్భంలో ప్రజల ఆస్తులకు కాపలా కుక్కని అన్నారు. నిజానికి మార్గదర్శిసంస్థ ప్రజల డబ్బు ఎగ్గొట్టలేదు. తండ్రి రాజకీయాధికారాన్ని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోచుకొని సిబిఐ అభియోగాలు ఎదుర్కొంటున్న వై.ఎస్.జగన్ కేసులపై ఉండవల్లి పెదవి విప్పే సాహసం చేయలేకపోయారు. నిత్యం అనేక సంస్థలకుంభకోణాలు వెలుగులోకి వస్తుంటే మీరు ఏం చేస్తున్నారు? మీనైతిక నిబద్ధత నేతిబీరచందం. ద్వంద్వ ప్రమాణాలు, శ్రీరంగనీతులు కొంతకాలం పనిచేయవచ్చు. మీ వంటి కుహనా మేధావుల వలన సమాజానికి మంచి కన్నా చెడే ఎక్కువ .

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఛార్జీలు తగ్గించాలి

వందే భారత్‌రైలు 130 కిలోమీటర్ల వేగంతో అత్యంత వేగంగా గమ్యానికి చేరుస్తుండడం మన ప్రయాణీకులకు ఒక గొప్ప వరం. వచ్చే రెండేళ్లలో దేశమంతటా ఈ వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టేందుకు రైల్వేశాఖ ఇప్పటికే ఒక ప్రణాళికను సిద్ధం చేసింది. అయితే ముఖ్య విషయం ఏమిటంటే సికింద్రాబాద్ నుంచి విజయవాడకు 905 రూపాయల ఛార్జీకాగా నాలుగు గంటల సమయంపడుతోంది. అయితే సూపర్ ఫాస్ట్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఛార్జి 172 రూపాయలే కాగా అవి గమ్యస్థానానికి ఆరు గంటల్లో చేరుస్తాయి. అంటే ఇతర రైళ్లకు, వందే భారత్‌కు తేడా కేవలం రెండు గంటలు మాత్రమే. ఆ రెండు గంటల సమయం కోసం అదనంగా 725 రూపాయలు చెల్లించుకోవాల్సి వస్తుండడంతో అవి ధనికులరైళ్లుగా మారేప్రమాదం ఉంది. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకొని వందే భారత్ రైళ్ల ఛార్జీలు తగ్గించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రాజెక్టు కాలువల విషయంలో జాగ్రత్తలు

తెలంగాణ రాష్ట్రంలో గత 40 సంవత్సరాల క్రితం తవ్వబడిన భారీ నీటిపారుదల ప్రాజెక్టు కాలువలు ఎన్నడూ లేనివిధంగా ఈ మధ్యకాలంలో ఎండాకాలంలో కూడా వర్షాకాలంలో తరహా పూర్తి నీటి సామర్థ్యంతో పుష్కలంగా ప్రవహిస్తున్నాయి. కాలువల చుట్టుపక్కల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలి. వాహనదారులు, ప్రయాణికులు, రైతులు, పశువులు సైతం ఆ ప్రాంతంలో చాలా జాగ్రత్తగా మెలగాలి. అవసరమైన చోట ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# రానున్నది ఇండియా శకమేనా!

**నేడు 5వఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న దశాబ్దంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి కృషి జరుగుతున్నది. ఇండియా అభివృద్ధి రేటు ఇలానే 2031 వరకు 11 శాతం కొనసాగితే ప్రపంచంలోనే 2వ లేదా 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు 'జీరో కార్బన్ ఎమిషన్' లక్ష్యాలను తీసుకోవడానికి జంకుతున్న సమయంలో తాము 2070 నాటికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి జీరో కార్బన్ ఉద్గార దేశంగా మారుతుందని ప్రకటించిన ప్రధానమంత్రి ముందుచూపు, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, హరితశక్తి వినియోగ ఉద్యమనేతగా అవతరించడంతో భారత్ నేడు ప్రపంచ దేశాల ముందు ఆదర్శంగా నిలవడం జరుగుతోంది.**

బి. మధుసూదన్ రెడ్డి

గత దశాబ్దకాలంలో ప్రపంచం దృష్టిలో భారతదేశ పరువు ప్రతిష్టలు అనూహ్యంగా పెరగడం గమనిస్తూ గర్వపడుతున్నాం. కరోనా విపత్తును ఓడించడానికి టీకా ఆయుధాన్ని సమర్థవంతంగా, సకాలంలో సంధించి భారత్ జయించిన తీరును చూసి అభివృద్ధిచెందిన పశ్చిమ దేశాలు ఆశ్చర్యపడుతూ మంచి గుణపాఠం నేర్చుకున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని నిర్వహించి 95శాతం జనాభాకు కనీసం ఒక డోసు టీకా, 88 శాతం (12ఏళ్లు దాటిన) జనాభాకు ఇవ్వడంతోపాటు దాదాపు 100 దేశాలకు 40కోట్ల టీకాల డోసుల సహాయాన్ని చేయడంతో భారతదేశం విలువ విశ్వవ్యాప్తం అయింది. కొవిడ్-19 మహమ్మారి విజృంభణతో ఇండియా పని అయిపోయిందని ఎగతాళిగా చూసిన దేశాలు భారీ మూల్యాలను చెల్లించవలసి వచ్చింది. కరోనా ప్రళయంతో ప్రపంచ దేశాల ఆర్థిక పునాదులు కదలడం జరిగినా భారత ఆర్థికస్థితి మాత్రం నిలకడగా ఉండడం అందరిని ఆశ్చర్యంలో ముంచెత్తింది. 2014లో ఎన్నికైన నరేంద్రమోడీ ప్రభుత్వం తీసుకున్న పలు దేశాభివృద్ధి చర్యలతోపాటు విలక్షణ విదేశాంగ విధానాలతో తన ప్రత్యేకతలను ప్రదర్శిస్తూ స్వయం ప్రతిపత్తిని నిలుపుకుంటూ అన్ని దేశాలను సమాన దూరాలలో నిలిపి తన చాణక్యనీతిని ప్రదర్శిస్తూ, విశ్వయవనికపై అందరి ఆమోదాన్ని పొందుతూ, భారత హృదయాన్ని ఆవిష్కరించడం జరుగుతోంది. నేడు భారతదేశం ప్రతిష్టాత్మక జి-20 సమూహానికి అధ్యక్షత వహించే అరుదైన అవకాశాన్ని చేజిక్కించుకొని ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నది. యువ భారతంలో ప్రగతి పరుగులీడడం, సుస్థిరాభివృద్ధి దిశగా పయనించడం, భవిష్యత్తులో బలీయశక్తిగా ఎదగడం చూస్తున్నాం. ఒకనాడు చులకనగా చూసిన భారతాన్ని నేడు ప్రపంచ అధినేతలు సైతం స్నేహహస్తం అందివ్వడానికి ఒక అడుగు భారత్‌వైపు వేయడం చూసి అబ్బురపడుతున్నాం. నేడు భారత విదేశాంగ విధానాలు ప్రశంసనీయంగా మారడం కూడా ఒక శుభపరిణామమే. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న సమయంలో అమెరికా, రష్యాలకు సమాన దూరాల్లో నిలుస్తున్న భారత్ తన ఆలోచనల్లో పరిపక్వతను రుజువు చేస్తున్నది. ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇరాన్-సౌదీ అరేబియాల మధ్య కూడా తన సమానత్వ ధోరణిని ప్రదర్శిస్తూ ప్రపంచ దేశాల దృష్టిలో అత్యంత మిత్రదేశంగా నమ్మకాన్ని చూరగొనడం అంత సులభమేమీ కాదు. నరేంద్రమోడీ దృష్టిలో 'ఇండియా ఫస్ట్' అనే భావన ద్వారా దేశ ప్రజల హితం కోరివటిష్ట అభివృద్ధికి అడుగులు వేయడం అభినందనీయం. నేడు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే విషయంలో అనేక ప్రపంచ దేశాలు తమ గొంతును భారత్ పక్షాన వినిపించడం సంతోషదాయకం.



జి-20 సమిట్‌ను ఈ యేడాది నిర్వహించనున్న ఇండియా ప్రతిష్ట పెరగడానికి ప్రపంచ జి-7 (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యూకె, జపాన్, యూఎస్), యస్‌సిఒ (షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్) సంస్థల్లో కూడా దేశ ప్రాధాన్యం పెరుగుతున్నది. సార్క్ ప్రాంత దేశాలైన అఫ్ఘానిస్థాన్, నేపాల్, శ్రీలంక లాంటి దేశాలకు అత్యవసర విపత్తు సమయాల్లో సహాయం చేస్తూ ఆయా దేశాల అభివృద్ధిలో భారత్ పాత్ర అనూహ్యంగా పెరుగుతున్నది. నేడు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో చైనాను దాటుతూ ఇండియా మంచి ఆదరణను పొందడం హర్షదాయకం. కరోనా విపత్తుతో నేటికీ కృంగిపోతున్న చైనాలో విదేశీ పెట్టుబడులు తగ్గడం, అక్కడ నెలకొల్పిన ప్రఖ్యాత బహుళజాతి కంపెనీలు భారత్‌కు క్యూ కట్టడం మోడీ 'మేకిన్ ఇండియా' నినాద విజయంగానే చెప్పవచ్చు. ప్రస్తుతం అనేక బహుళజాతి సంస్థల అధిపతులుగా, సిఇఒలుగా భారతీయులు ప్రపంచ శాస్త్ర సాంకేతిక రంగాలను పరుగులు పెట్టించడం, ప్రపంచ దేశాలకు సుశిక్షిత మానవ మేధో వనరులను అందించడంతో ఇండియా పేరు విశ్వవ్యాప్తంగా మారుమోగుతోంది. ఇండియాలో సేవా, ఉత్పత్తి, ఔత్సాహికుల విలక్షణ ఆలోచనాశక్తి రంగాలు కొత్త పుంతలు తొక్కుతూ భారత ప్రగతిరథాన్ని పరుగులు పెట్టించడం ప్రపంచ దేశాలను మరో కోణంలో ఆలోచింపచేస్తున్నది. నేడు 5వఅతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ రానున్న దశాబ్దంలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారడానికి కృషి జరుగుతున్నది. ఇండియా అభివృద్ధి రేటు ఇలానే 2031 వరకు 11 శాతం కొనసాగితే ప్రపంచంలోనే 2వ లేదా 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని కూడా కొందరు విశ్లేషిస్తున్నారు. ప్రపంచ దేశాలు 'జీరో కార్బన్ ఎమిషన్' లక్ష్యాలను తీసుకోవడానికి జంకుతున్న సమయంలో తాము 2070 నాటికి శిలాజ ఇంధనాల వినియోగాన్ని పూర్తిగా తగ్గించి జీరో కార్బన్ ఉద్గార దేశంగా మారుతుందని ప్రకటించిన ప్రధానమంత్రి ముందుచూపు, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ, హరిత శక్తి వినియోగ ఉద్యమ నేతగా అవతరించడంతో భారత్ నేడు ప్రపంచ దేశాల ముందు ఆదర్శంగా నిలవడం జరుగుతోంది. ఇండియాకు తన అభివృద్ధి ముఖ్యమని పలుమార్లు రుజువు చేసింది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం భీకరంగా కొనసాగుతున్న తరుణంలో అమెరికా పక్ష దేశాలకు లేదా రష్యాకు వత్తాసు పలకకుండా ఇరుపక్షాలతో తన వ్యాపారాలను కొనసాగిస్తూ 'ఇది యుద్ధ కాలం కాదని' తన ప్రత్యేక అభిప్రాయాన్ని ప్రపంచానికి చాటడం సముచితంగా, అర్థవంతంగా ఉందని విశ్వమానవాళి ఏకాభిప్రాయానికి రావడం చూస్తున్నాం. రాబోయే మన ముందు తరాలకు భారతాన్ని ఒక పటిష్ట ఆర్థిక వ్యవస్థ కలిగిన ఆరోగ్యకర దేశంగా, సూపర్‌పవర్‌గా, అసమానతలు లేని సుందర ప్రదేశంగా మారుతుందని ఆనందపడదాం. దేశాభివృద్ధిలో 1.4 బిలియన్ల భారతీయులు తమవంతు సకారాత్మక చేయూతను అందించాలి. ●

# మానసిక ఒత్తిడికి గురవుతున్న యువత!

డాక్టర్. రక్కిరెడ్డి ఆదిరెడ్డి

గెలిచి తీరాలన్న కోరిక గుండెల్లో నిరంతరం కదలాడుతూ ఉండడమే ఆశావాదానికి ఆయువుపట్టు. ప్రాచీన భారతీయ సాహిత్యం ఈ విషయాన్ని అనేక ప్రక్రియల్లో ఘోషిస్తోంది. సర్వస్వాన్ని కోల్పోయినా రేపు అనేది ఒకటి మిగిలి ఉందన్న ఆశతో మనిషి జీవించాలని దాని సారాంశం. విద్యార్థులు మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. దీని ఫలితమే ఆత్మహత్యలకు దారి తీస్తుంది. ఇది రోజురోజుకుపెరిగిపోతుంది. కార్పొరేట్ విద్యావ్యవస్థ 2000 సంవత్సరంలో అడుగు పెట్టిందని చెప్పవచ్చు. అంతకుముందు సాంప్రదాయకంగా ప్రభుత్వ విద్యాసంస్థలు నిర్వహించబడేవి. కానీ విద్యావ్యవస్థను బలోపేతం పేరుతో ఆధునిక విద్య అని, గృహ నిర్బంధ విద్యగా, మూస చదువు తీసుకొచ్చే విధంగా కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇంజినీరింగ్, మెడిసిన్ పేరుతో ప్రజల వద్ద నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసే విధంగా మూస చదువులకు నాది పలికారు. అందులో భాగంగానే ప్రస్తుతం కొనసాగుతున్న విద్యా వ్యవస్థల వల్ల అనేక మంది విద్యార్థులు అధిక ఒత్తిడికి లోనై బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. జాతీయ నేర గణాంక సంస్థ కొన్ని నెలల క్రితం విడుదల చేసిన గణాంకాలు, తల్లిదండ్రులను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. దేశవ్యాప్తంగా 2020లో మొత్తం 12,526 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2021లో ఇలాంటి వారి సంఖ్య 13,089 పెరిగింది. ప్రస్తుతం దేశంలో రోజూ సుమారు 36 మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. 2017-2021 మధ్య విద్యార్థుల ఆత్మహత్యలు ఏకంగా 32 శాతం పెరగడం విషాదకరమైన విషయం. అధికారిక గణాంకాల ప్రకారం 1996-2020 మధ్య రెండు లక్షలమంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఆధునిక ప్రపంచంలో డిజిటలీకరణ, యాంత్రీకరణ, కృత్రిమ మేధ, విజృంభణతో ఉద్యోగ విపణిలో మార్పులు శరవేగంతో సాగుతున్నాయి. కొన్ని కొలువులకు క్రమేణా నూకలు చెల్లిపోతున్నాయి. వ్యక్తిగత సృజనాత్మక శక్తులను పరీక్ష పెట్టే నవీన ఉపాధి అవకాశాలు ఎన్నో నేడు నవతరం తలుపు తడుతున్నాయి. వాటిని అందిపుచ్చుకొని నైపుణ్యాలను నోచుకోని సగటు భారతీయ విద్యార్థి జీవితంలో ఎదిగేందుకు ప్రస్తుతం తనకు ఎన్నో మార్గాలు అందుబాటులో ఉన్నాయో కూడా తెలియడం లేదు. వేల రకాల ఉద్యోగాలున్నాయి. కానీ దేశవ్యాప్తంగా 93 శాతం విద్యార్థులకు తెలిసినవి వృత్తిపరమైన ప్రత్యామ్నాయ విద్యావిధానం ఇంజినీరింగ్, మెడిసిన్ వంటివని ఒక సర్వేలో తేలింది. మెరుగైన జీవనోపాధి వేటలో భారతీయ యువతను వెనక్కి లాగుతుంది. విద్యావ్యవస్థలోని లోపాల గురించి ప్రపంచ ఆర్థిక వేదిక తాజా నివేదిక స్పష్టం చేస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 45 కోట్ల మందికి వెంటనే చికిత్స అవసరమైన మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అధికారికంగా ప్రకటించింది. మొత్తం ప్రపంచ జనాభాలో 25 శాతం మందిని స్వల్పస్థాయి నుంచి తీవ్రమైన మానసిక సమస్యలు వేధిస్తున్నాయని వెల్లడిచేసింది. ముఖ్యంగా మూస చదువు విధానం వల్ల సామాజిక సంబంధాలు పూర్తిగా కొరవడడం, తరగతి గది నుండి బయటి ప్రపంచానికి విద్యార్థి ఆలోచన లేకపోవడం మానసికంగా ఒత్తిడికి గురై ప్రస్తుత ఒత్తిడి చదువును తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు చెప్పవచ్చు. పరీక్షల్లో అత్యంత కీలకమైన పరీక్షగా ఇంటర్మీడియేట్ వ్యవస్థను తయారు చేసిన కార్పొరేట్ శక్తులు ఇంజినీరింగ్, మెడిసిన్, ఐఐటి పేరుతో కోట్లాది రూపాయలు అమాయక ప్రజల నుండి గుంజే విధంగా ఒక అద్భుత కల్పన సృష్టించి విద్యార్థులపై శక్తికి మించి ఒత్తిడి పెంచడం జరుగుతుంది. పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించకపోయినా వారిని సమాజం పనికిరాని వారిగా పరిగణిస్తుంది. ఈ ధోరణి నవతరంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. విద్యార్థులపై తరగతి గది బోధన అధికంగా ఉండడం, అసలు బయటి ప్రపంచం అంటే ఏంటో తెలియకుండా నూతన బోధన వ్యవస్థను తయారు చేసిన కార్పొరేట్ శక్తులు అద్భుత కల్పన కల్పించి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. నూతన జాతీయ విద్యావిధానంలో 40 శాతం తరగతి బోధన, 60 శాతం సామాజిక అంశాలపై బోధన విధానం ఉండే విధంగా ఉండాలని ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు కార్పొరేట్ శక్తులు పాటించకపోవడం వల్ల నిరంతరం జరుగుతున్న తంతుగా చెప్పవచ్చు. ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని మేధావులు అంటున్నారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న విద్యార్థుల్లో 55 శాతం 18 యేళ్లలోపువారే. ట్యూషన్లు, సమాధానాలు బట్టీ కొట్టడం, ర్యాంకులు, పరీక్షలు, మనదేశంలో పాఠశాల విద్య చాలామటుకు వీటి చుట్టూ తిరుగుతుంది. ఫలితంగా ఉదయం నుంచి రాత్రి వరకు పిల్లలకు మరో ఆలోచన ఉండడం లేదు. ఇది వారిలో తీవ్ర ఒత్తిడికి దారితీస్తుంది. జాతీయ విద్యా పరిశోధన శిక్షణాసంస్థ ఇటీవల దేశవ్యాప్తంగా 3.8 లక్షల మంది విద్యార్థులపై అధ్యయనం చేయగా అందులో పాల్గొన్న సెకండరీ స్కూల్ విద్యార్థుల్లో 55 శాతం తమ మరణాలకు విద్యావిధానమే అని సమాధానం చెప్పారు. మరో 42 శాతం మంది విద్యార్థులు భవిష్యత్తు పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శారీరకంగా మానసికంగా అలసిపోతూ వారానికి కనీసం రెండు మూడు సార్లు ఒంటరిగా ఏడుస్తూ కాలం గడుపుతున్నట్లు విద్యార్థులు పేర్కొన్నారు. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాలలో యువత తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నట్లు పలు సంస్థలు జరిపిన సర్వేల ద్వారా వెల్లడవుతుంది. ముఖ్యంగా అభద్రతా భావం గల వ్యవస్థలో నేటి యువతరం నిలదొక్కుకోవడం సులభతరం కావడం లేదు. ఏదిఏమైనా కేంద్రం ఇటీవల జాతీయ వ్యూహాన్ని ప్రకటించింది. మానసిక ఆరోగ్య సేవలను విస్తృతంగా అందుబాటులోకి తీసుకోవాలని సూచించింది. ఆ మేరకు విద్యాసంస్థల్లో తగిన చర్యలు తీసుకోవాలి. ఒంటరితనం, భయం వంటి మానసిక సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థులను గుర్తించి వారికి ధైర్యం చెప్పే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. చదువుపై ఒత్తిడి లేకుండా ఉండే వాతావరణంలో విద్యార్థులు చదువుకునే విధంగా ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్రం పేర్కొంది. కాబట్టి ఇప్పటికైనా విద్యార్థుల శక్తి సామర్థ్యాలను తెలుసుకోకుండా అనవసరపు ఆర్భాటాల చదువులలో బంధించకుండా సామాజిక అవగాహన పెంపొందించే విద్యావిధానాన్ని ప్రవేశపెట్టాలి. అన్ని కార్పొరేట్ సంస్థలు కూడా ఇదే విద్యావిధానాన్ని కొనసాగించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ●

# ప్రజల్లో ఆదరణ పెరుగుతున్న చిరుధాన్యాలు

యేచన్ చంద్రశేఖర్

కొవిడ్-19 సృష్టించిన అలజడితో ఈ మధ్యకాలంలో ఎవరి నోట విన్నా మిల్లెట్స్ మాట వినబడుతోంది. మిల్లెట్స్ ఆరోగ్యానికి మేలు చేకూర్చడంతోపాటు రోగనిరోధకశక్తిని కూడా పెంపొందిస్తాయని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. ఆంగ్ల పదాలు తెలుగులో అంతర్భాగంగా మారుతున్న ఈ రోజుల్లో మిల్లెట్స్‌ను తెలుగులో 'సిరి ధాన్యాలు' లేదా 'చిరు ధాన్యాలు' లేదా 'తృణధాన్యాలు' అంటారన్న విషయం మనలో కొంత మందికి తెలియకపోవచ్చు. కొర్రలు, రాగులు, జొన్నలు, సజ్జలు, వారిగులు, అరికెలు, సామలు లాంటి తృణధాన్యాలను ఈ మధ్య కాలంలో చాలా మంది వివిధరూపాల్లో ఆహారంగా తీసుకుంటున్నారు. మార్చి 2021లో జరిగిన ఐక్యరాజ్యసమితి 75వ సర్వసభ్య సమావేశంలో భారతదేశం చేసిన ప్రతిపాదనను 72 సభ్య దేశాలు సమర్థించగా ఐక్యరాజ్యసమితి తన ఆమోదాన్ని తెలిపి 2023ను 'అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరం'గా ప్రకటించింది. అంతకన్నా ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన విషయమేమిటంటే మధ్యప్రదేశ్ రాష్ట్రం దిండోరి జిల్లాలోని సిల్పాడి అనే మారుమూల గ్రామానికి చెందిన లహరిబాయి అనే 27 సంవత్సరాల బైగా గిరిజన తెగకు చెందిన మహిళ దశాబ్దకాలం పాటు ఎంతో శ్రమించి 'బీజ్ బ్యాంక్' (విత్తనాల బ్యాంకు)ను స్థాపించి 150 రకాల అరుదైన తృణధాన్యాల విత్తనాలను భద్రపరిచినందుకు అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరం బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయింది. తృణధాన్యాలు మాంసకృత్తులు, ఫైబర్, విటమిన్లతో సమృద్ధిగా ఉండే పోషకాహారం. ఇవి హృదయ ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు మధుమేహం నిరోధానికి, బరువు తగ్గడానికి సహాయపడతాయి. మేలురకం విత్తనాలను పొదుపు చేయడం లేదా భద్రపరిచే సంప్రదాయం భారతదేశంలో అనాది కాలం నుండి సాంస్కృతిక వారసత్వంలో భాగంగా కొనసాగుతుంది. ఇది భారతీయ రైతుల ప్రాచీన జీవన విధానం. విత్తనాలను క్రమమైన పద్ధతిలో సంరక్షించడం జన్యువైవిధ్యాన్ని కాపాడడంతో సమానం. జన్యుపరంగా మార్పు చెందిన వంగడాల విత్త నాలు అభివృద్ధి చెందక ముందు రైతులు ప్రతి సంవత్సరం పొదు పుగా విత్తనాలను వ్యవసాయానికి ఉపయోగించేవారు. ఈ విధంగా విత్తనాలను పొదుపుగా వాడడం, భద్రపరచడంలో భారతీయ మహిళలు ముఖ్యమైన పాత్ర పోషించేవారు. విత్తన పొదుపు, మిశ్రమ వ్యవసాయం, సహజ వ్యవసాయం లాంటి విషయాలలో మహిళలు మంచి అవగాహన కలిగి ఉంటారని చెప్పడానికి లహరిబాయి జీవితమే చక్కని ఉదాహరణ. తృణధాన్యాలలో ప్రొటీన్, ఫైబర్, ఖనిజాలు, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉండడంతోపాటు ఇవి తక్కువ గ్లెసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. న్యూట్రీ తృణధాన్యాలను వర్షాభావ పరిస్థితు



లలో (200-600మిమీ) శుష్క, పాక్షిక శుష్క ప్రాంతాలలో కూడా సాగు చేయవచ్చు. అధిక పోషక విలువలు కలిగి కరవును, వాతావరణ మార్పులను సైతం తట్టుకోగలగడం వీటి ప్రత్యేకత. అంతేకాకుండా వీటి వినియోగం పోషకాహార మెరుగుదలకు, ఆహార భద్రత, రైతుల సంక్షేమానికి ఎంతో దోహదం చేస్తాయి. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరాఖండ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, హర్యానాతో సహా దేశంలోని దాదాపు 21 రాష్ట్రాల్లో తృణ ధాన్యాలను సాగు చేస్తున్నారు. భారతదేశం అత్యధికంగా జొన్నలు, రాగి, బాజ్రా, కుట్కు, రామదానా, కంగ్నీ, కుట్కీ, కోడో, చీనా, సామలు లాంటి అనేక రకాల తృణధాన్యాలను పండించడంలో ప్రపంచంలోనే మొదటిస్థానంతోపాటు తృణధాన్యాల ఎగుమతులలో రెండవస్థానాన్ని ఆక్రమించింది. దేశాన్ని తృణధాన్యాల సాగు, పరిశోధనలకు ప్రపంచ కేంద్రంగా మార్చడానికి భారత ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ యేడాది కేంద్ర వార్షిక బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడుతున్నప్పుడు తన ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ తృణధాన్యాలను 'శ్రీ అన్న్' అని పేర్కొనడం తృణధాన్యాల ప్రాముఖ్యతను తెలియచేస్తోంది. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించిన కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ అధ్యయనాలు, పరిశోధనలు, సాంకేతిక సహకారాన్ని పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడానికి హైదరాబాద్‌లోని 'ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్' సమర్థవంతమైన కేంద్రంగా సహకారాన్నందిస్తుందని పేర్కొంది. 'జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా' జరుపుకుని తృణధాన్యాల పరిశోధన, అభివృద్ధిపై విస్తృతంగా కృషి చేస్తున్న ప్రభుత్వం న్యూట్రి సిరియల్స్‌కు ప్రాచుర్యం కల్పిస్తోంది. దేశంలో మూడు 'సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్'లను స్థాపించింది. తృణధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించే వంటకాలు, విలువ ఆధారిత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో స్టార్టప్‌లు, వ్యవస్థాపకులకు మద్దతు ఇస్తుంది. 9 ఫిబ్రవరి 2023న ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రత్యేకించి భారతదేశం ప్రతిపాదనతో 'అంతర్జాతీయ తృణ ధాన్యాల సంవత్సరం' జరుపుకుంటున్న ఈ సంవత్సరం మధ్యప్రదేశ్‌లోని దిండోరిలోని గిరిజన తెగకు చెందిన లహరిబాయి చేస్తున్న కృషి చాలా మందికి ప్రేరణనిస్తుందని విశేషంగా కొనియాడుతూ ఆమె చొరవ ప్రపంచవ్యాప్తంగా ఈ దిశగా జరుగుతున్న ప్రయత్నాలను మరొక అడుగు ముందుకు తీసుకువెళ్తుందని అభివర్ణించడం గమనార్హం. అత్యంత పోషక విలువలు గల తృణధాన్యాల సాగుకు అతి తక్కువనీరు అవసరం కావడంతో పాటు ఇవి అధిక ఉష్ణోగ్రతలను, కరవును కూడా తట్టుకోగలవు. వేలాది సంవత్సరాలుగా మధ్య, తూర్పు ఆఫ్రికా, ఆసియా ఖండంలో తృణధాన్యాలు ప్రధాన పోషకాహారంగా కొనసాగినప్పటికీ, కాలానుగుణంగా మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లు, వాతావరణ మార్పులాంటి కారణాల వలన అనేక దేశాలలో వాటి సాగు తగ్గుతోందని గుర్తించిన ఐక్యరాజ్యసమితి భారతదేశం చేసిన ప్రతిపాదనను 72 సభ్య దేశాలు సమర్థించడంతో మార్చి 2021లో జరిగిన 75వ సర్వసభ్యసమావేశంలో తన ఆమోదాన్ని తెలిపి 2023ను అంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించింది. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
శుక్రవారం 17 మార్చి 2023


# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌ను పర్యవేక్షించిన పంచకర్ల



**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త**

విశాఖపట్నం స్వర్ణభారతి స్టేడియంలో జరుగుతున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కార్యక్రమం గురువారం విశాఖ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు ప్రభుత్వ సలహాదారుడు మిలీనియం శ్రీధర్ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త, విశాఖగైరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్‌లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అల్లంపల్లి రాజబాబు, పేర్ల విజయచంద్ర అనుబంధ విభాగాల అధ్యక్షులు బోండ ఉమ మహేశ్వరరావు, మన్యాల శ్రీనివాస్, కోరాడ అప్పలస్వామి నాయుడు, పి అప్పన్న, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చొక్కర శేఖర్, నల్లా రవి తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం ఢిల్లీ విచ్చేసిన నేపథ్యంలో ఆయనకు ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన వైఎస్సార్సీపీ ఎంపీలు, ఎంపీ విజయసాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలతో జగన్ భేటీ కానున్నారు. విశాఖ నుంచి పాలనపై సమాచారం ఇచ్చే అవకాశం ఉందని, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. (విశాఖపట్నం,-ప్రభాతవార్త)

# కొనసాగుతున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్






**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త**

కొనసాగుతున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కౌంటింగ్ చేసేందుకు ఓట్లను కట్టలుగా కడుతున్న సిబ్బంది. ఇప్పటివరకు 8 రౌండ్లు కట్టలు కట్టిన సిబ్బంది. మరో నాలుగు రౌండ్లు కట్టలు కట్టాల్సిందే తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం ఒక్కో రౌండ్‌కు సుమారుగా గంట సమయం పట్టే అవకాశం వున్నట్లుగా తెలఎస్తుంది. ఇప్పటికే వచ్చినటువంటి 583 బ్యాలెట్ ఓట్లను 335 ఓట్లను సాధారణవాట్లలో మిగతా7లో







# నేటి నుంచి ఏపిలో భారీ వర్షాలు

**- హెచ్చరించిన వాతావరణశాఖ- బంగాళాఖాతంలో రెండు ద్రోణులు - ఓ మోస్తరు నుంచి వర్షాలు కురిసే అవకాశం**
**- అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన**



**విశాఖపట్నం, ప్రభాతవార్త**


ఆంధ్రప్రదేశ్‌లో మరీ ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, కాకినాడ, డాక్టర్ బీఆర్ ఆంబేద్కర్ కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు పల్నాడు, బాపట్ల పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఈనెల 18న భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమబెంగాల్ నుంచి ఝార్ఖండ మీదగా ఒడిశా వరకు ఒకటి ఉత్తర తమిళనాడు నుంచి కర్ణాటక మీదుగా కొంకన్ తీరం వరకు ద్రోణి ఏర్పడిందని ఈ ప్రభావంతో బంగాళాఖాతం నుంచి ఏపీ వైపు తేమ గాలులు వీస్తున్నట్టు అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో పూన పేర్కొన్న జిల్లాలో ఓమోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.

# పరిశ్రమ హోదాతోనే పర్యాటక వికాసం

**రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు**

**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త**

పర్యాటక రంగానికి రాష్ట్రాలు పరిశ్రమ హోదా కల్పిస్తే అది మరింతగా రాణిస్తుందని పర్యాటక శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలదే పరిశ్రమ హోదా పొందడం ద్వారా పర్యాటక రంగం దాని అనుబంధ రంగాలు ఇతర పరిశ్రమలతో సమానంగా విద్యుత్ చార్జిలు ఇతరపన్నుల వంటి ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంటుంంది ప్రస్తుతానికి పరా ్యటక రంగం వాణిజ్యం కేటగిరిలో ఉన్నందున అధిక రేట్లను చెల్లించాల్సి వస్తోందని మంత్రి తెలిపారు. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పిస్తే భారీ పెట్టుబడులు అవసరమయ్యే అతిధ్య రంగంలో పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గి ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులకు ప్రోత్సహరి కాగా మారుతుందని అన్నారు. దేశంలో ఇప ్పటికే గుజరాత్ కేరళ, రాజస్థాన, పంజాబ్ గోవా, కర్నాటక, ఉత్తరాంఖండ్ మహారాష్ట్ర జమ్ము కాశ్మీర్, హిమచల్ ప్రదేశ్, త్రిపుర వంటి పదకొండ రాష్ట్రాలు పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పింల్సిందిగా తమ మంత్రిత్వ శాఖ పదేపదే సలహా ఇస్తోంది. ఆయా రాష్ట్రాల అధికారులతో ఉన్నత స్థాయిలో జరిగే ఇంటరాక్టివ్ సెషన్‌సలోను సమావేశలలోను కరస్పాండెన్స్ ద్వారా మిగతా7లో



# సీఎం జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త**

బడ్జెట్ సమావేశాలకు హాజరైన ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ గురువారం సమావేశ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జూలైలో విశాఖ నుంచి పరిపాలన కొనసాగుతుందని ప్రకటించిన నేపథ్యంలో ముఖ ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విశాఖ అభివృద్ధి పథఖంలో పురోగిమిస్తోందని, దేశంలో అన్ని నగరాలకన్న మొదటి స్థానం త్వరలో విశాఖకు దక్కుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు రమేష్, రాజు, డాక్టర్ కుంబా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.









# శ్రీసంపత్ వినాయగర్ దేవాలయంలో హుండీ లెక్కింపు



**విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త**

ఆశీలమెట్ట దరి వేంచేసిన శ్రీ సంపత్ వినాయగర్ దేవాలయం హుండీ లెక్కింపు 21 రోజులకు గాను లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ 21 రోజులకు గాను రూ.16,36,218/- బంగారం 25 గ్రాముల 700 మిల్లిగ్రాములు, వెండి 133 గ్రాములు, యు ఎస్ ఏ డాలర్స్-83, సింగపూర్ డాలర్స్ 2, ఎస్‌బిఐ చెక్కు-111/- వచ్చినట్టు ఆలయ ఫౌండర్ ఫ్యామిలి మెంబర్ అయినా టి ఆర్ చోళన్ తెలిపారు. ఈ హుండీ లెక్కంపునకు శివజ్యోతి, శ్రీ వెంకటేశ్వర సేవా సంఘం సభ్యులు దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ దారులుగా బి వసంతకుమార్, దేవాలయ సిబ్బంది జి గోవిందరెడ్డి, డిఎస్ ప్రసాద్ ఈ అప్పాలరాజు, భక్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీ పేరుతో దారి మళ్లిస్తున్న ఇసుక లారీలు

**- మహారాజ్‌పేట జంక్షన్లో లారీ యజమానుల ఆందోళన**







7లో

# ఎపి-తెలంగాణా - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో నకిలీ నోట్ల చెలామణి

**- నకిలీ నోట్ల చెలామణి ముఠాను అరెస్టు చేసిన చింతూరు సబ్ డివిజన్ పోలీసులు**
**- 44.5 లక్షల నకిలీ నోట్ల కట్టలు స్వాధీనం - 9 మంది నిందితుల అరెస్టు- ప్రింటర్లు-కంపూటర్లు స్వాధీనం**

**చింతూరు మార్చి 16 ప్రభాతవార్త**

నకిలీ నోట్లను దర్జాగా చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా యస్.పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ దొంగనోట్లను ముద్రించి చెలమణి చేస్తున్న 9 మంది ముఠా సభ్యులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 44.5 లక్షల నకిలీ నోట్ల కట్టలను స్వాధినం చేసుకున్నామని, నోట్ల ముద్రణ కోసం వాడుతున్న కంప్యూటర్లు, ప్రింటర్లను, సామాగ్రిని స్వాధినం చేసుకున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా యస్.పి. తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణాలోని పాల్వంచలో పొదిలి రవి కుమార్ ఇంటివద్ద దొంగనోట్లను ముద్రించి మూడు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా చెలమణి మిగతా 7లో







## నక్కపల్లి ఉన్నతపాఠశాలలో అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు

నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు పాఠశాల విద్యార్థుల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి హెచ్ఎం ఎన్అప్పారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో మొదటిగా పొట్టిశ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం కోసం ప్రాణాలను అర్పించిన శ్రీపొట్టిశ్రీరాములు జీవితం ఆయన పోరాటఫలితమే నేడు మనం అనుభవిస్తున్న జీవితం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాపూజీ, చౌదరి, సుందరరావు, విశ్వనాద్, పిడికుందూరురాజు, సత్తిబాబు, రమణ, ప్రసాద్, విమలాదేవి, అరుణ, భవానీ, పద్మావతి, రాజశేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొవిరి ప్రసాద్ కుటుంబీకులను పరామర్శ



నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

మత్స్యకారనాయకులు కొవిరి ప్రసాద్ అకాలమరణం పట్ల వారికుటుంబానికి జిల్లామత్స కార సంఘం నాయకులు తమ ప్రగాడసానుభూతి తెలియచేసారు. ఈనెల 12వ తేదీన మత్స్యకార నాయకులు కొవిరిప్రసాద్ పూరీలో అకాలమరణం చెందారు. ఈ నేపథ్యంలో పూరీలో వారి నివాసానికి వెళ్ళి కొవిరి ప్రసాద్ కుటుంబీకులను కలిసి పరామర్శించి తమ ప్రగాడ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో పెంటకోటసర్పంచ్ చేపలదేముడు, జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు గోసల చినతాతారావు, పెదతీనార్ల ఎంపీటీసి మేరుగునాగేశ్వరరావు, బొందు బాబూరావు, మడత రాంబాబు, ఎరుపల్లిఅప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో శ్రీపొట్టిశ్రీరాములు జయంతి

నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంధాలయంలో గురువారం శ్రీపొట్టిశ్రీరాములు 122వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీపొట్టిశ్రీరాముల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా గ్రంధాలయాధికారి కెజనార్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడానికి ముఖ్యకారణం పొట్టిశ్రీరాములుగా తెలిపారు. ఆయన చేసిన నిరాహారదీక్ష ఫలితంగా మనకు ఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని మనమంతా ఆయనకు రుణపడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎఅప్పలరాజు, సిబ్బంది రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరుపుల రాజా చిత్రపటానికి నివాళులు



నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

ప్రత్తిపాడులో నిర్వహించిన దివంగతనేత పరుపులరాజా సంతాపసభలో మాజీ జిల్లాగ్రంధాలయ చైర్మన్ తోటనగేష్, దళితనాయకులు పెదపాటి మేఘరంజన్ పరుపులరాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజా కుటుంబీకులను కలిసి తమప్రగాడసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజరపుసూరిబాబు, బోడపాటిశ్రీను, పెంకేశ్రీను, ఇంజరపునరసింహమూర్తి, కువ్వలకుమార్ నానాజీ, మోసే తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల రాజా చిత్రపటానికి అనిత నివాళులు

నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు దివంగత పరుపులరాజా గురువారం సంతాప కార్యక్రమం పురస్కరించుకుని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళాఅధ్యక్షురాలు వంగలపూడి అనిత రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజా కుటుంబీకులను కలిసి తమప్రగాడ సానుభూతి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి టిడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## లబ్ధిదారులు ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి



నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

ఉగాది టార్గెట్లో భాగంగా నక్కపల్లి మండలం దోసలపాడు సచివాలయంలో గురువారం సొంత స్థలంనకు సంభందించిన లబ్ధిదారులతో లబ్ధిదారులతో అలాగే లేఅవుట్లో ఉన్న లబ్ధిదారులతో సమావేశం జరిగింది. లబ్ధిదారులు ఇళ్ళను త్వరగా పూర్తిచేయాలని చెప్పారు. వాలంటీర్సుతోనూ ఇంజనీరింగ్ అసిస్టెంట్సుతో మాట్లాడారు. లబ్ధిదారులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తెలియచేయాలని అన్నారు. వాలంటీర్లు కూడా ప్రతిరోజూ ఒక గంట సమయం కేటాయించి గృహావసరాల పట్ల అవగాహన కలుగచెయ్యాలని అధికారులు తెలియచేసారు.

## పొట్టి శ్రీరాముల జయంతి



చోడవరం, మార్చి 16, ప్రభాతవార్త

చోడవరం గ్రంథాలయంలో పొట్టి శ్రీరాముల 122వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పాఠకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించారని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి వనితలో పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు

చోడవరం, మార్చి 16, ప్రభాతవార్త



చోడవరం వాసవి మెయిన్క్లబ్ వనితా క్లబ్ మరియు కపుల్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య చిన్న సత్రం భవనంలో అమరజీవి పొట్టి శ్రీరాముల 122వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి పాలతో అభిషేకం చేసి పువ్వులతో పూజించి పూలమాలతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వివన్కేసీజీఎఫ్ సిల్వర్ స్టార్ శ్రేయోభిలాషి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ప్రెసిడెంట్ కలగర్ల శేషగిరిరావు విచ్చేశారు. డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ వివన్యూ స్టార్ కేసీజీఎఫ్ శ్రీనాథ్ వెంకటమధు, ఐపీసీ వివన్ ఫైవ్స్టార్ కేసీజీఎఫ్ పీవీరమణమూర్తి, వీఎన్కేసీజీఎఫ్ పి.సునీల్, వీఎన్ కేసీజీఎఫ్ శైలజ, సీఎంఆర్ ఇంచార్జి వివన్సిల్వర్స్టార్ కేసీజీఎఫ్ బీ.రాజేష్, రీజనల్ చైర్పర్సన్ వీఎన్కేసీజీఎఫ్ కే.నాగేశ్వర రావు, జోన్ చైర్పర్సన్ వీఎన్కేసీజీఎఫ్ పీ.సతీష్, వాసవి మెయిన్క్లబ్ వనిత క్లబ్ కపుల్స్క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్లు డైరెక్టర్లు క్లబ్ సభ్యులు ఆర్యవైశ్య సంఘ భవనం చైర్మన్ కొల్లూరు మంగరాజు, కిరాణ్యా వర్తక సంఘం ప్రెసిడెంట్ పసుమర్తి వెంకట వర్తక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు దళసభ్యుడు



చింతూరు మార్చి 16 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఎదుట మావోయిస్టు దళసభ్యుడు మడకం బామన్ లొంగిపోయినట్టు పోలీసులు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పరివర్తన కార్యక్రమము ద్వారా మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మార్పు వస్తుందని,స్ఫూర్తి కార్యక్రమం ద్వారా గిరిజన యువతీ యువకులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. మావోయిస్టు సిద్దాంతాలకు విసుగుచెంది భామన్ లొంగిపోయాడని, సుకుమా జిల్లా గాదెరాస్ పోలీసు స్టేషన్ పరిధిలోని మరోకి పంచాయితీ పరిధిలోని గాదెమ్ గ్రామానికి చెందిన వాడని, 2015లో మావోయిస్టు దళంలో చేరాడని,మలగేర్ యల్ఒయస్, యస్జెడ్సియం, మలగేర్ యస్జియస్,కట్టే కళ్యాణ్ యల్జియస్‌లో పనిచేశాడని, 303 తుపాకి కలిగి ఉండేవాడని,చాలా సార్లు కాల్పుల ఘటల్లో పాల్గొన్నాడని, వ్యక్తి గతంగా జనజీవన స్రవంతి కలవాలని లొంగిపోయాడని, అతనికి రాయితీలు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో ఒయస్‌డి కృష్ణకాంత్, ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా పోలీసులు వాహన తనిఖీలు

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి గ్రామ మూడు రోడ్ల కూడలిలో గురువారం సాయంత్రం జెడ్డంగి ఎస్ఐ కె.షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలను నిర్వహించారు. రికార్డులు లేకుండా వాహనాలను నడుపుతున్న వాహనదారులకు ఎస్ఐ ఆన్‌లైన్ జరిమానాలను వేసారు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ఎస్ఐ అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ షరీఫ్, అడిషినల్ ఎస్ఐ రాజు, ఎఎస్ఐ సత్తిబాబు, హెడ్‌కానిస్టేబుల్ మధన్, కానిస్టేబుల్ ప్రసాద్‌రెడ్డి, ఎపియస్‌పి సిబ్బంది విధులను నిర్వహించారు.

## మగ కవల పిల్లలకు జన్మనిచ్చిన గిరిజన మహిళ



రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో మగకవల పిల్లలకు గిరిజన మహిళ జన్మనిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మిరియాలవీధి గ్రామంలో అమ్మగారింటికి ప్రసవానికి వచ్చిన కోటం వరలక్ష్మికి ప్రసవ నొప్పులు రావడంతో జెడ్డంగి పిహెచ్‌సికి 14 తేదీన కుటుంబీకులు తీసుకుని వెళ్ళారు. తెల్లవారుజాము 4..03ని.లు సమయంలో ఒక మగశిశువు, మరో మగశిశువు 4.13ని.లకు పుట్టడంతో డా.సుజి పర్యవేక్షణలో స్టాఫ్‌నర్స్‌లు నరం నాగలక్ష్మి, సత్యవేణిలు వైద్యసేవలను అందించారు. ఒక్కో శిశువు రెండు కిలోలు బరువు ఉన్నారన్నారు. ప్రస్తుతం జెడ్డంగి పిహెచ్‌సిలో వైద్యసేవలను పొందుతున్నారు. వరలక్ష్మి భర్త కోసు వెంకటేశ్వరదొర రంపచోడవరం ఐసిడియస్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు.

## వర్షంతో చల్లబడిన వాతావరణం

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

గురువారం సాయంత్రం వర్షం పడింది. ఎండ వేడితో సతమతమవుతున్న జనాలకు కాస్తంత ఉపసమనం లబించింది. జీడిమామిడి, మామిడి పంటలకు వర్షంతో బాటు వడగళ్ళు ఈదురు గాలులు వీస్తే నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

## మాతా శిశు సంక్షేమమే ఐసిడిఎస్ లక్ష్యం : సిడిపిఓ ఎల్. దేవామణి

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త



మాతా శిశు సంక్షేమమే ఐసిడియస్ లక్ష్యమని రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు నూతన సిడిపిఓ లండా దేవామణి అన్నారు. ఇటీవల విధుల్లోకి చేరిన ఆమె గురువారం రాజవొమ్మంగి కార్యాలయంలో ప్రభాతవార్తతో మాట్లాడుతూ విధుల పట్ల తమ సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని అన్నారు. ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తానని వెల్లడించారు. హైరిస్క్, బరువు తక్కువ శిశువులు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి, యూడిసి సత్యకుమారి, ఎల్ డిసి దాసరి వీరబాబు, డిఇఓ చక్రవేణి పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు తనిఖీలను నిర్వహించాలి : ఎంపిడిఓ కోసు బాప్పన్నదొర

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త



సచివాలయ వెల్ఫేర్, మహిళా పోలీసులు , ఎఎన్‌ఎమ్‌లు తనిఖీలను నిర్వహించాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర సచివాలయ ఉద్యోగులకు సూచించారు. గురువారం రాజవొమ్మంగి మండలపరిషత్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో యంపిడిఓ మాట్లాడుతూ మండలంలో ఇటీవల శిశు మరణాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. నులిపురుగులు నివారణపై చేస్తున్న డీవార్మింగ్ మాత్రలు పంపిణీ, హాస్టల్, అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీలు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమాలను చేయాలన్నారు. ఈకార్యక్రమంలో అన్ని సచివాలయ మహిళా, వెల్ఫేర్, ఎఎన్‌ఎమ్‌లు పాల్గొన్నారు.

## జిల్లాలో మహిళా సంఘాలకు రూ.216 కోట్లు వడ్డీ లేని రుణాలు : జిల్లా పిడి ఒమ్మి మురళి





రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఈఏడాది రూ.216 కోట్లు వైయస్ఆర్ సున్నా వడ్డీ రుణాలను ఇస్తున్నట్లు డి.ఆర్.డి.ఏ పిడి ఒమ్మి మురళి అన్నారు. గురువారం సాయంత్రం రాజవొమ్మంగి మండల మహిళా సమైఖ్య కార్యాలయానికి వచ్చిన ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 7284 గ్రూపులకు చెందిన 72,848 మంది మహిళలకు వడ్డీ లేని రుణాల లబ్ధి పొందుతున్నారని తెలిపారు. జిల్లాలో రూ.10 కోట్లు ఉన్నతి రుణాలను వసూలు చేయడం జరిగిందన్నారు. ఇంకా రూ.50 కోట్లు వసూలు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో 23 వేల గ్రూపులు ఉన్నాయని వివరించారు. 1,104 మంది విఓఏలు పనిచేస్తున్నట్లు తెలిపారు. వైయస్ఆర్ భీమా పథకంలో 708 రిజిష్టరు కాగా 574 సచివాలయ పరిధిలో నమోదు అయ్యాయని తెలిపారు. 609 కాల్‌సెంటర్‌కు వచ్చాయన్నారు. 609 అర్జీలకు అనుమతిని ఇవ్వడం జరిగిందని వివరించారు. భీమా మొదట సచివాలయం, కాల్‌సెంటర్, ఏపియం, డియం, పిడి దశల్లో పరిశీలన ఉంటుందన్నారు. అనంతరం వెలుగు సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించి మహిళా సంఘాల్లో లేని మహిళలకు సంఘంలో చేర్చాలన్నారు. రూ.10 లక్షలు దాటిన రుణాల డాక్యుమెంట్లను సిద్ధం చేయాలన్నారు. రుణవసూలు లక్ష్యం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసిలు గౌరమ్మ, పూర్ణిమ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు తొమ్మిది మంది గైర్హాజరు

### చీఫ్ సూపరింటెండెంట్ ఆర్.విజయ్‌మోహన్‌రావు

రాజవొమ్మంగి, మార్చి 16, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికలకళాశాల పరీక్షాకేంద్రంలో గురువారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సర తెలుగు పరీక్షకు మూడు కళాశాలల నుండి 255 మందికి 246 మంది హాజరైనారని, తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని చీఫ్ సూపరిండెంట్, ప్రిన్సిపాల్ ఆర్.విజయ్‌మోహన్‌రావు తెలిపారు. ఒకేషనల్ పరీక్షకు 10 మందికి 10 మంది హాజరు అయ్యారన్నారు.

## 17న విజయవాడలో ఆశ, అంగన్వాడీ కార్మికుల ధర్నా

జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

ఆశ అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఈనెల 17న విజయవాడలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు పడాలరమణ తెలిపారు.గురువారం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆశ, అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమ్మఒడి,ఇల్లు, ఇంటి స్థలాలు, వైఎస్సార్ చేయూత, విద్యాదీవెన ఇవ్వాలన్నారు. ఎన్ఎంగా ఉత్తీర్ణత పొంది ఆశాలుగా పనిచేస్తున్న వారికి ఎఎన్ఎంల ఉద్యోగాలలో వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలు ఫణంగా పెట్టి కరోనాతో మరణించిన ఆశా క్యాకర్తలకు పది లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు.కరోనాతో మరణించిన ఆశా కుటుంబంలో ఒకరికి ఆశాఉద్యోగం ఇవ్వాలి, పెండింగ్లో ఉన్న కరోనా ప్రద్యేక అలవెన్స్ 6వేల రూపాయలు తక్షణం చెల్లించాలన్నారు. ఆశాల పేస్ రికగ్నేషన్, సచివాలయాలకు బదలాయింపు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 17న విజయవాడలో జరుగుతున్న సామూహిక ధర్నా కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ మధ్యాహ్న భోజన కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఎఐటియుసి నాయకులు వామనరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపొట్టిశ్రీరాముల జీవిత చరిత్ర విశేషాలను విద్యార్థులకు వివరించిన ఉపాధ్యాయులు

పాయకరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త



పాయకరావుపేట కెహెచ్‌వాడ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శ్రీపొట్టిశ్రీరాములు చిత్రపటానికి పిల్లలు తయారుచేసిన పూల మాలలు అలంకరించి వందనసమర్పణ గావించారు. ఈ సందర్భంగా శ్రీపొట్టిశ్రీరాముల జీవితచరిత్ర విశేషాలను అలాగే ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన విధానం పట్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్, భావన్నారాయణ, పద్మ, పిఇటి ప్రసాద్ వీరంతా విద్యార్థులకు వివరించారు. 5వ తరగతి హ్యాటగాజీ విద్యార్థి కోరగంటి దుర్గాయశ్వంత్ శ్రీపొట్టిశ్రీరాములు రూపదారునిగా ఏకపాత్రాభినయం చేసి అబ్బురపరిచిన తీరు అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుందరరావు, కుమార్, రమణరాజు, సుష్మ, వియభానుకోటే తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిపన్నుల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలి

### ఇవో పిఆర్‌డి చంద్రశేఖర్



పాయకరావుపేట రూరల్, మార్చి 16 ప్రభాతవార్త

ఇంటిపన్నులు త్వరితగతిన వసూళ్ళు అయ్యేవిధంగా ప్రత్యేకదృష్టి సారించాలని ఇవోపిఆర్‌డి చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఇవోపిఆర్‌డి చంద్రశేఖర్ పాయకరావుపేట మండలం లో గుంటపల్లి, మంగవరం, గోపాలపట్నం గ్రామంలో గల పలు సచివాలయంలను సందర్శించారు. గ్రామ సచివాలయాలలో సిబ్బంది పనితీరును పర్యవేక్షించారు. గోపాలపట్నం గ్రామంలో సచివాలయం సిబ్బందివాలంటీర్లు తదితరులతో ఇంటిపన్నుల వసూళ్ళపై ప్రత్యేకసమావేశం నిర్వహించారు. ఎస్డ్యపిసి షెడ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాలకు చెందిన సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వరుపుల రాజాలేని లోటు పార్టీకి పూడ్చలేనిది

పాయకరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త



ప్రత్తిపాడు నియోజక వర్గం టిడిపి నాయకులు వరుపులరాజా అకాల మరణం పార్టీకి పూడ్చలేనిదని రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి ప్రత్తిపాడు నియోజక వర్గక్లస్టర్ పల్లాగోపి తెలియజేశారు. గురువారం వరుపులరాజా పెదకర్మ కార్యక్రమం సంధర్భంగా వెళ్ళి వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి పల్లాగోపి తమ ప్రగాడసానుభూతి తెలియజేశారు. వరుపులరాజా మాజీ ఎంపిపి, డిసిసిబిబ్యాంకు ఆఫ్కాబ్ వైస్ చైర్మన్ వంటి అనేక పదవులు అలరించి ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా పనిచేసేవారన్నారు. నిరుపేద నిస్సాహాయులకు వైద్యం అందించడం అలాగే ప్రజల సమస్యలపై ప్రత్యేకదృష్టి సారించేవారన్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదని పల్లాగోపి తెలియజేశారు.

## భారీవృక్షం దుంగలు నరకడంపై ఆర్అండ్‌బి సీరియస్

### నరకడం తప్పలేదంటున్న విద్యుత్‌శాఖపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

### విద్యుత్‌శాఖ సిబ్బంది చేతివాటంతో చెట్లు - దుంగలు నరికినట్లు పెద్దఎత్తున ఆరోపణలు



పాయకరావుపేట, మార్చి 16 ప్రభాతవార్త

స్థానిక ఆర్అండ్‌బికి చెందిన భారీవృక్షాన్ని విద్యుత్ అధికారులు నరికివేతపై ఆర్అండ్‌బి అధికారులు సీరియస్‌గా ఉన్నారు. చెట్టునరికివేతపై ఆర్అండ్‌బి జేఈ ఇచ్చిన నోటీసుకు విద్యుత్‌శాఖ అధికారులు ఇచ్చిన సమాధానం సంతృప్తికరంగా లేకపోవడంతో ఆర్అండ్‌బి జేఈ జ్ఞానేశ్వర్ ఉన్నతాధికారులైన డిఈ, ఈఈలకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సమీపంలో మెయిన్‌రోడ్‌పై ఆర్అండ్‌బి పరిధిలో ఉన్న భారీవృక్షం చెట్టు దుంగలు విద్యుత్‌శాఖ అధికారులు అక్రమంగా నరికివేశారు. దీనిపై ప్రభాతవార్త సుమారు నెలరోజుల క్రితం విద్యుత్‌శాఖ చేతివాటం భారీవృక్షం కొమ్మలులోనుంచి వెలుగులోనికి వచ్చిన బిల్డింగ్ అనే శీర్షికన వార్తాకధనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనంతో ఆర్అండ్‌బి అధికారుల అనుమతి లేకుండా నూతనంగా నిర్మించిన ఓభారీ బిల్డింగ్‌కు ఆర్అండ్‌బి చెట్టు అడ్డంవచ్చిందని చెప్పి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విద్యుత్‌శాఖ అధికారులు చెట్టుకొమ్మల పేరుతో పెద్దపెద్ద దుంగలను తొలగించారు. బిల్డింగ్ యజమానితో లాలూచిపడి విద్యుత్ వైర్లకు చెట్టుకొమ్మలు అడ్డుగా వస్తున్నాయని చెప్పి రికార్డులో చూపించి కొమ్మలకు బదులు చెట్టుకు ఆనుకుని ఉన్న నాలుగైదు అడుగుల సైజు దిమ్మలు నరికివేశారు. ఈ చెట్టు దిమ్మలు నరికి వేయడం వెనుక విద్యుత్‌శాఖ బిల్డింగ్ యజమానితో ఆర్థికలావాదేవులతో కుమ్మక్కైనట్లు ఆరోపణ వెల్లువెత్తిన విషయం తెలిసిందే. విద్యుత్‌శాఖ చెపుతున్నట్టు ఆ కొమ్మలు విద్యుత్‌శాఖ పేరుతో చెట్లవెనుక ఉన్న నూతన బిల్డింగ్ ఇంటి యజమాని తన బిల్డింగ్ బయటకు కనిపించడంకోసం నరికించినట్టు ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. ఆ ఆరోపణలు పక్కన పెట్టి విద్యుత్‌శాఖ మాత్రం తామే చెట్టుకొమ్మలు కొట్టామని ప్రభాతవార్తకు వివరణ కూడా ఇచ్చింది. చెట్టు నరికివేతపై ప్రభాతవార్త కథనంపై స్పందించిన ఆర్అండ్‌బి జేఈ జ్ఞానేశ్వర్ విద్యుత్‌శాఖ ఏఈకి తమ అనుమతి లేకుండా చెట్టుదుంగలు ఎందుకు నరికారని మీకు వాటిని నరికే హక్కు ఎవరిచ్చారని వివరణ ఇవ్వాలని నోటీసు జారీ చేశారు. విద్యుత్‌శాఖ ఏఈ విద్యుత్‌వైర్లకు చెట్టు అడ్డంగా వస్తున్నందున చెట్టునరకడం జరిగిందని చెట్టునరికే హక్కు తమకు ఉందని ఆర్అండ్‌బికి వివరణ ఇచ్చారు. విద్యుత్‌శాఖ అధికారులు ఇచ్చిన వివరణ చెట్టుదిమ్మలు నరికిన విధానానికి పొంతన లేకపోవడంతో స్థానిక ఆర్అండ్‌బి జేఈ ఉన్నతాధికారులు డిఈ, ఈఈలకు జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేశారు. భారీవృక్షం చెట్టు దిమ్మలు నరికివేతపై విద్యుత్ శాఖ సిబ్బందిపై ఆర్అండ్‌బి అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.

## పుట్టినరోజుకు వెళ్ళిన యువకుడు మృతి

### మరొక యువకుడికి తీవ్రగాయాలు

పాయకరావుపేట రూరల్, మార్చి 16 ప్రభాతవార్త



స్నేహితుల పుట్టినరోజు వేడుకలకు వెళ్ళి తిరిగి పల్సర్‌బైక్‌పై వస్తున్న ఇద్దరు యువకులు రోడ్డుపై కుక్కను ఢీకొని కిందపడటంతో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందగా మరొక యువకుడు తీవ్రగాయాలతో కాకినాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాయకరావుపేట మండలం శ్రీరామపురం గ్రామానికి చెందిన నాని(22) ఎస్‌నర్సాపురం గ్రామానికి చెందిన కెచిన్ని (24) చిననర్సాపురంలో వారి చిన్ననాటి స్నేహితుడు భర్తుడేకు వెళ్ళి పుట్టినరోజు వేడుకలు ముగించుకుని తిరిగి గతరోజు రాత్రి 3 గంటల సమయంలో నర్సాపురం మార్గమధ్యంలో కుక్క అడ్డంగా రావడంతో ఢీకొని కిందపడిపోయారు. ఈ సంఘటనలో నాని అక్కడికక్కడే మరణించగా చిన్నికి తీవ్రంగా గాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండటంతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలియజేశారు.



## చింతూరులో గాలివాన బీభత్సం

### గోడకూలి ఉపాధ్యాయుడు మృతి

చింతూరు మార్చి 16 ప్రభాతవార్త

చింతూరులో గురువారం సాయంత్రం గాలివాన భీభత్సం సృష్టించింది.చింతూరు మండలం సుద్దగూడెం అనే గ్రామములో ఇంటి గోడతో పాటు తలుపు పైన పడిపోయి జగన్‌మోహన్‌రావు అనే ఉపాధ్యాయుడు ప్రాణాలు కల్పోయాడు.సుద్దగూడెంలో ఇటుక బట్టి వద్ద ఉన్న సమయంలో గాలివాన భీభత్సంతో ఇంటి గోడ కూలీ తలుపు పైనపడటంతో మృతిచెందాడు.

## ఉరిపోసుకుని యువతి ఆత్మహత్య

పాయకరావుపేట రూరల్, మార్చి 16 ప్రభాతవార్త



ఉరిపోసుకుని ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడినట్లు పాయకరావుపేట పోలీసులు గురువారం తెలియచేసారు. మండలంలోని గోపాలపట్నం గ్రామానికి చెందిన గౌరిదేవి(24) ఇంటిలో వంటగది దూలానికి ఎవరూ లేని మధ్యాహ్న సమయంలో ఉరిపోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలు సుమారు రెండునెలల నుండి గొంతునొప్పి అలాగే ముక్కులోపల భాగంలో పుండువేయడం వలన అది తగ్గకపోవడంతో ఆహారం తినక నీరసపడిపోయి ఆత్మహత్య చేసుకుని మృతిచెందినట్లు మృతురాలు తండ్రి నాగేశ్వరరావు ఇచ్చిన పిర్యాదుమేరకు సిఐ అప్పలరాజు ఆదేశాలమేరకు ఎస్ఐ జోగారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. మృతురాలు గౌరిదేవి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు తెలియజేశారు.

## జగన్‌రెడ్డి బడ్జెట్ 'కొత్త సీసాలో పాత సారా'

### మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీష్



అనకాపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

అసెంబ్లీ ప్రారంభంలో గవర్నర్ ప్రసంగం రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని, సామాజిక న్యాయాన్ని మరుగుపరచి అంకెల గారడీలతో మభ్యపెట్టి వంచన చేసేలా ఉందని, జగన్‌రెడ్డి బడ్జెట్ 'కొత్త సీసాలో పాత సారా'ల ఉందని అనకాపల్లి జిల్లాతెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ నాలుగేళ్ళలో కొత్తగా పరిశ్రమలు పెట్టినట్టుగానీ, ఉపాధి కల్పించినట్టుగానీ, చెప్పలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని నాగజగదీష్ విమర్శించారు. రాబోయేరోజుల్లో చేయబోయే ప్రణాళికలను భూతద్దంలో పెట్టి చూపించారని, నాలుగేళ్ళుగా నవరత్నాలు పేరిట అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నగదు బదిలీ పథకాలు, లెక్కల్లోనే ప్రసంగమంతా నిండి పోయిందని నాగజగదీష్ పేర్కొన్నారు. ఇందులో కొత్తదనం ఏమి లేదని, కొత్తగా పథకాలు లేవని యువత భవిష్యత్‌ను భరోసానిచ్చే అంశాలు ఏమి లేవని తెలిపారు. కేంద్రం రాష్ట్రాని చేసిన అన్యాయం, రావాల్సిన నిధులు, గురించి కనీస ప్రస్తావనలేదన, ప్రత్యేక హోదా విభజన హామీల ఊసే లేదని నాగ జగదీష్ మండిపడ్డారు. కార్మికుల వేతనాలు, కాంట్రాక్టు రెగ్యులైజేషన్ విస్మరించారని, ఉద్యోగులు ఉపాధ్యాయుల బకాయిలు సిపిఎస్ రద్దు ప్రస్తావన లేదని మంత్రి పదవులుతోసామాజిక న్యాయం రాదని, దిశ యాప్‌తో మహిళలకురక్షణ దొరకలేదని చట్టం అమలు ఊసేలేదని నాగజగదీష్ విమర్శించారు. వైయస్సార్ జలకళ పూర్తిగా విఫలమయ్యిందని, జగనన్న పాలవెల్లువను అమూల్ కంపెనీకి తాకట్టు పెట్టారని, సంస్కరణల పేరుతో ఆస్తిపన్ను పెంచారని చెత్తపన్ను విధించారని ఇది ప్రజలపై భారం వేశారని ఆవేదన నాగజగదీష్ వ్యక్తపరిచారు. స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కలగానే మిగిలిపోయాయని, పంటలకు గిట్టుబాటు ధరలు, కౌలురైతు సమస్యలు, నాలుగేళ్ళలోక డిఎస్సీ నోటిఫికేషన్, ప్రతి ఏటా జనవరి నెలో నిరుద్యోగులకు జాబ్‌క్యాలెండర్, ప్రస్తావన లేదని రాష్ట్రంలో 50వేల 670 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఒకనోటిఫికేసన్‌కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల 46 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా ఇంతవరకు భర్తీ గురించి పట్టించకపోవడం జగన్‌రెడ్డి గారడీలకు నిదర్శనమని నాగజగదీష్ విమర్శించారు.

## కుటుంబ డాక్టర్ విధానం సేవలను సమీక్షించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, మార్చి 16 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల బోని (పాకేరు)లో కుటుంబ డాక్టర్ విధానం సేవలను సందర్శించి సమీక్ష చేశారు. ఎన్‌సిడి సర్వే, ఎఎన్‌సి, పీఎన్‌సి సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. తదుపరి మంచానికే పరిమితమైన పి.సూర్యనారాయణ వారి ఇంటికి డాక్టర్స్ బృందం (ఎఫ్‌పిసి)తో వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అందరికీ వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకుని సంతృప్తి చెందారు. వైద్యులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. సమయపాలన పాటించాలని, బయోమెట్రిక్ హాజరు వేయాలని ఆదేశించారు. తదుపరి ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లి తనిఖీ చేశారు. వైద్యాధికారులు ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బంది అందరు డ్రెస్ కోడ్ పాటించాలని, పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రసవాల సంఖ్య పెంచాలని, అనుమానిత రక్తపోటు కేసులను గుర్తించి చికిత్స అందించాలని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంలో డా.ఎన్.రమారెడ్డి, పిహెచ్‌సీ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం పాల్గొన్నారు.

## ఫ్యాన్సీ నెంబర్లు వేసుకుని తిరుగుతున్న 60 వాహనాలపై కేసుల నమోదు



మాధవధార, మార్చి 16 ప్రభాతవార్త

నేడు మధురవాడ, శీలానగర్ వద్ద పలు ప్రాంతాల్లో ఫ్యాన్సీ నెంబర్ ప్లేట్లతో తిరుగుతున్న 60 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎంవిఐలు వేణుగోపాలరావు, ఎస్ గణేష్‌రెడ్డి, సుధీర్, రోఖిమున్నిసా పాల్గొన్నారు. ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు. హై సెక్యూరిటీ ప్లేటు బుక్ చేసుకోవడానికి మా వెబ్‌సైటుకు వెళ్లి స్లాటును నాలుగు చక్రాల వాహనాన్ని రూ.620, ద్విచక్ర వాహనాన్నికి రూ.245లు రుసుము చెల్లించాలని హై సెక్యూరిటీ ప్లేటు కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వారి స్లాట్ ప్రకారం నెంబర్ ప్లేటు బిగించడం జరుగుతుందని తెలిపారు.

## 15-19 మార్చి వరకు అమెజాన్ ఇన్‌తో వరల్డ్ స్లీప్ డే సంబరం చేయండి

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

నిద్ర అనేది ప్రతి ఒక్కరి పూర్తి ఆరోగ్యం, సంక్షమానికి సంబంధించిన అంశం కాబట్టి మనకు మనం నాణ్యతతో కూడిన నిద్ర, మంచి మానసికమైన ఆరోగ్యాన్ని బహుమతిగా ఇచ్చుకుందాం. ఈ వరల్డ్ స్లీప్ డే కోసం 15-19 మార్చి వరకు తమ సేల్‌తో అమెజాన్.ఇన్ ఉత్తేజభరితమైన డీల్స్ ఆఫర్స్ ను అందిస్తోంది. కస్టమర్స్ మ్యాట్రెసెస్, బెడ్స్, దిండ్లు, బెడ్ షీట్స్ మీ నిద్రకు కావలసిన అన్నింటి పై 75 శాతం వరకు డిస్కౌంట్‌కు పొందవచ్చు తమ ఇంటిని ఆనందకరమైన ప్రపంచంగా మార్చవచ్చు 50ప్లస్ ప్రముఖ బ్రాండ్స్‌లో వేయి డీల్స్ పొందండి వరల్ట్ స్లీప్ డే నుడు మీ నిద్రకు పరిష్కారం పొందండి. ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డ్స్ పై తక్షణమే 10శాతం డిస్కౌంట్ ఈఎంఐ ఆఫర్స్ పొందవచ్చు ప్రణాళిక చేయబడిన డెలివరి, 24నెలలు వరకు నో-కాస్ట్ ఈఎంఐ వంటి ప్రసిద్ధి చెందిన బ్రాండ్స్ యైన ద స్లీప్ కంపెనీ లివ్ ఫ్యూర్, అమెజాన్ బ్రాండ్ సోలిమో డ్యూరోఫ్లెక్స్ స్లీపీహెడ్ వంటి ప్రయోజనాలను కూడా పొందవచ్చు

## శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రిలో ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు



పీఎం పాలెం, మార్చి 16 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలో నాణ్యమైన కంటి వైద్యం అందించడంలో ఎంతో పేరు గాంచిన వేపగుంటలోని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ప్రపంచ గ్లకోమా వారోత్సవాలను మార్చి 12 నుంచి 18 వరకు జరుపుకుంటుంది. ఈ కార్యక్రమంలో భాగంగా హాస్పటల్ నుంచి వేపగుంట వరకు గ్లకోమా వ్యాధి అవగాహనపై ఒక ర్యాలీని నిర్వహించారు. డా.టి.రవీంద్ర సీనియర్ గ్లకోమా స్పెషలిస్ట్ శంకర్ ఫౌండేషన్ ఈ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో డా.మంజువల్లి, గ్లకోమా కన్సల్టెంట్ ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. డా.రవీంద్ర మాట్లాడుతూ గ్లకోమా అనేది నిశ్శబ్దంగా కంటి చూపును అపహరించే వ్యాధి అని, ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకుని తగిన సమయంలో కంటి చికిత్సలు చేయించుకుని వ్యాధి నిరోధానికి ప్రజలు కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. శంకర్ ఫౌండేషన్‌లో అన్ని రకాల కంటి శస్త్ర చికిత్సలకు మెరుగైన వైద్యం అందించడంలో డాక్టర్లు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా ఆసుపత్రిలో రోగులకు గ్లకోమాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డా.మంజువల్లి గ్లకోమాపై ఒక అవగాహన కార్యక్రమాన్ని రోగులకు నిర్వహించారు. గ్లకోమా వ్యాధిపై డ్రాయింగ్, పెయింటింగ్‌పై ఉద్యోగుల్లో పోటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను ఆఖరు రోజు ప్రదానం చేస్తారు.

## ఏపి రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం దిశగా బడ్జెట్ రూపొందించడం హర్షణీయం

### చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ

జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమాన్ని విజయతీరాలకు తీసుకువెళ్ళేవిధంగా గురువారం బడ్జెట్లోఒక ప్రణాళిక ద్వారా కేటాయింపులు జరిగి 2,79,27,927 కోట్ల రూపాయల బడ్జెట్ రూపొందించడను క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ హర్షం వ్యక్తం చేసారు. విజయం, విపత్తులు ఒకేలా చూడగలిగితే ప్రజల విశ్వాసం పొందవచ్చు అని తెలియచేసే విధంగా, నిరంతర కార్యదీక్షతో విశాల దృక్పదంతో వైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ వేనిఫెస్టోని గ్రామ, వార్డు సిచవాలయాల వరకు సుస్థిర అభివృద్ధి, సుస్థిర పరిపాలన అందించే విధంగా బడ్జెట్లోని అంశాలున్నాయి. జీవనోపాధజ, సామర్థ్యం, అభివృద్ధి సాధికారిక, సామాజికబద్రత, మౌళికసదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధి దూసుకువెల్లే విధంగా బడ్జెట్లో కేఠాయింపులు జరిగాయి. 2022-23 సంవత్సరాలలోని స్థూల ఉత్పత్తి శాతాన్ని పది శాతం అభివృద్ధి వైపు చూపిస్తూ 2023-24 సంవత్సరపు అంచనాలు వేయడం రాష్ట్ర అభవృద్ధికి ముందడుగు, విద్యా, వైద్య, ఆరోగ్య, రంగాలకు అత్యధికంగా నిధులుకేటాయిస్తూ ఆ రంగాల ప్రాముఖ్యతను మరొక్కసారి తెరమీదకు తీసుకురావడం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకి పట్టుకొమ్మలైన నవరత్నాలు, 21 రకాల డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్‌ఫర్ సిస్టమ్ ద్వారా 54228 కోట్లు కేటాయించడంతో సంక్షేమ రంగంలో భారతదేశంలోనే ఎపి ముందు వరసలో ఉంది.అల్ప సంఖ్యాకవర్గాల వారికి 2240.09 కోట్లు కేటాయిస్తూ పాస్టర్ల గౌరవ వేతనం 5000 మౌజంలకు గౌరవ వేతనం 5వేలు, చొప్పున ఇస్తూ ఇమామ్లకు పదివేల రూపాయలు ఇవ్వడం, వైఎస్సార్ షాదితోఫా, జెరూసలేం హజ్‌వెళ్ళే యాత్రికులకు ప్రభుత్వం తరుపున ఆర్థికసహాయం అందించే పథకాలను కొనసాగించడం వలన, అగ్రవర్ణ నిరుపేదలకు బిసి, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అధిక మొత్తంలో నిధులుకేటాయించడం వలన ముఖ్య మంత్రి వైయస్‌జగన్మోహనరెడ్డి పరిపాలన అన్ని వర్గాల వారికి ఒక భరోసా కల్పించినట్లుయింది.

## కొనసాగుతున్న ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

5వ పేజీ తరువాయి

కలిపారు. 228 ఓట్లు చెల్లనివిగా గుర్తించిన అధికారులు, ఉత్తరాంధ్రలో మొదటి రౌండ్‌లో తెదేపా అభ్యర్థి (8,854 ఓట్లతో) మొదటిస్థానంలో, వైసీపీ అభ్యర్థి (7,850 ఓట్లతో) 2వ స్థానంలో పీడీఎఫ్ అభ్యర్థి (5,346ఓట్లతో) 3వ స్థానంలో ఉన్నట్లు సమాచారం తాజాగా అందింది. ఇప్పుడు అందినతాజా సమాచారం... తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి రౌండ్‌లో దూసుకుపోతున్న తెదేపా అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్... 60 శాతం పైగా ఓట్లతో ముందంజలో ఉన్న కంచర్ల శ్రీకాంత్, మొదటి రౌండ్ పూర్తి అయ్యేసరికి 4000 లీడ్‌లో కంచర్ల శ్రీకాంత్ అందిన సమాచారం మేరకు తెలియజేయడం జరిగింది.ఉత్తరాంధ్రలో మొదటి రౌండ్‌లో 28000 ఓట్లుకు పైగా టిడిపి బలపరిచిన అభ్యర్థి సుమారు 14,000 ఓట్లను సాధించినట్లు సమాచారం... మిగిలిన ఓట్లు వైసీపీ, పిడిఎఫ్, బీజేపీ అభ్యర్థుల పోలైనట్టుగా తెలుస్తోంది.

## పరిశ్రమ హోదాతోనే పర్యాటక వికాసం

5వ పేజీ తరువాయి

వాటిని ఒప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా జరుగుతున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు.

### గిగ్ వర్కర్లు సామాజిక భద్రతకు నిధి

వ్యవస్థలో పని చేసే వర్కర్ల (తాత్కాలిక కార్మికులు) సామాజిక భద్రత కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేసినట్లు కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి రామేశ్వర్ తెలి పేర్కొన్నారు. గిగ్ ప్లాట్‌ఫామ్స్ పై పని చేస్తున్న తాత్కాలిక కార్మికులకు కనీసం వేతన విధానం అమలుపై రాజ్యసభ లో విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ సంఘటిత, అసంఘటిత రంగాలలో పని చేస్తున్న శ్రామికులు అందరూ కనీస వేతనం పొందడానికి అర్హులుగా చేస్తూ ప్రభుత్వం 2019లో వేతన కోడ్ చట్టాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఈ చట్టం ప్రకారం ప్రతి కార్మికుడు పని చేసే వ్యవధి, గంట దినసరి, నెలసరి అయినప్పటికి వేజ్ కోడ్ కింద అతను కనీస వేతనం పొందడానికి అర్హుడని మంత్రి వెల్లడించారు సేవా రంగంలో గిగ్ ఆర్థిక వ్యవస్థ పాత్ర గణనీయపాత్ర పోషిస్తున్న దృష్ట్యా గిగ్ ప్లాట్‌ఫామ్ పై పనిచేసే గిగ్ వర్కర్ల కోసం సామాజిక భద్రత కోడ్ చట్టం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కోడ్ ద్వారా తొలిసారిగా గిగ్ వర్కర్ ను చట్టం నిర్వహించినట్లు తెలిపారు. గిగ్ వర్కర్లు సామాజిక భద్రత కోసం పలు పథకాలను ప్రవేశపెట్టబోతున్నట్లు చెప్పారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం సామాజిక భద్రత నిధిని ఏర్పాటు చేసే సౌలభ్యాన్ని కోడ్ కల్పిస్తోంది అలాగే అగ్రిగేటర్ తమ వార్షిక టర్నోవర్లో 1 శాతం నుంచి 2 శాతం లేదా వర్కర్లకు చెల్లిస్తున్న మొత్తంలో పరిమితులకు లోబడి 5శాతం వరకు సామాజిక భద్రతా నిధికి చందా ఇవ్వడం ద్వారా వర్కర్ల సంక్షేమ నిధికి తోడ్పడవచ్చని మంత్రి తెలిపారు.

### కార్మిక శాఖ నిధుల్లో 98 శాతం వినియోగం

కార్మిక ఉపాధి కల్పన శాఖ ద్వారా వివిధ పథకాలకు కేటాయించిన నిధుల్లో 98శాతం వినియోగించినట్లు కార్మిక ఉపాధి కల్పన శాఖ సహయ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం కార్మిక ఉపాధి, కల్పన మంత్రిత్వశాఖ ద్వారా అమలుచేస్తున్న పలు పథకాలకు సంబంధించిన నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు కావడంలేదన్న విషయం తెలిపారు. 2021-22 ఆర్థిక సంవత్సరం కోవిడ్ మహమ్మారి వివిధ పథకాలకు నిధుల వినియోగంపై ప్రభావం చూపడం వలన కాలయాపన జరిగింది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు కోచింగ్ గైడెన్స్ నేషనల్ కెరీర్ సర్వీస్ వర్తకలకు సంబంధించిన ప్రధాన మంత్రి శ్రమ యోగి మాన్‌ధన్ నేషనల్ పెన్షన్ వంటి పబ్లిక్ పేషింగ్ స్కీమ్‌లు గణనీయంగా ప్రభావితమయ్యాయని తెలిపారు. పరిస్థితులు చక్కబడిన వెంటనే రిజిస్ట్రేసణన్లను మెరుగుపరిచేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పరిస్థితులు చక్కబడిన వెంటనే రిజిస్ట్రేషన్ మెరుగుపరిచేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ లేబర్‌వెల్ఫేర్ స్కీం సబ్ కాంపోనెంట్ పథకమైన రివైజ్డ్ ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్కీం వంటి పథకాలు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన సమగ్ర శిక్ష యోజన పథకాల్లో విలీనం చేసినట్లు తెలిపారు. పీఎంఆర్పీవై పథకం కింద లబ్ధిపొందేంకు 2021-22 ఆర్థిక సంవత్సరం చిట్టచివరిది కావడంతో పథకం కింద నమోదుచేసుకున్న యాజమానులు అంతకు ముందు సంవత్సరాల వినియోగం ఆధారంగా ఊహించిన డిమాండ్ రాలేదని అన్నారు. మంత్రిత్వ శాఖ ఇతర పథకాలలో నిధుల వినియోగాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేసిందని 13306.50 కోట్ల బీఈకి వ్యతిరేకంగా రూ.11211.97 కోట్ల నగదు సప్లిమెంటరీని తీసుకొని రూ. 24036.33 కోట్ల ఖర్చు చేసిందని అన్నారు. ఇది అది మొత్తం కేటాయింపుల్లో 98.3శాతం వినియోగించినట్లు మంత్రి తెలిపారు.

## ఏపి-తెలంగాణా - ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో నకిలీ నోట్ల చెలామణి

5వ పేజీ తరువాయి

చేస్తున్నారని, ఆ విషయం తమ దృష్టి రావటంతో తమ సిబ్బందిని అలెర్ట్ చేయటంతో నిందితులు పట్టుబడినట్టు తెలిపారు. నకీల నోట్ల ముఠ గుట్టు రట్టు చేసేటందుకు ఎటపాక సిఐ గజేంద్రకు ఆదేశాలు జారిచేయటంతో వి.ఆర్.పురం, కూనవరం, ఎటపాక యస్.ఐ.ల ఆధ్వర్యంలో నకిలీ నోట్ల చెలమణి ముఠాపై దృష్టిసారించారని.బుధవారం రాత్రి వి.ఆర్.పురం మండలం రేఖపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో దాడులు చేసి 9 మంది ఆదుపులోకి తీసుకున్నారని, వారిని విచారించటంతో మొత్తం వ్యవహారం బయటపడిందిని తెలిపారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో పొదిలి మురళి,జంగం శ్రీనివాస్,కఠారి సామ్రాజ్యం, గౌడుగోళ్ళ కిరణ్‌కుమార్, వేముల పుల్లారావు, కొనకాళ్ళ చిట్టిబాబు,పొదిలి శ్రీనివాస్,పాకనాటి నాగేశ్వరరావు,పసుపులేటి ఉమేష్‌చంద్రలు ఉన్నారు. వారి వద్ద నుంచి నకిలీ నోట్లతో పాటు నోట్ల తయారికి వాడుతున్న క్వాలీజెన్స్ సోడియం థైసోలేట్ ద్రావణం, ఐయోడిన్,ఎప్సన్ కలర్ ప్రింటర్,కెనాన్ బ్లాక్ ప్రింటర్,సిపియు,మోనిటర్,ల్యామినేటర్,బండిల్స్, స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. 9 మంది నిందితులపై దుర్గి, మాచర్ల, విస్సన్నపేట, జంగారెడ్డిగూడెం,చేబ్రోలు,అశ్వరావుపేట వంటి ప్రాంతాల్లో కేసులు ఉన్నాయని తెలిపారు. ఇంకా ఇద్దరు ముద్దాయిలను అరెస్టు చేయాల్సి ఉందని,ఇప్పటికే ఈ ప్రాంతాల్లో కొంత మేర నకిలీ నోట్లు చెలమణి ఆయ్యాయని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యస్.పి.కోరారు.ఈ సందర్భంగా దొంగనోట్ల కేసును ఛేధించటంలో కీలకపాత్ర వహించిన సిఐ గజేంద్రకుమార్ ఎటపాక, యస్.ఐ పార్ధసారధి ఎటపాక, యస్.ఐ.దుర్గాప్రసాద్ వి.ఆర్.పురం,యస్.ఐ.వెంకటేష్ కునవరం, వారి సిబ్బంది విక్టర్‌బాబు, జయచంద్ర, రామాజనేయులు,వెంకటేశ్వరరాజు,రవి,నిర్మలకుమార్,యస్.వి.ప్రసాద్,చినబాబు,వెంకటరత్నం,పియస్‌డి శ్రీనివాస్,శ్రీనుబాబు, దుర్గారావు, రామకృష్ణ, సూర్యకుమార్,నజీర్,వీరబాబులను యస్.పి అభినం దించారు. ఈ విలేకరుల సమావేశంలో ఓయస్‌డి రంపచోడవరం కృష్ణకాంత్, చింతూరు ఎయస్‌పి మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌ఫేర్‌కు గురుకుల పాఠశాల విద్యార్థి

గొలుగొండ మార్చి 16, ప్రభాతవార్త



జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స ఫేర్‌కు గొలుగొండ గురుకుల పాఠశాల విద్యార్థి ఏంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ రుత్తల రామకృష్ణ తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంకు గాను జిల్లా స్థాయిలో సైన్సు ఫేర్‌కు పాఠశాల విద్యార్థి అల్లు గిరిబాబు ఏంపికయ్యారని అన్నారు. సైన్సు ఫేర్‌లో 2600మంది ప్రాజెక్టులు జతపర్చగా వారిలో 244మందిని ఏంపిక చేసారని వీరిలో గిరబాబు ఉండటం అబినందనీయన్నారు. వీరికి విద్యార్థి బ్యాంకు ఖాతాలో 10వేలు చోప్పున జమచేయడం జరిగిందన్నారు. అలాగే ఏంపికై 244మందిలో 164మంది తమ ప్రాజెక్టులను అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసారని అన్నారు. గురుకుల పాఠశాల నుండి గిరిబాబు అటోమెటిక్ ఎస్‌యంఎస్‌తో పేషంట్ మెనటరింగ్ వ వ్యవస్థ అనే ప్రాజెక్టును తారుచేసారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని అభినందిస్తు ఉపాధ్యాయులు సుధాకర్, మురలీకృష్ణ ప్రశంచించారు.

## పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

### 6 కేసులు నమోదు -2 వాహనాలు సీజ్ - అధిక లోడు తీసుకు వెళుతున్న 19 వాహనాలపై కేసులు నమోదు -4 వాహనాలు సీజ్



మాధవధార, మార్చి 16 ప్రభాతవార్త

గత రెండురోజులుగా పన్ను చెల్లించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వంచి పన్ను చెల్లించని 6 వాహనాలపై కేసులు నమోదు చేసి 6 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని ఉప రవాణా కమిషనర్ రాజా రత్నం తెలిపారు. అధిక లోడును తీసుకు వెళుతున్న 19 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగిందని ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎంవిఐలు ఐ.వేణుగోపాలరావు, కె.శ్రీనివాస్, ఎఎంవిఐలు, శిరీషా దేవి, లలితా, శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన తెలిపారు.

## అ... అనాదికి... అస్వచ్ఛంద సంస్థతోడైంది

### అంత్యక్రియలు నిర్వహించిన సాధన సంస్థ

నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఎక్కడో మట్టిలో కలిసి పోయే ఈ శరీరానికి ఏ దిక్కు లేకపోతే ఆ సంస్థలు ముందుకు రాకపోతే వారి పరిస్థితి ఏమిటి ... అలాంటిది అనకాపల్లి జిల్లా అనకాపల్లికి చెందిన సాధన స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఒక అనాదకి అంత్యక్రియలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన సంఘటన... మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన సంఘటనలో రోడ్డు దాటుతున్న అనాధ మహిళ గాయపడిన విషయం తెలిసిందే. ఈ గాయపడిన మహిళకు మెరుగైన చికిత్స నిమిత్తం పాయకరావుపేట 108 సిబ్బంది కాకినాడ జిల్లా తుని ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషయంగా ఉండడంతో కాకినాడకు ఎస్ఐ శిరీష తరలించగా చికిత్స పొందుతూ అక్కడ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ శిరీష తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు ద్వారా సమాచారం తెలుసుకున్న అనకాపల్లికి చెందిన సాధన సంస్థ ప్రతినిధులు కాకినాడకు చేరుకుని పోలీసుల సమక్షంలో ఆ అనాద మహిళకు అంత్యక్రియలు కాకినాడలో నిర్వహించారు. ఈ విధంగా ముందుకొచ్చిన సాధన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులను ఎస్ఐ శిరీష అభినందించారు. సమాజంలో ఇటువంటి వారు ఉండడం వలన ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు. వీరితో పాటు హోం గార్డు కిరణ్ ఉన్నారు.

## జగనన్న కాలనీ పేరుతో దారి మళ్లిస్తున్న ఇసుక లారీలు

### మహారాజ్ పేట జంక్షన్లో లారీ యజమానుల ఆందోళన

భీమునిపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

జగనన్నకాలనీ పేరుతో ఇసుక లారీలనుదారి మళ్లించి ప్రవేట్‌గా ఇసుక అమ్మకం చేస్తున్నారని లారీలను మహారాజపేట జంక్షన్లో క్వారీ లారీ సంఘం నిలుపుదల చేసింది. ప్రభుత్వపరంగా జగనన్న కాలనీలకు ఇసుక పేరుతో జయప్రకాష్ పవర్ వెంచర్ సంస్థ ప్రతిరోజు లారీలు మళ్లించి లారీ రు.40,000 నుంచి రు.80,000 అమ్మకం చేస్తున్నారని ఈ విధానంలో లారీలపై ఆధారపడి జీవిస్తున్న లారీ యజమానులు నష్టపోతున్నామని క్వారీ లారీ సంఘం నాయకులు నమ్మి మాధవరావు, కర్రి వెంకటరమణ, బోట్టా సురేష్, కొయ్య శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. శ్రీకాకుళంలో ఇసుక ర్యాంపు ప్రభుత్వంకు చెందిన పెద్దలు జయప్రకాష్ పవర్ వెంచర్ పేరుతో నిర్వహిస్తున్నారని లారీ సంఘం మాజీ అధ్యక్షుడు నమ్మి మాధవ రావు చేప్పారు. ప్రభుత్వానికి చెందిన పనులకు భీమిలి రిచ్చి నుండి ఇసుక తీసుకోవాలన్నారు. ఇసుక లారీలు భీమిలి రీచ్‌కి వెళ్లకుండా మహారాజుపేట జంక్షన్ వద్ద దొంగ బిల్లులు జారీ చేసి లారీలతో ఇసుక ప్రైవేట్ సంస్థలకు అమ్మకం చేస్తున్నారని లారీ యజమానులు మహారాజుపేట జంక్షన్ వద్ద ఆరు లారీలను పట్టుకొని ఆర్టీవో ముందు ఉంచారు. 18 టన్నులు ఇసుక లోడు చేయవలసింది 40 టన్నులు ఇసుక లోడింగ్ చేశారని ప్రభుత్వం పనులకు అని చెప్పి నిబంధనలను అతిక్రమించిన లారీలను సీజ్ చేయాలని లారీ యాజమాన్యాలు డిమాండ్ చేశారు. జయప్రకాష్ పవర్ వెంచర్స్ ప్రైవేట్ లారీలకు అదనంగా ఇసుక లోడ్ చేసి అధికారులచే పట్టించి తిరగకుండా చేసి వారి లారీలతో వ్యాపారం చేసుకుంటున్నారని, ఈ విషయంపై అధికారులు విచారణ జరిపించాలన్నారు. విశాఖపట్నం ఆర్టీవో వేణు గోపాల్ సంఘటన స్థలం చేరుకొని లారీలు తగు చర్యలు తీసుకుంటానని చెప్పారు. ఆర్టీవో లారీలు రికార్డులు స్వాధీనం చేసుకొని విలన్స్ అధికారులు విచారణకు పంపించారు.

## 120 అడుగుల రోడ్డు విస్తరణను తక్షణమే చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు

నర్సీపట్నం, మార్చి 16 ప్రభాతవార్త



నర్సీపట్నంలో జనాభా పెరుగుదల, పట్నం పెరుగుదల నేపథ్యంలో 120 అడుగుల మేరకు మెయిన్ రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేపట్టాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు డిమాండ్ చేశారు. గురువారం నర్సీపట్నం సిపిఎం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. నిత్య విద్య, వైద్యం, ఉపాధి, ఆరోగ్య అవసరాలకు నర్సీపట్నంకు నిత్యం వేల మంది. అనేక ప్రాంతాల నుండి వస్తుంటారన్నారు. అందుకు అనుగుణంగా రోడ్డు, డ్రైనేజీ సౌకర్యం సక్రమంగా లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షాకాలంలో డ్రైనేజీ కాలువలు రోడ్లపైకి పొంగుతున్నాయన్నారు. ఉన్న వాణిజ్య సంస్థలులో పార్కింగ్ సదుపాయాలు లేవని, రోడ్లలపై పార్కింగ్ చేస్తే పోలీసులు కేసులు పెడుతున్నారన్నారు. అలాగే రోడ్లలపై జీవనోపాధి పొందే ఆటో, రిక్షా కార్మికలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ఉపాది కోల్పోతున్నారన్నారు. కావున 120 అడుగులకు రోడ్డు విస్తరణ చేపట్టాలన్నారు. రోడ్డు విస్తరణలో నష్టపోతున్నా భవన యజమాన్యాలకు చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు, కె.రామకృష్ణ పాల్గొన్నారు.

## 120 అడుగులకు నర్సీపట్నం రోడ్డు విస్తరణ చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ



నర్సీపట్నం, మార్చి 16 ప్రభాతవార్త

ఏజెన్సీ ముఖద్వారం నర్సీపట్నం పట్టణ జనాభా ప్రాతినిధ్యంగా 120 అడుగుల రోడ్డు విస్తరణ చేయడంలో ఎటువంటి సందేశం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ఏజెన్సీ ప్రాంతం నలుమూలల నుండి నర్సీపట్నం పట్టణ ప్రాంతానికి విద్య, వైద్యం, ఉపాధి కోసం ఇక్కడే రాకపోకలు కొనసాగిస్తున్నారన్నారు. వాహనదారులు గాను, ఆటో రిక్షా కార్మికులు ట్రాఫిక్ అనేక ఇబ్బందులు గుర వుతున్నారన్నారు. వ్యాపారస్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ఏకపక్షంగా ముందు తరానికి అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్ర ప్రజా ఆస్తులను తాకట్టు పెట్టి పథకాల పేరుతో మోసం చేస్తూ అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. సిసి రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు పూర్తి చేసి రోడ్డు విస్తరణ భవన యాజమాన్యాలు గాను తక్షణమే పరిహారం ఇస్తూ రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, నర్సీపట్నం పట్టణ కార్యదర్శి జి.గురుబాబు, ఏఐవైఎఫ్ నాయకులు జి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధురాలికి అరుదైన శాస్త్ర చికిత్స

యలమంచిలి, మార్చి 16 ప్రభాతవార్త



యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సిహెచ్‌లో ఓ వృద్ధురాలికి ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యులు అరుదైన శాస్త్ర చికిత్స చేశారు. యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధురాలికి అరుదైన శాస్త్ర చికిత్స చేయడం పట్ల వృద్ధురాలి బంధువులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ ఆసుపత్రిలో జరిగే విధంగా అరుదైన ఆపరేషన్ చేసి వృద్ధురాలికి ఆరోగ్యాన్ని బాగుపరిచిన తీరుపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యలమంచిలి మండలం కొత్తల గ్రామానికి చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు నేమాల తాల్లమ్మ ఇటీవల ఇంటి వద్ద పడిపోవడంతో మక్కా పక్క ఎముక విరిగిపోవడంతో మంచాన పడింది. చిన్నపాటి మందులు వాడిన నయిాం కాకపోవడంతో యలమంచిలి ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించడంతో ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యుడు దయాకర్ వృద్ధురాలి పరిస్థితిని పరీక్షలు ద్వారా తెలుసుకుని పక్కటెముకకు శాస్త్ర చికిత్స చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఆరోగ్యశ్రీలో మంజూరు కావడంతో యలమంచిలి ఆసుపత్రిలోనే ఈనెల 13న వృద్ధురాలికి వైద్యుడు దయాకర్ ఆపరేషన్ చేయడంతో వృద్ధురాలు ప్రస్తుతం ఆసుపత్రిలో ఆరోగ్యంగా ఉండి కోరుకుంటుంది. వృద్ధురాలికి అరుదైన శాస్త్ర చికిత్స చేయడంలో వైద్యులు చూపిన ప్రతిభను పలువురు కొనియాడుతున్నారు.


## ప్రపంచ గ్లకోమా వారోత్సవాలు

యలమంచిలి, మార్చి 16 ప్రభాతవార్త

ప్రపంచ గ్లకోమా వారోత్సవాలలో భాగంగా యలమంచిలి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం జిల్లా అందత్వ నివారణ సంస్థ ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సంయుక్తంగా సూపరింటెండెంట్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డా.పి.విశ్వామిత్ర ఆధ్వర్యంలో గ్లకోమా (నీటి కాసుల) స్క్రీనింగ్ ఏర్పాటు చేశారు. ఈ స్క్రీనింగ్‌లో ప్రాంతీయ నేత్ర వైద్యశాల వైద్యులు డా.హిమబిందు, డా.శృతి సుమారు 50 మంది రోగులను పరీక్షించి వారికి అత్యాధునిక పరికరాలైన ఫీల్డ్ అనలైజర్ నాన్ కాంటాక్ట్ వాటిపై పరీక్షలు చేసి గ్లూకోమ్మ వ్యాధి నిర్ధారణ కొరకు ఇంకా అనేక పరీక్షలు చేశారు. అదే విధంగా గ్లూకోమా వ్యాధి పట్ల ఏఏ జాగ్రత్తలు తీసుకోవాలి ఎన్ని సంవత్సరాలు ఒకసారి కంటి పరీక్షలు చేసుకోవాలి అని వచ్చిన రోగులకు అవగాహన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. 50 మంది రోగుల్లో పదిమందికి గ్లూకోమ్మ సంబంధిత మార్పులు ఉన్నాయని గుర్తించారు వారిని ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల విశాఖపట్నం మిగతా రోగులు అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అజంతా ఫార్మా ముంబై వారి సహకారంతో ఫీల్డ్ అనలైజర్‌లో పరీక్షలు గ్లూకోమో మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ సురేఖ ఆప్తమాలజిస్ట్ డాక్టర్స్ స్ఫూర్తి, ఆప్తమాలిక్ ఆఫీసర్ బి వెంకట్రావు జయలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామాల్లో గరగల ఊరేగింపు

గొలుగొండ మార్చి 16, ప్రభాతవార్త



లింగంపేటలో వెలసి ఉన్న శ్రీ నూకాలమ్మ పోతురాజుబాబు గరగల గ్రామాల్లో ఊరేగింపును గ్రామ పెద్దలు గురువారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ప్రారంభించారు. ఐదురోజులు పాటు గ్రామాల్లో పర్యటించి కొత్త అమావాస్యకు లింగంపేట చేసుకోనున్నాయి. లింగంపేటలో నుండి చోద్యం, కోత్తమల్లంపేట, చిన్నయ్యపాలెం మీదిగా గొలుగొండ చేరుకున్నాయి. గొలుగొండలో మహిళలు నీళ్ళతో గరగలను స్వాగతం పలికి పూజలు నిర్వహించారు. ఇలా ఐదురోజులు పాటు గ్రామాల వెంట నూకాలమ్మ పోతురాజుబాబు గరగలు ఊరేగిస్తు గ్రామాల్లో భక్తులకు దర్శనం ఇస్తారు. కోత్తఅమావాస్య ఉత్సవాలకు సూచికగా ఈ ఊరేగింపు అని పూజారి గోలకొండ శ్రీమూర్తులు తెలిపారు. అలాగే మైదాన గిరిజన గ్రామాలకు ఇలవుల్సుగా నూకామల్మ అమ్మవారు ప్రసిద్ధి. ఈకారక్రమంలో పూజారితో పాటు సర్పంచ్ తోకల సంతోష్‌కుమార్,మాజీ చైర్మెన్ గోలకొండ లింగయ్య,నెల్లూరి అప్పారావు,గొంతిన ప్రసాద్, చేబ్రోలు మల్లేశ్వరరావు,సత్యనారాయణ,గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి



గొలుగొండ మార్చి 16, ప్రభాతవార్త

పోట్టి శ్రీరాములు జయంతి వేడుకలు స్థానికి శాఖ గ్రంధాయలంలో ఘనంగా నిర్వహించారు. గ్రంధాలయ అధికారి రాజుబాబు అధ్వర్యంలో పోట్టి శ్రీరాములు చిత్రపటంకు పూలమాల చేసి విద్యార్థులతో కలసి స్మరించారు. అంధ్రరాష్ట్ర అవతరణకు అమరణ నిరహరధీక్షచేసి ప్రాణాలు అర్పించి విర్భావానికి పాటుపడ్డారన్నారు. అంతటి మహనీయుల త్యాగాలను నేటి తరం తెలుసుకోవాలని అమనజీవిగా అంధ్రప్రదేశ్ గుండేల్లో జీవించి ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిభా పాఠశాల విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు రమణమ్మ,స్థానికులు పాల్గోన్నారు.

## వాలిన 11కెవి విద్యుత్ స్తంభం.. పొంచి ఉన్న ప్రమాదం



వి.ఆర్.పురం, మార్చి 16, ప్రభాతవార్త

చింతరేవుపల్లి గ్రామం సమీపాన గోదావరి గొమ్ముపద్ద 11కెవి విద్యుత్ రూపంలో ప్రమాదం పొంచి ఉంది. సంబంధిత విద్యుత్ స్తంభం గోదావరి వరద సమయంలో ఓప్రక్కకు వరిగింది. వరదలు వచ్చిపోయి 7 మాసాలు కావస్తున్నా వరిగిన విద్యుత్ స్తంభాన్ని మాత్రం పట్టించుకోవటం లేదు. కూలేందుకు సిద్ధంగా ఉన్న 11 కెవి స్తంభం ప్రక్కనుండే ఎల్టి లైన్ (గృహ వినియోగం) లైన్ వెళ్తుంది. ఒకవేళ స్తంభం కూలి హైటెన్షన్ లైన్ గృహాల వినియోగానికి వెళ్ళే లైనుపై కూలినట్లయితే ఇళ్ళకు 11 కెవి విద్యుత్ సరఫరా అయి ఘోరప్రమాదం జరిగే అవకాశం ఉంది. కూలేందుకు సిద్ధంగా ఉన్న 11 కెవి స్తంభాన్ని వెంటనే తొలగించి, దాని స్థానంలో మరో విద్యుత్ స్తంభం ఏర్పాటు చేసి విద్యుత్ రూపంలో పెను ప్రమాదం జరగకుండా నిరోధించాలని చింతరేవుపల్లి గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రైతే రాజు అన్న రీతిలో జగనన్న పాలన అంటున్న అవంతి

భీమునిపట్నం, మార్చి 16, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన నిధులతో భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చొరవతో భీమిలి నియోజకవర్గంలో ఒక్కొక్క రైతు భరోసా కేంద్రం 21.8 లక్షలు వ్యయంతో రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు చేపట్టారు. రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలపై అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు వ్యవసాయం దండుగ అనుకుని నిర్లక్ష్యం వహిస్తే వైసిపి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయం దండుగ కాదు వ్యవసాయం పండుగ అనేలా వ్యవసాయ రంగంలో రైతన్నలకు అండగా రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు చేపట్టి పలు సంస్కరణలు తీసుకువచ్చి వాటిని కార్యరూపంలో పండించిన పంటకు గిట్టుబాటు ధర మేలైన విత్తనాలు నాణ్యత కలిగిన విత్తనాలు అం దించి ఉన్న ఊరిలోనే అన్నీ అందేలా చేసి రైతన్నల కళ్ళల్లో ఆనందం నింపి సంతోషంతో వ్యవసాయం సాగు చేసేలా చేయడం జరిగిందని నేను అవంతి విద్యా సంస్థలు అధినేతనైనా రాజకీయ ప్రజాప్రతినిధి నైనా నేను రైతు బిడ్డనే రైతుపడే కష్టాలు నాకు తెలుసు జగన్ ఏకైక లక్ష్యం మాతృదేవోభవ, పితృదేవోభవ ఆచార్య దేవోభవ అనే మన దేశంలో రైతు దేవోభవ అనే రోజు చూడాలన్నదే ఆయన ఆశయమని అదే స్పూర్తితో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో భీమి లి నియోజకవర్గంలో రైతు భరోసా కేంద్రాలు నిర్మాణాలు చేపట్టడం జరిగిందని ఇది ఆయన కోరుకున్న నిజమైన పాలన అని మాట్లాడారు.

## త్యాగజీవి పొట్టి శ్రీరాములు : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, మార్చి,16, ప్రభాతవార్త



తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న ఏకైక లక్ష్యంతో 56 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహానుభావుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్ సమక్షంలో భీమిలి బీచ్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ 1901 మార్చి 16న నెల్లూరు జిల్లాలో జన్మించారని అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ ఆశయాల కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. నాడు అమరజీవి తెలుగు వారి కీర్తి ప్రతిష్ఠల మెరుగు కోసం తన ప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నంత వరకు ప్రతి తెలుగు వారి గుండెల్లో పొట్టి శ్రీరాములు చిరస్మరణీయంగా ఉంటారని గంటా నూకరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు 3వ వార్డు ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్, నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, కన కల అప్పలనాయుడు, గండిబోయిన పోలిరాజు, కొక్కిరి అప్పన్న, సంకురుభక్త జోగారావు, పైడిపల్లి నర్సింగరావు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, నొల్లి రమణ, వాడమొదలు రాంబాబు, వాసుపల్లి వంశీ, దొలపల్లి హరీష్, మహేష్, గరికిన చలపతిరావు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చేతుల మీదుగా కెపాసిటర్ బ్యాంక్ చార్జ్ ప్రారంభం

భీమునిపట్నం, మార్చి 16, ప్రభాతవార్త



33/11 కెవీ భీమిలి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వోల్టేజ్ సమస్యను అధిగమించటానికి భీమిలి విద్యుత్ వినియోగ దారులకు నాణ్యమైన విద్యుత్ అందించుట కొరకు కెపాసిటర్ బ్యాంక్‌ను పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం చేతుల మీదుగా ఛార్జ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమ సందర్భంలో భాగంగా సబ్‌స్టేషన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రొంగలి రమేష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, భీమిలి, సకరయ్య, అసిస్టెంట్ ఇంజనీర్, భీమిలి, అసిస్టెంట్ ఇంజనీర్లు, చిట్టివలస టౌన్ అండ్ రూరల్ సెక్షన్ల వారి చేతుల మీదుగా చేపట్టారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు

యలమంచిలి, మార్చి 16 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడి యట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాలకు 9గంటల లోపు వచ్చే విద్యార్థులను మాత్రమే అనుమతించారు. యలమంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని డివిఈఓ అధికారి సుజాత పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రం వద్ద ఏర్పాట్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. యలమంచిలి ప్రభుత్వ జూని యర్ కళాశాల వద్ద ప్రధాన గేటు వద్ద టౌన్ ఎస్సై పాపి నాయుడు విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి సెల్‌ఫోన్లు ఇతర ఎలక్ట్రికల్ సామాగ్రి ఏదైనా ఉంటే క్షుణ్ణంగా తనిఖీ చేసి విద్యార్థులను లోపలికి పం పించారు. సుమారు జూనియర్ కళాశాలలో 20 రూములను కేటాయించినట్లు ఒక్కొక్క రూముకి 20 మంది విద్యార్థులు పరీక్షలు రాసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతి పరీక్ష హాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. సుమారు 450 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు.

## జాతీయ భద్రత వారోత్సవాలు వేడుకలు

యలమంచిలి, మార్చి 16 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ములకలాపల్లి గ్రామంలో గల మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవే ట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) నందు 52వ జాతీయ భద్రత వారోత్సవాల వేడుకలు మన లక్ష్యం అపాయ రహితం అను నినా దంతో ఈ నెల నాలుగో తారీఖు నుండి పదో తారీకు వరకు వారోత్సవాలు నిర్వహించారు. జాతీయ భద్రత వారో ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వి.సురేష్ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఈ చిన్నారావు పాల్గొన్నారు. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్ మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో భద్రతతో పనిచేయడం గురించి ఆరోగ్యం కాపాడు కుంటూ పనిలో పాటించవలసిన నియమ నిబంధనల గురించి జీవన విధానం గురించి ప్రమాదంలో నివారించుటకు గురించి తెలిపారు. పనిచేసే ప్రతి ఒక్కరూ మంచి పరివర్తనతో ఓవర్ కాన్ఫిడెన్స్‌కి వెళ్లకుండా కలిసికట్టుగా పనిచేసినప్పుడు అనుకున్నది సాధిస్తామని అన్నారు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు మాట్లాడుతూ పని ప్రదేశాలలో రిస్క్ చేయకుండా తగు జాగ్రత్తతో పనిచేయాలని రిస్క్ ఉన్న చోటా ఏ విధమైన భద్రత తీసుకొని పనిచేయాలని తగు సూచనలు సలహాలు కార్మికులకు తెలియజేశారు. ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ వర్క్స్ చౌదరి మాట్లాడుతూ భద్రత విషయంలో ఫ్యాక్టరీ నందు అత్యంత ప్రమాణాలను పాటిస్తూ ఎవరికీ ఎటువంటి ప్రమాదంలో జరగకుండా తగు చర్యలు ఎప్పటికప్పుడు తీసుకుంటున్నామని కార్మికులు ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా భద్రత విషయంలో మంచి పరివర్తన అవలచ్చుకుంటున్నారని తెలిపారు. ఫ్యాక్టరీ నందు ఉద్యోగులకు కార్మికులకు భద్రతా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలు చిత్రలేఖన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ (వర్క్స్) చౌదరి జిఎం (ప్రాసెస్) బి.రామస్వామి సీనియర్ డిజిఎం (పి అండ్ ఏ) ఎల్ శ్రీనివాసరావు డిప్యూటీ మేనేజర్ (సేఫ్టీ) సతీష్ రెడ్డి ఇద్దరు ఉద్యోగులు కార్మికులు పాల్గొన్నారు.




## అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి


యలమంచిలి, మార్చి 16, ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆ మహనీయుడిని స్మరించుకుంటూ యలమంచిలి పట్టణంలో జంక్షన్లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంపీపీ బోదపు గోవింద్ మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా పూల మాలవేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోదపు గోవింద్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆంధ్ర రాష్ట్రం మరువలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షులు ఎర్రయ్య దొర మండల వైసిపి పార్టీ అధ్యక్షుడు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త



డిస్ట్రిక్ట్ వన్ సిక్స్ ఏ రీజియన్ సిక్స్ జోన్ 2 వాసవి క్లబ్ పాడేరు హిల్స్ ఆధ్వర్యంలో పాడేరు శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పొట్టి శ్రీరాములు జయంతి పురస్కరించుకుని అక్షర పబ్లిక్ స్కూల్ పిల్లలందరికీ బిస్కెట్స్, చాక్లెట్స్ స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ డైరెక్టర్ శ్రీనాథ్ శ్రీను, క్లబ్ ప్రెసిడెంట్ పుట్టా సంతోష్, క్లబ్ సెక్రెటరీ పుట్టా రమేష్, క్లబ్ ట్రెజరర్ శ్రీనాథ్ అప్పారావు, స్కూల్ ప్రిన్సిపాల్ ఐ.రాజేష్, స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## పసుపుకు మద్దతు ధర కల్పించాలి

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతాల్లో పసుపును మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసి, మద్దతు ధరను కల్పించాలని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొరని అమరావతిలో పాడేరు శాసన సభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అరకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయి కళావతి, పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు కలిసి వినతిపత్రం అందజేశారు. ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర సానుకూలంగా స్పందించారని పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.

## అమరజీవికి ఘన నివాళులు

పాడేరు మార్చి16, ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ పొట్టి శ్రీరామలు చిత్రపటానికి పూల మాలలు వేసి గురువారం నివాళులర్పించారు. జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓలు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు ఆయన నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారని అన్నారు. మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరి జనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేశారని అన్నారు. కలెక్టర్ కార్యాలయం ఎఓ చిన్ని క్రిష్ణ, ఐటిడిఏలో సహాయ ప్రాజెక్టు అధికారి విఎస్ ప్రభాకరరావు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాల కులు ఐ.కొండలరావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డివిఆర్ఎం రాజు, పిఐయుఇఇ కె.లావణ్యకుమార్, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత ఐటిడిఏ సిబ్బంది పాల్గొన్నారు.

## సిఆర్‌టి క్రమ బద్ధీకరణపై డిప్యూటీ సిఎం రాజన్న దొరకు వినతి

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త



వెలగపూడి సచివాలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖామంత్రి పీడిక రాజన్న దొర, గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కాంతిలాల్ దండేని కలిసి ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి ఏజన్సీ ప్రాంతాల్లో ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్టీలకు 10 నెలలకు బదులు 12 నెలలకు జీతాలు చెల్లించాలని, వారిని క్రమబద్ధీకరణ చెయ్యాలని కోరారు. మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ సంబంధిత ఫైల్ సర్కులేట్ చేసి సీఆర్టీలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రంపచోడవరం, పాడేరు, అరకు, పాలకొండ, పార్వతీపురం నియోజక వర్గంలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మంత్రి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఫాల్గుణ, కళావతి, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

## బోయ వాల్మీకి బెంతు ఓరియ కులాలను ఎస్టి జాబితాలో కలపరాదు

### షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసులకు 100శాతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ పార్లమెంటులో ఉద్యోగ నియామకాల చట్టం చేయాలి -కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండకి ఏపీ ఆదివాసి జేఏసి వినతి

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త



షెడ్యూల్డ్ ప్రాంత ఆదిమా తెగలకు 100 శాతం ఉద్యోగ రిజర్వేషన్లు కల్పిస్తూ ఉద్యోగ నియామకాల చట్టం చేయాలని బోయవాల్మీకి బెంతు ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని, అరకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి సారథ్యంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండాను కోరినట్లు ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసి జిల్లా కన్వీనర్ రామారావు దొర, కుర్ర బలరాం, బూడిదే మాధవరావులు ఢిల్లీ నుండి మీడియాకు పంపిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. జీఓ.3 సుప్రీంకోర్టు రద్దు చేసినందున తెలుగు రాష్ట్రాలలోని ఆదివాసులకు జనరల్ కోటలో ఉద్యోగాలకు పోటీ పడలేక పోతున్నారని ఇతర కులాలను ఎస్టి జాబితాలో చేర్చడం వలన ఏజెన్సీ ప్రాంత ఆదివాసుల హక్కులకు భంగం కలుగుతుందని జేఏసీ నాయకులు కేంద్ర మంత్రలకు వివరించగా సానుకూలంగా స్పందించి ఆదివాసులకు అన్యాయం జరగకుండా చూస్తామని అన్నారు. అలాగే ఆదివాసి చట్టాలు అమలు చేయవలసిన స్థానిక అధికారులైన కలెక్టర్, పిఓ, సబ్ కలెక్టర్, రెవెన్యూ యంత్రాంగం ఆదివాసి చట్టాలకు లోబడి పనిచేయక పోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని చట్టాలు అమలు కావడం లేదని ఆయా యంత్రాంగాలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరగా తగు చర్యలు తీసుకున్నట్లు స్పందించారని ఆదివాసి జేఏసీ రామారావు దొర తెలిపారు.

## 1700 వందల కేజీల గంజాయి స్వాధీనం


చింతపల్లి, మార్చి 16, ప్రభాతవార్త



ఒరిస్సా రాష్ట్రం నుండి అక్రమంగా రూ.3 కోట్ల విలువగల గంజాయిని తరలిస్తున్న వాహనాన్ని చింతపల్లి పోలీసులు అత్యంత చాకచక్యంతో స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. ఈ సంఘటనపై గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా అడిషనల్ ఎస్పి, ఎడ్మిన్ తూహన్ సిన్హా చింతపల్లి ఏఎస్పి ప్రతాప్ శివకిశోర్‌లు విలేకరుల సమావేశంలో అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గంజాయి అక్రమంగా తరలిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో చింతపల్లి ఎస్ఐ అరుణ్‌కిరణ్ గురువారం ఉదయం తన సిబ్బందితో చింతపల్లి మండలం పెంటపాడు గ్రామం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీలు నిర్వహించుండగా ఆ సమయంలో అటుగా వచ్చిన ఎన్‌హెచ్48 ఏవై 4379 నెంబర్ గల టాటా వాహనం పోలీసులను చూసి వాహనాలు నిలిపివేసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా ఎస్ఐ అరుణ్ కిరణ్ తన సిబ్బంది సహాయంతో వారిని పట్టుకుని వాహన తనిఖీ నిర్వహించ గా బియ్యం లోడు అడుగు భాగాన దాచిన సుమారు 1700 కేజీల గంజాయి లభ్యమైందన్నారు. దీంతో వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు ముగ్గురు నిందితులు మల్కన్‌గిరి జిల్లాకు చెందిన కెముదు సీతా రాం, మహారాష్ట్రకు చెందిన రవీంద్ర యాదవ్‌తో పాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఫేకు యాదవ్‌లను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.3 కోట్లు వరకు ఉం దవచ్చని అంచనా వేస్తున్నామన్నారు. కాగా అత్యంత చాకచక్యంగా గంజాయి లారీని పట్టుకున్న ఎస్ఐ అరుణ్ కిరణ్ సిబ్బందిని జిల్లా ఎస్పి సతీష్ కుమార్, అడిషనల్ ఎస్పి అడ్మిన్ తూహన్ సిన్హా, చింతపల్లి ఏఎస్పి ప్రతాప్ శివ కిశోర్‌లు అభినందించారు. సిఐ రమేష్ ఎస్ఐ అరుణ్ కిరణ్ పాల్గొన్నారు.

## ఆదివాసీ మహిళలకు రగ్గుల పంపిణీ

ముంచంగిపుట్టు, మార్చి 16 ప్రభాతవార్త



బోండ జాతి ఆదివాసీ మహిళలకు డాలి శామ్యూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రగ్గులు, దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో వైసీపీ యువ నాయకులు వి.కొండలరావు హాజరు అయ్యారు. ఒడిశా రాష్ట్రం కోరపుట్టు జిల్లా మాచ్ కాండ్ మండలం ఒనక ఢిల్లీ పంచాయితీ, మల్కనగిరి జిల్లా, ముది లిపడ మండలం ఓంద్రుగుల పంచాయితీ కతం గూడ గ్రామాల బోండ జాతి ఆదివాసీ 200 మంది మహిళలకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ చేసి వారి ఒక స్థితిగతులు అడిగి తెలుసుకోగా గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని చెప్పగా ట్రస్ట్ ద్వారా బోర్ వెల్ వేసి ఇస్తామని శామ్యూల్ భరోసా కల్పించారు. అలాగే మారుతున్న సమాజంలో మీరు కూడ మార్పు చెందాలని ఎటువంటి ఆరోగ్య సమస్యలు సంభవించిన ట్రస్ట్‌కు సంప్రదించాలని తెలిపారు. స్థానిక బీజేడీ సర్పంచ్ బుద్ధచావన్ ఒనక ఢిల్లీ యువకులు లచ్చు, సిబ్బు అలాగే అసోసియేషన్ సభ్యులు లోయిదాస్, సతీష్, భీమన్న, పాల్గొన్నారు.

## ఎస్టీ సబ్ ప్లాన్ చట్ట ప్రకారం రాష్ట్ర బడ్జెట్ సవరించి ఆరు శాతం నిధులు కేటాయించాలి

### గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం మొత్తం బడ్జెట్లో ఆరు శాతం నిధులు కేటాయించాలని కానీ రాష్ట్ర మొత్తం బడ్జెట్ 2,79,279.27 కోట్లు కాగా ఎస్టీ సబ్ ప్లాన్‌కు రూ.6,929 వేల కోట్లు కేటాయించినట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి అసెంబ్లీలో ప్రవేశపెట్టారని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స పేర్కొన్నారు. రాష్ట్ర మొత్తం బడ్జెట్లో ఇది 2.48 శాతం మాత్రమేనని గిరిజనులకు 6శాతం రాష్ట్ర బడ్జెట్ డాలర్ వాటాలో రూ.16,740 కోట్లు రాష్ట్ర ఎస్టీ సబ్‌ప్లాన్‌కు కేటాయించాలని కానీ జగన్ సర్కారు గిరిజన వ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టి, ఎస్టీ సబ్ ప్లాన్ నిబంధనలను తుంగలో తొక్కిందన్నారు. 2019 నుండి 2022 వరకు కేటాయిస్తున్న ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నవరత్నాల పేరుతో దారి మళ్లించారని అప్పలనర్స ఆరోపించారు. కేటాయిం చిన నిధులను కేవలం 70 శాతం మాత్రమే ఖర్చు చేశారని మిగిలిన సొమ్మును ఖర్చు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో జమ చేసుకున్నదని సుమారు 18 రకాల పథకాలను రద్దు చేశారన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం రాష్ట్ర బడ్జెట్ సవరించి ఆరు శాతం నిధులు కేటాయించాలని పోలవరం నిర్వాసితులను ఆదుకోవడానికి రాష్ట్ర బడ్జెట్లో ఎటువంటి హామీ ఇవ్వక పోవడం దారుణమన్నారు. పునరావాసం, నష్టపరిహారం, మౌళిక వసతులు మొదలకు సమస్యలను గాలికి వదిలేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టులు మెప్పుకోసం మాత్రమే నిధులు కేటాయిస్తున్నందని ఇప్పటికే మారుమూల ప్రాంతంలో రహదారులు లేక, డోలిమోతలతో, మాత, శిశు మరణాలు రోజురోజుకు పెరుగుతున్న కనీసం చీమ కుట్టినట్టు లేదని ఆశ్రమ హాస్టల్లో గిరిజన చిన్నారులు చనిపోతున్నా నివారణకు ఎటువంటి ప్రయత్నం చేయడం లేదని సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్న గిరిజన చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పింఛన్లు కూడా రద్దు చేసిందన్నారు. గిరిజన విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి రోజు కనీసం రూ.89 కేటాయించాలని డిమాండ్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.45 నుండి రూ.50 పెంచిందన్నారు. వాటిని వచ్చే జూన్ నెలలో అమలు చేస్తామని ప్రకటించారు. జైల్లో ఉన్న ఖైదీలకు రోజుకి రూ.90 కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటి భావి భారత పౌరులైన విద్యార్థులపై తక్కువ నిధులు కేటాయించడం దుర్మార్గపు చర్య అని రాష్ట్ర మొత్తం అప్పుల్లో నెట్టేసి రెవెన్యూ లోటు 22 వేల కోట్లు ఉంటే, ద్రవ్యలోటు రూ.54 వేల కోట్లు ఉంటే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో మాత్రం ఘనంగా అభివృద్ధికి సంబంధించిన బడ్జెట్ అంటూ ప్రవేశపెట్టి బడ్జెట్‌తో మసి పూసి మారెడు కాయ చేయడానికి జగన్ సర్కారు పూనుకుందని గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స ఆరోపించారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఖాళీగా ఉన్న 48 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి అర్హుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. పాడేరు డివిజన్ ఫరిదిలో ఖాళీగా ఉన్న 26 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, రంపచోడవరం డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 09 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, చింతూరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 13 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2023 మార్చి 17 నుండి 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2023 జూలై 1 నాటికి అభ్యర్థులు 21సం.లు పూర్తి చేసి 35సం.ల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21సం.ల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18సం.లు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాథ, క్రెచ్, హెూమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కులు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుం దని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకతతో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## సడలింపులతో మరో 16 అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మార్చి16, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో గతంలో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం 10 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు స్థానిక స్థిర నివాసం, విద్యార్హత, వివాహిత స్త్రీ అభ్యర్థులు లేని కారణంగా ప్రభుత్వం ఇచ్చిన కొన్ని సడలింపులతో ఆ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. పాడేరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న 13 అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి, రంపచోడవరం డివిజన్ ఫరిధిలో ఖాళీగా ఉన్న ఒక ఆయా పోస్టు భర్తీకి, చింతూరు డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రెండు మినీ అంగన్వాడీ కార్యకర్తల పోస్టుల భర్తీకి ప్రత్యేకంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు. అందులో భాగంగా, ఖాళీగా ఉన్న గ్రామంలో అర్హత గల అభ్యర్థి లేని యెడల ఆ గ్రామానికి ఐదు నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామం నుండి దరఖాస్తులు తీసుకుని అర్హులను ఎంపిక చేయవచ్చని, అయితే ఎంపికైన అభ్యర్థులు ఆ అంగన్వాడీ కేంద్రం ఉన్న గ్రామంలో తప్పనిసరిగా స్థిర నివాసం ఉండుటకు సమ్మతిపత్రం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు 2023 మార్చి 17 నుండి 24వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా సంబంధిత శిశు అభివృద్ధి పథకం అధికారికి నేరుగా గాని పోస్ట్ ద్వారా గాని దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా, మినీ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తు చేయదలచిన మహిళలు తప్పనిసరిగా పదోతరగతి ఉత్తీర్ణత పొంది ఉండాలని, ప్రధానంగా స్థానికంగా నివాసం కలిగి ఉండాలని (లేదా ఆ గ్రామానికి ఐదు నుండి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలో ఉంటే ఎంపికైన తరువాత ఎంపికైన గ్రామంలో స్థిర నివాసం ఉంటానని సమ్మతిపత్రం ఇవ్వాలి) వివాహిత స్త్రీ అయి ఉండాలని కలెక్టర్ తెలిపారు. 2023 జూలై 1నాటికి అభ్యర్థులు 21సం.లు పూర్తి చేసి 35సం.ల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. 21సం.ల లోపు అభ్యర్థులు లభించని పక్షంలో 18సం.లు పూర్తయిన వారి దరఖాస్తులు పరిశీలించబడతాయని అయితే కేవలం ఎస్సి, ఎస్టి అభ్యర్థులకు కేటాయించిన కేంద్రాలకే వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎంపికలో పదవ తరగతి ఉత్తీర్ణత 50 మార్కులు, ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్, ఇంటర్మీడియట్, డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థు లకు ఐదు మార్కులు, వితంతువులకు ఐదు మార్కులు, మైనర్ పిల్లలు కలిగి ఉన్న వితంతువులకు ఐదు మార్కులు, పూర్తి అనాథ, క్రెచ్, హెూమ్, ప్రభుత్వ సంస్థలలో నివశించు సత్ప్రవర్తన సర్టిఫికెట్ కలిగిన వారికి 10 మార్కులు, అర్హత కలిగిన వికలాంగ వ్యక్తులకు ఐదు మార్కులు మౌఖిక పరీక్షకు 20 మార్కు లు మొత్తం 100 మార్కులకు లెక్కించబడుతుందని తెలిపారు. మార్కుల ఆధారంగా పూర్తి పారదర్శకత తో నియామకాలు జరుగుతాయని ఎటువంటి అవకతవకలకు ఆస్కారం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని, వారి అర్హతలను, మార్కులను పరిశీలించి ఎంపిక చేయటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ధైర్యంగా పరీక్షలు రాయండి : అల్లూరి జిల్లా ఏఐఎస్ఎఫ్ కన్వీనర్ రాజశేఖర్

చింతపల్లి మార్చి 16 ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని అల్లూరి జిల్లా ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ అన్నారు. గురువారం చింతపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులను కలిసి పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో పరీక్షలు రాసి ఉత్తీర్ణత పొంది ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా మునుముందు మంచి చదువులు చదివి ఉద్యోగాలు సంపాదించి కుటుంబ సభ్యులకు భరోసాగా నిలిచి, గ్రామాల అభివృద్ధితోపాటు దేశం అభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా సూరిబాబు

చింతపల్లి మార్చి 16 ప్రభాతవార్త




యువజన కాంగ్రెస్ అల్లూరు జిల్లా ఉపాధ్యక్షునిగా కొర్ర సూరిబాబు నియమితులయ్యారు. ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధిగా ఉన్న ఆయనను విశాఖలో జరిగిన యువజన కాంగ్రెస్ శిక్షణ సమావేశంలో అల్లూరి జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా ఆ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియా మక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ ఏపీసీసీ అధికార ప్రతినిధిగా, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహిస్తున్న తనపై నమ్మకం ఉంచి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మన్య ప్రాంతంలో ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని రాబోయే ఎన్నికలలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెప లాడించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# 'ఇది పూర్తిగా అంకెల గారడి బడ్జెట్' : జనసేన నాయకులు గురాన అయ్యలు



విజయనగరంటౌన్, మార్చి16 (ప్రభాత వార్త) :

ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా అంకెల గారడి బడ్జెట్ అని జనసేన నాయకులు గురాన అయ్యలు విమర్శించారు. ఈ బడ్జెట్‌లో అంకెలు తప్పా ఏమీ కనిపించడం లేదంటూ ఎద్దేవా చేశారు. రూ.2.79 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సంక్షేమానికి, అభివృద్ధికి పొంతన లేదన్నారు.

కేవలం మద్యం రూపంలోనే ఆదాయం పెంచుకోవడం పద్ధతి కాదన్నారు. ఆర్థిక క్రమశిక్షణ లేని బడ్జెట్‌ను మంత్రి బుగ్గన అసెంబ్లీలో ప్రవేశపెట్టారని విమర్శించారు. ఆదాయం ఎంతో, ఖర్చు ఎంతో చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. అప్పులను ఆదాయంగా చూపించడం దారుణమన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగకరంగా లేదని విమర్శించారు.

సాగు, తాగు నీటి ప్రాజెక్టులకు తగినంత కేటాయింపులు లేవన్నారు. వ్యవసాయ రంగాన్ని చిన్నచూపు చూడడం భావ్యం కాదన్నారు. బడ్జెట్‌లో ఎక్కువ భాగం నిధులు డైరెక్ట్ బెనిఫిట్ స్కీంల కోసం కేటాయించారని, జిల్లాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టలేదని స్పష్టమవుతుందన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్లు ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. అసెంబ్లీలో పెట్టిన బడ్జెట్ 'అభివృద్ధి నిల్, అప్పులు ఫుల్ అన్నట్లుగా వుంది' అని ఎద్దేవా చేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
శుక్రవారం, 17 మార్చి 2023

## ఏజెన్సీలో ఈదురు గాలులతో మోస్తరు వర్షం

### – జీడి మామిడి రైతులకు అపార నష్టం



గుమ్మలక్ష్మీపురం మార్చి 16 (ప్రభాతవార్త) :

ఏజెన్సీలోని గురువారం సాయంత్రం ఈదురు గాలులతోపాటు ఒక మోస్తారు వర్షం కురిసింది. దీంతో జీడి మామిడి తో పాటు చింత పంట కూడా అపార నష్టం వాటిల్లినట్లు గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఈ పంటలు కానరాక పోవడంతో జీడి మామిడి రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే ఈ ఏడాది తొలి దశలో జీడి మామిడి పూతలు పింజలు ఆశాజనకంతో ఉండడంతో గిరిజన రైతులు ఈ పంటలపై ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతలో ఈ వర్షంతో పాటు ఈదురు గాలులు వేయడంతో ఈ పంటలకు అపార నష్టం వాటిల్లినట్లు రైతన్నలు లబోదిబోమంటున్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును అంగన్వాడీలకు అమలు చేయాలి



పాచిపెంట, మార్చి 16 ప్రభాతవార్త :

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా ఏపీ రాష్ట్రంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు అదనంగా వేతనాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిందని అంగన్వాడీ కార్యకర్త నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అనంతలక్ష్మికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ నాయకులు టి.ప్రభావతి మాట్లాడుతూ గ్రాడ్యుటీ ఇవ్వాలని అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈనెల 20న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ముఖ్యంగా వైఎస్సార్ సంపూర్ణ పాసనా మెనూ ఛార్జీలు పెంచాలని గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే చెల్లించాలని అన్నారు. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని హెల్పర్లు ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని ప్రదేశంలో రాజకీయం అరికట్టాలని అంగన్వాడీ ఉద్యోగుల పట్ల రాజకీయ వేధింపులు మానుకోవాలని కోరారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార సరఫరా చేయాలని ఆయిల్ కందిపప్పు క్వాలిటీతో పాటు గ్రాములు పెంచాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని గ్రేట్ 2 సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమిత తొలగించాలని కోరారు.సిఐటియు నాయకులు కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ఐసిడిఎస్ అధికారులు, పిడి, సిడిపిఓ సూపర్‌వైజర్లు పర్యవేక్షణతో పాటు బలోపేతం చేయడానికి అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సచివాలయాలు పర్యవేక్షణ చేయాలని రాజకీయ నాయకులు ఇలా అనేకమంది విజిట్లు పేర్లతో అంగన్వాడీ కేంద్రాలను అవమానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. అంగన్వాడీలు మానసిక ఒత్తిడి గురై అనారోగ్యం పాలవుతున్నారని ఇటీవల రాజమండ్రిలో ఒక వర్కర్స్ అంగన్వాడి సెంటర్లోనే గుండెపోటుతో మరణించిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల మీద పని భారం తగ్గించాలని వేధింపులు ఆపాలని పై సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు ఎన్.బంగారమ్మ, రమణమ్మ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి నెల 1న జీతాలు అందజేయాలి



బొబ్బిలి, మార్చి 16 ప్రభాతవార్త :

మాకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు అందజేయాలని పంచాయితీ శాఖ సిబ్బంది అన్నారు. గురువారం స్థానిక పంచాయితీ రాజ్ ఈఈ కార్యాలయం ముందు ఆశాఖ సిబ్బంది డిఈఈ ప్రత్యేక కార్యదర్శి అప్పారావు అధ్యక్షతన లంచ్‌అవర్‌లో నల్లబ్యాడ్జీలతో నిరశన తెలియజేసారు. గతంలో ప్రతీ నెల 1వ తేదీన జీతాలు అందజేసేవారని ప్రస్తుతం 15తేదికి కూడా జీతాలు అందజేయలేదని నినాదాలు చేశారు. ఇలా జీతాలు జాప్యం కావడంతో ఇంటి వద్ద మా కుటుంబాలు పస్తులు ఉండవలసి వస్తుందని , ఇఎఐలు కట్టడం జాప్యం జరిగి అదనపు వడ్డీ పడుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో చుక్క శ్రీను,కార్యాలయ పరివేక్షకులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## సారా కేసులలో సీజ్ చేసిన వాహనాలు వేలం

### – రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి



సాలూరు, మార్చి 16 ప్రభాతవార్త :

సాలూరు మండలంలో పలు నాటు సారా కేసులలో పట్టుబడ్డ వాహనాలను వేలం వేయడం జరుగు తుందని రూరల్ ఎస్.ఐ. ప్రయోగ మూర్తి స్థానిక విలేకరులకు తెలిపారు. గురువారం ఉదయం ప్రెస్ నోట్ ద్వారా ఆయన తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా సూపరింటెండెంట్ పోలీస్ ఆదేశాల ప్రకారం పలు నాటు సారా కేసులలో సీజ్ చేసిన వాహనాలు ఈ నెల 20వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు 15, ఆటోలు 2, నాలుగు చక్రాల వాహనాలు 2 రూరల్ స్టేషన్ ఆవరణలో వేలం వేయడం జరుగు తుందన్నారు. వాహనాల వేలంలో పాల్గొనడంలో ఆసక్తి గలవారు ఉదయం 10 గంటలకు రూరల్ పోలిస్‌స్టేషన్‌కు రావాలని కోరారు.

## సంచార పశు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



వేపాడ, మార్చి 16 ప్రభాతవార్త :

మండలంలోని చినగుడిపాల గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంతో పాటు, సంచార పశు వైద్య సేవలను, పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పశు సంవర్ధకశాఖ శృంగవరపుకోట ఏరియా సహాయ సంచాలకులు బి.చలపతిరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంచార పశు వైద్య సేవలను రైతులు వారి మొబైల్‌తో 1962 నెంబర్లు ఫోన్ చేస్తే, సకాలంలో రైతు వాకిట్లోకి సంచార వాహనం ద్వారా సిబ్బంది వచ్చి మెరుగైన అత్యవసర సేవలను అందజేస్తారని సూచించారు. రైతులకు పశువిజ్ఞానబడి కార్యక్రమాన్ని నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఖనిజ లవణాల మిశ్రమం ప్యాకెట్లను, మందులను, ఉచితంగా పంపిణీ చేశారు. ఈ నెలాఖరులోగా పశువులకు గాలికుంటువ్యాధి నిరోధకటీకాల కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏహెచ్‌ఏలు రైతులకు అందుబాటులో ఉంటూ పశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న టిఎంఆర్ పశుదాన, పశుగ్రాస విత్తనాలపై అవగాహన కల్పించాలని, విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి బి.సింహాచలం నాయుడు, స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు, విశాఖ డైరీ సూపర్‌వైజర్ నాయుడుబాబు, కార్యదర్శి సీతారామ మూర్తి రాజు, బానాది, కె.ఆర్.పేట ఏహెచ్‌ఏలు సతీష్, కాంతారావు, గోపాలమిత్ర, బి.సింహాద్రప్పుడు, విశాఖ డైరీ సిబ్బంది కన్నంనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## సీఎంను మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త :

సీఎం జగన్మోహన్‌రెడ్డిని గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాలు నేపథ్యంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మర్యాద పూర్వకంగా కలిసారు. ఎస్.కోట నియోజకవర్గంకు సంబంధించి పార్టీ పరిస్థితులను గురించి ఎమ్మెల్సీ రఘు రాజు సీఎం జగన్‌కు వివరించినట్లు సమాచారం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి ప్రజల్లోకి ఇంకా బలంగా తీసుకెళ్లాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సీఎం జగన్ ఎమ్మెల్సీ రఘురాజుకు సూచించినట్లు సమాచారం. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబు పాల్గొన్నారు.

## రైతుభరోసా కేంద్రాన్ని పరిశీలించిన ఎఒ



బాడంగి, మార్చి 16 ప్రభాతవార్త :

మండలంలోని రేజేరు గ్రామంలో రైతుభరోసా కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి కె.శిరీష సందర్శించి, రబీ పంట నమోదు సామాజిక తనిఖీ జాబితాని పరిశీలించి ఈ పంట నమోదు అవశ్యకత తెలిపారు. పిఎం కిసాన్ లబ్ధి పొందటానికి రైతు ఈకెవైసి తప్పనిసరిగా మార్చి 31వ తేదీలోపు చేయించుకోవాలని తెలిపారు. రైతులతో చెరుకుసాగు యాజమాన్యం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం యాళ్ళ శ్రీను పొలం లో చెరుకు పంటని పరిశీలించి ఎర్రకుళ్ల తెగుళ్ళు ఉన్నట్లు గమనించి వాటి నివారణ చర్యలు, ఎరువుల యాజమాన్యం గురించి తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ పుష్పలత, వ్యవసాయ సహాయకులు వాడాడ సాయికుమార్ పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి 10 వేలు ఆర్థిక సహాయం



కొత్తవలస మార్చి 16 ప్రభాతవార్త :

మండలంలో కంటకాపల్లి పంచాయతీలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన కుటుంబానికి ఎస్.కోట తెలుగుదేశం యువనేత గొంప క్రిష్ణ 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. వివరాలు కంటకాపల్లి పంచాయతీ శివారు కొత్తూరు రెల్లి కొంపల్లో నివాసం ఉంటున్న మేడిశెట్టి సత్తిబాబు ఇంట్లో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు మొత్తం కాలిపోయి నిరాశ్రయులు కావడంతో బాధిత కుటుంబాన్ని గొంప క్రిష్ణ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షులు గొరపల్లిరాము, దేశపాత్రునిపాలెం మాజీ సర్పంచ్ ఎ.రమణ, విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు లంక శ్రీను, దేశపాత్రునిపాలెం మాజీ అధ్యక్షుడు కుడితి రవణ, మండల పార్టీ కార్యదర్శి వల్లుపు ఈశ్వరరావు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ నాగిరెడ్డి రమణ, బీశెట్టి ప్రసాద్, తుమ్మికాపల్లి వార్డ్ మెంబరు పెంటరావు, పల్లి అప్పల సత్యనారాయణ, బుసాల సూర్యనారాయణ, మాజీ వార్డు మెంబర్ చంటి, సతీష్, బూసల నాగు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాన్షీరాం ఆశయాలను కొనసాగించాలి



విజయనగరం, మార్చి 16 ప్రభాతవార్త :

కాన్షీరాం 89వ జయంతి విజయనగరం కంటోన్మెంట్ బహుజన సమాజ్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. బహుజన పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సోము రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోతి పాల్గొని ప్రసంగించారు. ముందుగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి మాట్లాడుతూ కాన్సీరామ్ ఎస్.సి, ఎస్.టి., బి.సిలకు ఎంతో మేలు చేశారన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బిఎస్పీ పార్టీని కాన్షీరాం స్థాపించారన్నారు. ఓట్లు మావి, సీట్లు మీవా ఇకపై చెల్లదని, ఇకపై సాగదనే నినాదాలతో బహుజన సమాజ్ పార్టీని జాతీయ పార్టీగా గుర్తింపు తెచ్చిన ఘనత కాన్షీరామ్‌కే దక్కుతుందని కొనియాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కె.రాజారావు, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కమిటీ సభ్యుడు పి.ప్రకాశరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు కె.గౌరి, ప్రధాన కార్యదర్శి ఆర్.జె.రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి గోపా పైడిరాజు, విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమరజీవికి ఘనంగా జయంతి నివాళులు



గరివిడి, మార్చి 16 ప్రభాతవార్త :

అమరజీవి పొట్టి శ్రీరాములు ధన్యజీవి అని ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు అన్నారు. ఆధునిక శిబి చక్రవర్తిగా ఆయన్ని వక్తలు అభివర్ణించారు. ఆంధ్రరాష్ట్ర ఆవిర్భావానికి అశువులు బాసిన మహోన్నత వ్యక్తి, ప్రాణత్యాగం చేసిన త్యాగశీలి అంటూ ఆర్యవైశ్య సంఘ ప్రముఖులు జయంతి నివాళులు అర్పించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 123 జయంతి సందర్భంగా గరివిడి వాసవి ఆలయ ప్రాంగణం, రైల్వే వంతెన దిగువ ఉన్న శ్రీరాములు విగ్రహాలు వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆర్యవైశ్యసంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్తా ఈ సందర్భంగా మాట్లాడుతూ 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన శ్రీరాములు, ప్రాణత్యాగంతో బాషా ప్రయుక్త రాష్ట్రాలు ఆవిర్భావించాయన్నారు. ఈ సందర్భంగా అమరజీవి త్యాగనిరతిని వక్తలు కీర్తించారు. ఈ కార్యక్రమంలో కొండపాలెం-3 ప్రాదేశిక సభ్యులు యడ్ల సూర్యారావు, ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు జె.సూర్యరావు, బొర్రాకోటి కె.అప్పలరాజు, దనుంజయ్, నరేష్, సాయి పాల్గొన్నారు.

## మహిళలకు వైఎస్ఆర్ ఆసరాపై అవగాహన



కురుపాం, మార్చి 16 ప్రభాతవార్త :

ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం కోసం అధికారులు గడప గడపకు వెళ్లి మహిళలకు అవగాహన కల్పిస్తున్నారు. గురువారం కురుపాం మండలం కురుపాంలో వైస్సార్ ఆసరా వారోత్సవాల్లో భాగంగా మొదటివిడతలో భాగంగా 14వ తేదీ నుండి 17 వరకు మహిళా సంఘాల గడప గడపకు వెళ్లి సభ్యులకు ఆసరా అమలు చేయుటకు గల ప్రధాన ఉద్దేశంను వివరిస్తున్నట్లు వెలుగు ఏపీఓ ఉదయకుమార్ తెలిపారు. రెండవ విడతలో బాగంగా మార్చి 18 నుండి 20 వరకు స్వయం సహాయక సంఘం వారీగా వైఎస్ఆర్ ఆసరా పథకం మీద అవగాహన మూడవవిడతలో భాగంగా 21,23,24 తేదీల్లో గ్రామ వార్డు పరిధిలో అన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులతో వైఎస్ఆర్ ఆసరా పథకం మీద సమావేశం ఏర్పాటు చేసి సభ్యులకు తెలియజేస్తామన్నారు. మార్చి 25 సీఎం వైఎస్సార్ ఆసరా మూడో విడత ప్రారంభిస్తారన్నారు.

## నోటి ఆరోగ్యంపై ప్రతీ ఒక్కరూ శ్రద్ధ వహించాలి



పార్వతీపురం, మార్చి 16, ప్రభాతవార్త :

నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బగాది జగన్నాథరావు అన్నారు. ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవ సందర్భంగా గురువారం నోటి ఆరోగ్యంపై అవగాహన ర్యాలీని జిల్లా ఆసుపత్రి నుండి ఆర్. సి.ఎం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మట్లాడుతూ నోటి ఆరోగ్యంపై అవగాహన అవసరం అన్నారు. చిన్నప్పటి నుండి నోటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. నోటిలో పళ్ళు ఎంతో పటుత్వమైనవని, అయితే తగిన పోషణ లేక అనారోగ్యంపాలు చేస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి రోజు ఉదయం, రాత్రి రెండు పూటల దంతాలను శుభ్రం చేసుకోవాలని ఆయన సూచించారు. ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుని సంప్రదించడం అవసరం అన్నారు. సరైన శ్రద్ధ వహించకపోవడం, పొగ తాగడం వంటి కారణాల వలన నోటి కేన్సర్ తదితర రోగాలకు గురి అవుతున్నామని ఆయన అన్నారు. బ్రష్ చేసే విధానంపైనా, వినియోగించే పేస్టు పైనా అవగాహన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు డి.సి.హెచ్.ఎస్ డా.బి.వాగ్దేవి, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించని

## ఏజెన్సీలపై క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం

### – వివరాల సేకరణలో టూటౌన్ సిఐ లక్ష్మణరావు



విజయనగరం కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త :

విజయనగరం నగరపాలక సంస్థలో పొరుగుసేవల ద్వారా సరఫరా చేసిన ప్రజారోగ్య విభాగం పారిశుద్ధ్య కార్మికుల ప్రావిడెంట్‌ఫండ్ (ఈపిఎఫ్)ను, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ)ను చెల్లించని పొరుగుసేవల సంస్థ, సంఘాలపై క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు గురువారం నగరపాలక సంస్థ అకౌంట్స్ విభాగానికి టూటౌన్ సి.ఐ లక్ష్మణరావు వెళ్లి వివరాలను సేకరించారు. ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించని ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని 2022 డిసెంబర్ నెలలో నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు పోలీస్ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఫిర్యాదుపై తీసుకుంటున్న చర్యలను లిఖితపూర్వకంగా తెలియజేయాలని డిఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. దీనిలో భాగంగా టూటౌన్ సి.ఐ లక్ష్మణరావు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయానికి వెళ్లి ఏయే సంవత్సరాల్లో ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లించలేదో వివరాలను నగరపాలక సంస్థ అకౌంట్స్ అధికారి రోజా వెంకటలక్ష్మిని అడిగి తెలుసుకున్నారు. అకాడమి ఆఫ్ ఇంటిగ్రేటెడ్ పవర్ సర్వీసెస్ (ఎఐఎంఎస్) ఈపిఎఫ్ బకాయిలు 30, 32,042 రూపాయలు, ఈఎస్ఐ బకాయిలు 5,16,928 రూపాయలు, గోల్డ్‌స్టార్ సెక్యూరిటీ సర్వీసు ఈపిఎఫ్ బకాయిలు 11,83,162 రూపాయలు, ఈఎస్ఐ బకాయిలు 8,99,440 రూపాయలు, శబరి మహిళా సమతా సంక్షేమ సమాఖ్య ఈపిఎఫ్ బకాయిలు 9,58,852 రూపాయలు, ఈఎస్ఐ 5,66,758 చెలించాల్సి ఉంది. ఏజెన్సీలు దాఖలు చేసిన టెండర్ షెడ్యూల్, అగ్రిమెంటు ప్రకారం ప్రతీనెలా పారిశుద్ధ్య కార్మికుల జీతాలను వారి వ్యక్తిగత ఖాతాలో జమ చేసేందుకు, అదేవిధంగా ఈపిఎఫ్, ఈఎస్ఐ, సర్వీసు ట్యాక్స్ ప్రతీనెల చెల్లించి సంబంధిత రశీదులను నగరపాలక సంస్థ కార్యాలయానికి సమర్పించేందుకు అంగీకరిస్తూ దృవీకరణ పత్రం సమర్పించారు. అయినప్పటికీ ఆ విధంగా ఈపిఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులు జరగలేదు. ఆ తరువాత 2015 మే 1వ తేదీ నుంచి 2018 జూన్ 30 వరకు కాంట్రాక్ట్ కాలపరిమితి ప్రకారం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి నెలవారీ జీతాలతో పాటు ఎటువంటి బకాయిలు లేకుండా ఇతర చెల్లింపులు కూడా జరిగాయి. అయితే ఆయా ఏజెన్సీలు వారికి కేటాయించిన కార్మికుల ఈపిఎఫ్ ఎంప్లాయిస్ కంట్రీబ్యూషన్, ఎంప్లాయర్ కంట్రీబ్యూషన్, ఈఎస్ఐ చెల్లింపులు జరగనట్లుగా అధికారులు గుర్తించారు. దీంతో ఆయా ఏజెన్సీలను పలుమార్లు హెచ్చరించడం కాకుండా 2016 అక్టోబర్ 8, 2017 జనవరి 3, అదే సంవత్సరం జనవరి 15, సెప్టెంబర్ 20వ తేదీలతో పాటు 2018 డిసెంబర్ 3వ తేదీన నోటీసులు కూడా అందజేశారు. అధికారుల హెచ్చరికలకు, నోటీసులకు ఆయా ఏజెన్సీలు ఏ మాత్రం స్పందించలేదు. దీంతో విసుగు చెందిన నగరపాలక సంస్థ అధికారులు సంబంధిత ఈపిఎఫ్, ఈఎస్ఐ శాఖల అధికారులు కూడా పలుమార్లు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా ఆయా ఏజెన్సీల నిర్వాహకులపై క్రిమనల్ చర్యలు తీసుకోవాలని 2019 జనవరి 8వ తేదీన అదే సంవత్సరం జూలై 27 తేదీన, ఆగస్టు 24 తేదీన, 2020 మార్చి 3వ తేదీన, 2021 ఫిబ్రవరి 6వ తేదీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులపై పోలీసు అధికారులు స్పందించకపోవడంతో నగరపాలక సంస్థ అధికారులు ఆవేదన చెందిన సందర్భాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఈపిఎఫ్,ఈఎస్ఐ నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. నగరపాలక సంస్థ నిధులను దుర్వినియోగం చేస్తూ ఈపిఎఫ్, ఈఎస్ఐ జమ చేయకుండా ఆర్థిక పరమైన అవకతవకలకు పాల్పడిన ఆయా పొరుగుసేవల నిర్వాహకులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి డిసెంబర్‌లో ఫిర్యాదు చేశారు. ఆ మేరకు పోలీసులు రంగంలో దిగి వివరాలు సేకరించడంలో నిమగ్నమయ్యారు.

## జగనన్న భూసర్వేను వేగవంతం చేయాలి

### – జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్



నెల్లిమర్ల, మార్చి 16 ప్రభాతవార్త :

జగనన్న భూసమగ్ర సర్వేను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ ఆదేశించారు. మండలంలోని కొండగుంపాం, చిన బూరాడపేట గ్రామాల్లో జరుగుతున్న సర్వే కార్యక్రమాన్ని ఆయన గురువారం నేరుగాపరిశీలించారు. ఇంత వరకు ఎంత శాతం సర్వే పూర్తయింది ? మిగిలిన భాగం పూర్తి చేసేందుకు ఎన్ని రోజులు పడుతుంది ? అనే విషయాలపై ఆరా తీశారు. అలాగే స్థానిక రైతులతో కూడా మాట్లాడారు. సర్వే విషయంలో ప్రతి ఒక్కరు సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.వి రమణరాజు, మండల సర్వేయర్ టి.దివ్య మానస, కొండగుంపాం సర్పంచ్ పతివాడ అప్పన్న, పతివాడ అప్పారావు,బెల్లాన రామారావు, కోట్ల పైడినాయుడు, మక్కువ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టు విరిగిపడి వ్యక్తికి తీవ్ర గాయాలు





గుమ్మలక్ష్మీపురం, మార్చి 16 (ప్రభాతవార్త) :

మండలంలోని పి.ఆమిటి జంక్షన్‌లో గల ప్రధాన రహదారి ప్రక్కన గల చెట్టు అకస్మాత్తుగా నేలకు వరగడంతో కురుపాం మండలం కన్నపుదొర వలస గ్రామానికి చెందిన యుగంధర్ అనే వ్యక్తి బైకుపై గుమ్మ గ్రామానికి వస్తుండగా హఠాత్తుగా చెట్టు విరిగిపడడంతోఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన యుగంధర్‌కు తలపై వెన్నుపై తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 వాహనానికి సమాచారం అందించి, జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ దేవస్థానంలో భారీ అన్నదానం



**రాజాం, మార్చి 16 ప్రభాతవార్త :**
శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ దేవస్థానంలో ప్రతి సంవత్సరం అమ్మవారి జాతర అనంతరం భారీ అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ అన్నదాన కార్యక్రమం గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారుగా మూడువేలు పైచిలుకు భక్తులు వచ్చి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మహోత్సవంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గారావు, గోపి గాంధీ, లక్ష్మణరావు, తులసి మాస్టారు, ఆలయం ఈవో మాధవరావు, భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలు



**శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త :**
పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను గురువారం ఎస్.కోటలో ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గాంధీపార్క్ వద్ద ఏర్పాటు చేసిన పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్ ప్రతినిధులు కొల్లా పుష్పరాణి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు పేదలకు ఆమె చెప్పులు పంపిణీ చేశారు. మరోక ప్రతినిధి ఉప్పల నారాయణరావు పలువురు పేదలకు 400 రూపాయల చొప్పున పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ మేరకు గాంధీ పార్క్ వద్ద మధ్యాహ్నం అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ శ్రావణి, రమ, శ్రీదేవి, శ్రీలక్ష్మి, సుశీల పాల్గొన్నారు.

## ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీటీసీ



**వంగర, మార్చి 16 ప్రభాతవార్త :**
రేగిడి ఆమదాలవలస మండలంలో వావిలవలస గ్రామానికి చెందిన ఎం.ఆనందరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఆయన కుటుంబాన్ని వంగర మాజీ జడ్పీటీసీ బొత్స వాసుదేవరావు నాయుడు గురువారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయన లేని లోటు తీరనదని ఆయన అన్నారు. ఈయన సినీ రంగంలో మిధునం సినిమాకు నిర్మాతగా సినీ రంగానికి కొద్ది కాలంలో పరిచయమై ఈయన సేవలు అందించారన్నారు. సినీ నటుడు తనికెళ్లి భరణి ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈయన లేని లోటు తీరనదన్నారు. వీరితో పాటుగా వాగులవలస గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆరుగురు టీడీపీ నాయకులకు 41 నోటీసులు సర్వే



### ఎల్విన్‌పేట సిఐ సత్యనారాయణ

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 16 ప్రభాతవార్త :**
ఇటీవల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న చినమేరంగి పోలీస్ కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించారంటూ ఆ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు ఆరుగురు తెలుగుదేశం నాయకులకు 41 నోటీసులు సర్వే చేసినట్లు ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఆయన గురువారం తన సర్కిల్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఈ మేరకు జియమ్మవలస మండలం పెద కుదమ, చిన్న కుదమ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులైన డి.రామకృష్ణకు, డి.సాయిరాం, ఎగిరెడ్డి మోహనరావు, ఎగిరెడ్డి రామారావు, సంబంగి తిలక్, గుంట రెడ్డి వెంకటనాయుడుకు 41 నోటీసులు సర్వే చేసినట్లు సీఐ వెల్లడించారు.

## వైసీపీ ప్రభుత్వం దళితుల పక్షపాతి

### – టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన



**నెల్లిమర్ల, మార్చి 16 ప్రభాతవార్త :**
వైసిపి ప్రభుత్వం దళితుల పక్షపాతి అని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు అన్నారు. ఆయన నెల్లిమర్లలో గురువారం విలేకర్లతో మాట్లా డారు. రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన బడ్జెట్‌లో ఎస్‌సి కార్పొరేషన్‌కు, పలు ఎస్‌సి పథకాలకు 8384 కోట్ల రూపాయిలు కేటాయించడం ఆనందకరమని అన్నారు. వైసిపి ప్రభుత్వం ఎస్‌సి అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉందని, అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన టూరిజానికి కూడా 291 కోట్ల రూపాయిలను కేటాయించిందని ఆయన వెల్లడించారు. అధిక మొత్తంలో నిధులు కేటాయించిన సీఎం జగన్మోహనరెడ్డికి, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు మహాపురుషుడు



**శృంగవరపుకోట, మార్చి 16 ప్రభాతవార్త :**
అమరజీవి పొట్టి శ్రీరాములు మహాపురుషుడని ఎస్.కోట డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సి.హెచ్.కేశవరావు తెలిపారు. గురువారం ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి పొట్టిశ్రీరాములు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కేశవరావు మాట్లాడుతూ అలనాటి మద్రాసు (తమిళనాడు) రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడిందంటే పొట్టి శ్రీరాములు త్యాగం వల్లేనని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రరాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పంచిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.రమేష్ కుమార్, ఉపాధ్యాయులు సీహెచ్ శ్రీనువాసరావు, కె.వాసుదేవరావు, జి.ఈరన్న, శ్రీలక్ష్మి, వలీఖాన్, భాస్కర్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ



**గజపతినగరం మార్చి 16 ప్రభాతవార్త :**
మండలంలోని స్థానిక ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిని ఎస్.విమలమ్మ గురువారం తనిఖీ చేశారు. పాఠశాలలో రిజిస్టర్లు, రికార్డులను, ఉపాధ్యాయుల లెసన్ ప్లానులను, డైరీలను ఆమె పరిశీలించారు. అలాగే క్లాస్ కి వెళ్లి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అధ్యయనం చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ పనితీరును పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. ఉపాధ్యాయులు పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సి.ఆర్.పి.సూర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా నూకాలమ్మ జాతర ప్రారంభం



**విజయనగరంటౌన్, మార్చి16 (ప్రభాత వార్త) :**
విజయనగరం ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర హడావుడి ప్రారంభమైంది. ఈ నెల 21 తేదీ వరకు అంగరంగ వైభవంగా జరిగే జాతరకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి తమ మొక్కులు, ముడుపులు తీర్చుకోనున్నారు. అమ్మవారిని మొక్కుకుంటే అనుకున్న కోరికలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అంచెలంచెలుగా ఆలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు అన్ని సౌకర్యాలూ కల్పించారు.

## అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ జన రంజక బడ్జెట్



**విజయనగరం, మార్చి16 (ప్రభాత వార్త) :**
2023, 24కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ జన రంజక బడ్జెట్ అని, వాస్తవాలకు దగ్గరగా ఉందని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. గురువారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశంపై ఆయన మాట్లాడుతూ 2.79 లక్షల కోట్ల బడ్జెట్ ప్రజా బడ్జెట్ అని అన్నారు. శాసనసభలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ తీరు సరికాదన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన దగ్గర నుంచి ఇచ్చిన ప్రతి ఒక్క హామీను నెరవేరుస్తూ అమలు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యం, మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారన్నారు. సభలో ప్రతిపక్ష టిడిపి బడ్జెట్ విషయాలు వినకుండా వాక్ అవుట్ చేయడం ఓర్వలేని తనానికి నిదర్శనమన్నారు. ప్రతిపక్ష బాధ్యతను గుర్తెరిగి ప్రవర్తించాలన్నారు.

## పొట్టి శ్రీరాములును స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎంపిడిఓ



**గుర్ల, మార్చి 16 ప్రభాతవార్త :**
పొట్టి శ్రీరాములును ప్రతీఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపిడిఓ కళ్యాణి అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అంజలిఘటించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక గొప్ప త్యాగ మూర్తి, భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆద్యుడు మహనీయుడన్నారు. ఆంధ్రులకు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణ భూతుడైనవారని, మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాలకొరకు జీవితాంతం కృషిచేసిన మహనీయుడని కొనియాడారు. ఈ మహనీయుని జ్ఞాపకార్థం రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం స్థాపించిందని, నెల్లూరు జిల్లా పేరును 2008లో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా మార్చారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో, ఎమ్ఇఓ భానుప్రకాష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎంపిపి



**వంగర, ఫిబ్రవరి 16 ప్రభాతవార్త :**
మండల కేంద్రం వంగరలో జరుగుతున్న డ్రైనేజీ పనులను ఎంపీపీ యు.సురేష్ ముఖర్జీ గురువారం పరిశీలించారు. వంగర సర్పంచ్ కనగల భారతి, ఎంపీటీసీ కనగల పద్మ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఇప్పటికే అభివృద్ధి చేసామన్నారు. మండల కేంద్రంలో తాగునీరు, సీసీ రోడ్డు, డ్రైనేజీలు, కల్వర్టులు, అభివృద్ధి కార్యక్రమాలు సర్పంచ్, ఎంపీటీసీ ప్రతినిధి కనగల పారినాయుడు ఆధ్వర్యంలో అభివృద్ధి చేశామన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



**గజపతినగరం మార్చి 16 ప్రభాతవార్త :**
స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. తొలిత ఎంపీడీవో పప్పు సుదర్శనం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన జీవితాన్ని త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములన్నారు. కార్యక్రమంలో మండల ఇంజనీరింగ్ అధికారి పి.అప్పలనాయుడు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం పర్మినెంట్ హామీని అమలు చేయాలి



**సాలూరు, మార్చి 16 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని విభాగాల కార్మికులందరినీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి జగన్మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక ఇప్పుడు నెరవేర్చలేదని ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని మున్సిపల్ కార్పొరేషన్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో జిల్లా సహా కార్యదర్శి టి. రాముడు మాట్లాడుతూ మార్చి 14 నుండి జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చలని కోరా రు. ఇంజనీరింగ్ కార్మికులకు వెంటనే హెల్త్ హెలెన్సులు ఇవ్వాలని, క్లాప్ ఆటో డ్రైవర్లకు 18,500 జీతం పెంచాలని, అకాల మరణం చెందిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ కార్యదర్శి టి.శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్, హెచ్ఐవిపై అవగాహన సదస్సు



**పార్వతీపురం, మార్చి 16 ప్రభాతవార్త :**
జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ, సతీ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా పార్వతీపురం సబ్‌జైల్‌లో ఎయిడ్స్, సుఖవ్యాధులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.శ్యామ్ కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ తమ జీవితాల్లోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని ప్రతి ఒక్కరూ నమ్మాలని సూచించారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ పి.బాలాజీ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ జైల్ సూపరింటెండెంట్ అప్పలనారాయణ, ఐసిటిసి కౌన్సిలర్ కృష్ణమూర్తి, జిల్లా ఆసుపత్రి సుఖవ్యాధి చికిత్స కేంద్రం కౌన్సెలర్ యు.రామారావు, సాతి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్.మేనక పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన దుర్గాదేవి ప్రతిష్ఠా మహోత్సవాలు



**వీరఘట్టం, మార్చి 16 ప్రభాతవార్త :**
ఈ ప్రాంతానికే వన్నె తెచ్చి, ఆధ్యాత్మిక గుబాళింపులిచ్చే శ్రీకోట దుర్గాదేవి ఆలయ పునర్నిర్మాణ ప్రతిష్ఠా మహోత్సవాలు అసంఖ్యాక దేవాలయ ప్రతిష్ఠాపకులు, అగణిత యజ్ఞ యాగకర్త ఎస్.వి.ఎల్.ఎన్.శర్మయాజీ ఆధ్వర్యంలో గురువారం నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ముందుగా గణపతిపూజ, ప్రతిష్ఠా సంకల్పం, ఉభయ దాతలకు కంకణదారణలు, ప్రతిష్ఠాంగ దేవతారాధనము, అగ్నిస్థాపనము, అఖండ దీపార్చనము, అంకురారోపణ, ధ్వజ పతాక పూజ, స్నపనము, జలాధివాసము, క్షీరాదివాసం, సాంగార్చనము వంటి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయాన్ని ఎంతో సుందరంగా తీర్చి దిద్దడంతో ఆధ్యాత్మిక కళ ఉట్టి పడేలా వివిధ రకాల కళాకృతులతో దేవతామూర్తుల విగ్రహాలను కూడా ఏర్పాటు చేయడంతో భక్తులకు కనువింప జేస్తున్నారు. ఆలయానికి విరాళాలు ఇచ్చే దాతలచే మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు యాజీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సాయంత్రం దాతలు అందరూ పెద్దఎత్తున ఊరేగింపులో పాల్గొని తమ భక్తి భావాలను చాటుకున్నారు. యాజీ తనయులు లక్ష్మీనారాయణ అన్ని తానై దగ్గరుండి పర్యవేక్షించారు.



## ఆస్తిపన్ను బకాయిదారులపై కొరడా!

### – 12 ప్రత్యేక బృందాలు – రంగంలోకి దిగిన కమీషనర్ శ్రీరాములునాయుడు



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 16 ప్రభాతవార్త :**
నగరంలో పేరుకుపోయిన ఆస్తి, కుళాయి, ఖాళీస్థలాలపన్నుల బకాయిలపై నగరపాలక సంస్థ అధికారులు కొరడా ఝళిపిస్తున్నారు. అదేవిధంగా వాణిజ్య ప్రకటనల పన్నులతో పాటు ప్రతీ ఇంటి నుంచి యూజర్‌చార్జీలను కూడా వసూలు చేసేందుకు నడుం బిగించారు. ఈ మేరకు ఆయా పన్నులను వసూలు చేసేందుకు 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నగరంలోని 67,361 అసెస్‌మెంట్లు ఉండగా, 47వేల కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉంది. అయితే ఇంతవరకు 27 కోట్ల రూపాయల పన్నులను వసూలు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 20 కోట్ల రూపాయల మేరకు పన్నుల వసూలు జరిగాయి. పన్నులు చెల్లించని బకాయిదారుల కొళాయి కనెక్షన్లు కూడా రద్దు చేస్తున్నారు. అంతేకాకుండా వార్డుస్థాయిలో సచివాలయ ఉద్యోగులు కూడా ఇంటింటికి వెళ్లి పన్నుల వసూళ్లపై ప్రజలపై ఒత్తిడి తీసుకువస్తున్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ప్రత్యేక దృష్టిని సారించి పన్నుల వసూళ్లపై తనదైనశైలిలో మోనటరింగ్ చేస్తున్నారు. ప్రతీరోజూ బృందాలవారీగా పన్నుల వసూళ్ల లక్ష్యాలను నిర్దేశిస్తూ వసూళ్లపై కూడా వివరాలను సేకరిస్తున్నారు. ఏయే బృందం ఏయే ప్రాంతాల్లో పర్యటిస్తున్నారో, ఎంతమేరకు పన్నుల వసూళ్ల చేస్తున్నారో ఆరా తీస్తున్నారు. ఈ నెలాఖరునాటికి శతశాతం పన్నులు వసూలు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ శ్రీరాములునాయుడు గురువారం సాయంత్రం 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ నగరంలో పన్నుల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టిసారించామని చెప్పారు. ఈ నెలాఖరునాటికి శతశాతం పన్నుల వసూళ్ల లక్ష్యాలను పూర్తి చేస్తామని చెప్పారు. ఆస్తిపన్ను చెల్లింపుదారులు సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధి సహకరించాలని ఆయన కోరారు.

## పిహెచ్‌సి భవన నిర్మాణం పనులు త్వరగా చేపట్టాలి

### కలెక్టర్ ఎ.సూర్యకుమారి



**కొత్తవలస మార్చి 16 ప్రభాతవార్త :**
కొత్తవలసలో పిహెచ్‌సి నూతన భవనం పనులు చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, విజయనగరం జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆదేశించారు, గురువారం ఆమె కొత్తవలస పర్యటించారు, మందుగా డిఎంహెచ్ఓ రమణకుమారితో కలసి సంత మార్కెట్‌లో ఉన్న పిహెచ్‌సి నిర్మాణ స్థలాన్ని పరిసిలించి, పిహెచ్‌సి నిర్మాణ పనులు త్వరగా చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం ఇంటర్ పరీక్షల జరుగుతున్న తరుణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి కళాశాలను సందర్శించి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవి కారణంగా గ్రామాల్లోని నీటి ఎద్దడి రాకుండా, ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసుకావాలని అధికారులకు సూచించారు, అవసరమైనచోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ హర్షవర్ధన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిశోర్, ఎంపిడిఓ పద్మజ, ఎంఈఓ శ్రీదేవి, పిహెచ్‌సి డాక్టర్ శృతి, ఈఓ కన్నబాబు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు

**రాజాం, మార్చి 16 ప్రభాతవార్త :**
పెద్ద పాలవలస గ్రామానికి చెందిన చెల్లూరి విశ్వనాథం అనే వ్యక్తి పనిమీద ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు నుండి బయటకు వస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీ కొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలు పాలైన వ్యక్తిని స్థానికులు గమనించి దగ్గరున్న ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పి.సూర్యకుమారి తెలిపారు.

## అభివృద్ధి నిల్.. అప్పులు ఫుల్..

### రాష్ట్ర బడ్జెట్‌పై తెదేపా జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున



**విజయనగరం, మార్చి16 (ప్రభాత వార్త) :**
జిల్లా అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు చేయడంలో జిల్లా ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారని విజయ నగరం జిల్లా టీడీపీ అధ్యక్షులు కిమిడి నాగార్జున విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ కేటాయింపునకు మూలధన ఖర్చులకు పొంతన ఉండడం లేదన్నారు. ఉత్తరాంధ్రలో నీటి పారుదల ప్రాజెక్ట్‌లు కోసం రూ.100 కోట్లు కేటాయిస్తే పూర్తి అయ్యే ప్రాజెక్ట్‌లను కూడా ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. జిల్లా సాగునీటి ప్రాజెక్టులైన తారక రామతీర్థ సాగర్‌కు రూపాయి కేటాయించకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక శాఖలను నిర్వీర్యం చేశారన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి ఖర్చులు 26 శాతం తగ్గించామ నడం అంతా బోగస్ అని, పెట్టుబడి ధరలు పెరగడం, పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆరోపించారు. యువతకు నైపుణ్య శిక్షణ తరగతులకు నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులలో కొత్త విధించడం దళిత వర్గాలకు తీవ్ర అన్యాయం చేయడమేనని విమర్శించారు. సుమారు 3 లక్షల మందికి అమ్మ ఒడిలో కోత పెట్టడం జరిగిందన్నారు. ప్రజల నుండి ప్రత్యక్ష పన్నులు వసూలు చేసే వాటా 24 శాతం పెరగడం, ద్రవ్యలోటు 3.8 శాతానికి పెరగడం వలన సామాన్య ప్రజలపై పన్నులు భారం తీవ్రంగా పడుతుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పన, పారిశ్రామిక అభివృద్ధి, యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడంలో ఘోరంగా విఫలమైన ఈ అసమర్థ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి రాష్ట్రాన్ని సంక్షోభంలో పడేసిందని విమర్శించారు.

## 24 గంటల్లోనే కేసు ఛేదించిన పోలీసులు



**విజయనగరం క్రైం, మార్చి 16 (ప్రభాత వార్త) :**
నేరానికి పాల్పడిన నింధితుడిని పట్టణ పోలీసులు 24 గంటల్లో పట్టుకుని కేసు ఛేదించారు. ఈ వివరాలను వన్ టౌన్ సీఐ బి.వెంకటరావు వెల్లడించారు. గుర్లకు చెందిన లెంక కృష్ణ తన ఫోన్‌ను రూ.1,15000ను ఓఎల్ ఎక్స్ యాప్‌లో అమ్మకానికి పెట్టారు. ఈ నెల 15న స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గర ఒక వ్యక్తి వచ్చి ఆ ఫోన్‌ను కొనుక్కుంటానని చెప్పి డబ్బులు ఇవ్వకుండా తన మొబైల్ ఫోన్‌ను వాచ్‌తో పరారయ్యాడు. దీనిపై ఫిర్యాదు చేయడంతో 1వ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసును పట్టణ పోలీసులు 24 గంటల్లోనే ఛేదించారు. గురువారం సాయంత్రం ప్రదీప్‌నగర్ జంక్షన్ దగ్గర నిందితుడిని అదుపు తీసుకుని, విచారణ చేయగా విశాఖపట్నానికి చెందిన కింజరాపు గంగాధర్ నేరానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అతని నుంచి సెల్ ఫోన్, పల్సర్ బైకు సీజ్ చేసి అరెస్టు చేసినట్లు సీఐ వెంకట్రావు వివరించారు. ఎస్ఐలు వి.అశోక్ కుమార్, హెచ్‌సి ఎం.అచ్చుతరాజు, కానిస్టేబుల్స్ పి.శ్రీనువాసరావు, పి.శ్రీనువాసరావు కేసును పరిష్కరించడంలో క్రియాశీలకంగా వ్యవహరించినట్లు సీఐ తెలిపారు.

## ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ

### ఏక మొత్తంలో పన్ను బకాయిలను చెల్లించిన వారికే వడ్డీ మాఫీ వర్తింపు

**విజయనగరం కార్పొరేషన్, మార్చి16 (ప్రభాత వార్త) :**
ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపులలో విధించిన వడ్డీని పూర్తిగా మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెలాఖరు వరకు మాత్రమే గడువు ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నగరంలో ఆస్తి పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్.శ్రీరాములునాయుడు కోరారు. ఏక మొత్తంలో పూర్తి పన్ను బకాయిలను చెల్లించిన వారికి మాత్రమే వడ్డీ మాఫీ వర్తిస్తుందని వెల్లడించారు. అందువల్ల ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## ఈపీడీసీఎల్‌లో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీతమ్మధారలోని కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఏపీఈపీడీసీఎల్ డైరెక్టర్లు బి రమేష్‌ప్రసాద్, డి చంద్రం ఎ వి వి సూర్యప్రతాప్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంస్థ హెచ్‌ఆర్‌డి చీఫ్ జనరల్ మేనేజర్ ఎ రవికుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు డి సుమన్‌కళ్యాణి, జె శ్రీనివాసరావు, ఎం రవీంద్ర, జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శిగా అంబల్ల సురేష్‌నాయుడు



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

వినియోగదారుల హక్కుల గురించి ప్రపంచవ్యాప్త అవగాహనను పెంపొందించేందుకు వినియోగదారుల రక్షణను ప్రోత్సహించే లక్ష్యంతో కన్జ్యూమర్ రైట్స్ కమిషన్ పనిచేస్తుందని కమిషన్ నేషనల్ చైర్మన్ రమేష్, జాతీయకమిటి సభ్యురాలు డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి పేర్కొన్నారు. మార్చి 15న ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకుంటున్న సంగతి తెలిసిందే కమిషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శిగా నూతనంగా నియమితులైన అంబల్ల సరేష్ నాయుడుకి సిడిఆర్‌సిజడ్జ్ తనుజా రెడ్డి టాస్క్‌ఫోర్స్ త్రినాధ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ నాయుడుకి రమేష్, నాగమల్లేశ్వరి అబినందనలు తెలిపారు. అనంతరం సురేష్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకోవడం ప్రధాన లక్ష్యం వినియోగదారులు మార్కెట్ దోపిడికీ గురికాకుండా చూసుకోవడం అన్నారు. ప్రజలు అన్ని వినియోగదారుల ప్రాథమిక హక్కులను కాపాడేందుకుతన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన రమేష్ నాగమల్లేశ్వరిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 102వ ఐ క్యాంప్‌యిన్‌లో 33 మందికి విజయవంతంగా చికిత్స నిర్వహణ





విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

బ్రాండిక్స్ ఇండియా అపెరల్‌సిటీ తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరానికి అధిక సంఖ్యలో హాజరుకాగా కంటిచూపు పరీక్షించారు. ఇందులో భాగంగా 33మందికి కంటి చూపు ఆపరేషన్ నిర్వహించి వారిని తిరిగి ఇండ్లకు విజయవంతంగా చేర్చారు. ఈ కార్యక్రమంలో వచ్చినవారికి అన్ని సదుపాయాలు కల్పించారు. ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వైద్యశిబిరాలు ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలవాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం,

## గీతంలో ఫైజర్ ఆసియా పసిఫిక్ ఉపాధ్యక్షుడు



రుషికొండ, మార్చి 16, ప్రభాతవార్త

ప్రముఖ ఔషధ పరిశ్రమ ఫైజర్ ఆసియా, పసిఫిక్ ఉపాధ్యక్షుడు ఆండ్రూ. చాట్‌ఫీల్డ్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గురువారం సందర్శించారు. గీతం విశ్వవిద్యాలయంతో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా ఫైజర్ అటానమస్ టీమ్ (పాట్) ఎంపికైన గ్రామీణ ప్రాంత బాలికలకు రసాయన శాస్త్ర విభాగం ప్రత్యేక కోర్సు నిర్వహిస్తుంది. శిక్షణ పొందుతున్న వారితో ఫైజర్ ఉపాధ్యక్షుడు ముఖాముఖి భేటీ అయ్యారు. గీతంలో లభిస్తున్న శిక్షణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం గీతం వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ దయానంద పిద్దవట్టం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ బాల్‌కుమార్ మార్తి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె వేధవతి, రసాయన శాస్త్ర విభాగాధిపతి ప్రొఫెసర్ బి శ్రీనివాసరావులతో సమావేశం అయ్యారు. ఔషధ రంగంలో ఫైజర్‌తో సంయుక్త పరిశోధనలపై ఆసక్తితో ఉన్నట్లు వైస్ ఛాన్సలర్ దయానంద సిద్దపట్టం తెలియజేశారు. గీతంలోని వివిధ విభాగాలల్లో జరుగుతున్న పరిశోధన ప్రాజెక్టులను వివరించారు. కార్యక్రమంలో ఫైజర్ విశాఖ సైట్ హెడ్ విక్రమ్ శుక్లా, ఇతర ఫైజర్ అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రం కోసం అశువులు బాసిన మహానీయుడు పొట్టిశ్రీరాములు



అనకాపల్లి, మార్చి 16, ప్రభాతవార్త

అమరజీవి పొట్టిశ్రీరా ములు 122వ జయంతి సందర్భంగా జిల్లాఅదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్య నారాయణరావులు పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మహానీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తిని పొందాలని సూచించారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి అసువులు బాసిన మహానీయుడు అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు ప్రాణత్యాగం మహోన్నతమైనదని జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) బి.విజయ భాస్కర్ తెలిపారు. అదనపు ఎస్పీ క్రైమ్స్ పి.సత్యనారాయణరావు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం చేసిన ప్రాణత్యాగం తెలుగువారికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీలుతోపాటు ఎస్‌బి ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఇతర పోలీస్ అధికారులు, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫార్మాసిటిలో బోర్‌వెల్ నిర్మాణంపై ప్రజల ఆందోళన



పరవాడ, మార్చి 16, ప్రభాతవార్త

ఫార్మాసిటిలో చట్ట ప్రకారం బోర్‌వెల్ నిర్మాణం చేయరాదని అయినప్పటికి అక్కడ బోర్‌వెల్ నిర్మాణం చేయడంపై ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నట్లు సిఐటియు నాయకులు గణిశెట్టి సత్యనారాయణ అన్నారు. గురువారం అయన ప్రభాతవార్తతో మాట్లాడుతు జెయన్ ఫార్మాసిటిలో ఏక్కడ కూడా బోర్ వెల్ నిర్మాణంకు అనుమతులు లేవని అయినప్పటికిని ఫార్మా ల్యాండ్ ఫిల్ సమీపంలో తాడి గ్రామాన్ని అనుకుని భారీ బోర్‌వెల్ నిర్మాణం చేపట్టారని అన్నారు. బోర్ వెల్ నిర్మాణం విషయంను ఫ్యాక్టరీస్ డిపార్టు మెంటు అధికారులు, కాలుష్య నియంత్రణా మండలి అధికారులకు తెలియపర్చామని అయినప్పటికి వారు వెంటనే స్పందించకపోవడంతో ఫార్మాసిటిలో బోర్ వెల్ నిర్మాణం జరిగిపోయిందని అన్నారు. ఇప్పటికే తాడి గ్రామంలో భూ గర్భ జలాలు ఫార్మా కాలుష్య జలాలుగా మారిపోయాయని అన్నారు. ఫార్మా సిటి కారణంగా ఆ ప్రాంతంలో చెరువులు, వాగులు ఫార్మా కాలుష్య జలాలతో కలుషితమయ్యాయని అన్నారు. ఫార్మాసిటిలో అనధికారికంగా వేసిన బోర్‌వెల్‌ను కాలుష్య నియంత్రణా మండలి అధికారులు స్వాధీనం చేసుకుని దానిని సీజ్ చేయాలని తాము సిఐటియు తరుపున కోరుతున్నామని అన్నారు. ఫార్మాసిటిలో చట్టానికి వ్యతిరేకంగా బోర్‌వెల్ నిర్మించినవారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నామని అన్నారు.

## గీతంలో సాంకేతిక యువజనోత్సవం ప్రారంభం




రుషికొండ, మార్చి 16, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఇటిఇ) సంయుక్త నిర్వహణలో జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం ఐస్క్వేర్ ఆర్-2023 గురువారం ప్రారంభమైంది. ప్రముఖ ఐటి సంస్థ క్యాప్ జెమిని వీఎల్ ఎస్ ఐ ఇంజనీరింగ్ విభాగం ఉపాధ్యాక్షుడు పులమరశెట్టి మురళీ ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. ఇంజనీరింగ్ విద్యార్థులు సమకాలీన సాంకేతిక మార్పులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గీతం అకడమిక్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ క్యాప్ జెమిని సీనియర్ డైరెక్టర్ బి విజయకుమార్, ఐ స్క్వేర్ ఆర్ కనీ ్వనర్ సెవెన్త్ లైన్ ఫ్యాకల్టీ సలహాదారులు డాక్టర్ నీరజ, డాక్టర్ పి రాజు, కెవి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు సాంకేతిక యువజనత్సోవంలో భాగంగా విద్యార్థులు రూపొందించిన పలు ఇంజనీరింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. నూతన సాంకేతిక అంశాలపై వర్క్‌షాప్‌లతో పాటు నిపుణులు ప్రసంగాలు, క్విజ్‌పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం కోఆర్డినేటర్లు తెలిపారు.

## కరాటే క్రీడాకారులకు బెల్ట్‌లు, సర్టిఫికేట్లు ప్రదానం చేసిన పేడాడ



విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

వాడొకాయ్ కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ మర్రిపాలెం రైల్వే స్కూల్లో జరిగింది. ఈ గ్రేడింగ్ టెస్ట్‌లో దాదాపు 200 మంది బాలురు, బాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైసీపీ మహిళా నాయకురాలు పేడాడ రమణకుమారి, హెడ్ అండ్ డైరెక్టర్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎన్ విజయమోహన్, పాల్గొన్నారు. ముందుగా ఈ విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ సిహెచ్.సతీష్‌కుమార్, నూకరాజు, కె శివగణేష్, బి శ్రీనివాస్‌రావు, కె రాము, ఎస్ శ్రీను, బి వంశీ, జి విగ్నేష్, జే గౌరి, శంకర్, కె వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ దేవికి ఉత్తమ స్త్రీమూర్తి అవార్డు ప్రదానం



విశాఖపట్నం మార్చి 16, ప్రభాతవార్త

ఈనెల 22వ తేదీన ఉగాది సందర్భంగా మాతృక కల్చరల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మాతృక (దేవి)కి ఉత్తమ స్త్రీమూర్తి, (ది బెస్ట్-ఆర్గనైజర్ ఇన్ విశాఖ ఉమెన్) అనే బిరుదుతో అవార్డు ప్రదానం చేస్తున్న సందర్భంగా సర్వేజన సుఖినోభవంతు అసోసియేషన్ హైదరాబాద్ వారికి మాతృక కల్చరల్ అసోసియేషన్ విశాఖపట్నం, బ్రాంచ్ వారు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## గీతంలో అట్టహాసంగా జెమ్-23 ప్రారంభం



రుషికొండ, మార్చి 16, ప్రభాతవార్త

వాణిజ్య విద్యను అభ్యసించే విద్యార్థులలో నాయకత్వ లక్షణాలతో పాటు క్రీడా సాంస్కృతి నైపుణ్యాలను వెలకి తీయడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బిజినెస్ స్కూల్ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్-23 (జెమ్) గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. సీనియర్ ప్రొఫెసర్ కె అశోక్ జ్యోతి వెలగించి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. గత 30సంవత్సరాలుగా జెమ్‌ను జాతీయ స్థాయిలో నిర్వహిస్తూ వస్తున్నాయని ఎందరో విద్యార్థుల ప్రతిభకు వేదికగా జెమ్ నిలించిందన్నారు. కార్యక్రమ సిఇఒ మరియు ఫ్యాకల్టీ సభ్యులు, డాక్టర్ షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ జెమ్-23లో భాగంగా గీతం ప్రీమియర్ లీగ్ పేరిట క్రికెట్ పోటీలను వాలీబాల్, త్రోబాల్, బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈనెల 18వ తేదీ వరకు జరిగే జెమ్-23ఉత్సవంలో వాణిజ్య అంశాలపై వర్క్‌షాప్‌లు, సమకాలీన కార్పొరేట్ రంగం ఎదుర్కొంటున్న సవాళ్ళపై చర్చలు, విద్యార్థులు ఫ్యాషన్‌షో, రాక్‌బాండ్, సంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని తెలియజేశారు. కార్యక్రమంలో జెమ్-23 నిర్వహక బృందం సభ్యులు సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాయంత్రం గీతంలోని బాలయోగి కళాప్రాంగణంలో జరిగిన ఉత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## పొట్టి శ్రీరాములుకు ఘననివాళులు



గాజువాక, మార్చి 16, ప్రభాతవార్త.

స్టీల్‌ప్లాంట్ క్యాండిల్ జంక్షన్ వద్ద అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం గురువారం జరిగింది. వైఎస్ఆర్‌టీయూసీ జనరల్ సెక్రటరీ వై.మస్తానప్ప పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. కార్యక్రమంలో దాసరి పుల్లారావు, గొందేశి అప్పలరెడ్డి, ఆలూరు గోవిందరావు, పప్పల మూలయ్య, కనితి మహేష్, కొల్లి దేముడు, మునగపాక వెంకటరమణ, ఈతలపాక శ్రీరామ్, పట్నాల నరసింహరావు, రొంకాన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అభినందనలు



గాజువాక, మార్చి 16, ప్రభాతవార్త

ఈ ఏడాది పదవ తరగతి పరిక్షకు హాజరవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యకు పెద్ద పీట వేసి పిల్లల భవిష్యత్తు బాగుండాలని ఎల్లవేళలా కృషి చేస్తున్నారని కావున విద్యార్థినీ విద్యార్థులు ప్రతీ ఒక్కరూ శ్రమతో కష్టపడి శ్రద్దతో పరిక్షలు రాయాలని గత ఏడాది ఫలితాలు కన్నా మంచిగా ఫలితాలు రావాలని దానికి అందరూ కష్టపడి పరిక్షలు వ్రాసి మంచి ర్యాంకులతో ఉత్తీర్ణత కావాలని కోరారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన




జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

నగరంలో రామాటాకీస్ సమీపంలో గల శ్రీకాశ్యప్ డిగ్రీ కళాశాల, బహుళ జాతీయ సంస్థ డబ్ల్యు ఎన్ఎస్ సంయుక్తంగా పూల్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన 500 విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నారాయణమూర్తి మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, ఒక ప్రభుత్వేతర కళాశాల ఇతర పెద్దస్థాయి జాబ్ మేళా నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యల్‌జజ్యోత్స్నరెడ్డి మాట్లాడుతూ వివిధ కళాశాలలో బికాం, బిబిఎ, బిఎస్సీ, బి.ఫార్మశీ, డిప్లమా కోర్సులు చదివిన విద్యార్థులు మెడికల్ కోడింగ్, డేటా ఎంట్రీ అండ్ బిల్లింగ్ ఉద్యోగాలకోసం ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. డబ్ల్యుఎన్ఎస్ హెచ్‌ఆర్, ఆపరేషన్స్ విభాగం ఈ ఇంటర్వ్యూలకు సాంకేతిక పరీక్ష, వ్యక్తిత్వ పరీక్ష అనే రెండు విభాగాలలో నిర్వహించి దాదాపు 101 మంది సభ్యులను ఎంపిక చేసింది. ప్రాంగణ నియామకాల్లో ఎంపికైన విద్యార్థులకు శ్రీకాశ్యప్ జూనియర్, డిగ్రీ కళాశాలల కరస్పాండెంట్ టి.రవిశంకర్‌వర్మ అభినందనలు తెలిపారు.

## మంత్రి మూర్తికి ప్రముఖుల ఘననివాళులు



గాజువాక, మార్చి 16, ప్రభాతవార్త

నడుపూరు గ్రామంలో జాతీయ ఇంటక్ ప్రధాన కార్యదర్శి, వైసీపీ సీనియర్ నాయకులు మంత్రి రాజశేఖర్ సోదరుడు కాంట్రాక్టు కార్మిక నాయకులు మంత్రి సత్యనారాయణమూర్తి సంతాప సభకు ప్రముఖులు వచ్చి ఘననివాళులు అర్పించారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి, శ్రీనివాసరావు దంపతులు, గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య, మంత్రి శంకర్‌నారా యణ కుటుంభ సభ్యులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మూర్తి అకాలమరణం కుటుంభ సభ్యులకు, కార్మికులకు తీరని లోటని కుటుంభ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉరుకూటి చందు, ఇమ్రాన్, పల్లా శ్రీనివాసరావు, రాజాన రామారావు, పల్లా చినతల్లి, కోనతాతారావు, నీరుకొండ రామచంద్రరావు, గొందేశి సత్యారావు, మూర్తి, ఉరుకూటి బాబూరావు, పులి రమణారెడ్డి, ఆదినారాయణ, అయోధ్యరామ్, గంట్యాడ గురుమూర్తి, నాగభూషణ్, అనూషపట్నాయక్, ఎన్.రామా రావు, డీవీ రమణ, కారసాల శ్రీను, పాడి త్రినాధ్, మహేశ్‌రెడ్డి, దొండా రాంబాబు, శిష్టకర్ణాల అసోసియేషన్ బలివాడ సత్యారావు, బాసంగి తిరుపతిరావు, కరకవలస గౌరీప్రసాద్, డబ్బీరు శ్రీకాంత్, సివ్వాం రమేష్, మణిపాత్రుని సత్యనారాయణ, నాగుమంత్రి వెంకటేశ్వరరావు, కరకవలస ప్రసాద్, గర్భాం విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.





## విశ్వబ్రాహ్మణులకు బీజెపి వలనే న్యాయం : కెఎన్ఆర్



గాజువాక, మార్చి 16, ప్రభాతవార్త

గాజువాక బ్రహ్మగిరి పై శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో శ్రీమాతా గోవిందమాంభ ఆరాధన మహోత్సవం విశ్వబ్రహ్మణ జిల్లా అధ్యక్షులు బ్రహ్మశ్రీ శివకోటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా గాజువాక బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ మహా యోగి, కాలజ్ఞాని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారసులైన విశ్వబ్రహ్మణులకు గతంలో దేశ ప్రధాని నరేంద్రమోది కేబినేట్‌లో మంత్రి పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించారని అన్నారు. గత 75ఏళ్లలో కేవలం బీజెపి మాత్రమే విశ్వబ్రహ్మణులను గుర్తించిందని అన్నారు. ఎంపీ జీవీఎల్ దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం నుండి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాకుమాను వెంకటవేణు, ఎస్ఎఫ్‌డీబీ సభ్యులు సిరసపల్లి నూకరాజు, సీనియర్ నాయకులు బాలా శ్రీను, మండల అధ్యక్షులు గూటూరు శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కమిటీ పెద్దలు కెఎన్ఆర్‌ను ఘనంగా సత్కరించి వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

## కృపాజ్యోతికి శుభాకాంక్షలు తెలిపిన 87వ వార్డు నాయకులు



గాజువాక, మార్చి16, ప్రభాతవార్త

వైసీపీ విశాఖపట్నం సిటీ మహిళ ప్రెసిడెంట్‌గా శ్రీమతి అద్దాల కృపాజ్యోతిని నియమించిన సందర్భంగా 87వ వార్డు నాయకులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో బొడ్డ గోవింద్, చిత్రాడ కనకసూర్యపద్మావతి, చిత్రాడ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


## జియోమార్ట్ క్రాఫ్ట్ మేళా నేడు ప్రారంభం

### 16 నుంచి 19వ తేదీ వరకు

విశాఖపట్నం, మార్చి 16, ప్రభాతవార్త

భారతదేశంలోని స్వదేశీ ఈ-మార్కెట్ ప్లేస్‌లలో ఒకటైన రిలయన్స్ రిటైల్ జియోమార్ట్ అతి పెద్ద హ్యాండ్లూమ్ హస్తకళల క్రాఫ్ట్ మేళాను ప్రారంభించింది. మేడ్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ప్రదర్శించడానికి స్థానిక చేనేత కార్మికులను శక్తివంతమైన దృష్టితో దీనికి ప్రాధాన్యత నిస్తుంది కస్టమర్‌లు ఆఫ్‌లైన్ ఆన్‌లైన్ వెర్షన్‌ను సందర్శించడానికి అవకాశం ఉంటుంది మార్చి 17వ తేదీ నుంచి 19వరకు ప్రత్యేకమైన ఉత్పత్తులు ప్రదర్శన ఉండనుంది. ఈ సందర్భంగా జియోమార్ట్ సీఈవో సందీప్ వరగంటి మాట్లాడుతూ ఈ కామర్స్ ద్వారా భారతదేశంలోని స్థానిక కళాకారులనువీవర్ కమ్యూనిటీని బలోపేతం చేయడానికి కృతనిశ్చయంతో ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవంలో జాయో మార్ట్ అసమనమైన హస్తకళను అందించే భారతీయ చేనేత కార్మికులు డిజైన్‌లతో విస్తృతమైన ప్రామాణికమైన వస్తువులును కలిగి ఉంటుందన్నారు. ఒడిశా నుంచి చీరలు కేరళ నుంచికసావు చీరలు, జైపూర్ నుంచి బ్లాక్ ప్రింటెడ్ బెడ్‌షీట్లు, మధుబని పెయింటింగ్‌లు ధోక్రా ఆర్ట్ వర్క్ జోధ్‌పూర్ చెక్క గృహాలంకరణ చెక్కబొమ్మలు, పర్యావరణ అనుకూలమైన యోగా మ్యాట్‌లు ఇంకా ఎన్నో కలవని తెలిపారు.

## ఆనందమార్గ ధ్యాన సాధన శిబిరం ప్రారంభం



ఆరిలోవ, మార్చి 16, ప్రభాతవార్త

స్థానిక 10వ వార్డు ఇందిరానగర్‌లో ఉన్న ఆనందమార్గ ఆశ్రయంలో జాతీయ సాధన శిబిరం గురువారం ఉదయం ప్రారంభమైంది. దేశంలో వివిధ ప్రాంతాల నుండి ఆనంద్‌మార్గ ఆచార్యులు, సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సాముహిక ధ్యానం నగర సంకీర్తన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్నం సామూహిక ధ్యానం, భజన కార్యక్రమం, సహాసంక్తి భోజన కార్యక్రమాలు జరిగాయి. ఈ శిబిరం ఆదివారం వరకు ఉంటుందని ఆనంద్‌మార్గ విశాఖ యూనిట్ ఆచార్యులు సౌమ్యానంద అవధూత తెలిపారు. ఈ శిబిరంలో ఆనందమార్గ సభ్యులతో పాటు ఇతరులు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి ఉచితంగా వసతి, ఆహారం అందిస్తామన్నారు. ఈ శిబిరంలో యోగాసనాలు, ధ్యానంపై శిక్షణ ఇస్తామని పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు 9550775518 నెంబరకు సంప్రదించాలని కోరారు.

## 2023-24 ఏపి బడ్జెట్లో బిసిలకు సముచితస్థానం

### కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్



జగదాంబ, మార్చి 16, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశంలో భాగంగా వెనుకబడిన తరగతుల అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఆంధ్రప్రదేశ్ కళింగకార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ ఇబిసి నేస్తం కోసం 610 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్టు, అదేవిధంగా నాయిబ్రాహ్మణ, రజక, దర్జీ తదితర కులాలకు రోజువారి అధిక వడ్డీల నుంచి విముక్తికోసం సంవత్సరానికి ఇచ్చే పదివేల రూపాయలు సహాయం కోసం సుమారు 350 కోట్లు, వైఎస్సార్ మత్స్యకార భరోసా కోసం 125 కోట్లు కేటాయించి ఈ ప్రభుత్వం బిసిలకు ఎప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని మరోసారి నిరూపించు కున్నారని కొనియాడారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు కూడా ఏకతాటిమీదకు వచ్చి ఇప్పుడు ప్రవేశపెట్టిన బడ్జెల్ని ప్రతి ఒక్కరు స్వాగతించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## శిక్షణ పొందే వారికి స్టడీ టూర్ ఎంతో ఉపయోగం

### అటవీ శాఖ డివిజనల్ అధికారి సూర్యనారాయణ



చింతపల్లి మార్చి 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అకాడమీ రాజమహేంద్రవరంలో గత ఆరు నెలలుగా శిక్షణ పొందుతున్న ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సుమారు 70 మంది స్టడీ టూర్ లో భాగంగా మన్య ప్రాంతానికి రావడం శుభ సూచకమని చింతపల్లి ఫారెస్ట్ డివిజనల్ అధికారి సిహెచ్ సూర్యనారాయణ పడాల్ అన్నారు. స్టడీటూర్‌లో భాగంగా సీలేరు మీదుగా వస్తూ మార్గమధ్యలో దబ్బకోట, ఎన్‌టి ఎస్‌హెచ్ ప్లాంటేషన్ పద్ధతులు, ఆర్‌వి నగర్ పరిధిలో సప్పర్లలోని రెయిన్ గేజ్ టవర్, వర్షపాత నమోదు సేకరణ, లంకపాకలు కాఫీ తోటలలోని వివిధ రకాల కాఫీ సాగు గురించి అదే విధంగా ఆర్‌వి నగర్ నుంచి చింతపల్లి వస్తుండగా అడవులలో సహజ సిద్ధంగా పెరుగుతున్న వివిధ రకాల మొక్కలు, వాతావరణ అనుభూతి, అదే క్రమంలో లోతుగెడ్డ టింబర్ డిపోలోని మారుజాతి కలప క్రయవిక్రయాల వివరాలను వారికి వివరించడం జరిగిందన్నారు. శిక్షణ పొందే ఫారెస్ట్ సెక్షన్ ఫారెస్ట్ బీట్ అధికారులకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి రేంజ్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గంటాకు కొత్త పోలవరంలో స్వాగతం





ఎస్.రాయవరం, మార్చి 16 ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావుకు ఎస్.రాయవరం, నక్కపల్లి, పాయకరావుపేట మండలం చెందిన టిడిపి నాయకులు స్వాగతం పలికారు. ఎస్.రాయవరం మండలంలోని కొత్త పోలవరంలో ఒక కార్యక్రమానికి గురువారం వచ్చిన ఆయన ఆ మండల టిడిపి మాజీ అధ్యక్షులు నల్లప రాజు వెంకట్‌రాజు ఇంటిదగ్గర కొద్దిసేపు ఆగారు. ఆ సమయంలో టిడిపి రాష్ట్ర నాయకులు వి.వినోద్‌రాజుతో పాటు మాజీ జెడ్పిటిసి కురందాసు, నూకరాజు జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు కల్లేపల్లి బాబ్జి రాజు, కెవి సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి బొట్టవరహాలు, బ్లూ వాటర్ యజమాని రాజు, ఉప్మాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, మీగడ సత్యనారాయణమూర్తిలతో పాటు నల్లల దొరబాబులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. ఆ సమయంలో జనసేన పార్టీ అనకాపల్లి పార్లమెంటు నాయకులు గెడ్డం బుజ్జి కూడా ఆయన కలిశారు. కొంతసేపు టిడిపి నాయకులతో ఆయన మాట్లాడారు. ముందుగా గంటా శ్రీనివాసరావును సత్కరించారు.

## జడ్పీ చైర్మన్ దృష్టికి పలు సమస్యలు



ఎస్.రాయవరం, మార్చి 16 ప్రభాతవార్త

ఎస్.రాయవరం జడ్పిటిసి సభ్యురాలు కాకర దేవి గురువారం ఉమ్మడి విశాఖపట్నం, అనకాపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లు సుభద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ సమయంలో ఎస్.రాయవరం మండల సమస్యలు కొన్ని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆమె పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కోడిగుడ్లను పరిశీలించిన మండల విద్యాశాఖాధికారి



ఎస్.రాయవరం, మార్చి 16 ప్రభాతవార్త

విద్యార్థులకు అందించే కోడిగుడ్లను మండల విద్యాశాఖాధికారి ఏఎస్ఏఎన్ మూర్తి పరిశీలించారు. గురువారం మధ్యాహ్నం కొరుప్రోలు గ్రామంలో స్టాక్ పాయింట్ వద్ద గుడ్ల స్టాకును పరిశీలించారు. గుడ్లు పరిమాణం, బరువు తూకం వేసి పరిశీలించి గుడ్డు సుమారు 0.55 గ్రాములు రావడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. నిల్వ వున్న, చితికిన గుడ్లు సరఫరా కాకుండా చూసుకోవాలని సమయానికి గుడ్లు సరఫరా చేయాలని డీలర్ నూకరాజుకు సూచించారు.

## అచ్యుత్ హెల్పింగ్ హ్యాండ్స్ ఉచిత వైద్యశిబిరం



ఎస్.రాయవరం, మార్చి 16, ప్రభాతవార్త

మండలంలోని ధర్మవరం-అగ్రహారం గ్రామంలో గల తులసీ కళ్యాణ మండపంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫౌండర్ సియ్యాదుల అచ్యుత్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులకిచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సాగరదుర్గ, సింహాద్రి, పుష్పగిరి కంటి హాస్పిటల్స్ వారు సంయుక్తంగా ఈ వైద్యశిబిరంలో పాల్గొని బి.పి.షుగర్ టెస్టులు చేసి అన్ని రకాల వ్యాధులకు నిపుణులైన వైద్యులచే పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందన్నారు. వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వచ్చేవారు మీ పాత రిపోర్ట్ ఉంటే తప్పనిసరిగా తీసుకుని రావలెను. కంటి పరీక్షలు చేయించుకోవడానికి వచ్చేవారు తప్పనిసరిగా ఆధార్ కార్డ్, ఆరోగ్య శ్రీ కార్డ్, బ్యాంక్ పాస్ బుక్ తెచ్చుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి



అరకులోయ మార్చి 16 ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల జాతీయ సేవా పథకం 1,2, చరిత్ర విభాగాల ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల, మహిళ కళాశాల ప్రిన్సిపాల్లు డా.కె.భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్ రామకృష్ణులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు ఎంతగానో కృషి చేశారన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు వై విజయలక్ష్మి, పి నాగబాబులు మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఆయన ప్రాణత్యాగం తెలుగు ప్రజలందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె పద్మజ, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ పి కొండబాబు, అధ్యాపకులు అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.


## అరకులోయలో కుండపోత వర్షం



అరకులోయ మార్చి 16 ప్రభాతవార్త

అరకులోయ మండలంలో గురువారం కుండపోత వర్షం కురిసింది. అరకులోయలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఎండ కాసినప్పటికీ మధ్యాహ్నం నుండి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుని భారీ వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా వర్షం ఏకధాటిగా కురవడం, అలాగే సాయంత్రం వరకు ఒక మాదిరిగా వర్షం కురుస్తుండటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. భారీ వర్షం కారణంగా నేల బావులు నీటి కుండీలు నిండుకున్నాయి. అరకులోయ అందాలను తిలకించడానికి వచ్చిన పర్యాటకులు ఇక్కడి వాతావరణానికి ముగ్ధులయ్యారు. ఇదిలా ఉండగా మారుమూల ప్రాంతాల నుండి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి విచ్చేసిన గిరిజనులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## సీతం, డాక్టర్ రెడ్డీస్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం




మాధవధార, మార్చి 16 ప్రభాతవార్త

సీతం ఇంజనీరింగ్ కళాశాలలో సీతం, డాక్టర్ రెడ్డీస్ సంయుక్తంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం ను సీతం కళాశాల సంచాలకులు డాక్టర్ మజ్జి శశిభూషణరావు, రెడ్డీస్ ల్యాబ్ సీనియర్ సంచాలకులు కేవీ ఎస్ఎన్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన 65 మంది అభ్యర్థులకు 45 రోజుల పాటు శిక్షణను ఇచ్చి తదుపరి డా.రెడ్డీస్ లో ఉపాధి కల్పిస్తారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువతని ప్రోత్సహించి కమ్యూనిటీ డెవలప్మెంట్ ఇంక్లూషన్ కార్యక్రమం కింద వారిని డా.రెడ్డీస్ లోకి చేర్చుకొని వారికి మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడం. సీతం కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు అభ్యర్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమం 45 రోజుల పాటు కొనసాగుతుంది అని, ప్రతి విద్యార్థి ఇది దేవుడిచ్చిన అవకాశంగా భావించి శ్రద్ధతో ప్రతి అంశం నేర్చుకొని డాక్టర్ రెడ్డీస్ లో ఉపాధి సంపాదించాలని అన్నారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామ మూర్తి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి వైపు అడుగులు వేయాలని సూచించారు. డాక్టర్ రెడ్డీస్ సంచాలకులు కేవీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి అందులో అర్హత సంపాదించిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ ల్యాబ్ సిబ్బంది సీతం కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. 45 రోజుల పాటు ఈ కార్యక్రమాన్ని సీతం ఉద్యోగ శిక్షణ అధికారి బికె రావు స్వయంగా పర్యవేక్షిస్తారు.

## పద్మశాలి, చేనేత విభాగ సమస్యలు పరిష్కరించాలని వినతి



అరకులోయ, మార్చి 16 ప్రభాతవార్త

రాష్ట్రంలోని పద్మశాలి, చేనేత విభాగ సమస్యలతో పాటు పలు ఇతర పరిష్కరించాలని కోరుతూ గురువారం పద్మశాలి చేనేత విభాగ (బిసి) అల్లూరి జిల్లా అధ్యక్షులు గెడ్డం నరసింగరావు సంఘం నాయకులను కలుసుకొని వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు విలేకరులతో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ పార్టీ ఆదేశాల మేరకు విజయవాడ తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక సమావేశంలో అల్లూరి జిల్లా పద్మశాలి చేనేత విభాగం తరపున పాల్గొన్నట్లు చెప్పారు. సమావేశం అనంతరం కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఎమ్మెల్సీ పోతుల సునీత, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ జింకా విజయలక్ష్మి, రాష్ట్ర బీసీ నాయకులను ప్రత్యేకంగా కలుసుకొని పలు సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించాలని విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. దీనికి నాయకులు సానికూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని చెప్పినట్లు ఆయన చెప్పారు. నాయకులను కలిసిన వారిలో తనతో పాటు ఉత్తరాంధ్ర జిల్లా అధ్యక్షులు ఉన్నారు.

## ప్రభుత్వం సహకరిస్తుంది... సముద్ర ఉత్పత్తులు పెంచుదాం....

### ఆక్వా రైతుల జిల్లా అవగాహన సదస్సులో జేడీ





నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సంపద ఉత్పత్తికి ముందుకొచ్చే రైతులకు ఎంతో సహకరిస్తుందని, ఆ మేరకు సముద్ర ఉత్పత్తులను పెంచేందుకు ప్రతి ఒక్క ఆక్వారైతు సహకరించాలని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో రొయ్యల సాగు చేయుటకు సుస్థిర ఆక్వా సాగు పద్ధతులపై ఎంపెడ ఆధ్వర్యంలో ఆక్వా కల్చర్ రైతులకు జిల్లాస్థాయి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జెడి లక్ష్మణరావు మాట్లాడుతూ రైతులకు ఆక్వా సాగు ద్వారా మంచి ఆదాయాన్ని తెచ్చి పెట్టడానికే ఎంపెడ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. నూతన విధానాలు పాటించాలని సాంకేతిక పద్ధతులు వినియోగిస్తే నాణ్యమైన దిగుబొళ్ళు లాభాలు వస్తాయని అన్నారు. నిషేధిత యాంటీబయోటిక్స్ వినియోగించద్దని అన్నారు. అదేవిధంగా ఇప్పటికే అనుమతులు లేకుండా చెరువులు సాగు చేస్తున్న వారికి లేదా కొత్తగా సాగు చేసే వారికి ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రెగ్యులర్ చేస్తున్నామని వివరించారు. చెరువుల్లో విభిన్న జాతుల సాగుపైన దృష్టి పెట్టారని తెలిపారు. ఏడి ఎంపెడ ఏడి ప్రసాద నాయక్ మాట్లాడుతూ ఎగుమతులు కారణంగా ఖర్చు పెరిగిందని రైతులు సాగులో ఖర్చులు తగ్గించే పద్ధతులు పాటించాలన్నారు. దీంతో పాటు రైతులు తమ సమస్యలను వివరించారు. కాకుండా మిగిలి రైతులకు కూడా విద్యుత్తు రాయితీలు ఇతర సహకారం అందించాలని అదేవిధంగా ఉండాలన్నారు. ఇప్పటికే ఆక్వా రైతులంతా నష్టపోయి ఉన్నారని తెలిపారు. నాణ్యమైన సరుకును ఉత్పత్తి చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు దేశంలో ఏ ఒక్కరు అందించిన విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా ఆక్వా రైతులకు అవకాశాలు కల్పిస్తుందని నాయక్ వివరించారు. ప్రధానంగా ఉత్తరాంధ్రతో పాటు మిగతా ప్రాంతాల్లో కూడా నాణ్యమైన రొయ్యలను విదేశాలకు ఉత్పత్తి చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని, ఈ ఉత్పత్తిలో మనం ముందంజలో ఉన్నామని అన్నారు. ప్రధానంగా ఎంత నాణ్యమైన రొయ్యను ఉత్పత్తి చేస్తే అంత అధిక మొత్తంలో లాభాలు వస్తాయని ఆయన వివరించారు. ఈ సదస్సులో జిల్లా మత్స్యకార సొసైటీ అధ్యక్షులు రాష్ట్ర సొసైటీ ఉపాధ్యక్షులు మాత గురునాథరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులను ప్రోత్సహించేందుకు సబ్సిడీ ద్వారా అవకాశం కల్పిస్తుందని, ఆక్వా రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రధానంగా ప్రతి ఒక్క ఆక్వారైతు సకాలంలో రెన్యువల్ చేయించుకోవడం వల్ల ఉపయోగాలు ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారులకు సముద్ర ఉత్పత్తులను ఎగుమతి చేసే వారికి ప్రోత్సాహం అధికంగా ఇస్తున్నారని అది ఏ రాష్ట్రంలో కూడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్వారైతులకు ఏ విధంగా రొయ్యలు పెంచాలి, ట్యాంకులో దాని సామర్థ్యాన్ని కనుగొనగా ఎంత కౌంట్ వేయాలి, యాంటీబయటిక్ ఉపయోగించకుండా రొయ్యలను ఎలా పెంచొచ్చు, రొయ్య తీసిన వెంటనే 04శాతం ఐస్‌లో భద్రపరచవచ్చు అనే విషయాలపై స్లైడ్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, జిల్లా మత్స్యకార సొసైటీ కొవీరి రమణ, ఏడి విజయ్ కృష్ణ, బి.తవుడు (ఎన్జీవో), ఇతర ఆక్వా సైంటిస్టులు, వెంకట్ నారాయణ పలువురు మత్స్యకార నాయకులు ఉన్నారు.

## కళింగ్ నగర్‌కు రోడ్డు సదుపాయం కల్పించండి.. అవస్థలు పడుతున్న ప్రజలు



మాధవధార, మార్చి 16 ప్రభాతవార్త

జీవీఎంసీ 51వ వార్డు రాజీవ్ నగర్ నుంచి కళింగ్ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. ఈ ప్రాంతంలో యూజీడీ పనుల నిమిత్తం రహదారిని తవ్వేశారు. పనులు పూర్తయి ఏడాదైనా ఇప్పటికీ రహదారిని పునరుద్ధరించలేదు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో భారీగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయి. స్థలం ధరపై 14 శాతం పన్ను చెల్లిస్తేనే జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు నిర్మాణాలకు ప్లాన్ను మంజూరు చేస్తున్నారు. జీవీఎంసీకి పన్నులు చెల్లిస్తున్నా రోడ్డును మాత్రం నిర్మించడం లేదని స్థానికులు వాపోతున్నారు. రెండేళ్లగా పలుమార్లు స్థానిక ప్రజాప్రతినిధికి, జీవీఎంసీ అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతంలో నూతన రహదారి నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## బొర్ర మామిడిలో ఆగని శిశు మరణాలు



హుకుంపేట, మార్చి 16 ప్రభాతవార్త

శిశు మరణాలు అరికట్టడంలో ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టిన మరణాలు మాత్రం ఆగడం లేదు. కలకలలాడుతూ కేరింతలు కొడుతున్న చిన్నారిని చూసి అమ్మ ముఖంలో సంతోషం ఎక్కువసేపు నిలబడలేదు. అప్పుడే నిండు నూరేళ్లు నిండిపోయాయా అమ్మా అంటూ రోధిస్తున్న అమ్మ రొధనలు గ్రామస్తులకు కంటతడి పెట్టించింది. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హుకుంపేట మండలం బి.బొడ్డ పుట్టు పంచాయితీ బొర్ర మామిడి గ్రామానికి చెందిన చీకటి సోమన్న విజయలక్ష్మి దంపతులకు గత నాలుగు నెలల క్రిందట పాపను జన్మనిచ్చింది. ఉన్నట్టుండి పాప పాలు త్రాగడం మానేసి తీవ్రంగా ఏడవ సాగింది. దీంతో తల్లితండ్రులు ఆందోళన గురై 108కి సమాచారం అందించారు. 108 రాకపోవడంతో ప్రైవేట్ వాహనంలో ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించిన చిన్నారి గురువారం మృత్యువాత పాలైంది. గ్రామపంచాయితీ పరిధిలో గత కొంత కాలంగా సుమారు పదిమంది చిన్నారులు మృత్యువాత పడ్డారని అయితే ఇదే గ్రామంలో నలుగురు చిన్నారులు గత కొంతకాలంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు చెబుతున్న శిశువుల మరణాలు మాత్రం ఆగడం లేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు శిశు మరణాల అరికట్టడానికై నడుము కట్టాలని పలువురు కోరుతున్నారు.

## సచివాలయ సిబ్బంది సమయం పాలన పాటించాలి: డిపిఓ



హుకుంపేట, మార్చి 16 ప్రభాతవార్త

సచివాలయ సిబ్బంది సమయం పాలన పాటించాలని డిపిఓ టీ. కొండలరావు కోరారు. గురువారం హుకుంపేట మండలం తీగలవలస పంచాయితీ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. పంచాయితీ కేంద్రమైన తీగల అపరిశుభ్ర నెలకొనే ఉండడాన్ని గమనించిన ఆయన శానిటేషన్‌పై కార్యదర్శిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మరలా ఈ గ్రామం పంచాయతీ కేంద్రం విజిట్ చేసినప్పుడు ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని లేనియెడల చరలు తప్పవన్నారు. సచివాలయ సిబ్బంది తప్పకుండా సమయం పాలన పాటించాలని ఎటువంటి ఫిర్యాదుల అందిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డును మండలంలోని అతి సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. షెడ్డు పరిసరాల ప్రాంతం చుట్టూ ముళ్ళకంచెను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి వంతల పరశురాం కార్యదర్శి ఆర్.సాగర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విషపూరిత ఆకులు తిని 21 మేకలు మృత్యువాత

### కుక్కల మరణంతో తప్పిన ఘోర ప్రమాదం



విఆర్ పురం, మార్చి16, ప్రభాతవార్త

అడవిలో విషపూరిత ఆకులు తిని 21 మేకలు మృత్యువాత పడిన సంఘటన గురువారం మండలంలోని మారుమూల గ్రామమైన బూర్గువాడ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కూర రాము 6, మడివి అడమయ్య 4, కూర సురేష్ 4, బొడ్డు భద్రయ్య 5, మడకం మూకయ్య 2 మొత్తం 21, మేకలు ఈ విషపూరిత ఆహారానికి బలయ్యాయి.

**కుక్కల మరణంతో తప్పిన ఘోర ప్రమాదం......**

పెంపుడు కక్కల మరణంతో, మేకల మాటున గిరిజనులకు ఘోర ప్రమాదం తప్పినట్లయ్యింది. విషపూరిత ఆకులుతిని మరణించిన మేకల మాంసం తినేందుకు గిరిజనులు వాటిని కోశారు. ఈ క్రమంలో వారి రెండు కుక్కలు అట్టి మాంసాన్ని తిని వారు చూస్తుండగానే గిలగిల కొట్టుకుంటూ మరణించాయి. అదే కుక్కలు మరణించిన మేకల మాంసం తినకుండా ఉండిఉంటే, బూర్గువాడ గ్రామంలో ఘోర ప్రమాదం జరిగిఉండేదని అఖిల భారత గిరిజన సంఘం ఫోరం సభ్యులు కుంజా నాగిరెడ్డి, వి.ఆర్. పురం మండల రైతు సంఘం కార్యాదర్శి వడ్లాది రమేష్‌లు ఆందోళన వ్యక్తం చేశారు. సంఘటన గురించి తెలుసుకున్నవారు. బూర్గువాడ గ్రామానికి వెళ్ళి బాదిత రైతులను పరామర్శించారు. ప్రభుత్వం మేకల రైతులను అన్ని విధాల ఆదుకోని, నష్టపరిహారం చెల్కించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు నిర్మాణాల్లో నాణ్యతను పాటించాలి : ఐటిడిఎ పీఓ



హుకుంపేట,మార్చి 16 ప్రభాతవార్త

రోడ్డు నిర్మాణాల్లో నాణ్యతను పాటించాలని పాడేరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ అధి కారులను ఆదేశించారు. గురువారం పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో కించమండ నుండి పైనంపాడు వరకు జరుగుతున్న రోడ్డు పనులను ఆయన పరిశీలించారు. రోడ్డు పనుల్లో స్పష్టమైన నాణ్యత పాటించాలని ఆయన కోరారు. అనంతరం హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు.

## పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామాల్లో గ్రామసభలు

### కూనవరం, విఆర్పురం, చింతూరు మండలాల్లోని 17 గ్రామాలకు ఈనెల 21 నుండి గ్రామసభలు



కూనవరం, మార్చి 16, ప్రభాతవార్త

పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత 17 గ్రామాల్లో ఈనెల 21వ తేదీ నుండి వచ్చేనెల రెండవ తేదీ వరకు ఆర్ అండ్ ఆర్ (రిహాబీటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్) గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కూనవరం మండల తహశీల్దార్ అనసూయ తెలిపారు. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ ఆదేశాలు జారీ చేశారు. కూనవరం మండలంలో ఏడు గ్రామాలు, విఆర్ పురం మండలంలో 9 గ్రామాలు, చింతూరు మండలంలో ఒక గ్రామం మొత్తంగా 17 గ్రామాల్లో గ్రామ సభలు జరగనున్నాయి. మండలాల వారీగా జరిగే గ్రామ సభల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కూనవరం మండలంలో ఈనెల 21న పంద్రాజుపల్లి, 23న కొండ్రాజుపేట, 24న టేకుబిల్, 25న శబరి కొత్తగూడెం, 27న పిదాప్క, 28న టేకులబోరు, 31న, వచ్చేనెల 1న కూనవరంలో గ్రామ సభలు నిర్వహించనున్నారు. విఆర్.పురం మండలంలో 21న రామవరంపాడు, 23న పత్తిపాక, 24న గుండుగూడెం, 25న ధర్మరాళ్ల గూడెం, 27న రాజుపేట కాలనీ, 28న అడవి వెంకన్న గూడెం, 29న చింత రేగుపల్లి, 31న, వచ్చేనెల 1న వడ్డీ గూడెం, వచ్చే నెల రెండవ తేదీ నుండి విఆర్ పురం నందు రెండు రోజుల గ్రామసభలు జరగనున్నాయి. అలాగే చింతూరు మండలంలోని చింతూరులో 27వ తేదీ నుండి మూడు రోజులపాటు గ్రామ సభలు జరగనున్నాయి. ఇదిలా ఉండగా గ్రామ సభల్లో నిర్వాసితుల అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలుప వచ్చునని అన్నారు. గిరిజనుల పునరావాసం ఏజెన్సీ ప్రాంతంలో చూపబడుతుందన్నారు. అలాగే గిరిజ నేతరులకు గృహ నిర్మాణ ఖర్చులు ప్రభుత్వం ఆమె అన్నారు. అన్ని విషయాలు గ్రామ సభల్లో నిర్వాసితులు తమ అభిప్రాయాలు తెలుపవచ్చునని ఆమె అన్నారు. గతంలో నోటిఫికేషన్ వెలువడిన నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని కుటుంబంగా గుర్తించడం జరుగుతుందని తెలిపారు.

## ఏపీలో అధిక మొత్తంలో ఆక్వా ఉత్పత్తులే లక్ష్యం ఏడి ప్రసాద్ నాయక్



నక్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో అధిక మొత్తంలో ఆక్వా ఉత్పత్తులను పెంచేందుకు ముందుకు వచ్చే రైతులను ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యంతో ముందుకు పోతున్నామని ఎంపెడ ఏడి ప్రసాద్ నాయక్ స్థానిక విలేకరులకు తెలిపారు. నక్కపల్లికి గురువారం వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎంపెడ పరిధిలో 80,000 ఆక్వా చెరువులు ఉంటే 80 శాతం ఏపీలో ఉన్నాయని, ఇక్కడ సాగు చేస్తున్న రొయ్యలను అమెరికా చైనా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారని తగిన నాణ్యత లేక పూర్తిస్థాయిలో ఎగుమతి జరగడం లేదన్నారు. నాణ్యత పరంగా సహకారం అందించడానికి రైతులకు చిల్ రూమ్స్ 50 శాతం రాయితీపై ఇస్తు న్నామని వీటిని చెరువుల వద్ద పెట్టుకోవచ్చు అన్నారు. ప్రధానంగా ముందుకు వచ్చే రైతుల కోసం పండుగప్ప నేలకంత రొయ్యలు పీతల సాగుకు సహకారం అందిస్తున్నామని, రైతులతో పాటు యాచరీ లకు దీనికోసం కేంద్రం 50 శాతం రాయితీ ఉంటుందని, విత్తనం మేమే సరఫరా చేస్తామన్నారు. హేచరీ పెట్టుకునేందుకు ముందుకు వచ్చే వారికి కోటి రూపాయలు వరకు సబ్సిడీ ఇస్తున్నామని, ల్యాబ్ సౌకర్యం కల్పిస్తున్నామని నాయక్ తెలిపారు. పండు కప్ప ఎగుమతి చేస్తే కేజీకి 400 వస్తుందని మన దగ్గర అమ్ముకుంటే రూ.600 వస్తుందన్నారు. రాష్ట్రంలో నాక్సా కింద 13 ల్యాబ్లు ఉన్నాయని వీటి ద్వారా రైతులు పండించిన పంటను నాణ్యత పరిశీలిస్తామన్నారు. రొయ్యల చెరువుల్లో కెపాసిటీని బట్టే రొయ్యలు పండించాలని, పరిమితి దాటితే రొయ్యల పంటకు వ్యాధులు సోకి ప్రమాదం ఉందని దానివల్ల నష్టం వస్తుందన్నారు. రైతులు నూతన విధానాలు అవలంబించాలని, వీటికి కేంద్రం సహకారం అందిస్తుంది అన్నారు. ప్రస్తుతం విభిన్న జాతుల సాగు కింద శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలో డెమో కింద పండు కప్ప సాగు మొదలు పెట్టామని, త్వరలోనే విశాఖలో దీన్ని ప్రారంభిస్తామన్నారు. ఉత్తరాంధ్రలో 200 హెక్టార్లలో ఆక్వా చెరువులు ఉన్నాయని దీంతోపాటు 16 రొయ్యల ప్రాసెసింగ్ యూనిట్లు ఉన్నట్లు తెలిపారు. ఒక్క ఉత్తరాంధ్రలోనే సుమారు 2500 హెక్టార్ల వరకు రొయ్యలు సాగు కొనసాగుతుందని అన్నారు. రైతులకు జిల్లా స్థాయిలోని, నియోజకవర్గ స్థాయిలోని ఉత్పత్తుల పెంపుదలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

## 120 అడుగుల రోడ్డు విస్తరణ చేయాలంటూ నర్సీపట్నంలో భారీ ర్యాలీ




నర్సీపట్నం, మార్చి 16 ప్రభాతవార్త

నర్సీపట్నంలో 120 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలంటూ నర్సీపట్నం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన 100 అడుగులు కాదని 120 రోడ్డు విస్తరించాలని ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అబీద్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఆర్డీవో కార్యాలయం, ఆర్టీసి కాంప్లెక్స్ మీదుగా శ్రీకన్య జంక్షన్ వరకు చేరుకొని అక్కడ మానవహారం నిర్వహించి 100 అడుగులు వద్దు... 120 అడు గులే ముద్దు అంటూ నినాదాలు చేశారు. అనంతరం మున్సి పల్ కమిషనరు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు కోనేటి రామకృష్ణ, మాకిరెడ్డి బుల్లిదొర, శిరసపల్లి నాని, జగదీశ్వరి, సుబ్బలక్ష్మి, బేతిరెడ్డి రత్నం, ఎంపిపిలు సుర్ల రాజేశ్వరి, గజ్జలపు మణికుమారి, రుత్తల సత్యనారాయణ, సాగిన లక్ష్మణమూర్తి, గొలుగొండ జెడ్పీటీసీ గిరిబాబు, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, మున్సిపల్ కో-ఆప్షన్ మెంబర్ ఎండి భాష, వైసిపి నాయకులు, సర్పంచ్లు, నాయకులు, నర్సీపట్నం మున్సిపాలిటీ ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ సెక్రటరీ కె.శివనారాయణరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల సుబ్బన్న, సిద్ధాం వెంకటరమణ, స్వచ్ఛంద సేవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చోడవరం నియోజకవర్గ ప్రజల దృష్టిలో ఎప్పుడో ప్లవర్ అయిన ధర్మశ్రీ

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర



నర్సీపట్నం మార్చి 16 ప్రభాతవార్త

చోడవరం నియోజకవర్గ ప్రజల దృష్టిలో కరణం ధర్మశ్రీ ఎప్పుడో ప్లవర్ అయ్యారని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆరోపించారు. గురువారం నర్సీపట్నంలో జనసేన నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌పై చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. చోడవరం నియోజకవర్గంలో రోడ్లు గుంతలు పడి ఉన్నా ఏ మాత్రం మరమ్మత్తులు చేయించలేని ధర్మశ్రీ పవన్ కళ్యాణ్‌ను విమర్శించే అర్హత స్థాయి లేదన్నారు. మంత్రి పదవి ఇవ్వలేదని మూడు రోజులు గుక్క పెట్టిన మీరా అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను విమర్శించేది అని ప్రశ్నించారు. బుర్రకథలు చెప్పుకునే ధర్మశ్రీ ముందు నియోజవకర్గం అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. నియోజకవర్గాన్ని గాలికొదిలేసి రియల్ ఎస్టేట్ స్టార్, బిల్డర్ అందిన కాడికి దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. నిస్వార్ధ రాజకీయాలు చేస్తున్నా పవన్ కళ్యాణ్ గోటికి కూడా సరిపోవన్నారు. నియోజకవర్గం ప్రజల దృష్టిలో ధర్మశ్రీ ఎప్పుడో ప్లవర్ అయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా ధర్మశ్రీ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని లేకుంటే జన సైనికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొప్పాక కల్యాణి, వేగిశెట్టి శ్రీను, మారిశెట్టి రాజా, బల్లా అశోక్, గండెం దొరబాబు, నాగు, కొత్తకోట రామశేఖర్, కర్రి సంతోష్, పరవాడలో, గూడెపు తాతబాబు, బైన మురళీ పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్య శిబిరం



నర్సీపట్నం, మార్చి 16 ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎవ్వర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం డిపార్టుమెంట్ ఆఫ్ ఆయుష్, విశ్వ ఆయుర్వేద పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కె. లావణ్య, విశ్వ ఆయుర్వేద పరిషత్ డాక్టర్ శ్రీబాల హాజరయ్యారు. ఈ శిబిరానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు మాట్లాడుతూ ఆరోగ్యం, పరిశుభ్రతపై అవ గాహన అవసరమన్నారు. దీనికి సంబంధించి విషయాలను సూచించడానికి వైద్యాధికారులు రావడం జరిగిందన్నారు. వైద్యాధికారి శ్రీబాల స్త్రీలకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పిం చారు. డా.కె.లావణ్య మాట్లాడుతూ ఆయుర్వేదం ప్రాచీన కాలం నుంచి ప్రాముఖ్యత ఉందన్నారు. దీనిపై అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. యోగా నిపుణుడు ప్రస్తుత పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి గురికాకుండా అభ్యసించాల్సిన యోగాను వివిధ అంశాలను విద్యార్థులకు నేర్పించారు.

17-03Pg5:Layout 1 3/17/23 1:11 AM Page 1



# చూసుకొని పని చేయండి

## రష్యాకు అమెరికా హెచ్చరిక



**వాషింగ్టన్, మార్చి 16:** నల్లసముద్రంలో అమెరికా నిఘా డ్రోన్ కూల్చివేత ఘటన ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ చట్టాలు అనుమతించిన మేర తమ కార్యకలాపాలు కొనసాగుతాయని అమెరికా స్పష్టంచేసింది. రష్యా రక్షణమంత్రి సెర్గి షొయిగుతో మాట్లాడిన అనంతరం అమెరికా రక్షణ శాఖ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అంతర్జాతీయ చట్టాలు అనుమతించిన మేర అమెరికా తన కార్యకలాపాలు కొనసాగిస్తుంది. రష్యా తన మిలిటరీ ఎయిర్‌క్రాఫ్ట్‌ను సురక్షిత పద్ధతిలో బాధ్యతాయుతంగా నడపాలి' అని ఆస్టిన్ హెచ్చరించారు. అలాగే దీనిపై యుఎస్ జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ చైర్మన్ మార్క్ మిల్లే స్పందించారు. వాస్తవంగా ఏం జరిగిందో ఒక అంచనాకు వచ్చేందుకు డ్రోన్ విడియో, డేటాను పెంటగాన్ విశ్లేషిస్తోందన్నారు. ఈ దుందుడుకు చర్య ఉద్దేశపూర్వకమని భావిస్తున్నట్లు చెప్పారు. మంగళవారం నల్లసముద్రంలో ఎరుగుతున్న అమెరికా ఎంకూ-9 నిఘా డ్రోన్ మార్గంలో రష్యాకు చెందిన రెండు ఎస్‌యు-27 జెట్ విమానాలు ఇంధనం చల్లాయని, తర్వాత అవి నేరుగా ప్రొఫెల్లర్‌ను ఢీకొన్నాయని, దీంతో తమ డ్రోన్ కూలిందని అమెరికా ఆరోపించింది. డ్రోనే తమ జెట్లను తాకి కుప్పకూలిందంటూ ఆ ఆరోపణలను రష్యా తిప్పికొట్టింది. తప్పు మీదే అంటే కాదు మీదే అంటూ అమెరికా, రష్యాలు పరస్పరం ఆరోపణలు గుప్పించుకున్నాయి. ఉక్రెయిన్‌పై జరుగుతోన్న సైనికచర్య నేపథ్యంలో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు దిగజారాయి. ప్రస్తుత ఘటన అందుకు మరింత ఆజ్యం పోస్తోంది. ఇదిలా ఉండగా, డ్రోన్ కూల్చివేత వల్ల యేడాది తర్వాత అమెరికా, రష్యా రక్షణ మంత్రులు నేరుగా ఫోన్‌లో సంభాషించుకున్నారు. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ ఉద్రిక్తతలు పెరగడానికి అవకాశం ఉన్న పరిస్థితులను మేం తీవ్రంగా పరిగణిస్తాం. అందుకే కమ్యూనికేషన్ ఉండాలని భావిస్తాను ఇలా నేరుగా మాట్లాడుకోవడం వల్ల తప్పుడు సమాచారం వ్యాప్తి చెందకుండా నిరోధించవచ్చని నమ్ముతాను అని వ్యాఖ్యానించారు.

# అదానీపై జెపిసికి విపక్ష ఎంపిలు డిమాండ్

## పార్లమెంటులో మానవహారంతో నిరసన



**న్యూఢిల్లీ, మార్చి 16:** ప్రతిపక్ష పార్టీల ఎంపిలు గురువార ంకూడా ఆదాని వ్యవహారంపై విచారణజరిపించాలని కోరుతూ తమ నిరసనలు కొనసాగించారు. పార్లమెంటు భవనం వద్ద మానవ హారం నిర్మించి జెపిసికి డిమాండ్‌చేసారు. ప్లకార్డులుచేతబట్టి, నినాదాలుచేసిన విపక్ష నేతలు జాయింట్‌పార్లమెంటరీ కమిటీ దర్యాప్తుజరిగేంతవరకూ విశ్రమించేదిలేదని మోడీ ఇప్పటికైనా నోరువిప్పాలని వారు డిమాండ్‌చేసారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, డిఎంకె నేత టిఆర్‌బాలు, ఎస్‌పినేత రామ్‌గోపాల్‌యాదవ్, నేషనల్‌కాన్ఫరెన్స్ ఫరూక్ అబ్దుల్లా, శివసేన థాకరే నేతలు ప్రనియాంక చతుర్వేది, అరవింద్ సావంత్ ఇతర విపక్ష ప్రముఖులందరూ ఈ మానవహారంలో పాల్గొన్నారు. బిజెపి ప్రభుత్వం విభజించి పాలించు జిమ్మికులు అవలంభిస్తోందని దుయ్యబట్టారు. ఆదానిగ్రూప్‌పై దర్యాప్తుచేయాలని అన్ని విపక్ష పార్టీలు పట్టుబట్టాయి. ప్రధాని మోడీ తన ప్రియమిత్రుడు ఆదానిని రక్షించేందుకు తాపత్రయపడుతున్నారని అస్సాం ఎంపి గౌరవ్ గగోయ్ అన్నారు. ఢిల్లీపోలీసులు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ర్యాలీగా వెళుతున్న తమను కావాలనే నిలిపివేసారని ఆరోపించారు. అలాగే పార్లమెంటులో కూడా ఈ అంశం లేవనెత్తేందుకు అనుమతించడంలేదని, మామైక్రోఫోన్లన్నీ మూగబోతున్నాయని గగోయ్ విమర్శించారు. ఖర్గే నివాసంలో జరిగిన అఃల విపక్ష పార్టీ సమావేశంలోనే మానవ హారం నిర్మించాలని నిర్ణయించారు. కాంగ్రెస్, డిఎంకె, ఎన్‌సిపి, ఎస్‌పి, ఆర్‌జెడి, బిఆర్‌ఎస్, సిపిఎం, సిపిఐ, థాకరే వర్గం శివసేన, జెడియు, జెంఎంఎం, ఎండిఎంకె, ఆప్, విసికె, ఐయుఎంఎల్ వంటివి ఈ సమావేశాలో పాల్గొన్నాయి. ప్రభుత్వం ప్రజాస్వామ్యవ్యవస్థను నిర్వీర్యంచేస్తోందని, కించపరుస్తోందని, ఒక బిజినెస్‌మాన్‌ను రక్షించేందుకు పార్లమెంటును సైతం స్తంభింప చేస్తోందన్నారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్ సెల్లర్ హిండెన్బర్గ్ రీసెర్చి సంస్థ చేసిన విభిన్న ఆరోపణలతో ఆదాని షేర్లు కూడా కుప్పకూలాయి. ఆదానిగ్రూపు ఈ ఆరోపణలను తోసిపుచ్చి అన్ని చట్టప్రకారమే నడుస్తున్నాయని, నిబంధనలను అనుసరించి కొనసాగుతున్నట్లు స్పష్టంచేసింది. ముందురోజు ఇడికి ఫిర్యాదుచేసేందుకు వెళ్లిన విపక్ష ఎంపిలందరినీ విజయ్‌చౌక్‌వద్దనే అడ్డుకున్నారు. దీనితో ఇడికి ఫిర్యాదును ఇమెయిల్‌చేసారు. సిఆర్‌పిసి 144వ సెక్షన్ అమలులో ఉన్నందున వెళ్లేందుకు వీలులేదని పోలీసులు అడ్డగించారు.

# మరో వివాదంలో రిషి సునాక్

## పార్క్‌లో పెంపుడు శునకాన్ని వదిలేసి నిబంధనల ఉల్లంఘన



**లండన్, మార్చి 16:** బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ మరో వివాదంలో చిక్కుకున్నారు. తన భార్య అక్షతామూర్తి, ఇతర కుటుంబసభ్యులతో కలిసి ఓ పార్క్‌కు వెళ్లిన ఆయన అక్కడి నిబంధనలను ఉల్లంఘించారు. దీంతో పోలీసులు సునాక్‌కు నిబంధనలు గుర్తు చేయాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియో టిక్‌టాక్‌లో ప్రత్యక్షమైంది. సునాక్ కుటుంబం లండన్‌లోని హైడ్ పార్క్‌కు వ్యాహ్యాళికి వెళ్లినప్పుడు తమ పెంపుడు శునకం నోవాను కూడా తీసుకెళ్లారు. అక్కడి సెర్పెంటైన్ సరస్సు సమీపంలో నడుస్తున్నప్పుడు నోవాను స్వేచ్ఛగా వదిలేశారు. ఆ పార్క్‌లో కుక్కలకు బెల్టు కట్టకుండా తిప్పడం నిబంధనలకు విరుద్ధం. ఈ విషయాన్ని స్పష్టంగా పేర్కొంటూ అక్కడ సూచిక బోర్డు ఉన్నా సునాక్ కుటుంబం దాన్ని పాటించలేదు. దీన్ని గమనించిన సునాక్ భద్రతా దళంలోని ఓ పోలీసు అధికారి ఆయనకు పార్కు నిబంధనల గురించి గుర్తు చేశారు. వెంటనే సునాక్ కుటుంబసభ్యులు శునకానికి బెల్టు కట్టారు. ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని పోలీసులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినందుకు సునాక్ క్షమాపణ చెప్పాలంటూ నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. సునాక్ ఇలాంటి వివాదాల్లో చిక్కుకోవడం ఇది తొలిసారేం కాదు. రెండు నెలల క్రితం ఆయన కారులో సీటు బెల్టు పెట్టుకోకుండా వెళ్లినందుకు పోలీసులు జరిమానా విధించారు. ఆ సమయంలో సునాక్ క్షమాపణలు చెప్పారు.

# యేడాదిలోనే ప్రజలకిచ్చిన హామీలు నూరుశాతం అమలు

## రంగ్లా పంజాబ్‌గా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి: పంజాబ్ సిఎం

**అమృత్‌సర్, మార్చి 16:** పంజాబ్‌లో ఆమ్‌ఆద్మీప్రభుత్వం ఏర్పడి ఏడాదికావస్తున్న సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేయగలిగామని ప్రకటించింది. ముఖ్య మంత్రి భగవంత్‌సింగ్‌మాన్ మాట్లాడుతూ పంజాబ్‌ను రంగ్లా పంజాబ్‌గా తీర్చి దిద్దుతా మన్నారు. ఆప్ ఇచ్చిన హామీల్లో 300 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు, మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటు వంటి వాటిని అమలుకు తెచ్చి నట్లు ఆయన చెప్పారు. ఏడాదిపూర్తిచేసుకున్న తమ ప్రభుత్వం ఇపుడు రెండోదశ ప్రగతిపై ఫోకస్‌పెట్టినట్లు వివరించారు. పేదల జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృషిచేస్తుందన్నారు. విద్యార్థులకోసం పాఠశాల విద్యను మరింత నైపుణ్యవంతంగా తీర్చి దిద్దుతున్నట్లు తెలిపారు. మొదటి ఏడాదిలో చేసిన కృషికి తోడు ఇపుడు రెండో ఏడాదిమరింత ప్రగతిపథంలోకి వెళతామన్నారు. పెద్ద పారిశ్రామికవేత్తలు పంజాబ్‌లో పెట్టుబడులకు ముందుకువస్తున్నారని వారి యూనిట్లు ఇక్కడ ఏర్పాటయితే యువతకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రజలు తమకు పట్టం కట్టారని, భావితరానికిసైతం సేవలు అందేవిధంగా చిత్తశుద్ధితోపనిచేయడమే మా కర్తవ్యమని పేర్కొన్నారు. ముందు నిరుపేదల జీవనప్రమాణాలు మెరుగుపరుస్తామన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ పంజాబ్‌లో ప్రజలకు తామిచ్చిన హామీలను



పూర్తిగా అమలుచేసామని ట్వీట్‌చేసారు. రానున్న కాలంలో మిగిలి ఉన్న హామీలను కూడా పూర్తిగా నెరవేరుస్తామని చెప్పారు. ఆమ్ ఆద్మీపై పంజాబ్‌ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయబోమని ఆయన హిందీలో ట్వీట్‌చేసారు. ఏడాదిలోనే అనేక హామీలు పూర్తిచేసామని, ప్రతి ఒక్క హామీని రానున్న ఐదేళ్లకాలంలోప్రతి ఒక్కరికి అందేలా చర్యలు చేపడతామని కేజ్రీవాల్‌ఖ చెప్పారు. పంజాబ్‌ను రంగ్లా పంజాబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. మొత్తం 117 స్థానాల్లో ఆప్ 92 స్థానాలు గెలిచుకుంది. అధికారం చేపట్టిన ఏడాదిలోనే 26,797 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. 87శాతం మంది గృహిణులకు ఎలాంటి విద్యుత్ బిల్లులు రావడంలేదన్నారు. 14వేలమంది తాత్కాలిక ఉద్యోగుల సేవలు రెగ్యులరైజ్‌చేస్తునానమని, విద్యాశాఖలోపూర్తిచేసామని, ఇతరశాఖల్లో 14వేలమందిని కూడా రెగ్యులరైజ్‌చేస్తున్నట్లు తెలిపారు. న్యాయపరమైన అడ్డంకులు అధిగమించిన తర్వాత ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా పర్మనెంట్‌చేస్తామన్నారు. వ్యవసాయ రంగపరంగా ప్రభుత్వం పప్పుదినుసుల పంటలకు ఏకరానికి 1500 రూపాయలు మద్దతుధరకు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే నేరుగా వరివిత్తన సాగు వంటి వాటికి ప్రోత్సాహం కల్పిస్తున్నట్లు చెప్పారు. చెరకు బకాయిలు 392 కోట్లను క్లియర్‌చేసామని భగవంత్‌మాన్ తెలిపారు. 500కిపైగా మొహల్లా క్లినిక్‌లు ఏర్పాటుఅయ్యాయ,ఇ ఇప్పటివరకూ 15 లక్షలమంది ఈ ఆరోగ్యసేవలు వినియోగించుకున్నట్లు తెలిపారు. కోట్కాపుర సంఘటనలో పోలీస్ కాల్పులకు సంబంధించి ఏడువేల పేజీల ఛార్జిషీటును దాఖలుచేసారని, రాజకీయ ప్రమేయం లేనేలేదని మాన్ అన్నారు. అవినీతిని సహించేదిలేదని, అవినీతికేసుల్లో కఠిన చర్యలుచేపట్టామని వివరించారు. అనేకమంది మాజీ మంత్రులు ఇపుడు జైళ్లలో ఉన్నారని, శక్తివంతమైన ప్రనముఖులతోపాటు ఆమ్ ఆద్మీపార్టీకి చెందినవారైనాసరే చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# కుప్పకూలిన ఆర్మీ హెలికాప్టర్

**ఇటానగర్, మార్చి 16:** భారత సైన్యానికి చెందిన ఓ హెలికాప్టర్ కుప్పకూలింది. అరుణాచల్ ప్రదేశ్‌లోని మండలా పర్వత ప్రాంతంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. రోజువారీ విధుల్లో భాగంగా ఇక్కడి సెంగే గ్రామం నుంచి మిసామారీకి వెళ్తుండగా, మార్గమధ్యలో ఈ ప్రమాదం జరిగినట్లు సైన్యం వెల్లడించింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్‌లో ఇద్దరు పైలట్లు ఉన్నారని తెలిపింది. ఇద్దరూ గల్లంతయ్యారని, వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌లోని



బోమ్‌డిలా సమీపంలో గురువారం ఉదయం 9.15గంటలకు ఆర్మీకి చెందిన చీతా హెలికాప్టర్‌కు ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోలర్‌తో సంబంధాలు తెగిపోయాయి అని సైన్యం తెలిపింది. బోమ్‌డిలాకు పశ్చిమాన ఉన్న మండలా ప్రాంతంలో ఇది కూలిపోయినట్లు వెల్లడించింది. మరోవైపు స్థానికంగా వాతావరణం పొగమంచుతో కూడి ఉందని, 5 మీటర్ల పరిధి వరకే కనిపిస్తోందని స్థానిక పోలీసులు తెలిపారు. సహాయక చర్యలు ప్రారంభించామని, హెలికాప్టర్‌లోని ఇద్దరు పైలట్ల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు చెప్పారు.

# ఆకాశంలో హోలీ సంబరాలు

## ఇద్దరు పైలట్లపై స్పైస్‌జెట్ చర్యలు



**న్యూఢిల్లీ, మార్చి 16:** భద్రతా నియమాలను ఉల్లంఘించినందుకుగానూ దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తమ ఇద్దరు పైలట్లపై చర్యలు తీసుకుంది. విమానం గాల్లో ఉండగానే, హోలీ పండుగ రోజు కాక్‌పిట్ వారు వేడుక చేసుకున్నట్లు గుర్తించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. హోలీ రోజు స్పైస్‌జెట్‌కు చెందిన ఇద్దరు పైలట్లు కాక్‌పిట్ స్వీట్లు, కూల్‌డ్రింక్స్‌ని ఎంజాయ్ చేశారు. దేశమంతా వేడుకల్లో మునిగిపోయిన సమయంలో వారు ఇలా వ్యవహరించారు. ఢిల్లీ నుంచి గువాహటికి వెళ్తోన్న విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల భద్రతను పణంగా పెట్టి, ఇలా నిబంధనలు ఉల్లంఘించడాన్ని స్పైస్‌జెట్ తీవ్రంగా పరిగణించింది. విధుల్లో ఉన్న ఇద్దరు పైలట్లపై విచారణ ప్రారంభించాం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాక్‌పిట్‌లో ఆహారం తీసుకునే విషయంలో కఠిన నియమావళి ఉంది' అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

# ఆధార్ అప్‌డేషన్ 3 నెలలు ఉచితం

**న్యూఢిల్లీ, మార్చి 16:** భారతదేశంలోని ప్రజలకు ప్రభుత్వం ఆధార్ కార్డును తప్పనిసరి గుర్తింపు సాధనంగా మార్చింది. అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను దీనితో అనుసంధానించింది. ఈ క్రమంలో ప్రతి ఒక్కరికీ తప్పనిసరి కావడంతో పాటు, పదేళ్ల కిందట తీసుకున్న వాటిని అప్ డేట్ చేయడం తప్పనిసరి అని ఇటీవల ప్రకటించింది. ఈ క్రమంలో యుఐడిఎఐ దేశంలోని ప్రజలకు ఒక సదవకాశాన్ని అందించింది. ప్రస్తుతం దేశంలో గుర్తించిన పోస్టాఫీసులు, బ్యాంకు బ్రాంచీలు లేదా కొన్ని ఆఫ్ లైన్ ఆధార్





కేంద్రాల వద్ద ప్రజలు తమ వివరాలను అప్‌డేట్ చేయించుకునేందుకు వెసులుబాటు ఉంది. అయితే దీనికి వారు రూ.50 రుసుముగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో భారతీయ నివాసితులు తమ ఆధార్ వివరాలను జూన్ 14 వరకు మూడు నెలల పాటు ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చని యుఐడిఎఐ ప్రకటించింది. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్, అప్‌డేట్ రెగ్యులేషన్స్ 2016 ప్రకారం, ఆధార్ నంబర్ హోల్డర్ కార్డు కోసం నమోదు చేసుకున్న తేదీ నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి గుర్తింపు రుజువు, చిరునామా రుజువు పత్రాలను సమర్పించి కనీసం ఒక్కసారైనా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకోవచ్చు. ఇది ప్రభుత్వం వద్ద ప్రజల సమాచార కచ్చితత్వాన్ని పెంచుతుందని యుఐడిఎఐ పేర్కొంది. ఈ వివరాలను తిరిగి అప్ డేట్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తోంది. ఆర్థిక సంవత్సరం చివరి నెల అయిన ఫిబ్రవరి 2023 నాటికి రూ.1,110 కోట్ల బడ్జెట్ అంచనాకు బదులుగా ఆధార్ జారీచేసేందుకు యుఐడిఎఐ రూ.1,325.41 కోట్లను ఖర్చు చేసింది. ఇది బడ్జెట్ అంచనాల కంటే ఎక్కువగా ఉంది.

# దేశం మొత్తం హెల్త్‌వర్కర్ల సేవలకు ఫిదా

## వ్యాక్సినేషన్‌డేరోజున మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ, మార్చి 16:** భారత్‌ను ఆరోగ్యవంతమైన దేశంగా రూపుదిద్దడంలో హెల్త్‌వర్కర్ల పాత్ర ఎంతో కీలకమని ప్రధానిమోడీ అభినందించారు. గురువారం జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం సందర్భంగా ఆయన హెల్త్‌వర్కర్ల సేవలను అభినందించారు. జాతీయ వ్యాక్సినేషన్ దినోత్సవం రోజున జాతి మొత్తం ముందువరుస కార్యకర్తలు, హెల్త్‌వర్కర్ల వ్యాక్సినేషన్‌కృషిని కొనియాడుతోందని ఆయన అన్నారు. దేశంలోప్రతి ఒక్క చిన్నారికి వ్యాక్సిన్ అందించడంలో హెల్త్‌వర్కర్ల కృషి శ్లాఘనీయమని పేర్కొన్నారు. మోడీ తన ట్వీట్‌లో అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ ఆరోగ్యభారతావని నిర్మాణంలో మీకృషి అమోఘమని అన్నారు. అంతకుముందే కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రిమన్సుక్ మాండవీయ మాట్లాడుతూదేశం మొత్తం హెల్త్‌కేర్ వర్కర్లకు గౌరవ వందనంచేస్తోందని అభినందించారు. దేశవ్యాప్తంగాచేపట్టిన వ్యాక్సినేషన్‌డ్రైవ్‌లో వీరి కృషి అమోఘమని, అందువల్లనేనేడు కరోనా రహిత భారత్‌గా రూపుదిద్దుకునేందుకు సత్వర మార్గం ఏర్పడుతోందని అన్నారు. మరో ట్వీట్‌లో వివో చిదంబర్నార్‌పోర్టు ఇప్పటివరకూ 36.03 మిలియన్ టన్నుల కార్గోను హ్యాండిల్‌చేయడాన్ని అభినందించారు. భారత్‌లోపి ఓడరేవుల రంగం శరవేగంగా వృద్ధిచెందుతున్నదని ఆర్థిక ప్రగతికి ఓడరేవుల రవాణా సామర్థ్యం కూడా కీలకం అవుతున్నదన్నారు. నారీశక్తికి నిదర్శనంగా సేరంగ్ సంధ్య నిలుస్తోందని అన్నారు. భూమి ఆకాశం, సముద్రం ఎక్కడైనా సరే మహిళాశక్తితోనే భారత్ మరింత వృద్ధిలోకి వస్తోందన్నారు. కేరళకు చెందిన 44 ఏళ్ల సంధ్య బోట్‌మాస్టర్ నిర్వహణ చేపట్టింది. వీరినే సేరంగ్ అని కూడా పిలుస్తుంటారు. అలాగే మరొక ట్వీట్‌లో కేంద్రం చక్కెరరంగాన్ని స్వయంసమృద్ధిదిశగా అభివృద్ధిచేయనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర వ్యవసాయ మంత్ర ఇనరేంద్రసింగ్ తోమర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలను వివరించారు. వీటినే ప్రధానిమోడీ రీట్వీట్‌చేసి ట్యాగ్‌చేసారు. దీనివల్ల చెరకు ఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధిస్తామని, ఇథనాల్ ఉత్పత్తిని కూడా పెంచుకోగలుగుతామని మోడీ ట్వీట్‌చేసారు. రైతుసోదర సోదరీమణుల్లో స్వయంసమృద్ధిద్వారా వారి కుటుంబాల్లో ఆదాయం పెరుగుతుందని మోడీ పేర్కొన్నారు.

# ప్రపంచంలో 68.21కోట్లమందికి కరోనా

## 68.15 లక్షల మంది మృతి

**జెనీవా, మార్చి 16:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులుమళ్లీ విజృంభిస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో పెరుగుతున్న కొత్తకేసులే ఇందుకు ఉదాహరణ. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 68.21 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.15 లక్షలమందిచనిపోయారు. మరో 40,287 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.50 కోట్లకుపైగా ఉంటే మరో 2.02 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.71 కోట్లవరకూ ఉన్నాయి. వారిలో 20.23 లక్షలమందిచనిపోయారు. మరో 6460 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.27 కోట్లవరకూ ఉంటే మరో 23.75 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.16 లక్షలమందిచనిపోయారు. మరో 7476 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.48 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.39 లక్షలమందిచనిపోయారు. మరో 15,564 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.94 కోట్లవరకూ ఉన్నాయి. మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 68.15కోట్లమందికివైరస్‌సోకి వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 7.63 కోట్లవరకూ ఉన్నాయి. మరో 10,184 మందిపరిస్థితి తీవ్రస్థాయిలో ఉంటే 4,65,214 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,622 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉనన్నాయి. మరో 4,65,662 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.40 కోట్లమందికిపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,245 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,39,824 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,92,710

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్16:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,92,710కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,57,297 మంది కోలుకోగా 4623 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,790కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,829కి చేరగా,79,89,616 మంది వరకు కోలుకున్నారు.1,48,426మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,872కి చేరింది.అందులో 67,58,674మంది కోలుకున్నారు. 71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,050కి చేరింది. అందులో 40,34,174 మంది కోలుకున్నారు. 40,316మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,359కి చేరింది. అందులో 35,57,040 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# ఎంపి, ఎమ్మెల్యేలు, మాజీలపై 2.98%మాత్రమే కేసులు

## ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వెల్లడి

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పరిధిలో నమోదవుతున్న కేసుల్లో కేవలం 2.98శాతం మాత్రమే నమోదవుతున్నాయని, మాజీ ఎంపిలు, ప్రస్తుత ఎంపి ఎమ్మెల్యేలపై శిక్షపడుతున్న శాతం మాత్రం 96శాతంగా ఉందని ఇడి వెల్లడించింది. మొత్తంకేసుల్లో మాజీ ఎమ్మెల్యేలు ఎంపిలు,ప్రస్తుత ఎంపిలు, ఎమ్మెల్యేలపై నమోదవుతున్న ఇసిఐఆర్‌లు 2.96శాతంమాత్రమేనని వివరించింది. ఇడియి ఉన్న అధికారాలప్రకారం 2005 జులై ఒకటినుంచి మనీలాండరింగ్ నిరోధక చట్టంపరిధిలో ప్రజాప్రతినిధులు, మాజీలను కూడా ప్రశ్నించే అధికారాలున్నాయని చెపుతూ ఈతరహా కేసుల్లో శిక్షలు పడుతున్న కేసులు 96శాతంగా ఉన్నాయన్నారు. ఎన్‌ఫోర్క్సమెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టులు(ఇసిఐఆర్)లప్రకారంచూస్తే ప్రస్తుత మాజీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై నమోదయిన కేసులు మొత్తంకేసుల్లో 2.98శాతంమాత్రమేనని అన్నారు. ఇప్పటివరకూ చట్టం అమలుకు వచ్చినతర్వాత 5906 ఫిర్యాదులు దాఖలయ్యాయని అన్నారు. అలాగే ఏజెన్సీపరంగా 1919 కేసుల్లో జప్తు ఉత్తర్వులు జారీచేసింది. వీటి విలువ 1,15,350 కోట్లరూపాయలు ఉంటుందని ఇడి డైరెక్టరేట్ వెల్లడించింది యాంటిమనీ లాండరింగ్ చట్టం పరిధిలో ప్రముఖ వ్యక్తులు, ప్రస్తుత ముఖ్య మంత్రులు, ప్రముఖ రాజకీయ నాయకులు, అధికారులు, వ్యాపారసంస్థలు, కార్పొరేట్ సంస్థలు, విదేశీయులు, ఇతరులపైనా ఈకేసులునమోదుచేయవచ్చు. మనీలాం డరింగ్ నిరోధక ప్రాధికార సంస్థ 1632 కేసుల్లో జప్తు ఉత్తర్వులు అమలయ్యాయని, 71,290 కోట్లరూపాయల విలువైన ఆస్తులు స్వాధీనంజరిగిందని వివరించింది. ఇతరత్రా మరో 260 జప్తు ఉత్తర్వుల్లో ఆస్తుల స్తంభింపచేయడం జరిగింది. వీటివిలువ 40,904 కోట్ల రూపాయలుగా ఉందని డైరెక్టరేట్ ప్రకటన విడుదలచేసింది.

# ఇలా ప్రారంభమై.. అలా వాయిదా పడిన పార్లమెంట్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అటు కేంబ్రిడ్జిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు, ఇటు అదానీ వ్యవహారంతో పార్లమెంట్ దద్దరిల్లుతోంది. అధికార, ప్రతిపక్షాల డిమాండ్లతో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. పార్లమెంట్ ఇలా ప్రారంభమై అలా నిమిషాల వ్యవధిలో వాయిదా పడుతోంది. వరుసగా నాలుగో రోజు అదే పరిస్థితి పునరావృతమైంది. ఈ క్రమంలో లోక్‌సభ, రాజ్యసభ కార్యకలాపాలు మధ్యాహ్నం రెండు గంటల వరకు నిలిచిపోయాయి. ఇటీవల లండన్‌లోని కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ సెమినార్‌లో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బిజెపి తీవ్రంగా స్పందిస్తోంది. విదేశాల్లో మన దేశాన్ని తక్కువ చేసేలా రాహుల్ వ్యాఖ్యలు చేయడం సరికాదంటూ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన అనంతరం భారత్‌కు చేరుకున్న రాహుల్ పార్లమెంట్‌కు వచ్చి ఈ వివాదంపై స్పందిస్తారని తొలుత వార్తలు వచ్చాయి. కానీ ప్రస్తుతం ఉభయ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. గురువారం ఉదయం పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కావడానికి ముందు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు రాహుల్‌పై విమర్శలు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా స్వదేశంలో ప్రభుత్వాన్ని విమర్శించే వ్యక్తి విదేశాలకు వెళ్లి తనకు మాట్లాడే స్వేచ్ఛ లేదని చెప్తారు. కాంగ్రెస్‌ను రాహుల్ గాంధీనే ముంచేస్తున్నారు. అయినా అది మాకు అనవసరం. కానీ దేశానికి హాని చేయాలని ప్రయత్నిస్తే దేశ



పౌరుడిగా మేం నిశ్శబ్దంగా ఉండం అని కిరణ్ రిజిజు విరుచుకుపడ్డారు. అంతేకాదు రాహుల్ క్షమాపణ చెప్పాల్సిందే అని డిమాండ్ చేశారు. అయితే రాహుల్ క్షమాపణ చెప్పే ప్రసక్తే లేదని ఇదివరకే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్పష్టం చేశారు. అలాగే అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించేందుకే సభా కార్యకలాపాలు జరగకుండా అధికార పక్షం వ్యవహరిస్తోందని కాంగ్రెస్, విపక్షనేతలు విమర్శలు చేస్తున్నారు.

# నాగచైతన్య 'కస్టడీ' టీజర్



అక్కినేని నాగచైతన్య , వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ చిత్రం కస్టడీ.. వేసవిలో ప్రధాన ఆకర్షణగా విడుదలకు సిద్ధమవుతోంది.. మరోవైపు ఈచిత్రానికి సంబంధించి ప్రమోషనల్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. తాజాగా టీజర్‌తో యూనిట్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. నాగచైతన్య వాయిస్ ఓవర్ తో టీజర్ ప్రారంభమవు తుంది.. గాయపడిన ఆ మనిషిని ఎంత దూరమైనా తీసుకెళ్తుంది.. అది అపుడు నన్ను తీసుకొచ్చింది ఓ యుద్ధానికి ఇక్కడ నన్ను చావుదాకా వెంటాడు తుంది.. అది ఎటువైపు వస్తుందో ఎపుడు, ఎలా వస్తుందో నాకు తెలీదు. తెలుసుకోవాలని కూడ నాకు లేదు. ఎందుకంటే నా చేతిలో ఉన్న ఆయుధం ఒకే నిజం. నిజం ఒక ధైర్యం నిజం ఒక సైన్యం యస్.. దట్ ట్రూత్ ఈజ్ ఇన్‌మై కస్టడీ... అనే వాయిస్ ఓవర్ చాలా ఆసక్తికరంగా సాగింది. నాగ చైతన్య అద్భుతమైన పెర్ఫామెన్స్‌తో అదరగొట్టారు. కృతిశెట్టి అతని గర్ల్‌ఫ్రెండ్‌గా కన్పించింది.. అరవింద్ స్వామి తన విలనీ యాక్టింగ్‌తో క్యారెక్టర్‌కి మంచి ఇంటెన్సిటీ తీసుకొచ్చారు. నాగచైతన్య తన అద్భుతమైన పెర్ఫామెన్స్‌తో అదరగొట్టారు.. కృతిశెట్టి అతని గర్ల్‌ఫ్రెండ్‌గా కూల్‌గా కన్పించింది.. అరవింద్ స్వామి తన విలనీ యాక్టింగ్‌తో క్యారెక్టర్‌కి మంచి ఇంటెన్సిటీని తీసుకొచ్చారు.. శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్‌పై శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు.. ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు..

# ఆది పినిశెట్టి 'శబ్దం'లో సిమ్రాన్



డాషింగ్ హీరో ఆది పినిశెట్టి మరో ఎక్స్‌యిటింగ్ ప్రాజెక్టుతో ప్రేక్షకుల ముందుకు రాబోతు న్నారు.. వైశాలి సూపర్‌హిట్ తర్వాత దర్శకుడు అరి వళగన్‌తో కలిసి ఆది పినిశెట్టి చేస్తున్న చిత్రం శబ్దం... 7జి ఫిల్మ్స్ శివ, అల్ఫా ఫ్రేమ్స్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎస్.భానుప్రియ శివ సహనిర్మాతగా వ్యహరిస్తున్నారు. ద్విభాషా చిత్రంగా తెలుగు, తమిళ భాషలోలన ఏకకాలంలో రూపొందిస్తున్నారు. ఈచిత్రంలో కథానాయికగా లక్ష్మీ మీనన్ నటిస్తోంది. తాజాగా ఈచిత్రంలో ప్రముఖ సీనియర్ హీరోయిన్ సిమ్రాన్ కీలకపాత్రను పోషిస్తున్నారని మేకర్స్ తెలిపారు. ఈచిత్రం కోసం ప్రముఖ నటీనటులు, ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.

# ఓటిటి స్ట్రీమింగ్



యువ నటుడు కిరణ్ అబ్బవరం హీరోగా కాశ్మీరా పర్దేశీ హీరోయిన్‌గా యువ దర్శకుడు మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. యాక్షన్ థ్రిల్లింగ్ మూవీగా రూపొందింది.. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్‌పై బన్నీవాసు ఎంతో గ్రాండ్‌గా నిర్మించారు. ఈమూవీ ఇటీవల విడుదలైన ప్రేక్షకులను అలరించటంతోపాటు బాక్సాఫీసు వద్ద మంచి విజయం అందుకుంది.. మురళీశర్మ, శుభలేఖ సుధాకర్,ఎల్బీ శ్రీరామ్, ఆమని తదితరులు నటించారు. ఈమూవీకి చైతన్ భరద్వాజ్ సంగీతం అందించారు. ఈ మూవీ ఈనెల 22న ప్రముఖ ఓటిటి 'ఆహా' ద్వారా బుల్లితెర ప్రేక్షకులకు చేరువ కానుంది..






# ఇన్‌స్టాలో హాట్ ఫొటోలు

కన్నడ ముద్దుగుమ్మ నభానటేష్.. తన మాతృభాషలో శివరాజ్‌కుమార్ మూవీ 'వజ్రకాయ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తొలి చిత్రమే పెద్ద సక్సెస్ అందుకుంది..ఆ తర్వాత రెండేళ్లకు టాలీవుడ్‌లో 'నన్ను దోచుకుందువటే' మూవీతో తెరంగేట్రం చేసింది. ఈచిత్రానికి సుధీర్‌బాబు హీరోగా నటించారు.. ఇదికూడ సూపర్‌సక్సెస్‌కావటంతో ఈ బ్యూటీకి వెంటవెంటనే అవకాశాలు వచ్చిపడ్డాయి.. ప్రముఖ దర్శకుడు పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇస్మార్ట్‌శంకర్ సినిమా ఆమెకు అంతులేని విజయాన్ని చేకూర్చిపెట్టాంది.. ఈ సినిమాలో ఆమె తెలంగాణ యాసలో చేసిన చాందిని పాత్ర ప్రేక్షకులను అలరించింది.. అతర్వాత డిస్కోరాజా, సోలోబ్రతుకే సో బెటరు.. అల్లుడు అదుర్స్, మాస్ట్రో వంటి చిత్రాలు చేసింది. కాగా ఇటీవల రోడ్డుప్రమాదం నుంచి కోలుకున్న ఈ భామ ఇపుడు తనను తాను ప్రమోట్ చేసుకునే ప్రయత్న ంచేసింది.. అందులో భాగంగా గ్లామర్ షోకు 'తెర' తీస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో హాట్ ఫొటోలను పోస్ట్‌చేసింది.. తాజా ఫొటోలో ఆమె మునుపెన్నడూ లేనంత గ్లామర్‌షోతో ఓ కన్పించింది.. బ్లాక్‌డ్రెస్ ధరించి కుర్రకారుకు అందాల విందు వడ్డించేలా ఉందని కామెంట్లు వచ్చిపడుతున్నాయి..పైగా స్విమ్మింగ్ పూల్‌లో ఉండి మరీ ఫోజులిచ్చిన ఈ ఫొటోలతో ఈ భామ మళ్లీ బాలీవుడ్‌లో బిజీ కావటం ఖాయం అంటున్నారు.

# డిస్నీ ప్లస్‌స్టార్‌లో 'శ్రీదేవి శోభన్‌బాబు'

మోస్ట్ వాంటెడ్ యాక్టర్‌గా పేరు తెచ్చుకున్న సంతోష్ శోభన్ హీరోగా నటించిన చిత్రం శ్రీదేవి శోభన్‌బాబు.. తమిళంలో 96, తెలుగులో జానుచిత్రాల్లో చిన్నప్పటి జాను పాత్ర పోషించిన గౌరి కిషన్ హీరోయిన్‌గా నటించింది.. రోహిణి, నాగబాబు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. ప్రశాంత్‌కుమార్ దిమ్మల డైరెక్టు చేసిన ఈచిత్రాన్ని మెగాస్టార్ చిరంజీవి కూతురు సుస్మిత నిర్మించారు.. రీసెంట్‌గా థియేటర్లలో విడుదలైన ఈచిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది.. ఫ్యామిలీతో కలిసి చూదదగ్గ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. చిత్రం ఈనెల 30 నుంచి ఓటిటిలో స్ట్రీమ్ కానుంది.. ప్రముఖ ఓటిటి సంస్థ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈచిత్రం స్ట్రీమింగ్ కానుంది.. ఓటిటిలో ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఈచిత్రం మరింత బాగా ఆకట్టుకుంటుంది.. ఇలాంటి సినిమాలను థియేటర్స్‌లో కంటే ఓటిటిలోనే మంచి స్పందన ఉంటుందని ఇప్పటికే విడుదలైన చాలా సినిమాలు నిరూపించాయి.. ఆ కోవలోనే ఈ శ్రీదేవి శోభన్‌బాబు కూడ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఈనెల 30 నుంచి ప్రేక్షకులను మరోసారి అలరించబోతోంది.



# సమ్మర్‌లో అసలుసిసలైన ఎంటర్‌టైనర్

టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో యంగ్ హీరో కిరణ్ అబ్బవరంకు మీటర్ చాలా ప్రత్యేకమైన చిత్రం.. నూతన దర్శకుడు రమేష్ కడూరి దర్శకత్వం వహించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. ఇందులో కిరణ్ అబ్బవరం పోలీసు పాత్రలో కన్పించనున్నారు.




ఈసినిమా టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది.. ఇపుడు మేకర్ సింగిల్ చమ్మక్ చమ్మక్ పోరీ పాటను విడుదల చేశారు. హైదరాబాద్ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య 70 ఎంఎం థియేటర్‌లో భారీ ప్రేక్షకల సందోహం మధ్య ఈ పాటను విడుదల చేశారు. విలన్, ఆయన అసిస్టెంట్ కిరణ్ అబ్బవరం డిఫరెంట్ మీటర్ గురంచి మాట్లాడారు . సన్నీ నోట్‌లో ఈపాట ప్రారంభమవుతుందన్నారు. మాస్, ఫుల్ ట్యాపింగ్ నంబర్‌ను సాయి కార్తీక్ స్కోర్ చేశారన్నారని అన్నారు. భారీ సెట్‌లో లావిష్‌గా చిత్రీకరించారు. ఇందులో హీరో సరసన అతుల్య చక్కగా కన్పించింది.. కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ, పాటలన్నీ బాగుంటాయన్నారు.. మంచి మాస్ ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. పరీక్షలన్నీ చక్కగా రాయండి.. ఏప్రిల్ 7న మీకోసం మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాన్ చేశామన్నారు. సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ మీటర్ ఎక్కడా తగ్గదన్నారు. కారక్రమంలో నిర్మాత చక్రి, దర్శకుడు రమేష్, సాయికార్తీక్ తదితరులు మాట్లాడారు. మైత్రీ మూవీ మేకర్స్ నవీన్ యర్నేని, రవిశంకర్ యలమంచిలి సమర్పణలో చిరంజీవి (చెర్రీ), హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# 'ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి'

తెలుగు ప్రేక్షకుల హృదయాను గెల్చుకున్న హిట్ కాబినేషన్లలో హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కాబో ఒకటి.. వీరి కలయికలలో వచ్చిన చిత్రాలు హిట్ అందుకున్నాయి..



చిత్ర సహనిర్మాత వివేక్ కూచిభొట్ల మాట్లాడారు.. నాగశౌర్య, మాళవికల సహ జమైన నటన కోసం ఈసినిమాచూడొచ్చని అన్నారు. ఈసినిమాలో వాళ్లు కన్పించరని, పాత్రలు మాత్రమే కన్పిస్తాయన్నారు. కార్యక్రమంలో చిత్ర సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, నిర్మాత దాసరి ప్రసాద్, చిత్ర దర్శకుడు శ్రీనివాస్ అవసరాలు, హీరోయిన్ మాళవిక నాయర్ నటిస్తున్నారు.

# 'సుస్వరాల గని కెవి మహదేవన్'

స్వరాల కంటే సాహిత్యానికి పెద్దపీట వేసి గొప్ప సంగీత దర్శకుడు కెవి మహదేవన్ అని హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అన్నారు. గురువారం హస్తినాపురం , శ్రీనివాస పురంలో స్వరబ్రహ్మ కెవి మహదేవన్105వ జయంతి ఉత్సవం జరిగింది..ముఖ్యఅతిథిగా



చంద్రకుమార్ మాట్లాడారు.. కవి పాట రాసిన తర్వాతే మహదేవన్ స్వరాలను కూర్చేవారన్నారు.. ఆయన సంగీతం అందింఇచన మంచి మనసులు చిత్రంలో మామ మామా పాట అప్పటికీ, ఇప్పటికీ అత్యంత ప్రజాదరణ పాటగా నిలిచిందన్నారు. ఆ పాటతోనే ఆయనను అందరూ మామా అని పిలిచేవారని అన్నారు..విశిష్ట అతిథిగా విచ్చేసిన మాజీ ఐసిఎస్ అధికారి టి.సత్యనారాయణరావు మాట్లాడుతూ, సంగీతం విశ్వజనీనమైందన్నారు. ముఖ్యంగా కెవి మహదేవన్ సంగీతం అందించిన శంకరాభరణం సంగీత ప్రపంచంలో గొప్ప మైలురాయి. అంటూ ప్రశంసించారు.. కార్యక్రమంలో గౌరవ అతిథి మాజీ సైనికాధికారి మేజర్ జనలర్ శ్రీనివాసరావు, ఆకృతి సుధాకర్ తదితరులు ప్రసంగించారు.

# మహేశ్వరి మూవీస్ తొలి చిత్రం



క్షణం, కృష్ణ అండ్ హిస్ లీల లాంటి విజయవంతమైన చిత్రాలతో ప్రశంసలు అందుకున్న దర్శకుడు రవికాంత్ పేరపు, మహేశ్వరి మూవీస్ బ్యానర్‌లో కొత్త చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ యాంకర్ సుమ కనకాల, నటుడు రాజీవ్ కనకాల కుమారుడు రోషన్ కనకాల ఈచిత్రంతో హీరోగా పరిచయం అవుతున్నారు.. ఈచిత్రాన్ని పి.విమల నిర్మిస్తున్నారు.. రోషన్ కనకాల పుట్టినరోజు సందర్భంగా చిత్ర యూనిట్ డిజెగా వైబ్రెంట్ అవతార్ పోస్టర్‌ను విడుదల చేశారు.. పోస్టర్‌లో రోషన్ గిరజాల జుట్టు, సన్ గ్లాసెస్‌తో డిజె సిస్టమ్‌తో మ్యూజిక్ ప్లే చేస్తూ హెడ్‌సెట్ ధరించి కన్పించారు. ఈపోస్టర్ చాలా ట్రెండీగా ఉంది. ఇంకా పేరు పెట్టని ఈచిత్రం న్యూ ఏజ్ రోమ్ కామ్‌గా రూపొందుతోంది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.

# శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ పురస్కారాలు

శ్రీకళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్లుగా తెలుగు సినీ పరిశ్రమలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అవార్డులు అందిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తోంది.. ఈసంస్థ ఈ ఉగాదిసందర్భంగా కళాసుధ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో 25వ సిల్వర్ జూబ్లీ ఉగాది పురస్కారాలను అందించనుంది. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడ బేతిరెడ్డి శ్రీనివాస్



మాట్లాడారు. 1996 నుంచి నవంబర్ 21న ప్రారంభింపబడి గత 25 ఏళ్లుగా తెలుగు సినీ కళాకారులకు అవార్డులు అందిస్తున్నామన్నారు. ఈఏడాది 25వ సిల్వర్ జూబ్లీ లోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఉగాది రోజుల చెన్నైలో పురస్కారాల్ని అందజేయనున్నారు. ఈసందర్భంగా ఎంపిక చేసిన 25 మంది అవార్డు గ్రహీతలకు వెండి మెమోంటోలు ప్రదానం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ నరసింహ, మండలి బుద్ధప్రసాద్, డాక్టర్ ఆలీ, పి.సుశీల, నిర్మాత రవిశంకర్ వంటి ప్రముఖులు హాజరవుతున్నారు. ఉగాది రోజుల చెన్నైలో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది. కార్యక్రమంలో తుమ్మలపల్లి రామసత్యనారాయణ తదితరులు మాట్లాడారు.

# 37 ఏళ్ల తర్వాత డిగ్రీ పట్టా



టాలీవుడ్‌లో ఫిల్మ్‌మేకింగ్‌లో ఓ ట్రెండ్‌కు శ్రీకారం చుట్టినవారిలో రామ్‌గోపాల్‌వర్మ ఒకరు. ఇప్పటికీ ఆయన నుంచి వచ్చిన చిత్రాలో సంచలనం రేపుతూనేఉన్నాయి.. ఇదిలా ఉంటే సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్‌గా కన్పించే ఆర్జీవీ తాజాగా ఓ ఆసక్తికరమైన అంశాన్ని పంచుకున్నారు. తాను ఇపుడు 37 ఏళ్ల తర్వాత ఆచార్య నాగార్జున వర్సిటీ నుంచి తన డిగ్రీ పట్టా అందుకున్నానని తెలిపారు. తాను 1985లో అప్పటి నాగార్జున వర్సిటీలో సివిల్ ఇంజనీరింగ్ చేస్తున్న సమయంలో అపుడు తీసుకోవటానికి ఇంట్రెస్ట్ చూపించలేదుని, కానీ ఇపుడు ఫైనల్‌గా తీసుకున్నానంటూ ఆ మూమెంట్‌ను పంచుకున్నారు. బుధవారం ఎపిలోని గుంటూరు జిల్లాలోని ఆచార్యనాగార్జున యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఆర్జీవీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆర్జీవీ పెట్టిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది..

# బాసటగా నిలిచిన కపాస్కుద్ది ఎన్ఆర్జిసి సిబ్బంది

కవిటి,మార్చి16(ప్రభాతవార్త):



తనతోపాటు విధులు నిర్వహిస్తూ ఇటీవల కాలంలో కంచిలిమండలంలో విధులు నిర్వహిస్తున్న తోటి చిరుద్యోగి కుటుంబానికి ఆపద కలగడంతో ఆ కుటుంబానికి బాసటగా కవిటిమండలం కపాస్కుద్ది పంచాయితీ ఎన్ఆర్జిసి ఉద్యోగులు నిలిచిన సంఘటన గురువారంనాడు చోటు చేసుకుంది. కవిటిమండలం కవిటి-కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ ఆరుణకుమార్ కుమారుడు ప్రమాదవశాత్తు అనారోగ్యానికి గురయ్యాడు. ఇందుకు ఖర్చు లక్షల రూపాయిలు అని తేలడంతో చిరుద్యోగి ఆర్థిక బాధలు తెలుసుకున్న తోటి ఉద్యోగులు ముందుకు వచ్చారు. కపాస్కుద్ది ఎన్ఆర్జిసిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అలానే కూలీలు నడుము బిగించి ఆపదలో ఉన్న కుటుంబానికి ఆదుకోవాలని ముందుకు వచ్చారు. ఈమేరకు వారంతా గురువారంనాడు బాధితుడు తండ్రి అరుణకుమార్కు 71,300రూపాయిల ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రముమలో కీలు చంద్రశేఖర్, పొల్లాయి హేమాచలం, పలువురు ఎన్ఆర్జిసి సిబ్బంది పాల్గొన్నారు.

# నర్తు విజయం పార్టీకి కీలకం:మాజీ ఎమ్మెల్యే సాయిరాజు

కవిటి, మార్చి16(ప్రభాతవార్త):



స్థానిక సంస్థల కోటాలో ఎంఎల్సిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నర్తు రామారావు విజయం పార్టీకి అన్ని విధాలుగా కీలకం అంటూ మాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు. ఈమేరకు గురువారంనాడు శ్రీకాకుళంలో ఎంఎల్సిగా 632ఓట్లు మెజార్టితో గెలుపొందిన నర్తు రామారావుకు ఆయన స్వయంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందిస్తూ మీ విజయం ఇచ్ఛాపురం నియోజకవర్గానికి అలానే పార్టీకి అత్యంత కీలకం అంటూ కొనియా డారు. ఈకార్యక్రమములో కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాలకు చెందిన ఎం పిపిలు, జెడ్పిటిసి, ఎంపిటిసి ఇతర ప్రజాప్రతినిధులు అదిక సంఖ్యలో పాల్గొని ఆయన అభినందనలు తెలిపారు.

# నర్తు విజయం పట్ల ఆనందం

కవిటి, మార్చి16(ప్రభాతవార్త):



స్థానిక సంస్థల కోటాలో ఎంఎల్సిగా ఎన్నికకాబడిన నర్తు రామారావుకు కవిటిమండలం వైఎస్ఆర్సిపార్టీ శ్రేణులు తమ అభినందలుత తెలిపారు. ఈమేరకు గురువారంనాడు కవిటిపంచాయితీ కార్యాలయంలో సర ్పంచ్ పూడి లక్ష్మణరావు సమక్షంలో ఏర్పాటుచేసిన అభినంద సభలో పలువురు వ్యక్తలు మాట్లాడుతూ ఎంఎల్సిగా సమర్ధుడు, పార్టీకి భుస్కందాలపై మోసిన వ్యక్తికి సరైన సమయంలో పార్టీ, అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి గుర్తించి అవకాశం కల్పించడం అందుకు తగ్గట్టుగా పార్టీ ప్రజాప్రతినిధులు అత్యధిక మెజార్టీతో ఆయన గెలిపించి శాసనమండలికి పంచిడంపట్ల ఎంతో ఆనందర వ్యక్తం చేసారు. ఈ విషయంలో పూర్తి సహాయ సహకారాలు అందించిన మంత్రులులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన క్రిష్ణదాసు అలానే సీదిరి అప్పలరాజుతోపాటు జెడ్పి ఛైర్మన్ విజయమ్మ అలాన ఏమాజీ ఎమ్మెల్యే ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజులకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమములో మండలపరిషత్ ఉపాధ్యక్షులు పూడి నేతాజీ, క ర్రి గోప య్య, పిఎసిఎస్ అధ్యక్షులు దేవరాజుసాహు, ఎంపిటిసిలు పూడి నీలాచలం, దుద్ది హేమలత ధర్మారావు, మండలకోప్షన్ పాండవ చంద్రశేఖర్, వైసిపి నేతలు జల్లు యుగంధర్, పిన్నింటి జైరామ్, జన్ని లోకనాధం, బెందాళం రమణమూర్తితోపాటు పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 'నర్తు' గెలుపు పట్ల 'లోతుగెడ్డ' హర్షం

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన ఎమ్మెల్సీ నర్తు రామారావు ఘన విజయం సాధించినందుకు పాతపట్నం నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం లోతుగెడ్డ కొత్తూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయంలో నర్తు రామారావు అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిన అనుభవం ఉన్న నాయకులని ఆయన కొనియాడారు. జిల్లా అభివృద్ధికి కృషి చేసే మంచి నిజాయితీ గల నాయకుడని ఆయన అన్నారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీపీ ప్రతినిధి సవర రమేష్, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు అంపిలి ప్రశాంత్కుమార్, మాజీ సర్పంచ్లు లోతుగెడ్డ తాతబాబు, పడాల వెంకటకృష్ణ పాల్గొన్నారు.

# చిరంజీవి గెలుపు తథ్యం

మందస, మార్చి 16 ప్రభాతవార్త



పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి గెలుపు ఖాయమని ఉత్తరాంధ్ర టీడీపీ కన్వీనర్ కొండల శ్రీధరరావు మకరజోల గ్రామంలో తెలిపారు. చిరంజీవి గెలుపుతో వైకాపాలో భయం పుడుతుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి ఇది గుణపాఠమని శ్రీధరరావు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయంతో ముందుకు వెళ్లడానికి అన్ని ప్రణాళికలు సిద్ధమయ్యావని, పేద ప్రజల కోసం నిరుద్యోగులు కోసం చంద్రబాబు నిరంతరం ఆలోచనలో ఉన్నారని శ్రీధరరావు తెలిపారు. పలాస నియోజకవర్గంలో గౌతు శిరీష గెలుపునకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆనందంలో బేతాళపురం వైకాపా కార్యకర్తలు

మందస, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలో బేతాళపురం గ్రామంలో స్థానిక సంస్థల కోటాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నర్తు రామారావుకి డాక్టర్ వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిని లక్ష్మణ్తో పాటు ఎంపీటీసీ వాసు మరియు వైకాపా కార్యకర్తలు రామారావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లక్ష్మణ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపు కూడా ఖాయమని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి అప్పలరాజుకి మరియు ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# దీన జనోద్ధరుడు పొట్టి శ్రీరాములు

ఆమదాలవలస, మార్చి 16 ప్రభాతవార్త



అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగస్ఫూర్తితో ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వంతో కలిసి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని కమిషనర్ కె.అప్పలనాయుడు పిలుపునిచ్చారు. గురువారం పొట్టి శ్రీరాములు 122వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జోహారులర్పించారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో అమరజీవి త్యాగనిరతి భావి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. దళిత అస్పృశ్యతలపై ఎలుగెత్తి నినదించి దీన జనోద్ధరునిగా ఖ్యాతి గాంచిన మహోన్నత వ్యక్తిని సదా స్మరించుకోవడం నేటి తరానికి అవసరమన్నారు. కార్యక్రమంలో మేనేజర్ బి.లక్ష్మీనారాయణ, టిపిఎస్ హెచ్వి సత్యన్నారాయణ, ఎఇ బి.శృజన, ఐ.సాయిరాం, కె.వి.సుబ్రహ్మణ్యం, ఎ.వి.శ్రీనివాస్, ఎస్.హరీష్, సిహెచ్.పెంటయ్య పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాల్లో గురువారం అమరజీవి పొట్టి శ్రీరాములు 122వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంతబొమ్మాళి శ్శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి రామకృష్ణ ఆధ్వర్యంలో ముందుగా అమరజీవి చిత్ర పటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలతో నివాళులు అర్పించారు. అలాగే నౌపడ గ్రంథాలయ అధికారిణి రూపావతి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, స్కూల్ హెచ్ఎం ఎ.రామారావు, భవిత స్కూల్ టీచర్ భాస్కరరావు, రీడర్స్ నారాయణ, సురేష్, పాపారావు, ఉమామహేష్, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసరా ప్రకటనతో అతివలలో ఆనందం : ఏపీఎం కూర్మారావు

ఆమదాలవలస, మార్చి 16 ప్రభాతవార్త



సంక్షేమ క్యాలెండర్ ప్రకారం మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం మూడవ విడత ముఖ్యమంత్రి మార్చి 25వ తేదీన లాంచింగ్ చేస్తున్నట్లు ప్రకటించిన వెంటనే అతివలలో ఆనందోత్సవాలు కనిపిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. ఆమదాలవలస నియోజకవర్గంలో 4,394 సంఘాలలో 46,600 మంది సభ్యులు 122.95 కోట్లు లబ్ధి పొందుతున్నట్లు వివరించారు. ఆమదాలవలస రూరల్లో 934 సంఘాలలో 9354 మంది సభ్యులు 26.72 కోట్లు, ఆమదాలవలస అర్బన్ 616 సంఘాలు 6,295 మంది సభ్యులకు 17.96 కోట్లు, పొందూరు మండలంలో 1,319 సంఘాలులో 15,121 మంది సభ్యులకు 37.80 కోట్లు బూర్జ మండలం 914 సంఘాలలో 9386 మంది సభ్యులకు 23.18 కోట్లు, సరుబుజ్జిలి మండలం 17.28 కోట్లు లబ్ధి పొందుతున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రి లాంచింగ్ తర్వాత ఆమదాలవలస శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ జరిపిస్తున్నట్లు వివరించారు.

# ఖాంటీలో స్పిరిట్ ఆఫ్ ఫైర్ ఫిలిం ఫెస్టివల్

సరుబుజ్జిలి, మార్చి 16 ప్రభాతవార్త

ఖాంటీలో మార్చి 3-6 తేదీల్లో జరిగిన స్పిరిట్ ఆఫ్ ఫైర్ ఫిల్మ్ ఫెస్టివల్లో చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు పాల్గొని పలు అంశాలపై చర్చించారు. మాస్కో, ఉత్తరాదిలో జాతి సినిమా మరియు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవకాశాలను చర్చించారు. రష్యా బిజినెస్ ప్రోగ్రామ్ ఈవెంట్లు, ఆర్కిటిక్ కౌన్సిల్లో రష్యా ఛైర్మన్ షిప్లో భాగంగా ఉన్నాయి. 2021-2023, ఇది రోస్ కాంగ్రెస్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించబడుతుంది. ది స్పిరిట్ ఆఫ్ ఫైర్ ఫెస్టివల్ అతిపెద్ద రష్యన్ ఫిల్మ్ స్క్రీనింగ్లలో ఒకటి. ఈ సంవత్సరం స్పిరిట్ ఆఫ్ ఫైర్ వ్యాపార వేదికను కలిగి ఉంది. చలన చిత్రపరిశ్రమలోని సమయోచిత సమస్యలు చర్చించబడ్డాయి. జాతి సినిమా సరైనదిగా మారింది. వ్యాపార కూటమి దృష్టి కేంద్రంగా ఉందని రష్యా అధ్యక్షుడి సలహాదారు అంటోన్ కోబ్యాకోవ్ అన్నారు.

# అలంకార చేపలు పెంపకంపై మత్స్యకారులకు శిక్షణ

సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



అలంకార చేపలు పెంచడం వల్ల మత్స్యకారుల జీవనోపాధిని పెంపొందించేందుకు దోహదం చేస్తుందని జిల్లా మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు పి.వి. శ్రీనివా సరావు అన్నారు. గురువారం వడ్డితాండ్ర రైతు భరోసా కేంద్రంలో అలంకార చేపలు పెంపకంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మత్స ్యకారులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో పెంచుకునే అలంకార చేపలు పెంపకంపై శాస్త్రీయ పద్ధతులు తెలుసుకుని పెంచితే మంచి ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అభివృద్ధి అధికారి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్, వడ్డితాండ్ర ఎంపీటీసీ, ఫిషరీస్ అసిస్టెంట్ సచివాలయ సిబ్బంది, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఅభయాంజనేయుని వార్షికోత్సవం

సారవకోట, మార్చి 16 ప్రభాతవార్త



అర్లి గ్రామంలో శ్రీఅభయాంజనేయస్వామి వారి 13వ వార్షికత్సోవం గురువారం అర్చకులు శ్రీనివాస చక్రవర్తిచే శాస్త్రోక్తంగా ఘనంగా పూజలు నిర్వహించి భారీ అన్నదానం గ్రామస్తులు నిర్వహించారు. సర్పంచ్ తాడేల రాందాసు, పూర్ణిమ, లక్ష్మినారా యణ కాళిదాసు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.

# ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీఓ

సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని పాలతలగాం, ఆర్హెచ్పురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ ఉమాసుందరి గురువారం పరిశీలించారు. కొబ్బరిచెట్లు చుట్టూ ట్రెంచ్లు తీయడం, చెరువు గట్లు అభివృద్ధి తదితర పనులను ఆమె పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాలతలగాం సచివాలయం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ముందుగా రికార్డులు పరిశీలించి పథకాలు అమలు తీరును సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు ఈసీ మునింద్ర, పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర పసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా అంధత్వ నివారణా సంస్థ సహకారంతో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు

కొత్తూరు, మార్చి 16 ప్రభాతవార్త



కొత్తూరులోని శ్రీవెంకటేశ్వర ఆలయం ఆవరణలో జిల్లా అంధత్వ నివారణా సంస్థ సహకారంతో జిల్లాకు చెందిన శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి మరియు కొత్తూరు శ్రీసత్యసాయి మందిరంలో ప్రముఖ ఆప్తాలమిక్ వైద్యాధికారి ఇప్పిలి జానకిరామయ్య నేతృత్వంలో గురువారం ఉచిత కంటి వైద్యశిబిరం జరిగింది. ఈ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి వివిధ గ్రామాలకు చెందిన 64 మంది పలు కంటి సమస్యలతో బాధ పడుతున్న కంటి రోగులకు కంటి పరీక్షలు జరిపారు. వీరిలో 25 మందికి కంటి ఆపరేషన్లకు అర్హులుగా నిర్ధారించినట్లు ఆప్తాలమిక్ వైద్యాధికారి జానకిరామయ్య స్థానిక విలేకర్లకు తెలియజేశారు. అర్హులైన వారందరికీ ఉచితంగా అతి ఖరీదైన ఐఓఎల్ ఆపరేషన్తో పాటు ఉచిత భోజనం, మందులు, ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు మరో ప్రకటనలో ఆయన తెలిపారు. కార్యక్రమంలో లోతుగెడ్డ భగవాన్నాయుడు, ప్రముఖ ఆప్తాలమిక్ అధికారి ఇప్పిలి జానకిరామయ్య, పారాపురం సత్యసాయి కన్వీనర్ రాంబాబు, భానోజీరావు, పొగిరి రవి తదితరులు ఉన్నారు.

# భావనపాడులో రాజేశ్వరి అమ్మవారి ఉత్సవాలు

సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని భావనపాడులో శుక్రవారం నుంచి మూడు రోజులు పాటు రాజేశ్వరి అమ్మవారి ఉత్స వాలు జరగనున్నాయి. ఐదవ తరం మొదటి వార్షికోత్స వం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ బుద్దా మోహన్రెడ్డి తెలిపారు. ఈ ఉత్స వాల్లో భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

# బెల్టుషాపులపై ఎస్-ఈబి దాడులు..?

సంతబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలంలో నౌపడ, తదితర గ్రామాల్లో కోటబొమ్మాళి ఎస్ఈబి సిఐ నాగవేణి ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించినట్లు తెలిసింది. గురువారం ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రభుత్వ వైన్షాపు సెలవు కావడంతో బెల్ట్షాపుల అమ్మకాలు ఎక్కువ ఉంటాయనే ఉద్దేశ్యంతో దాడులు నిర్వహించినట్లు తెలుస్తోంది. అయితే ఈ దాడుల్లో మద్యం దొరికిందా లేదా అనేది తెలియాల్సి ఉంది. ప్రభుత్వ వైన్షాపులు తెరిచే సమయంలో రద్దీగా ఉండే ఈ బెల్ట్ షాపులు సెలవు రోజుల్లో మరింత తెగబడి అమ్ముతున్నారని స్థానికులు అంటున్నారు.

# అన్నా క్యాంటీన్కు పెరుగు వితరణ

పాతపట్నం, మార్చి 16 ప్రభాతవార్త



పాతపట్నం మండల కేంద్రంలో అనేక మందికి అన్నం అందిస్తున్న అన్నా క్యాంటీన్కు బోరుభద్ర గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కరణం కృష్ణారావు మూడు నెలలు పెరుగు సరఫరా గాను గురువారం టీడీపీ పట్టణ అధ్యక్షులు సైలాడ సతీష్కు మొదటి నెలకు 7 వేల 500 రూపాయలు అందజేశారు. దీని పట్ల పలువురు కరణం కృష్ణారావుకు అభినందించారు. ఈ సందర్భంగా టీడీపీ పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్ కృతజ్ఞతలు తెలుపుతూ ఇదే ఆదర్శంతో దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# రాష్ట్రష ప్రభుత్వం రూ.2,79,279 కోట్ల వ్యయం ప్రతిపాదించింది

పాతపట్నం, మార్చి 16 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం స్థిరమైన ధరలతో రాష్ట్ర స్థూల ఉత్పత్తి వృద్ధిపరంగా భారతదేశంలో ఒకటవ స్థానంలో ఉంటూ గుర్తించదగిన వృద్ధిరేటు 11.43 శాతం నమోదు అయ్యింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి నీటి వనరుల అభివృద్ధికి 11098 కోట్ల రూపాయలను మంజూరు చేశారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు శ్రీకాకుళం జిల్లాలో మెరుగైన నీటి పారుదల సౌకర్యాన్ని అందించే దిశగా నాగావళి మరియు వంశధార నదుల అనుసంధానాన్ని 2023 మార్చి నాటికి మరియు వంశధార ప్రాజెక్టు రెండవ దశలోని స్టేజ్ 2 పనులను 2023 జూన్ నాటికి పూర్తి చేయాలని నిర్ణయం తీసుకోవడం అయ్యింది. గత టీడీపీ ప్రభుత్వంలో బడ్జెట్ను దుర్వినియోగం చేస్తూ జన్మభూమి కమిటీలునాయకులు దోచుకోవడం, పంచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి లేదు. స్వచ్ఛమైన హోదా, సమాన గౌరవం సామాజిక న్యాయానికి ప్రాణం పోసినందున మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికి ప్రజలు ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు.

# ఉరిపోసుకుని ఇటుకలబట్టీ గుమస్తా ఆత్మహత్య

ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త



మండలం కొళిగాం గ్రామానికి చెందిన స్వరాజ్ మండలో (23) అనే యువకుడు ఉరి పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కీర్తిపురంనకు చెందిన దీనబందురెడ్డి ఇటుకల బట్టీలో గుమస్తాగా పని చేస్తున్న స్వరాజ్ ఇంటికి రాలేదని తండ్రి సురేంద్ర మండలో ఫిర్యాదు చేయడంతో ఇటుకల బట్టీలో గల మామిడితోటలో చెట్టుకు ఉరి పోసుకుని శవమై కనిపించాడు. మృతికి గల కారణాలు ఇంకా తెలియలేదు. మృతుడు అవివాహితుడు కాగా ఇద్దరు అన్నదమ్ములు ఒకచెల్లి ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసును రూరల్ పోలీసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శాంతినికేతన్లో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 16 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాధన కర్త, అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్మీడియం స్కూల్లో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించి నివాళులు అర్పించారు. 58 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు కారకులయ్యారని కొనియాడారు. కార్యక్రమంలో స్కూల్ ఛైర్మన్ దక్కతకృష్ణమూర్తిరెడ్డి, కెసిపూరి, సురేఖ, శంకర్, సునీత, రాజ్యలక్ష్మి, లక్ష్మినర్సింహరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

మెళియాపుట్టి, మార్చి 16 ప్రభాతవార్త



కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో కేరాసింగి పంచాయతీ పరిధిలో గల అంపురం సత్యసాయి మందిరం ఆవరణలో అంపురం, పెంగువడ బంజేరు గ్రామాధివాసి రైతులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కొత్తూరు వెలుగు అసోసియేషన్ ఎసిఓ సవర నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్గా శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో గతంలో పేడ, గత్తం, చెరువు మట్టి మనం సాగులో వాడేవాళ్లం. ఇప్పుడు ఎరువులు వాడడం వల్ల మట్టి సారవంతం పోయి భూమిగా మారింది. అందుకే మనం తిన్న ఆహారంలో పోషక విలువలు లేవు. అందువలన మనిషి చిన్న జ్వరం వచ్చినా మూలన పడిపోతున్నాడు. ఈ పరిస్థితిలో సేంద్రీయ ఎరువులు వాడడం మంచిది. వరి సాగు విధానం, జీడిపూత దశలో ఎలాంటి ఎరువులు వాడాలి అన్న విషయంపై ఈ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఆవుపేడ, మూత్రం వేపాకు, పుట్టమన్ను, పెరుగు, నీరు వాడే విధానం గూర్చి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్గా అనుపోను నాగరాజు, కమ్యూనిటీ ఆర్గనైజర్ జి.జగన్నాధం, మొబలైజర్స్ కళ్యాణి, హరిశ్చంద్రరావు నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# ఎన్నాళ్లో వేచిన ఉదయం...

ఇచ్ఛాపురం/కవిటి, మార్చి 15 ప్రభాతవార్త



'నర్తు రామారావు అను నేను... శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వసనీయత, విధేయత చూపుతానని ప్రమాణం చేస్తూ అధ్యక్ష అని చట్ట సభల్లో ఉండాలనే తన కోరిక మూడు దశాబ్దాలకు నెరవేరింది. స్థానిక సంస్థల శాసన మండలి కోటాలో నర్తు రామారావు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయనకు 632 ఓట్లు పోలు కాగా సమీప ఇండిపెండెంట్ అభ్యర్థి అన్నెపు రామకృష్ణకు 108 ఓట్లు రావడంతో 524 భారీ ఓట్లు మెజార్టీతో ఎమ్మెల్సీగా గెలుపొందారు. వాస్తవానికి 660 ఓట్లు వైసీపీ ప్రతినిధులు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. మరో 12 ఓట్లు చెల్లుబాటు కాలేదు. ఇటు తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధుల నుంచి కూడా క్రాస్ ఓటింగ్ జరిగినట్లు సమాచారం. అయినప్పటికి ఓట్లు వ్యత్యాసంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూక్ష్మపరిశీలన పోస్టుమార్టం నిర్వహించాల్సి ఉంది. ఇదిలా ఉండగా నర్తు రామారావు కవిటి మండలం కొత్తపుట్టుగలో సర్పంచ్గా రాజకీయ జీవితం ఆరంభించారు. మృదుస్వభావి, స్నేహశీలి, సౌమ్యుడైన రామారావు అందరితో కలిసిమెలిసి ఉంటారు. ఎమ్మెల్యేగా గెలవాలన్న తన చిరకాల కోరికతో రెండుపర్యాయాలు టిక్కెట్ దక్కించుకున్నారు. 2009లో అప్పటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవి చూసారు. మరోమారు 2014లో వైఎస్సార్ కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేసిన ఆయన కోరిక తీరలేదు. ఎలాగైనా చట్ట సభల్లో అడుగు పెట్టాలనే తన కృషి మేరకు రెండు పర్యాయాలు కవిటి మండల ఎంపీపీగా స్థానాన్ని దక్కించుకున్నారు. తన భార్య నర్తు చామంతిని ఎంపీపీని చేశారు. ప్రస్తుతం అతని కుమార్తె కడియాల పద్మ కవిటి ఎంపీపీగా కొనసాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్గా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్గా పని చేసిన అనుభవం ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రామారావును రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్మన్గా నియమించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలంటే చట్టసభల్లో అడుగుపెట్టాలనే తపన ఫలించడంతో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఈ మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో, ఆయన అభిమానుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. యాదవ సామాజికవర్గానికి చెందిన నర్తు రామారావును ఎమ్మెల్సీని చేస్తామన్న హామీ మేరకు 'మాట తప్పను, మడప తిప్పను' అనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి హామీని నిలబెట్టుకోవడంతో జిల్లాలో ఉన్న యాదవ సామాజిక వర్గం ఓటర్లును ప్రభావితం చేయగలరనే ఆలోచనలో ఉన్నారు.

# అమృత్ సరోవర్ కోనేరు అభివృద్ధి పనులు సంతృప్తికరం

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



మండలంలోని హరిశ్చంద్రపురంపంచాయతీ పరిధి వింజాంపాడు గ్రామంలో అమృత్సర్ కోనేరు అభివృద్ధి పనులుసంతృప్తికరమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు జివి చిట్టిరాజు అన్నారు. గురువారం మండలంలోని ఎత్తురాళ్లపాడు కోనేరు పనులు, రైతు వేసిన మునగతోట, కోటబొమ్మాళి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అమృత్సరోవర్కోనేరు పనులు పరిశీలించి కోనేరు చుట్టు మొక్కల పెంపకం నడక దారి తదితర పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. జెండా పండగ ఈ కోనేరు వద్దే చేపట్టాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎపిఓ హరిప్రసాద్కు సాంకేతిక సహాయకుడు వైకుంఠరావు, క్షేత్ర సహాయకుడు బగాది తేజేశ్వరరావుకు ఆయన అభినందించారు. కోనేరు అభివృద్ధి చేయాల్సి న బాధ్యత క్షేత్ర సాంకేతిక సహాయకులపై ఉందని ఆయన అన్నారు. కోనేరులో పనులు చేస్తున్న ఉపాధి కూలీలకు రోజుకు ఆరు గంటలు పని చేస్తే 257 రూపాయలు గరిష్ట వేతనం వస్తుందని కూలీలకు తెలిపారు. పని ప్రదేశంలో పనుల వివరాలకు సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయాలని సగటు వేతనం జిల్లా వ్యాప్తంగా పెంచడమే ధ్యేయంగా ఉపాధి సిబ్బంది పనులు చేపట్టాలని, లేని పక్షాన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ అతిథి గృహంలో సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాల ఉపాధి సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసి మరియుసాంకేతిక సహాయకులు పాల్గొన్నారు

# గిన్నీస్బుక్లో రికార్డు సాధించడమే లక్ష్యం

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



అంతర్జాతీయ గిన్నీస్బుక్లో రికార్డు సాధించడమే తన లక్ష్యమని బీహార్ రాష్ట్రానికి చెందిన హర్షిత్ పండిట్ అన్నారు. 2023 జనవరి 4న ఢిల్లీ ఇండియా గేట్ వద్ద బయలుదేరి కాలినడకన ముంబాయి, చెన్నై, భువనేశ్వర్, కోల్కత్తా మీదుగా ఢిల్లీ చేరేందుకు 6వేల కిలోమీటర్లు లక్ష్యాన్ని గిన్నీస్బుక్లో నమోదుకు లక్ష్యమన్నారు. 70రోజులు పూర్తి చేసుకున ్న సందర్భంగా గురువారం జాతీయ రహదారిపైన జర్జంగి గ్రామం సమీపంలో కలిసిన విలేకర్లతో మాట్లాడారు. చిన్నతనం నుంచి హర్షిత్ ఏదైనా సాధించాలని తపనతో ఉన్నాడని, దానిలో భాగంగా ఈ ఆరువేల కిలోమీటర్ల నడక పయనం సాగిస్తున్నాడని తన తండ్రి తెలిపారు.

# రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో సిక్కోలు పాగా

శ్రీకాకుళం టౌన్, మార్చి 16 ప్రభాతవార్త

రాష్ట్ర తైక్వాండో పోటీల్లో సిక్కోలు పాగా వేసింది. విశాఖపట్నం జిల్లా యలమంచిలిలోని వైఎస్సార్ ఇండోర్ స్టేడియం వేదికగా 40వ ఏపీ రాష్ట్ర సబ్ జూనియర్స్, 5వ ఏపీ క్యాడట్స్ బాలబాలికల తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగాయి. ఈ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులు పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో ఆరు బంగారు, మూడు రజిత, ఏడు కాంస్య పతకాలతో కలిపి మొత్తం 15 పతకాలు సాధించి శభాష్ అనిపించారు. అలాగే ఓవరాల్ చాంపియన్ షిప్ విభాగంలో సిక్కోలు తృతీయ స్థానంలో నిలవడం విశేషం.

## భాస్కర్ పర్యవేక్షణలో సాధన:

తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమర భాస్కరరావు పర్యవేక్షణలో జిల్లాలో గత రెండున్నర దశాబ్దాలుగా క్రీడాకారులకు ఉన్నతంగా శిక్షణ అందిస్తున్నారు. క్రీడాకారులను రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తయారు చేస్తున్నారు.

## జాతీయ పోటీలకు ఆరుగురు ఎంపిక

ఇదిలా ఉండగా జాతీయ తైక్వాండో చాంపియన్ షిప్పోటీలకు జిల్లా నుంచి రికార్డుస్థాయిలో ఆరుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్ర పోటీల్లో బంగారు పతకాలు సాధించిన డి.త్రివేణి, పి.యషిత, ఎ.ప్రశాంత్కుమార్, టి.ఢిల్లేశ్వరరావు, జి.హిమచందన్, జి.రిత్విక్ లోకేష్ ఈ ఆరుగురు క్రీడాకారులు ఈ నెల 28నుంచి 31 వ తారీఖు వరకు రాజస్థాన్లో జరిగే జాతీయస్థాయి తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం డిస్ట్రిక్ట్ కొమర భాస్కర్ వెలడించారు. కోచ్, మేనేజర్లుగా కురిటి తారరామా, లక్ష్మణరావు, ముద్దాడ శిరీష, ధనలక్ష్మి వ్యవహరించి మెప్పించారు.

## సర్వత్రా అభినందనల వెల్లువ

కాగా జిల్లా తైక్వాండో క్రీడాకారులు పతకాల పంట పండించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. రాష్ట్ర ఒలింపిక్ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి, ముఖ్య సలహాదారులు పి.సుందరరావు, జిల్లా పీఈటీ సంఘ నాయకులు ఎం.వి.రమణ, పోలినాయుడు, చీఫ్ కోచ్ ఎం.మధురీలత, జిల్లా ఉషూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శివకుమార్, క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## పతకాలు సాధించింది వీరే

సబ్ జూనియర్ విభాగంలో డి.త్రివేణి (16 కేజీల విభాగంలో) బంగారుపతకం, పి.యషిత (26 కేజీలు) బంగారం, క్యాడట్ విభాగంలో ఎ.ప్రశాంత్ కుమార్ (33 కేజీలు) బంగారం, టి.ఢిల్లేశ్వరరావు (37 కేజీలు) బంగారం, జి.హిమచందన్ (45 కేజీలు) బంగారం, జి.రిత్విక్ లోకేష్ (57 కేజీలు) బంగారు పతకాలు సాధించారు. వివిధ కేటగిరిల్లో ఆర్.తన్మయి, వి.చాతుర్య, ఎ.దేవిప్రసాద్ రజిత పతకాలు దక్కించుకోగా పి.గగన్, వి.రుషికేష్, జి.రోహిత్, ఆర్.చతురసాయి ప్రీతం, ఎం.సంజన, ఎం.జోషిక, ఎస్.శ్రీశాన్వి కాంస్యపతకాలు కైవసం చేసుకున్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివి

కోటబొమ్మాళి, మార్చి 16 ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు అమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలు మరువలేనివని ఎంపీపీ రోణంకి ఉమామహేశ్వరరావు, కళింగ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరావులు అన్నారు. గురువారం అమరజీవి జయంతిని పురస్కరించుకుని ఎంపీపీ చాంబర్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకుడు నేతేటి నీంహాచలం, ఎన్.వి.నోద్, వానవంతం తేజేశ్వరరావులు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

I, Service No: 15334514P, Rank: Hav, **Ramesh Kumar Padalapu,** Date of Birth 15-07-1987, Unit RHQ, 4 ENGR REGT C/o 56APO, R/o Sativada, Taluka GARA, District Srikakulam, Andhra Pradesh. My wife name is wrongly recorded in my army records as **P. PUSHPA LATHA** instead of **PEDALAPU PUSHPA LATHA,** W/o Ramesh Kumar Padalapu and her Date of Birth is 13.05.1987. Please rectify in my all army records vide affidavit dated: 15.03.2023 and for all purposes.

ప్రభాత వార్త

**రిపోర్టర్లు కావలెను**

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు– స్థానికంగా నివాసం– ఇంటర్ లేదా డిగ్రీ

శ్రీకాకుళం క్రైమ్, శ్రీకాకుళం, పొందూరు, హిరమండలం ఎల్ఎన్పేట సరుబుజ్జిలి, సింగడం, ఎచ్చెర్ల, భామిని వజ్రపు కొత్తూరు, నందిగామ, పోలాకి, రిపోర్టర్లు కావలెను సంప్రదించవలెను

ఫోన్ నెంబర్లు :9848306312, 9848997281

17-3Pg10:Layout 1 3/17/23 1:12 AM Page 1



# ఐపిఎల్‌కు ఈ స్టార్‌క్రికెటర్లు దూరం!




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ఐపిఎల్ మరికొన్ని రోజుల్లో మొదలవుతోంది. 31వ తేదీ డిఫెండింగ్ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్ మధ్య తొలి మ్యాచ్‌జరుగుతుంది. అన్ని ఫ్రాంచైజీలు ఈ లీగ్‌కోసం రెడీ అవుతున్నాయి. కొందరు కీలకమైన ఆటగాళ్లు మాత్రం ఈసారి పిఎల్‌కు దూరం అయ్యారు. ఈఆటగాళ్లు వివిధ కారణాలతో ఐపిఎల్ 2023కి దూరం అవుతున్నారు. టీమిండియా స్టార్లు రిషబ్‌పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్‌తోపాటు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ విల్‌జాక్స్ కూడా దూరం అవుతున్నవారి జాబితాలో ఉన్నాడు. బంగ్లాతో జరిగిన వన్డేసిరీస్‌లో గాయపడిన విల్‌జాక్స్ ఈ ఏడాది ఐపిఎల్‌కు దూరం అవుతున్నట్లు తేలింది. వెన్నునొప్పితో శస్త్రచికిత్స చేయించుకున్న బుమ్రా మరికొన్ని నెలలపాటుక్రికెట్‌కు దూరం కాకతప్పదు. ఈక్రమంలోనే ఆతడు ఐపిఎల్‌కు దూరం అవుతున్నాడు.

గత ఏడాదిచివరిలోన్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కోసం ఇంటికి వెళుతూ కారు ప్రమాదానికి గురైన టీమిండియా కీపర్‌బ్యాటర్ రిసబ్‌పంత్ పూర్తిగా కోలుకోలేదు. కాళ్లకు పలు శస్త్రచికిత్సలుచేసారు. ఈక్రమంలోనే ఆతడు ఈ ఏడాద ఐపిఎల్ ఆడటంలేదని ఢిల్లీ కేపిటల్స్ మేనేజ్‌మెంట్‌తెలిపింది. ఆతనిస్థానంలో ఆసీస్ వెటరన్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు జట్టుపగ్గాలు అప్పగిస్తోంది. ఇక టీమిండియా యంగ్‌ప్లేయర్ శ్రేయస్ అయ్యర్‌కూడా ఈ జాబితాలో చేరాడు. గవాస్కర్‌ట్రోఫీలో నాలుగో టెస్టు ఆడుతున్న సమయంలో ఆతనికి మరోసారి వెన్నునొప్పిరావడంతో ఆటకు దూరం అవుతున్నాడు. ఇందుకోసం మరో కెప్టెన్‌కోసం కోల్‌కత్తా నైట్‌రైడర్స్ అన్వేషిస్తోంది. మొత్తంగా జస్‌ప్రీత్‌బుమ్రా, రిషబ్‌పంత్, కైల్ జెమీసన్, ఝైరిచర్డ్‌సన్; ప్రసిద్‌కృష్ణ, విల్‌జాక్స్‌లు దూరంకాగా అదే జాబితాలో జానీ బెయిర్‌స్టో, అన్రిచ్‌నోర్జే, శ్రేయస్ అయ్యర్ తదితరులు చేరుతున్నారు.



## ప్రపంచ బాక్సింగ్ పోటీల్లో

# నిఖత్‌జరీన్ బోణీ

### అజర్‌బైజాన్ బాక్సర్‌పై గెలుపు

**న్యూఢిల్లీ, మార్చి 16:** బాక్సింగ్ ఛాంపియన్‌ప్రపంచపోటీల్లో తెలంగాణ మహిళా బాక్సర్ నిఖత్‌ఝరీన్ బోణీ చేసింది. 50 కిలోల విభాగంలో అజర్‌బైజాన్‌కుచెందిన ఇస్మయిలోవా అనఖానిమ్‌ను చిత్తుచేసి రౌండ్ ఆఫ్ 32లోకి ప్రవేశించింది. మ్యాచ్‌మ ఒదలుకాగానే తన పంచ్‌ల వర్షం కురిపించిన నిఖత్ ఎక్కడాప్రత్యర్థికి ఛాన్స్ ఇవ్వలేదు. తొలిబౌట్‌లోనే ఆధిపత్యంచూపించిన నిఖత్ ఇస్మయిలోవా మొహంపై పంచ్‌లతో దాడిచేసింది. అయితే రిఫరీ అడ్డుకుని ఆర్‌ఎస్‌సికింద నిఖత్ గెలిచినట్లుప్రకటించాడు. రిఫరీ స్టాప్స్ కంటెస్ట్(ఆర్‌ఎస్‌సి)కింద జరీన్‌ను గెలిచినట్లేప్రకటించాడు. ఇక 32వ రౌండ్‌లో ఆఫ్రికాకు చెందిన రౌమైసా బౌలమ్‌ను ఎదుర్కొన బోతోంది. మరోవైపు సాక్షి కూడా కొలంబియాకు చెందిన మారియాను 5:0తో చిత్తుచేసింది.

## వన్డే తొలిమ్యాచ్‌కు ఓపెనర్లు వాళ్లే!

### క్లారిటీ ఇచ్చిన కెప్టెన్ హార్ధిక్ పాండ్యా



**ముంబయి:** ఆస్ట్రేలియా భారత్ జట్లమధ్య జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలిమ్యాచ్ వాంఖడే స్టేడియంలో శుక్రవారం ప్రారంభం అవుతోంది. బావమరిది పెళ్లి కావడంతో కెప్టెన్ రోహిత్ శర్మ తొలివన్డేకు దూరం అయ్యాడు. ఈక్రమంలో టీమిండియాకు హార్ధిక్ పాండ్యా కెప్టెన్సీ పగ్గాలుచేపట్టాడు. తొలి వన్డేలో జట్టుకు శుభ్‌మన్‌గిల్, ఇషాన్‌కిషన్‌లు ఓపెనర్లుగావస్తారని తెలిపాడు. ఈమ్యాచ్‌లో వరుసగా గిల్, కిషన్‌ఓపెనర్లు కాగా మూడో స్థానంలో కోహ్లీ తర్వాత వరుసగా సూర్యకుమార్‌యాదవ్, కెఎల్‌రాహుల్, హార్ధిక్ పాండ్యా, రవీంద్రజడేజా బ్యాటింగ్‌చేసే అవకాశం ఉంది. అయితే వెన్నునొప్పితో బాధపడుతున్న శ్రేయస్ స్థానంలో ఎవరన్నది చెప్పలేదు. జూన్‌నెలలో జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆతడు ఆడే అవకాశం కూడా లేకపోలేదని అన్నాడు. టెస్టు జట్టులోస్థానం కోసం తను కనీసం 10శాతం కూడా కష్టపడలేదని, అలాంటపుడు తనకు ఛాన్స్ ఇవ్వడం కరెక్ట్‌కాదన్నాడు. తాను ఎథికల్‌గా చాలా బలమైన విలువలతో ఉంటానని చెప్పాడు. జట్టు అక్కడివరకూ చేరడానికినేను 10శాతం కాదు కనీసం ఒక్కశాతంకూడా ఏంచేయలేదు. అలాంటప్పుడు వేరేవాళ్లస్థానం నేను తీసుకోవడం నాకు ఎంతమాత్రం ఇష్టంలేదు. టెస్టుల్లో ఆడాలని నేను అనుకుంటే కష్టపడి జట్టులో చోటుసాధిస్తా, అలాజరిగేవరకూ టెస్టులకు నేను అందుబాటులో ఉండనని క్లారిటీ ఇచ్చాడు.

## రన్‌మెషీన్‌ను ఊరిస్తున్న అవార్డులు!



**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగిన గవాస్కర్‌ట్రోఫీ చివరిటెస్టులోకోహ్లీ శతకంతో రాణించాడు. ఈ క్రమంలోనే వన్డేసిరీస్‌కోసం కూడా సిద్ధం అవుతున్నాడు. ఈ సిరీస్‌లో కోహ్లీకి కొన్ని అవార్డులు అడుగుదూరంలో ఉన్నాయి. అహ్మదాబాద్ టెస్టులో ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అందుకున్న కోహ్లీ వన్డే సిరీస్‌లో కూడాచెలరేగుతాడని ఫ్యాన్స్ అంటున్నారు. ఒక్కమ్యాచ్‌లో అయినాకోహ్లీకి ప్లేయర్ ఆఫ్‌దిమ్యా చ్ దక్కితే అతనుఅరుదైన ఘనతసాధిస్తాడు. ఆసీస్‌పైఅత్యధికంగా అవార్డులుఅందుకున్న క్రికెటర్లలోకోహ్లీ రెండోస్థానంలో ఉంటాడు. ఆహ్మదాబాద్ టెస్టులో వచ్చిన అవార్డు ఆసీస్‌పై కోహ్లీకి తొమ్మిదో అవార్డు. మరొక్క అవార్డు అందుకుంటే వివ్‌రిచర్డ్స్,ఇయాన్‌బోథమ్‌లతో సమానంగా పది ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డులతో జాయింట్ సెకండ్ ర్యాంక్‌లో ఉంటాడు. ఈజాబితాలోసచిన్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఆసీస్‌పై ఏకంగా 17 అవార్డులు గెలిచాడు. కాగా అహ్మదాబాద్‌లో కోహ్లీ75వ సెంచరీచేసాడు.ఇకవన్డేలవరకే తీసుకుంటూ కంగారూలపైకోహ్లీ ఎనిమిదిసెంచరీలుచేసాడు. మూడు వన్డేల్లో ఒక్కసెంచరీచేసినా ఆసీస్‌పై అత్యధిక సెంచరీలుచేసిన ఆటగాడిగా సచిన్‌రికార్డు సమంచేస్తాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో 13వేల పరుగుల మైలురాయిని అందుకోడానికి కోహ్లీ చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీ 262 వన్డేల ఇన్నింగ్స్‌లో 12,809 పరుగులతోఉన్నాడు. ఈ సిరీస్‌లో 191 పరుగులుచేస్తే 13 వేల పరుగులు రికార్డుకూడా అందుకుంటాడు.

## ధోనీ రిటైర్మెంట్‌పై రైనా టీజర్!



**ముంబయి:** భారత మాజీ కెప్టెన్ మహీంద్రసింగ్‌ధోనీ ఇంటర్నేషనల్‌క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించి ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచాయి. కానీ ఐపిఎల్‌లోమాత్రం ఈ కెప్టెన్‌కూల్ ఇంకా కొనసాగుతున్నాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌జట్టుని 4సార్లుటైటిల్ విజేతగానిలిపివేధోనీ ఐపిఎల్ 2023సీజన్‌కోసం ప్రస్తుతం చెన్నైలో టీమ్‌తోకలిసి ప్రాక్టీస్‌చేస్తున్నాడు. ధోనీ కూడా ఐపిఎల్ రిటైర్మెంట్‌ప్రకటన చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోనే చేస్తాడని సంకేతాలిచ్చాడు. కరోనా కారణంగా 2019 తర్వాత మళ్లీ ఈ ఏడాది చేపాక్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ మ్యాచ్‌లు ఆడుతున్నది. ధోనీ రిటైర్మెంట్ రూమర్లపై మాజీ క్రికెటర్ సురేష్ రైనా స్పందించాడు. జట్టుతోపాటు ఇద్దరూ ఆడారు. రైనా ధోనీ ఫ్యామిలీ ఫ్రెండ్, ధోనీ కూతురు జీవాపుట్టినపుడు తొలుత రైనాకి చెప్పిన దోనీ బార్యసాక్షి ఆతర్వాత దోనీకిచెప్పమంది. ధోనీ,జడేజా,రైనాలు చాలాకాలం ఆప్తమిత్రుల్లాగా మెలిగారు. రెండేళ్లక్రితం చెన్నై జట్టులో రేగిన సమస్యకారణంగాధోనీతో విభేదించిన రైనా ఆ తర్వాత ఐపిఎల్‌కు గుడ్‌బై చెప్పాల్సివచ్చింది. ప్రస్తుతం దోహాలో లెజెండ్స్ లీగ్ ఆడుతున్న రైనా ధోనీ రిటైర్మెంట్‌పై స్పందించాడు. ధోనీ ఐపిఎల్ 2024 లో కూడా ఆడగలడు. నెట్స్‌లోచక్కగా బ్యాటింగ్‌చేస్తాడు. ఫిట్‌నెస్‌తోకనిపిస్తున్నాడు. అయితే ఐపిఎల్ 2023లో ఆతని ప్రదర్శనతోనే రిటైర్మెంటర్ ఆధారపడి ఉంటుంది. ఏడాదిపాటు ఆటకి దూరంగా ఉంటూ కేవలం ఐపిఎల్‌లోమాత్రమే ఆడటం పెద్దసవాల్ అన్నాడు.


## అంపైరింగ్‌కు గుడ్‌పై చెప్పిన అలీమ్‌దార్



**న్యూఢిల్లీ:** అంపైరింగ్‌లో దిగ్గజంగా వెలుగొంది 19 ఏళ్లపాటు నిరాఘాటంగా కెరీర్‌ను కొనసాగించిన అలీమ్‌దార్ ఇక కెరీర్‌కు గురువారం గుడ్‌బై చెప్పాడు. పాకిస్థాన్‌కు చెందిన 54 ఏళ్ల లీమ్‌దార్ ఐసిసి ఎలైట్ ప్యానెల్ అంపైర్‌గా విధులు నిర్వహించాడు. దిగ్గజ అంపైర్‌గా పేరుపొందిన ఆయన రికార్డుస్థాయిలో 435 అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైరింగ్‌చేసారు. ఇందులో 2007, 2011 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్స్‌తోపాటు 2010, 2012, టి20 ప్రపంచకప్‌ఫైనల్స్‌కు కూడా అంపైరింగ్‌చేసాడు. రెండువేలవ సంవత్సరంలో కెరీర్‌ప్రారంబించిన అలీమ్‌దార్ పాకిస్థాన్‌నుంచి ఐసిసి ఎలైట్ ప్యానెల్ అంపైరింగ్ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. మొత్తంగా 435 మ్యాచ్‌ల్లో 222 వన్డేలు, 144 టెస్టులు, 69 టి20 మ్యాచ్‌ల్లో అంపైరింగ్‌నిర్వహించారు. ఇక ఐదు వన్డే వరల్డ్‌కప్ ఏడు టి20 వరల్డ్‌కప్స్‌కు అంపైర్‌గాపనిచేసారు. 2009, 2010, 2011ల్లో వరుసగా మూడుసార్లు డేవిడ్‌షెపర్డ్‌ట్రోఫీలో ఐసిసి అంపైర్ ఆఫ్‌ది ఇయర్‌గా గెలిచాడు. అంపైర్‌గా లాంగ్‌జర్నీని బాగా ఎంజాయ్‌చేసానని, ఒక అంపైర్‌గా నాబాధ్యతను సక్రమంగా నిర్వర్తించి పేరు తెచ్చుకోవడం గౌరవంగా ఫీలవుతున్నట్లు తెలిపాడు. అంపైరింగ్‌కెరీర్‌నుప్రారంభించిన కొత్తలో ఈస్థాయికి చేరుకుంటానని కలలో కూడా అనుకోలేదన్నాడు. మూడుసార్లు ఐసిసి అంపైర్‌ఆఫ్‌ది ఇయర్ అవార్డు గెలుచుకోవడం పెద్ద రిఆర్డు అని 19 ఏళ్ల తర్వాత ఇదే సరైన సమయం అని భావించి రిటైర్ అవుతున్నట్లు తెలిపాడు. కష్టపడి, మర్యాదగా నడుచుకుంటే కొత్తవిషయాలు నేర్చుకోవడం వంటివాటితో నేటి తరం అంపైర్లు వృద్ధిలోకి రాగలరనిఅన్నాడు. ఇక ఐసిసి తమ ఎలైట్‌ప్యానల్ అంపైరింగ్ సభ్యులను 12కి పెంచింది.

## కుప్పకూలిన ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు

**వాషింగ్టన్, మార్చి 16:** సిలికాన్ వ్యాలీ బ్యాంకు వైఫల్యం తర్వాత మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుతో పాటు మరో ఐదుగురు అమెరికా బ్యాంకుల డౌన్‌గ్రేడ్ కోసం సమీక్షలో ఉంచింది. క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ బ్యాంకులు ఇన్స్యూర్ చేయని నిధుల లిక్విడిటీపై ఆధారపడడం, అవాస్తవికత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. ట్రేడింగ్ నిలిపి వేయబడటానికి ముందు ప్యాక్‌వెస్ట్ బ్యాంకు షేర్లు 82శాతం క్షీణతకు గురికాగా, వెస్ట్రన్ అలయన్స్ బాన్ కార్ప్ బ్యాంకు స్టాక్స్ ధర సగానికిపైగా దిగజారింది. పదేళ్ల కింద ఆర్థిక మాంద్యం గరిష్టానికి చేరుకున్న సమయంలో వాషింగ్టన్ మ్యూచువల్ బ్యాంకు కుప్పకూలడం తర్వాత ఇది అతిపెద్ద సంక్షోభంగా ఉంది. అమెరికాలోని ప్రైవేట్ రుణదాత ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు విక్రయంతో సహా వ్యూహాత్మక ఆప్షన్లను అన్వేషిస్తోందని బ్లూమ్‌బర్గ్ నివేదించింది. సమస్యాత్మక బ్యాంకు తన లిక్విడిటీని పెంచుకోవడానికి ఆప్షన్లను పరిశీలిస్తోంది. పెద్ద ప్రత్యర్థి బ్యాంకుల నుంచి కొనుగోలు ఆసక్తిని పొందుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. నిధులు, లిక్విడిటీకి నష్టాలను ఉటంకిస్తూ రేటింగ్ ఏజెన్సీలు ఫిచ్, ఎస్‌అండ్‌పిలు బ్యాంకు రేటింగ్ డౌన్‌గ్రేడ్ చేశాయి. ఫెడరల్ రిజర్వ్, జెపి మోర్గాన్ సహా ఒప్పందాల కార్యకలాపాల ద్వారా నిర్వహణ కోసం 70 బిలియన్ డాలర్లకుపైగా నగదు నిల్వలు ఉన్నాయని బ్యాంకు వెల్లడించింది. ఈ ప్రకటన వచ్చినప్పటికీ స్టాక్ మార్కెట్లో తీవ్ర ఒత్తిడిని కంపెనీ షేర్లు ఎదుర్కొన్నాయి. ప్రస్తుతం అమెరికా, యూరప్ వ్యాప్తంగా ఉన్న బ్యాంకులపై ప్రజల నమ్మకం సన్నగిల్లుతున్న నేపథ్యంలో అక్కడి బ్యాంకింగ్ స్టాక్స్ వేగంగా పడిపోతున్నాఇయ. ఈ పరిణామాలు ప్రపంచవ్యాప్తంగా బ్యాంకింగ్ రంగంపై తీవ్ర ఆందోళనలకు కారణ మవుతూ ప్రజల్లో భయాలను పెంచుతున్నాయి.




## ఫాక్స్‌కాన్‌కు ఆపిల్ ఎయిర్‌పాడ్ కాంట్రాక్ట్!

**న్యూఢిల్లీ, మార్చి 16:** ఆపిల్ ఎయిర్‌పాడ్ల తయారీ కాంట్రాక్టును ఫాక్స్‌కాన్ దక్కించుకున్నట్లు సమాచారం. ఐఫోన్లు సహా మరి కొన్ని సెమీకండక్టర్లను మాత్రమే ఇప్పటి వరకు అందిస్తున్న ఈ సంస్థ ఇకపై ఎయిర్ పాడ్లు కూడా తయారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు తెలిపింది. ప్రస్తుతం ఎయిర్‌పాడ్లను చైనాకు చెందిన కంపెనీలు ఆపిల్‌కు సరఫరా చేస్తున్నాయి. అయితే చైనా నుంచి తయారీని ఇతర దేశాలకూ విస్తరించాలనే ప్రణాళికలో భాగంగానే తాజాగా ఫాక్స్‌కాన్‌కు ఈ డీల్‌ను కట్టబెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ఫాక్స్‌కాన్ ఇటీవల ప్రకటించిన విషయం విదితమే. సంస్థ సిఇఒ యాంగ్ లియూ ఇటీవల భారత్‌లో పర్యటించి ఆ విషయాన్ని ధృవీకరించారు. పర్యటనలో భాగంగా తెలంగాణలోనూ సందర్శించిన ఆయన ఇక్కడ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. తాజా ఎయిర్‌పాడ్ల తయారీ కేంద్రాన్ని తెలంగాణలోనే ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందుకోసం 200 మిలియన్ డాలర్ల వరకు పెట్టుబడులు పెట్టొచ్చని విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఒక నివేదిక పేర్కొంది. దీనిపై ఫాక్స్‌కాన్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ ఇంటర్‌కరెక్ట్ టెక్నాలజీ ద్వారా ఫాక్స్‌కాన్ తెలంగాణలో ప్లాంట్ నెలకొల్పే అవకాశం ఉందని కంపెనీలోని ఓ ఉన్నతాధికారి తెలిపినట్లు పేర్కొంది. ఈ యేడాది ద్వితీయార్ధంలోనే నిర్మాణ పనులు ప్రారంభం కావొచ్చని తెలుస్తోంది. 2024 ఆఖరుకల్లా తయారీ ప్రారంభమయ్యే అవకాశం ఉందని సమాచారం. ఆపిల్ సూచన మేరకే ఫాక్స్‌కాన్ భారత్‌లో ఎయిర్‌పాడ్లను తయారు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా పూర్తి వివరాలు కంపెనీ నుంచి రావాల్సి ఉంది.




## అమ్మకాల్లో డిఎల్ఎఫ్ జోరు

**న్యూఢిల్లీ, మార్చి 16:** గురుగావ్‌లోని తమ హౌసింగ్ ప్రాజెక్టులో 1,137 విలాసవంతమైన ఫ్లాట్లనువిక్రయించినట్లు ప్రముఖ స్థిరాస్తిసంస్థ డిఎల్ఎఫ్ లిమిటెడ్ గురువారం ప్రకటించింది. ఒక్కో ఫ్లాట్ ధర రూ.7 కోట్లకుపైనే ఉంటుందని పేర్కొంది. ఆ లెక్కన రూ.8000 కోట్లఆదాయం లభించినట్లు వెల్లడించింది. కేవలం మూడు రోజుల్లోనే విక్రయాలు పూర్తయినట్లు తెలిపింది. ప్రధాన నగరాల్లో ప్రీమియం ఫ్లాట్లకు ఉన్న గిరాకీకి ఇది నిదర్శనమని పేర్కొంది. "గురుగావ్‌లోని సెక్టార్ 63, గోల్ఫ్ కోర్స్ ఎక్స్‌టెన్షన్ రోడ్ ప్రాంతంలో 'ది ఆర్బర్' పేరుతో ఈహౌసింగ్ ప్రాజెక్టును 25ఎకరాల్లో అభివృద్ధిచేశాం. ఈప్రాజెక్టులో మొత్తం ఐదుటవర్లు ఉంటాయి. ఒక్కోదాంట్లో 38-39 అంతస్తులుంటాయి. ఒక్కో ఫ్లాట్‌లో 4 బెడ్‌రూమ్‌లు ఉండనున్నాయి" అని డిఎల్ఎఫ్ తెలిపింది. అయితే విక్రయాలను అధికారికంగా ప్రారంభించడానికి ముందు నిర్వహించిన 'ప్రీ-ఫార్మల్ లాంచ్'లోనే ఈఫ్లాట్లన్నీ అమ్ముడైనట్లుతెలిపింది. మార్కెట్ కేపిటలైజేషన్ పరంగా భారత్‌లో డిఎల్ఎఫ్ అతిపెద్ద స్థిరాస్తి సంస్థ. ఏప్రిల్-డిసెంబర్ మధ్య కంపెనీసేల్స్ బుకింగ్‌లు 45శాతం వృద్ధితో రూ.6599కోట్లకు చేరాయి. క్రితంయేడాదితో పోలిస్తే రూ.4,544కోట్లుగా ఉంది. ఈ యేడాది ఢిల్లీ, గురుగావ్, పంచకుల, చెన్నైలో రెసిడెన్షియల్ ప్రాజెక్టులు ప్రారంభించింది. ఈ కంపెనీ ఇప్పటి వరకు 330 మిలియన్ చదరపు అడుగుల్లో 153 ప్రాజెక్టులు అభివృద్ధి చేసింది.

**న్యూఢిల్లీ, మార్చి 16:** ముడిపామాయిల్ దిగుమతుల్లో గణనీయమైన వృద్ధి కారణంగా ఈ యేడాది ఫిబ్రవరిలో వంటనూనె దిగుమతులు గతేడాది కంటే 12శాతం పెరిగి 10.98లక్షల టన్నులకు చేరుకున్నాయి. ఈ మేరకు పరిశ్రమల సంఘం సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్‌ఆఫ్‌ఇండియా (ఎస్ఇఎ)ప్రకటించింది.

## 12% పెరిగిన వంటనూనె దిగుమతులు!



గతేడాది ఇదేనెలలో వంట నూనె దిగుమతులు 9.83లక్షల టన్నులుగా ఉన్నాయి. సమీక్షించిన నెలలో నాన్-ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 36,389టన్నుల నుంచి 16,006 టన్నులకు తగ్గాయి. 2022 నవంబర్ నుంచి 2023 ఫిబ్రవరి మధ్య కాలంలో వంటనూనె దిగు మతులు 45.91లక్షల టన్నుల నుంచి 58.44 లక్షల టన్నులకు పెరిగాయి. ఇదే సమ యంలో నాన్-ఎడిబుల్ ఆయిల్ దిగుమతులు 99,938 టన్నుల నుంచి 43,135 టన్నులకు పడిపోయాయి. పరిశ్రమల సంస్థ ఈగణాంకాలను నవంబర్ -అక్టోబర్ మధ్యకాలానికి లెక్కిస్తుంది. కాగా నాన్ ఎడిబుల్ ఆయిల్ అనేవి వివిధ పరిశ్రమల్లో ఇంధనం, సబ్బు, డిటర్జెంట్, పెయింట్ వంటి వాటిని ఉత్పత్తి కోసం వినియోగిస్తారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు చివరికి స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య ఉదయం సూచీలు నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించాయి. అయితే సెంట్రల్ బ్యాంకు నుంచి 54 బిలియన్ డాలర్ల నిధులు సమకూర్చుకోనున్నట్లు క్రెడిట్ స్యూయిస్ ప్రకటించడంతో మార్కెట్లకు కాస్త ఉపశమనం కలిగింది. చివరికి సెన్సెక్స్ 78.94 పాయింట్లు లాభపడి 57,634.84 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 13.45 పాయింట్లు లాభపడి 16,989.60 పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, భారతీఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్, రిలయన్స్, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. క్వాంట్ సిస్టమ్స్ కొను గోలును సొనాటా సాఫ్ట్‌వేర్ పూర్తి చేసింది. సొనాటా సాఫ్ట్‌వేర్ షేరు గురువారం 2.41శాతం క్షీణించి 806.85 రూపాయల వద్ద నిలిచింది. దివాలా ప్రక్రియ పరిష్కా రంలో భాగంగా 8.67కోట్ల రూపాయలు ఇండస్ ఇండ్ బ్యాంకుకు చెల్లించేందుకు జీ ఎంటర్ టైన్ మెంట్ అంగీకరించింది. దీంతో ఈ షేరు 10శాతం పుంజుకొని రూ.207.95 వద్ద నిలిచింది. సుమితోమో వైరింగ్ సిస్టమ్స్ బ్లాక్ డీల్ ద్వారా 230 మిలియన్ షేర్లను విక్రయించనున్న నేపథ్యంలో సంవర్ధన మదర్‌సన్ షేరు 10.55 శాతం క్షీణించి 68.70 రూపాయల వద్ద నిలిచింది.

## గెయిల్ చేతికి జెబిఎఫ్ పెట్రో కెమికల్స్

**న్యూఢిల్లీ, మార్చి 16:** దివాలాపరిష్కార చర్యల్లో ఉన్న జెబిఎఫ్ పెట్రోకెమికల్స్ కంపెనీని ప్రభుత్వరంగ సంస్థ గెయిల్ కొనుగోలు చేయనుంది. రూ.2,079 కోట్లతో గెయిల్ వేసిన బిడ్‌కు జాతీయ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఆమోదం లభించింది. పెట్రోకెమికల్స్ వ్యాపారాన్ని విస్తరించాలన్న పట్టుదలతో గెయిల్ కొంతకాలంగా ఉంది. ఇప్పుడు జెబిఎఫ్ కొనుగోలుతో కంపెనీ తన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు వీలు పడుతుంది. తాము ఇచ్చిన రుణాలను జెబిఎఫ్ చెల్లించకపోవడంతో రుణదాతలు ఎన్‌సిఎల్‌టి అనుమతితో విక్రయానికి పెట్టారు. దీనికి గెయిల్ సమర్పించిన పరిష్కార ప్రణాళికకు ఎన్‌సిఎల్‌టి అహ్మదాబాద్ బెంచ్ ఆమోదం తెలిపినట్లు స్టాక్ ఎక్స్చేంజ్‌లకు సమాచారం ఇచ్చింది. ఇండియన్ ఆయిల్, ఒఎన్‌జిసి కన్సార్షియంతో పోటీ పడి మరీగెయిల్ జెబిఎఫ్ బిడ్డింగ్‌లో విజేతగా నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు రూ.5628 కోట్లను రాబట్టుకునేందుకు జెబిఎఫ్‌ను వేలం వేసింది. కొనుగోలులావాదేవీ ఇంకా పూర్తి కావాల్సి ఉందని గెయిల్ తెలిపింది. జెబిఎఫ్‌కు మంగళూరు సెజ్‌లో 1.25 మిలియన్ టన్నుల టెరెఫ్తాలిక్ యాసిడ్ తయారీ ప్లాంట్ ఉంది. గెయిల్‌కు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లోని పతా వద్ద పెట్రోకెమికల్ ప్లాంట్ ఉంది. ఇక్కడ 8,10,000 టన్నుల వార్షిక పాలీమర్స్ తయారు చేయగలదు. వచ్చే యేడాదికి మహారాష్ట్రలోని ఉసార్‌లో ప్రొపేన్ డీహైడ్రోజెనేషన్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుంది.




# వాణిజ్యం

## లెన్స్‌కార్ట్‌లో అబుదాబీ పెట్టుబడులు!

**ముంబై, మార్చి 16:** అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణ దిశగా దేశీయ కళ్లజోళ్ల రిటైలర్ లెన్స్‌కార్ట్ సిద్ధపడుతోంది. ఇందుకుగాను 500 మిలియన్ డాలర్ల పెట్టుబడులు సమీకరించేందుకు ప్రణాళికలు రచించింది. ఈ మేరకు అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీతో కచ్చిత ఒప్పందంపై సంతకాలు చేసినట్లు లెన్స్‌కార్ట్ ప్రకటించింది. గతేఏడాది ఫండింగ్‌కు ఇది అదనం అని స్పష్టం చేసింది. ప్రారంభమద్దతుదారుల నుంచి ద్వితీయ వాటాల కొనుగోలు ద్వారా ఈ మొత్తాన్ని లెన్స్‌కార్ట్‌లో ఎడిఐఎ పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది. తద్వారా 4.5 బిలియన్ విలువైన స్టార్టప్‌గా అవతరించనుంది. డేటా ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారం ట్రాక్సెన్ ప్రకారం మొదటి, రెండవ రౌండ్లలో మొత్తం 1.5 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది. సాఫ్ట్ బ్యాంకు, ఆల్ఫా వేవ్ వంటి గ్లోబల్ సంస్థల మద్దతుతో గత 12యేళ్లుగా లెన్స్‌కార్ట్ అభివృద్ధి చెందుతోంది. మార్కెట్లో పోటీని తట్టుకుంటూనే, ప్రీమియం గ్లాసెస్, ఇతర కళ్లజోళ్ల ఉత్పత్తులను దేశీయంగా సరసమైన ధరలకు అందిస్తోంది. తద్వారా ఈ విభాగంలో భారత దేశపు అతిపెద్ద ప్లేయర్‌లలో ఒకటిగా ఎదిగింది.

## ఇద్దరు పైలట్లపై స్పైస్‌జెట్ వేటు!

**న్యూఢిల్లీ, మార్చి 16:** భద్రతా నియమాలను ఉల్లంఘించినందుకుగానూ దేశీయ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ తమ ఇద్దరు పైలట్లపై చర్యలు తీసుకుంది. విమానం గాల్లో ఉండగానే, హోలీ పండుగ రోజు కాక్‌పిట్ వారు వేడుక చేసుకున్నట్లు గుర్తించింది. దీనిపై విచారణకు ఆదేశించింది. హోలీ రోజు స్పైస్‌జెట్‌కు చెందిన ఇద్దరు పైలట్లు కాక్‌పిట్ స్వీట్లు, కూల్‌డ్రింక్స్‌ని ఎంజాయ్ చేశారు. దేశమంతా వేడుకల్లో మునిగిపోయిన సమయంలో వారు ఇలా వ్యవహరించారు. ఢిల్లీ నుంచి గువాహటికి వెళ్తోన్న విమానంలో ఈ ఘటన జరిగింది. ప్రయాణికుల భద్రతను పణంగా పెట్టి, ఇలా నిబంధనలు ఉల్లంఘించడాన్ని స్పైస్‌జెట్ తీవ్రంగా పరిగణించింది. 'ఆ సమయంలో విధుల్లో ఉన్న ఇద్దరు పైలట్లపై విచారణ ప్రారంభించాం, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాక్‌పిట్‌లో ఆహారం తీసుకునే విషయంలో కఠిన నియమావళి ఉంది' అని సంస్థ ప్రతినిధి వెల్లడించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.